పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..

ప్రకాశం జిల్లా ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, ఇళ్లు కట్టుకోడానికి మంజూరు పత్రాలు నేడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ..

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..

'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీద సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని నేడు ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 23 పేజీలు: 16 వెల: 6.50

పేద అక్కచెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తూ.. రికార్డు స్థాయిలో 31 లక్షలకు పైగా ఇళ్లపట్టాలు అందించడమే గాక దేశంలోనే తొలిసారిగా లబ్ధిదారులకు ఆ స్థలాలపై సర్వహక్కులు కల్పిస్తూ వారి పేరు మీదనే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..



శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

# పేదల ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వ హక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ..

ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు సర్వ హక్కులతో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం భూ బదిలీ పత్రం, కట్టుకోడానికి ఇళ్లు కూడా మంజూరు చేసి, ఆ పత్రాలు కూడా పంపిణీ.. దీంతోపాటు 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా పంపిణీ చేసిన 31.19 లక్షల ఇళ్ల స్థలాలను ఆ పేద అక్కచెల్లెమ్మల పేరు మీదుగానే సంపూర్ణ హక్కులు కల్పిస్తూ, రిజిస్ట్రేషన్ కూడా చేసి కన్వేయన్స్ డీడ్స్ అందించే కార్యక్రమాన్ని నేడు ఒంగోలులో లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ ద్వారా కలిగే ప్రయోజనాలు..

- పదేళ్ల తర్వాత ఇంటి స్థలంపై అన్ని హక్కులు ఉండేలా లబ్ధిదారుల పేరిట గ్రామ/వార్డు సచివాలయాల్లోనే, ఇప్పుడే ఉచితంగా స్థలాల రిజిస్ట్రేషన్ చేసి కన్వేయన్స్ డీడ్స్ కూడా అందజేత..
- రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ.. ఇప్పటికే దాదాపు 15 లక్షల రిజిస్ట్రేషన్లు పూర్తి.. శరవేగంగా మిగిలిన రిజిస్ట్రేషన్లు కూడా పూర్తి..
- గ్రామ/వార్డు సచివాలయాల్లో ఉన్న జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ (జెఎస్ఆర్‌వో) డేటాబేస్‌లో వివరాలన్నీ పదిలం.. ఎప్పుడైనా ఈ జెఎస్ఆర్‌వోలలో సర్టిఫైడ్ కాపీ పొందే అవకాశం.. ఫోర్జరీ గానీ, ట్యాంపర్ చేయడానికి గానీ ఆస్కారమే ఉండదు..
- పదేళ్ల తర్వాత ఆటోమేటిక్‌గా క్రయ, విక్రయ, దాన, వారసత్వ హక్కులతో సహా పూర్తి హక్కులు.. అత్యవసర సమయాల్లో ఇంటిని అమ్ముకునే వీలు.. అమ్ముకునే సమయంలో ఎన్‌వోసీ కోసం అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు..
- ఎలాంటి లింకు డాక్యుమెంట్ల అవసరం లేకుండానే నేరుగా రిజిస్ట్రేషన్..

## పేదలకు పక్కా గృహాల కల్పనలో దేశంలోనే అగ్రస్థానంలో ఆంధ్రప్రదేశ్..

- అక్కచెల్లెమ్మలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా దేశంలో ఎక్కడా లేని విధంగా 71,811 ఎకరాల్లో 31.19 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఉచితంగా ఇళ్ల పట్టాల పంపిణీ..
- ఒక్కో ఫ్లాట్ విలువ ప్రాంతాన్ని బట్టి రూ. 2.5 లక్షల నుంచి రూ.15 లక్షల దాకా పలుకుతున్న నేపథ్యంలో ఆ కనీస విలువ రూ. 2.5 లక్షల చొప్పున లెక్కించినా ఇళ్ల పట్టాల విలువ రూ. 76,000 కోట్ల పైమాటే..
- దీంతో పాటు సుమారు రూ. 60,000 కోట్ల వ్యయంతో 22 లక్షల ఇళ్ల నిర్మాణం..
- ఇందులో ఇప్పటికే 8.9 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అందించిన జగనన్న ప్రభుత్వం..
- రాష్ట్రవ్యాప్తంగా 17,005 వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్లలో రూ. 32,909 కోట్ల వ్యయంతో నీటి సరఫరా, విద్యుత్, డ్రైనేజీ, సీవరేజ్, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన..
- ఇంటి స్థలం ఉచితంగా ఇవ్వడమే కాకుండా యూనిట్ కు రూ.1.80 లక్షల చొప్పున ఇంటి నిర్మాణానికి అందిస్తూనే.. మరోవైపు పావలా వడ్డీకి రూ.35 వేలు చొప్పున బ్యాంకు రుణం.. దీంతో పాటు ఉచితంగా ఇసుక ఇవ్వడం ద్వారా రూ.15 వేలు, సిమెంట్, స్టీల్, మెటల్ ఫ్రేమ్స్, ఇంకా ఇతర నిర్మాణ సామాగ్రిని తక్కువ ధరకే అందించడంతో ఇంకో రూ. 40 వేల మేర లబ్ధి.. మొత్తంగా ఒక్కో లబ్ధిదారునికి రూ. 2.70 లక్షల మేర లబ్ధి చేకూరుస్తున్న జగనన్న ప్రభుత్వం.. మౌలిక వసతుల కల్పనతో ప్రతి ఇంటికి సగటున మరో రూ. 1 లక్ష లబ్ధి..
- తద్వారా ప్రతి పేద అక్కచెల్లెమ్మకు ప్రాంతాన్ని బట్టి ఆ ఇంటి విలువ రూపేణా కనీసం రూ. 6 లక్షల నుండి రూ.20 లక్షల వరకు లబ్ధి.. రాష్ట్ర వ్యాప్తంగా పేద అక్కచెల్లెమ్మల చేతుల్లో కనీసం రూ. 2 లక్షల కోట్ల నుండి రూ. 3 లక్షల కోట్ల సంపద.. అడ్డంకులను అధిగమిస్తూ రాష్ట్రంలో శరవేగంగా ఇళ్ల నిర్మాణాలు ..

## ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ.. నేడు ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..

అర్హులైన 20,840 మంది పేద అక్కచెల్లెమ్మలకు రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్, ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ..

మల్లేశ్వరపురం, అగ్రహారం, యరజర్ల, వెంగముక్కలపాలెం గ్రామాల్లో 536.11 ఎకరాల భూసేకరణ చేసి రిజిస్టర్ చేసిన ఇంటి స్థలం కన్వేయన్స్ డీడ్స్ అందజేత..

భూమి కొనుగోలు, జగనన్న టౌన్‌షిప్‌ల అభివృద్ధికి రూ. 210 కోట్లు.. లే అవుట్‌ల అభివృద్ధికి రూ. 21.33 కోట్లు కేటాయించిన జగనన్న ప్రభుత్వం..





వైఎస్సార్ జగనన్న కాలనీ, సామర్లకోట



వైఎస్సార్ జగనన్న కాలనీ, సజ్జలదిన్నె






వైఎస్సార్ జగనన్న కాలనీ, బొబ్బిలి



వైఎస్సార్ జగనన్న కాలనీ, పరవాడ

శ్రీ. జోగి రమేష్, గృహ నిర్మాణ శాఖామాత్యులు, శ్రీ. ఆదిమూలపు సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ. ధర్మాన ప్రసాద రావు, రెవెన్యూ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లా ఒంగోలులో 23 ఫిబ్రవరి 2024న ఉదయం 10 గంటలకు 'పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ (సర్వహక్కులతో భూ బదిలీ పత్రం) పంపిణీ' ని లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్‌లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



గురువారం అహ్మదాబాద్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతున్న ప్రధాని మోడీ

# ప్రజాదరణలో మోడీ టాప్!

## అంతర్జాతీయ సర్వేలో వెల్లడి

### రెండో స్థానంలో మెక్సికో అధ్యక్షుడు, మూడో స్థానంలో స్విస్ ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** ప్రజాదరణలోప్రధాని నరేంద్రమోడీకి తిరుగులేని ఆదరణ ఉన్నట్లు మరోసారి రుజువు అయింది. దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా మోడీకి ఆదరణ ఉన్నట్లు ఒక అంతర్జాతీయ సర్వేలో తేలింది. మార్నింగ్ కన్సల్ట్ సర్వే విడుదలచేసిన ర్యాంకింగ్స్ జాబితాలో భారత ప్రధాని నరేంద్రమోడీ 77శాతం రేటింగ్‌తో టాప్‌లో నిలిచారు. భారత ప్రజాస్వామ్యవిధానం కేంద్రప్రభుత్వ విధానాలు, సంస్కరణలు దేశాన్ని అగ్రస్థానంలో నిలబెడుతున్నాయి. ఈ ఏడాది తొలిక్వార్టర్‌కు సంబంధించి సేకరించిన డేటాతో ఈ లిస్టును వెలువరించినట్లు మార్నింగ్ కన్సల్టెన్సీ తెలిపింది. ఆయా దేశాలకు చెందిన పౌరుల అభిప్రాయాలను క్రోడీకరించి వారం రోజుల సగటు అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని నివేదిక తయారుచేసినట్లు వెల్లడించింది. మోడీ తర్వాతస్థానంలో 64శాతం రేటింగ్‌తో మెక్సికో అధ్యక్షుడు మాన్యుయేల్ లోపేజ్ ఒబ్రడార్ నిలిచారు. స్విట్జర్లాండ్‌ప్రధాని అలైన్ బెర్సెట్ 57శాతం రేటింగ్‌తోమూడో ర్యాంకును దక్కించుకోగా పోలాండ్‌ప్రధాని డొనాల్డ్ టస్క్ 50శాతం రేటింగ్‌తో నాలుగోస్థానంలోను ఐదో స్థానంలో బ్రెజిల్ అధ్యక్షుడు లులా డిసిల్వా 47శాతం రేటింగ్‌తో నిలిచారు. ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోని అల్బనీస్ 45శాతంరేటింగ్‌తో ఆరోస్థానంలో ఉంటే తర్వాత స్థానాల్లో వరుసగా ఇటలీప్రధాని జార్జియా మెలోని 44శాతం, స్పెయిన్‌ప్రధాని పెడ్రో సాంచెజ్ 38శాతంతో ఉన్నారు. కాగా ఈ జాబితాలో భారత సంతతికి చెందిన వ్యక్తి బ్రిటన్ ప్రధాని రిషి సునక్ 27శాతం జనాదరణతో 12వ స్థానం దక్కించుకున్నారు.

## 15 యేళ్లలో భారీగా ఆస్తులు కూడబెట్టిన ఎంపీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలోని 23 మంది ఎంపీల ఆస్తుల విలువలు గడచిన 15 ఏళ్లలో భారీగా పెరిగాయి. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మేనకాగాంధీల ఆస్తులు సగటున పెరిగినట్లు వృద్ధిచెందారని సర్వేలో తేలింది. 2004నుంచి ఆ ఎంపీలు లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఈ ఎంపీల ఆస్తులు సగటున 35.18 కోట్లనుంచి సుమారు 402 కోట్లవరకూ గడచిన 15 ఏళ్లలోపెరిగాయని అంచనావేసారు. ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఏ డిఆర్ సంస్థ ఈనివేదిక విడుదలచేసింది. కర్నాటకకు చెందిన బిజెపి ఎంపి రమేష్ జిగజిణగి ఆస్తులు అత్యధికంగా వృద్ధిని నమోదుచేసాయి. ఆయన ఆస్తుల విలువ సగటున 9098శాతంపెరిగింది. 2004లో 54.8 లక్షలు మాత్రమే ఉన్న ఆయన ఆస్తులు 4019 నాటికి 50.41 కోట్లకు పెరిగాయి. ఆరాష్ట్రానికి చెందిన మరో ఐదుగురు ఎంపీలు తమ ఆస్తుల్ని వృద్ధిచేసిన వారిలో ఉన్నారు. జీఎం సిద్దేశ్వర్ ఆస్తులు 5.02 కోట్లనుంచి 38.01 కోట్లకుపెరిగాయి. అంటే ఆస్తులవిలువ సుమారు 656 శాతంపెరిగింది. డీవీ సదానందగౌడ ఆస్తులు 46.39 లక్షలనుంచి 20.93 కోట్లకు చేరాయి. కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి ఆస్తులు 77 లక్షలనుంచి 11కోట్లకు పెరిగాయి. అంటే 1335శాతం వృద్ధిని నమోదుచేసింది.

# రేషన్‌తో రాగిపిండి పంపిణి

>>జొన్నల కొనుగోలుకు పౌరసంబంధాల సంస్థ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. దీని ప్రకారం మరో 20వేల టన్నుల వరకు జొన్నలను సేకరించనుంది. ఇందులో రాష్ట్ర అవసరాలకు పోనూ మిగిలిన వాటిని ఎఫ్‌సిఐకి అందించనుంది. తద్వారా రాష్ట్ర రైతులకు పూర్తి మద్దతు ధర్శెలా చర్యలు చేపడుతుంది. పిడిఎస్‌లో పౌష్టికాహారం అందివాలన్నదే తమ లక్ష్యమని సిఎం జగన్ స్పష్టం చేసారు.అందుకే నాణ్యమైన ఫోర్టిఫైడ్ బియ్యంతో పాటు రాగులు,జొన్నలు, ఫోర్టిఫైడ్ గోధుమ పిండిని సరఫరా చేస్తున్నామన్నారు.రాగులను వినియోగదారుల్లో మంచి డిమాండ్ ఉందన్నారు. వాటిని మిల్లింగ్ చేసుకుని వాడుకునేందుకు కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దీనిపై పలు విజ్ఞప్తులు ప్రభుత్వం నుంచి వచ్చినట్లు సిఎం జగన్ తెలిపారు.అందుకే రాగిపిండిని ఇవ్వాలని నిర్ణయం చారన్నారు.కిలో ప్యాకెట్లు రూపంలో రూ.11కే మార్చి నుంచి అందుబాటులోకి తెస్తున్నామన్నారు. రాగులను ప్రాసెసింగ్ చేసి, పిండి ఆడించి, ఫ్యాకింగ్, రవాణా ఖర్చులకయ్యే ఖర్చులకు మాత్రమే ధరగా నిర్ణయించామన్నారు. గోధుమ పిండికి మంచి డిమాండ్ ఉందన్నారు. పిడిఎస్‌లో అందిస్తున్న ఫోర్టిఫైడ్ గోధుమ పిండికి మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రతి నెలా 2,500ల టన్నులనుంచి 5000వేల టన్నుల వరకు వినియోగం ఉంటుందన్నారు.ఇదే గోదుమ పిండిని కేంద్ర ప్రభుత్వం భారత్ బ్రాండ్ పేరుతో కిలో రూ.27.50 ఇస్తుంటే ,రాష్ట్రంలో కిలో రూ.16కు అందిస్తున్నామన్నారు. మార్కెట్ రేటు కంటే తక్కువకే నాణ్యమైన గోధుమపిండి లభిస్తుంద న్నారు. రేషన్ డీలర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారికి ప్రోత్సాహకాన్ని ఇస్తునే రేషన్‌దారులకు ప్రత్యేక వాహనాల్లో ఇంటికి బియ్యం, రాగిపిండి, ఇతర రేషన్ పంపిస్తున్నామన్నారు.ఏ విధంగానైనా పేద ప్రజలకు పూర్తి స్థాయి సంతృప్తి కలిగించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఫోర్టిఫైడ్ రైస్,ఫోర్టిఫైడ్ గోధుమలపై మంచి ఫీడ్ బ్యాక్ వస్తుందన్నారు. రేషన్‌తో పాటు రాగి పిండి పంపి ణీని క్రమంగా రాష్ట్రమంతటా విస్తరిస్తామన్నారు. క్షేత్ర స్థాయి నుంచి సివిల్ సప్లయిస్ అధికారులు రేషన్ గిడ్డంగులపైన,పంపిణీ విధానంపైన దృష్టి పెట్టాలన్నారు.

# ఆకాశంలో యుద్ధవిమానాల విన్యాసాలు

## ప్రతిష్టాత్మకంగా మిలాన్24.. సత్తా చూపిన భారత నావికాదళం

**విశాఖసిటీ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** యుద్ధ విమానాల మెరుపు వేగంతో విన్యాసాలు ఆకాశం దద్దరిల్లిపోయింది. మిలాన్–24 లో భాగంగా గురువారం ఆర్‌కె బీచ్ రోడ్డులో ఘనంగా భారత నావికాదళం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహాయ మంత్రి అజయ్‌భట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాన్ 24 అంతర్జాతీయ నగర పరేడ్‌లో గర్వించదగిన దేశాలకు ప్రాతినిధ్యం వహించినందుకు విదేశీ ప్రతినిధులకు, నౌకాలు, విమాన సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. భారత నేవీ తన యొక్క ఎయిర్ క్రాఫ్ట్ ద్వారా విన్యయపరిచే ఎయిర్ పవర్ డెమాని చూపిందని అద్భుతమైన ఇంటర్నేషనల్ సిటీ పరేడ్‌లో ఆకర్షణీయమని తెలిపారు. విశాఖపట్నం సముద్రానికి గొప్ప చరిత్ర ఉందని సంప్రదాయంతో భారతీయ నావికాదళంతో సత్ సంబంధాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్ మాట్లాడుతూ ఐఎన్ఎస్ విశాఖపట్టణం నౌక స్వదేశీపరిజ్ఞానంతో రూపొం దించినట్టు తెలిపారు. నేవీ లాంగ్ స్టాండింగ్ విదానం ఎంతో ప్రయోజనకరమన్నారు. యాంటి పాలసీ, అరేబియన్ సీ తదితర



అంశాలు మన దేశ వాణిజ్య విభాగాలకు ఎంతో ఉపకరించనున్నట్టు ఆయన తెలిపారు. భారత్ మారిటైం విధానాలు ఫలప్రదమవుతున్నట్టు ఆయన తెలిపారు. మారిటైం విధానాలు ప్రపంచ దేశాలతో సంయుక్త ఆపరేషన్స్ ద్వారా మరింత బలోపేతం చేయడం దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపకరిస్తుందన్నారు.

సముద్రంలో యుద్ధ నౌకలు ఏర్పాటు చేసి వాటికి మిరమిట్లుగొలిపే విద్యుత్ దీపాలు అలంకరించారు. అలాగే బాణాసంచా కాల్పులతో బీచ్ హోరెత్తింది.

```
SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/02/24
DAY - SINGAM SERIES  Dr No:227         | DAY - KUIL SERIES  Dr No:227
1st Prize Rs.100000/- 784823           | 1st Prize Rs.100000/- 482302
2nd Prize Rs.7000/- 44955              | 2nd Prize Rs.7000/- 65470
3rd Prize Rs.3500/-                    | 3rd Prize Rs.3500/-
00735 02381 11905 19841 40776          | 10411 16187 32631 42634 68982
43013 43720 78448 84293 85203          | 75204 82224 83780 86423 95903
4th Prize Rs.200/-                     | 4th Prize Rs.200/-
0364 0437 2149 2301 3945 5229 5990     | 2647 3067 4361 4445 6627 7346 7668
8887 8891 9596                         | 8939 9024 9203
5th Prize Rs.100/-                     | 5th Prize Rs.100/-
1507 3309 3954 4329 6369 6438 6460     | 2387 3430 3515 4368 4744 5329 5350
7452 8021 9500                         | 6175 8445 9483
6th Prize Rs.50/-                      | 6th Prize Rs.50/-
0086 1556 2773 3907 6063 7767 9159     | 0022 1618 3694 5265 6491 7872 9438
0101 1683 3018 4019 6393 7956 9180     | 0037 1689 3709 5368 6634 7943 9487
0197 1843 3229 4153 6536 7983 9191     | 0119 1755 3726 5374 6642 8193 9514
0431 1864 3281 4214 6680 8098 9368     | 0125 1909 3829 5387 6869 8323 9588
0493 1901 3327 4346 6863 8178 9388     | 0212 2090 3849 5463 6955 8478 9705
0536 2022 3350 4412 6914 8512 9430     | 0252 2185 3850 5482 7048 8510 9713
0582 2034 3515 4491 6917 8647 9433     | 0561 2403 3966 5656 7070 8627 9766
0815 2175 3534 4534 6997 8663 9638     | 0698 2606 4293 5663 7276 8657 9841
0952 2182 3643 4635 7069 8677 9663     | 0815 2613 4348 5684 7367 8665 9852
0979 2277 3715 5098 7082 8811 9823     | 0921 2700 4461 5688 7385 8803 9972
1011 2351 3765 5104 7316 8852          | 0924 2775 4468 5703 7633 8994
1186 2428 3766 5326 7540 8892          | 0977 3076 4560 5936 7655 9098
1371 2655 3844 5340 7609 9063          | 1026 3132 4623 6210 7683 9229
1452 2692 3846 5508 7698 9083          | 1259 3248 4736 6238 7753 9277
1469 2704 3866 6021 7738 9142          | 1512 3459 4874 6481 7829 9374

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:22/02/24
DAY - ROSA SERIES  Dr No:227           | DAY - DEAR SERIES  Dr No:227
1st Prize Rs.100000/- 135326           | 1st Prize Rs.100000/- 251600
2nd Prize Rs.7000/- 91757              | 2nd Prize Rs.7000/- 08852
3rd Prize Rs.3500/-                    | 3rd Prize Rs.3500/-
00584 00878 05102 23136 33616          | 08330 10302 20346 34130 34581
38175 42138 56525 62515 83318          | 45165 45813 76330 77977 82773
4th Prize Rs.200/-                     | 4th Prize Rs.200/-
1711 1863 2657 2820 3572 4904 5511     | 0011 0132 2128 2436 4966 5573 5790
5963 8348 8630                         | 7317 7367 9579
5th Prize Rs.100/-                     | 5th Prize Rs.100/-
1546 2415 3209 3520 3588 4154 4637     | 1381 2671 2897 4502 5489 5518 6867
7340 7882 8774                         | 7061 7469 9877
6th Prize Rs.50/-                      | 6th Prize Rs.50/-
0045 1695 3030 4768 6691 7887 9417     | 0013 1648 3144 4866 6612 8202 9358
0050 1709 3177 4797 6778 7889 9498     | 0027 1772 3147 4956 6636 8268 9445
0071 1732 3206 4852 6860 7978 9623     | 0336 2015 3161 4964 6718 8290 9473
0117 1955 3211 4920 6969 8001 9649     | 0379 2204 3226 4969 6813 8350 9497
0302 2018 3241 4944 7084 8077 9676     | 0533 2211 3233 4981 6860 8521 9555
0603 2125 3310 5138 7134 8279 9680     | 0582 2275 3480 5002 6905 8591 9717
0709 2345 3370 5428 7155 8455 9767     | 0606 2341 3662 5121 7038 8609 9786
0832 2346 3395 5852 7160 8513 9831     | 0749 2362 3688 5207 7064 8651 9873
0846 2401 3446 6091 7269 8520 9849     | 0877 2534 3881 5338 7071 8656 9875
0985 2421 3563 6099 7293 8682 9865     | 0976 2609 3968 5439 7082 8682 9975
1005 2494 3636 6406 7617 8759          | 1342 2704 4087 5740 7119 8796
1205 2788 3661 6461 7640 8896          | 1383 2927 4266 5786 7180 8816
1287 2879 3706 6587 7708 8961          | 1512 2935 4315 6388 7395 8966
1583 2902 4161 6593 7743 9037          | 1523 2962 4391 6504 7398 9009
1689 2959 4318 6607 7829 9232          | 1610 3117 4567 6534 7424 9052

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/02/24
DAY - THANGAM SERIES  Dr No:227        | DAY - VAIRAM SERIES  Dr No:86
1st Prize Rs.100000/- 368173           | 1st Prize Rs.50000/- 863783
2nd Prize Rs.7000/- 17558              | 2nd Prize Rs.7000/- 77167
3rd Prize Rs.3500/-                    | 3rd Prize Rs.3500/-
05496 12364 13886 59261 62963          | 24008 29939 35864 47169 52944
63270 75065 84363 85295 89793          | 57139 59546 80341 83447 97360
4th Prize Rs.200/-                     | 4th Prize Rs.200/-
0507 0739 4982 5006 5535 7690 8688     | 2072 2181 2611 4455 8125 8885 8916
9211 9488 9527                         | 9310 9494 9812
5th Prize Rs.100/-                     | 5th Prize Rs.100/-
1780 1986 5692 6707 7002 7062 7641     | 0491 1671 1815 2890 5539 6359 7242
8947 9180 9361                         | 8097 8637 9065
6th Prize Rs.50/-                      | 6th Prize Rs.50/-
0007 1179 2547 4321 5468 6662 9173     | 0022 1436 3621 5340 6697 7954 9539
0046 1188 2554 4352 5473 6796 9293     | 0113 1757 3622 5377 6735 8218 9548
0068 1272 2605 4559 5475 7430 9325     | 0254 1783 3706 5546 6786 8240 9624
0157 1336 2668 4630 5490 7440 9517     | 0326 1985 3803 5582 6790 8241 9653
0180 1365 2704 4736 5616 7458 9623     | 0470 2059 3978 5688 6923 8344 9725
0330 1420 2733 4738 5646 7469 9689     | 0579 2127 3989 5720 6957 8374 9835
0464 1473 2764 4763 5688 7709 9698     | 0581 2236 4203 5740 6967 8498 9919
0513 1489 2775 4770 5733 7897 9785     | 0664 2688 4231 5894 7054 8719 9923
0746 1909 2829 4773 5915 8176 9786     | 0758 2799 4346 6063 7147 8806 9941
0771 1946 3055 4914 6365 8550 9829     | 1026 3126 4757 6227 7217 8811 9963
0918 2153 3176 4975 6438 8598          | 1133 3255 4821 6241 7448 8859
0940 2177 3815 4992 6454 8848          | 1185 3296 4862 6313 7739 9231
0958 2230 3868 5035 6484 8884          | 1229 3406 5106 6330 7770 9348
1033 2494 4060 5137 6504 8918          | 1377 3452 5176 6630 7815 9388
1115 2504 4131 5396 6561 9100          | 1398 3560 5245 6655 7847 9435

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/02/24
DAY - NALLANERAM SERIES  Dr No:227     | DAY - MANI SERIES  Dr No:86
1st Prize Rs.50000/- 567884            | 1st Prize Rs.50000/- 952442
2nd Prize Rs.7000/- 35853              | 2nd Prize Rs.7000/- 77687
3rd Prize Rs.3500/-                    | 3rd Prize Rs.3500/-
03771 04682 07807 10327 25519          | 00235 03035 15656 70741 73087
34533 43277 54483 62953 94121          | 76843 86082 86412 86648 87420
4th Prize Rs.200/-                     | 4th Prize Rs.200/-
1692 1868 1969 3594 4062 4226 6281     | 1043 2199 2511 3182 4573 5265 6709
6742 9148 9617                         | 7218 7252 7859
5th Prize Rs.100/-                     | 5th Prize Rs.100/-
0364 3269 3813 4117 4469 4646 6502     | 1434 2648 4335 5469 5537 6111 6151
7306 9149 9521                         | 6836 6908 9217
6th Prize Rs.50/-                      | 6th Prize Rs.50/-
0066 1211 2545 3718 5630 7819 9199     | 0116 1441 2888 4577 6363 7857 9058
0076 1264 2578 3963 6020 7949 9230     | 0128 1625 2922 4835 6452 7973 9233
0092 1276 2580 3982 6033 8108 9390     | 0141 1779 2962 5165 6655 8111 9503
0099 1347 2671 4173 6149 8228 9407     | 0169 1811 3141 5174 6931 8132 9511
0148 1444 2690 4290 6496 8360 9499     | 0444 1839 3176 5239 7014 8263 9559
0171 1451 2707 4407 6553 8362 9522     | 0458 1884 3397 5402 7036 8307 9672
0433 1531 2765 4421 6661 8463 9531     | 0482 1905 3549 5416 7168 8337 9728
0601 1537 3013 4429 6765 8586 9535     | 0635 1906 3627 5483 7200 8572 9740
0614 1549 3352 4906 6773 8608 9601     | 0732 1913 3777 5605 7296 8612 9848
0644 1763 3419 4907 6856 8817 9823     | 0900 2183 3845 5884 7381 8752 9921
0648 1978 3449 4938 6914 8820          | 0914 2373 4021 5930 7616 8802
0718 2023 3460 5031 7030 8830          | 0939 2542 4093 6032 7670 8824
0848 2081 3497 5249 7050 8846          | 1292 2763 4102 6154 7712 8951
0893 2227 3504 5254 7153 8905          | 1348 2783 4115 6178 7740 8965
1159 2253 3534 5431 7437 9075          | 1440 2879 4279 6267 7786 9050

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/02/24
DAY - KUMARAN SERIES  Dr No:227        | DAY - VISHNU SERIES  Dr No:227
1st Prize Rs.50000/- 665239            | 1st Prize Rs.50000/- 368965
2nd Prize Rs.7000/- 43804              | 2nd Prize Rs.7000/- 57924
3rd Prize Rs.3500/-                    | 3rd Prize Rs.3500/-
14849 22704 30618 44600 51392          | 31814 55974 72343 73123 77008
57747 58056 68518 91328 93859          | 77684 80423 84261 97608 99400
4th Prize Rs.200/-                     | 4th Prize Rs.200/-
1892 2838 4020 5242 5992 7972 8197     | 0778 1638 2608 3362 4967 6028 6602
8300 9540 9551                         | 6769 7511 9997
5th Prize Rs.100/-                     | 5th Prize Rs.100/-
0169 2647 4057 4572 4998 5543 6412     | 0875 2139 2360 2930 4522 4878 5589
8301 9429 9487                         | 6449 9662 9788
6th Prize Rs.50/-                      | 6th Prize Rs.50/-
0067 1433 2394 3707 5268 7025 8751     | 0198 1630 3130 4630 6321 7777 9121
0153 1484 2733 3869 5317 7050 8879     | 0225 1677 3246 4668 6407 7902 9130
0296 1504 2786 3894 5344 7111 9278     | 0325 1722 3409 4688 6522 8345 9245
0406 1528 2836 3895 5670 7179 9502     | 0399 1776 3424 4865 6611 8547 9273
0663 1564 3029 3901 5797 7201 9590     | 0501 1778 3431 4881 6668 8558 9369
0670 1598 3078 4112 5855 7202 9738     | 0574 1880 3536 4935 6961 8635 9550
0812 1772 3185 4160 6044 7267 9740     | 0630 2052 3573 5008 7381 8652 9617
0859 1829 3284 4332 6046 7735 9785     | 1024 2152 3895 5013 7432 8699 9777
0866 1869 3397 4381 6085 7746 9796     | 1025 2181 4008 5183 7482 8765 9856
1066 1898 3437 4397 6389 8022 9812     | 1068 2316 4034 5187 7485 8910 9923
1098 2016 3524 4784 6471 8025          | 1099 2337 4102 5280 7556 8963
1223 2042 3552 4877 6764 8109          | 1266 2589 4364 5306 7623 8995
1227 2147 3654 4910 6858 8581          | 1290 2596 4370 5645 7653 9002
1265 2261 3674 5178 6885 8714          | 1368 2918 4405 5887 7734 9018
1353 2340 3699 5188 6942 8746          | 1374 3044 4471 6237 7758 9116

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/02/24
SWARNALAXMI SERIES  Dr No:227          | DAY - LION SERIES  Dr No:86
1st Prize Rs.50000/- 929600            | 1st Prize Rs.50000/- 417878
2nd Prize Rs.7000/- 53101              | 2nd Prize Rs.7000/- 63956
3rd Prize Rs.3500/-                    | 3rd Prize Rs.3500/-
18369 18827 31506 42211 64132          | 17361 28333 28737 39117 41777
64589 75482 86267 86984 97679          | 52678 63576 74373 85953 96225
4th Prize Rs.200/-                     | 4th Prize Rs.200/-
1095 1454 1665 1681 2171 3292 3632     | 0140 0887 1479 2932 4462 5113 5477
4834 5254 7565                         | 7017 8141 9910
5th Prize Rs.100/-                     | 5th Prize Rs.100/-
0674 1402 2418 3739 3909 3989 4644     | 1232 1831 3494 4303 5351 6237 6392
8150 8936 9608                         | 8539 9799 9819
6th Prize Rs.50/-                      | 6th Prize Rs.50/-
0008 1912 3554 4688 6185 7866 9351     | 0059 1442 3232 4855 5951 7466 9106
0104 1921 3703 4747 6406 8018 9407     | 0230 1503 3244 5021 5968 7580 9175
0114 2022 3771 4883 6521 8061 9540     | 0241 1756 3325 5031 6020 7596 9285
0216 2128 3810 4898 6608 8107 9618     | 0369 1778 3362 5080 6045 7717 9325
0280 2284 3878 5019 6613 8218 9667     | 0398 1862 3433 5152 6099 7747 9622
0416 2312 3885 5023 6709 8243 9672     | 0442 1904 3491 5281 6239 7884 9662
0494 2357 3974 5078 6990 8292 9793     | 0528 2009 3523 5291 6489 7886 9745
0721 2461 4096 5267 7182 8353 9821     | 0615 2254 3607 5490 6507 7997 9839
1102 2748 4103 5372 7195 8372 9937     | 0886 2285 3655 5622 6549 8308 9843
1275 2777 4147 5462 7345 8420 9983     | 0888 2308 3934 5731 6683 8363 9964
1335 2782 4342 5567 7358 8595          | 1108 2409 4055 5756 6764 8672
1651 2847 4505 5640 7392 8861          | 1151 3050 4190 5807 7199 8732
1659 3035 4533 5945 7551 8934          | 1233 3061 4543 5824 7245 8768
1722 3046 4534 5990 7579 9192          | 1258 3111 4615 5894 7348 8801
1859 3514 4557 6020 7792 9279          | 1282 3197 4750 5917 7371 8960
```





గురువారం విజయవాడలో ప్లకార్డులతో ధర్నా చేస్తున్న పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

# 'చలో సచివాలయం' ఉద్రిక్తం

>> పూర్తి స్థాయిలో నిర్వహించాలని పోరాడుతున్నాం, ఇందుకు మా పార్టీ శ్రేణులు తరలివస్తున్నాయి. ఎందుకు తమను ఆపాలని ప్రయత్నిస్తున్నారని ప్రశ్నించారు. మేము ఉగ్రవాదులమా, అరాచక శక్తులమా అంటూ మండిపడ్డారు. ఎపిలో నియంత్రత్వం రాజ్యమేలుతుంది.ఎందుకు తమ పార్టీ నేతలను ఆయా జిల్లాలో నిర్బంధించారో చెప్పాలన్నారు.ఈ ప్రభత్వాన్ని గద్దెదించి తీరుతామన్నారు. తమ ఆందోళన డిఎస్సీ విషయంలో కొనసాగుతుందన్నారు. పోలీసులకు బెదిరిపోయే రకం తాము కాదన్నారు. భయం తన రక్తంలో లేదని వ్యాఖ్యానించారు.వైకాంగ్రెస్ పార్టీ నియంత పాలనలో మెగా డిఎస్సీని దగా డిఎస్సీ చేసారన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా నిలబడితే అరెస్ట్ చేస్తున్నారు.మమ్మల్ని ఆపాలని చూసే మీరు ముమ్మాటికి నియంతలే, 23వేల పోస్టులు భర్తీ చేస్తామనిచెప్పి, కేవలం 6వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు.వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలన్నారు. సీనియర్ నేత గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ రాత్రి నుంచి పోలీసుల దమన కాండ కొనసాగుతుంది. అక్రమంగా కేసులు పెడుతున్నారు. పార్టీ కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్ట్ చేస్తున్నారు. జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో షర్మిల దీక్ష కొనసాగుతుందన్నారు.షర్మిల దీక్షకు తమ మద్దతు ఉంటుందని సిపిఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ స్పష్టం చేసారు. సిఎం జగన్ మోసాలతో కాలక్షేపం చేస్తున్నారన్నారు.చలో సచివాలయం నిర్వహించి తీరతామన్నారు. ఉదయం నుంచి ఆంధ్రరత్న భవన్ వద్ద పోలీసులు మోహరించి ఉన్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షర్మిల ఇతర నాయకులను అరెస్ట్ చేసారు. కార్యకర్తల తీవ్ర ప్రతిఘటన నడుమ షర్మిలను పోలీసు అరెస్ట్ చేసి ప్రత్యేక వాహనంలో తీసుకుని వెళ్లారు. ఈ సందర్భంలో షర్మిల వాహనం మెట్లు ఎక్కుతూ రెండుసార్లు కిందపడ బోయారు. పోలీసులు ఆమెను చాకచక్యంగా కిందపడకుండా వాహనంలోకి ఎక్కించారు.

ఇది గమనించి కార్యకర్తలు రెచ్చి పోయి పోలీసులపైకి దూసుకుని వచ్చారు.కాంగ్రెస్ నేతలు వారిని వారించి వెనక్కి పంపారు.పోలీసులు షర్మిలతో సహా కాంగ్రెస్ నేతలకు 151 నోటీసు ఇచ్చి విడిచిపెట్టారు.బయటకు వచ్చిన తరువాత పోలీసు అరెస్ట్ చేసిన సందర్భంలో జరిగిన తోపులాటలో నా చేతికి గాయమందని షర్మిల తెలిపారు.తనను అరెస్ట్ చేయించిన వారి అంతు చూస్తానని హెచ్చరించారు.

# 'స్వాముల' కోల్డ్‌వార్

>>గోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు రమణ దీక్షితులు వ్యవహారంపై తీవ్రంగా మండిపడ్డారు. మాజీ అయిన ఆలయ ప్రధాన అర్చకునికి ప్రస్తుత వైసిపి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి గౌరవ ప్రధానఅర్చకులుగా ఐదేళ్ళక్రిందట నియమించిందని, అయితే ఆయన ఆయన కుమారులు ఎవరూ విధులకు రావడం లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. వేతనాలు మాత్రం తీసుకుంటున్నారని చెప్పారు. అయితే సోషల్‌మీడియాలో వీడియో గొంతు తనది కాదని రమణదీక్షితులు ఇప్పటికే వివరణ ఇచ్చారు. అయినా వీడియోపై పూర్తిస్థాయిలో సమగ్రదర్యాప్తుకు టిటిడి కూడా ముందడుగు వేస్తోంది. ఇప్పుడు తిరుమల ఆలయ అర్చకులు, జీయంగార్లు కూడా కలసి మాజీ ప్రధాన అర్చకునిపై యుద్ధం ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి.2019లో టిటిడిలో ఆలయ అర్చకులు పదవీవిరమణ చేయాల్సిందేనని అప్పటి టిటిడి పాలకమండలి తీర్మానం చేసి, ఆ స్థానంలో ఉన్న మరికొందరిని ఆలయ ప్రధాన అర్చకులూగా నాలుగు కుటుంబాలనుండి నియమించిన విషయం విదితమే. దీన్ని జీర్ణించుకోలేని రమణదీక్షితులు అప్పట్లోనే వైఎస్సార్సీ అధినేత జగన్‌ను కలిసి ఆలయంలో తవ్వకాలు, ఇంకా కొన్ని బలమైన ఆరోపణలు గుప్పించిన విషయం విదితమే. సాక్షాత్తు దేవుని చెంత నిత్యకైంకర్యాలు, సేవలు చేసే ఆలయ అర్చకులు భక్తులకు దేవునితో సమానంగానే భావిస్తారు. తమ స్వహస్తాలతో దేవుని రూపాన్ని తాకి ఆయన సేవలో తరించే స్వాములకు కూడా భక్తులు అంతే గౌరవం,భక్తిబావం చూపుతారు. ఆలయాల్లో అర్చకులకు కూడా సముచిత స్థానం కల్పించి ,తగిన విధంగా గుర్తింపునిస్తుంటారు. అయితే అందుకు భిన్నంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల ఆలయంలో అర్చకుల మధ్య వ్యాఖ్యలు ఎక్కడకు దారితీస్తాయనేది చూడాల్సిందే.

### ఎస్ఐ బ్యాక్ ల్యాగ్ పోస్టుల భర్తీపై సిఎస్, డిజిపిలకు హైకోర్టు నోటీసులు

**విజయవాడ.ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్ఐ నియామకాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ దాఖలైన ఫిర్యాదుపై ఏపీ హైకోర్టు స్పందించింది.ఇందుకు సంబంధించిఇ సాధారణ పరిపాలనాశాఖ ముఖ్య కార్యదర్శి ,హోంశాఖ ముఖ్య కార్యదర్శి,. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏపీ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు చైర్మన్, డీజీపీలకు నోటీసులు హైకోర్టు జారీ చేసింది.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్,జస్టిస్ ఆర్.రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్ఐ నియామకాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మహిళలకు చెందిన 246 బ్యాక్‌ల్యాగ్ పోస్టులను భర్తీ చేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు అనుముల వంశీకృష్ణ పిల్ దాఖలు చేసారు. దీనిపై హైకోర్టులో విచారణ జరిగింది. పిటిషనర్ తరపున న్యాయవాది మాదాసు జయప్రకాశ్ వాదనలు విన్పించారు.గతంలో ఎస్ఐ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినప్పటికి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయలేదన్నారు.

# ఇక 'పరీక్షా' కాలం

>> బాలురు, 3,05,153 మంది బాలికలు హాజరవుతారన్నారు. 6,23,092 లక్షల మంది విద్యార్థులు 3473 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాస్తారన్నారు. వీళ్ల కాక రీ ఎన్రోల్ చేసుకున్న 1,02,958 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. ఈ పరీక్షల పర్యవేక్షణకు 683 మంది సిట్టింగ్ స్క్వాడ్స్,156 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసామన్నారు.ఓపెన్ స్కూళ్లకు సంబంధించి ఇంటర్ పరీక్షలు మార్చి18 నుంచి 26వరకు మధ్యాహ్నం 2,30గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు జరుగుతాయని తెలిపారు.వీరి కోసం 176 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు76572 మంది పరీక్షలు రాస్తారన్నారు.ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలు 327 కేంద్రాల్లో జరుగుతాయని తెలిపారు. 34635 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు. టెట్ పరీక్షలు 120 కేంద్రాల్లో జరుగుతాయన్నారు. 279685 మంది హాజరవుతారన్నారు. గతరెండేళ్ళగా పూర్తి కట్టుదిట్టమైన చర్యలతో పకడ్బందిగా పరీక్షలను నిర్వహించినట్లే ఈసారి కుడా పరీక్షలను నిర్వహించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి మరోసారి అన్ని సక్రమంగా ఉన్నట్లుగా నిర్ధారించుకోవాలని సూచించారు.కింది స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అధికారులంతా పూర్తి సమన్వయంతో వ్యవహరించాలన్నారు.పాఠశాల విద్యా ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, ఇంటర్మీడియట్ విద్యా కమీషనర్ సౌరబ్ గౌర్, పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, విద్యాశాఖకు సంబంధించిన అధికారులు పి.పార్వతి,డాక్టర్ కెవి శ్రీనివాసుల రెడ్డి,దేవానందరెడ్డి, డాక్టర్ మేరీ చంద్రిక,నాగేశ్వరరావు,ఎంవి కృష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిడిపి, జనసేన బహిరంగ సభలు

>> జనసేనాధిపతి పవన్‌కళ్యాణ్‌లు పాల్గొంటారని నాయకులు తెలిపారు. ఇంకా ఈసమావేశంలో ఉమ్మడి మానిఫెస్టో రూపకల్పన, ఎన్నికల ప్రచారం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై ఇరుపార్టీల నాయకులు చర్చలు జరిపారు. డ్వాక్రా రుణమాఫిపై సుదీర్ఘంగా చర్చించారు. వాలంటీర్ల వ్యవస్థను కట్టడి చేసేందుకు ఇరుపార్టీలు ప్రత్యేకంగా దృష్టిసారించాయి. వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా పెట్టాలని రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు వాఖ్యలపై నాయకులు స్పందిస్తూ వాలంటీర్లను పోలింగ్ ఏజెంట్లుగా నియమించ వద్దని ఎన్నికల కమీషన్ ఇప్పటికే స్పష్టం చేసిన అంశం చర్చకు వచ్చింది. ధర్మాన వాఖ్యలకు ఎన్నికల కమీషన్ దృష్టికి తీసుకెవెళ్లాలని సమావేశంలో తీర్మానించారు.నాదెండ్ల మనోహార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇక జగన్ పాలన అంతం కానున్నదన్నారు.ఆ పార్టీ వర్గాలో అపజయం భయం పట్టుకుందన్నారు. ఎన్నికల ప్రణాళికలో కొన్ని కొత్త అంశాలు చేర్చాలని నిర్ణయించారు.యనమల రామకృష్ణుడు,పయ్యావుల కేశవ్,నిమ్మల రామానాయుడు, తంగిరాల సౌమ్య, జనసేన తరపున కందుల దుర్గేశ్, బొమ్మి నాయకర్, గోవిందరావు,యశస్విని హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య సమన్వయం, ఉమ్మడి కార్యాచరణ, ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనపై చర్చించనున్నారు.జిల్లాల్లో ప్రచార వ్యూహాల కూట్ మ్యాప్‌పైనా ఈ సమావేశంలో చర్చించారు.

## వారం – వర్జ్యం

తేది : 23-02-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.34, ఆశ్లేష రా.7.24
వ.ఉ.6.57–8.44, దు.ఉ.8.59–9.46
2) మ.12.53–1.40, శతభిష కార్తె
శుభసమయం ఉ.9.40–10.15
రాహుకాలం–ఉ.10.30–12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సుదూరప్రాంత ప్రయాణాలు సానుకూల పడతాయి. విందులో పాల్గొంటారు

**వృషభం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాదులలో అధిక శ్రమను కలిగి ఉంటారు. దైవదర్శనం.

**మిథునం:** సంజాయిషీలను ఇవ్వవలసి రావచ్చు. ఆర్థికంగా ఈ రోజు అనుకూలంగా ఉంటుంది.

**కర్కాటకం:** జీవితభాగస్వామితో విభేదాలు సమసి పోతాయి. క్రమశిక్షణకు అధిక ప్రాముఖ్యతనిస్తారు.

**సింహం:** ప్రభుత్వ పరంగా లాభించవలసిన అంశాలు ఓ కొలిక్కి వస్తాయి. వస్తు కొనుగోలు.

**కన్య:** సరికొత్త వ్యాపారాలు చేసే వారు సన్నిహితమవుతారు. మీ వ్యూహాలు ఫలిస్తాయి.

**తుల:** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. సభలలో పాల్గొంటారు.

**వృశ్చికం:** ప్రజా సంబంధాలు అధికంగా కలిగిన వ్యాపారస్తులకు అనుకూలం. రుణాలు చేస్తారు.

**ధనుస్సు:** విలువైన కాలాన్ని ఉపయోగించుకుంటారు. కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి.

**మకరం:** కీలక వ్యవహారాలలో సొంత నిర్ణయాలు శ్రేయస్కరం. ఆర్థిక స్థితిగతులు బాగుంటాయి.

**కుంభం:** సలహాలు సూచనలతో ఇతరులను మార్చలేమని తెలుసుకుంటారు. ధనలాభం.

**మీనం:** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. ఇష్ట దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కాం, హైదరాబాద్

23-2pg2exHMNWJQETC.qxd:23-2pg2exHMNWJQETC.qxd 1/1/02 7:42 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
23-2-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 23 పేజీలు: 16 వెల: 6.50

రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థులు మృతి

నౌక ఢీకొని భారీ వంతెన రెండు ముక్కలు

5లో




# రేషన్‌తో రాగిపిండి పంపిణీ

## మార్చి 1 నుంచి పౌర సరఫరాలలో పలు సంస్కరణలు

### చిరుధాన్యాలు, పౌష్టికాహారం సరఫరా

### మంత్రులు, అధికారులతో సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో పలు సంస్కరణలు తీసుకుని వచ్చామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. పౌరసరఫరాల శాఖ ప్రజలకు ప్రయోజనం కలిగించే రీతిలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేషన్‌ను ఇంటి వద్దకు పంపిణీ చేయడంతో పాటు అవసరమైన నిత్యావసర వస్తువులు చేస్తున్నట్లు తెలిపారు. రేషన్ లబ్దిదారులకు పౌష్టికాహార భద్రతకు పెద్దపీట వేస్తూ రేషన్‌తో పాటు రాగిపిండిని అందిస్తున్నామన్నారు ఈ కార్యక్రమాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ముందు వెనుకబడిన ఉత్తరాంధ్ర. రాయలసీమ జిల్లాల్లో బలవర్ధక ఆహారంగా రాగిపిండిని సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర పౌర సరఫరాల అధికారులతో సిఎం జగన్ రేషన్‌తో పాటు రాగిపిండిని అందించే అంశంపై గురువారం కీలక ఆదేశాలు జారీ చేసారు. ఇందుకు సంబంధించి ఆయన సివిల్ సప్లయిస్ మంత్రి కారూమూరి నాగేశ్వరరావు, అధికార యంత్రాంగంతో వర్చువల్‌గా మాట్లాడారు. మార్చి1 నుంచి కిలో ప్యాకెట్లు రూపంలో దీన్ని అందించనుంది. బహిరంగ మార్కెట్‌లో కిలో రాగిపిండి రూ.40పైనే పలుకుతుండగా ప్రభుత్వ లబ్దిదారులకు కిలో రూ.11కే పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోందన్నారు. తొలుత శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకగాపల్లి, విశాఖపట్టణం, రాయలసీమలోని వైఎస్సార్, అన్నమయ్య, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాలో అందుబాటులో తీసుకోచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో కార్డుకు ప్రస్తుతం ఇస్తున్న బియ్యంలో కిలో బియ్యంబదులు రాగులు/ జొన్నలను అందిజేస్తోంది. ఈ క్రమంలోనే కార్డుదారులు వాటిని మిల్లింగ్ చేసుకుని వినియోగించుకుంటున్నారు. ఇకపై లబ్దిదారులకు మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇలా చేయడం పౌరసరఫరాల శాఖ చరిత్రలో ఇదే ప్రథమం అన్నారు. రేషన్ లబ్దిదారులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడంలో భాగంగా స్థానిక రైతులకు సంపూర్ణ మద్దతు కల్పిస్తూ పౌరసరఫరాల సంస్థ రాగులు, జొన్నలు కొనుగోలుకు చర్యలు చేపట్టింది.

వ్యవసాయ ద్వారా రైతులు చిరుధాన్యాల సాగు వైపుకు తీసుకుని వెళ్తుందన్నారు. ఇందులో భాగంగానే రాయితీపై చిరుధాన్యాల విత్తనాలను అందిస్తోందన్నారు. కొర్రలు కొనుగోలుకు సైతం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మరీ మద్దతు ధరల జాబితాలో చేర్పించింది. కొర్రలకు మార్కెటింగ్ కల్పించే దిశలోను చర్యలు చేపట్టారు. కొర్రలు కోతలకు వచ్చే సమయంలో వాటిని రైతు భరోసా కేంద్రాలు ద్వారా సేకరించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇప్పుడు శ్రీసత్యసాయి, పార్వతీపురం మన్యం, అల్లూరిసీతారామరాజు జిల్లాల్లో రాగులు, అనంతపురం, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాల్లో జొన్న కొనుగోలును చేపడుతుంది. రైతు భరోసా



కేంద్రాలద్వారా ఈ-క్రాప్ ప్రామాణికంగా వ్యవసాయ క్షేత్రం నుంచే పంట ఉత్పత్తులు కొనుగోలు చేస్తూ రైతుకు బాసటగా నిలుస్తోంది, వాటిని ప్రాసెసింగ్ చేసి తిరిగి స్థానిక ప్రజలకు ఉపయోగపడేలా ప్రజా పంపిణీ వ్యవస్థ(పీడీఎస్) ద్వారా పంపిణీ చేస్తోందన్నారు. దీంతో పాటు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి రాగులను దిగుమతి చేసుకుంటుందన్నారు. ఈ ఖరీఫ్‌లో ఇప్పటి వరకు రాగులు, జొన్నలు కలిపి 6,500 టన్నులకుపైగా సేకరించింది. నంద్యాల జిల్లాలో జొన్నలు గురించి దిగుబడులు వచ్చాయన్నారు. డిమాండ్ ఉండటంతో అదనంగా >>2



గురువారం టెన్త్, ఇంటర్ తదితర పరీక్షలపై సమీక్షిస్తున్న విద్యా మంత్రి బొత్స సత్యనారాయణ

# ఇక 'పరీక్షా' కాలం

### ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలి: మంత్రి బొత్స

### ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్న 10,62,221 మంది

### టెన్త్ పరీక్షలకు 6,23,092 మంది హాజరు

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో టెన్త్, ఇంటర్, ఎపి టెట్, డిఎస్సీ పరీక్షల నిర్వహణకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పకడ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 1559 పరీక్షా కేంద్రాల్లో 10,62.221 మంది ఇంటరు పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే 47,921 మంది అధికంగా పరీక్షలకు హాజరవుతున్నారు. పరీక్షా కేంద్రానికి 100 మీటర్లు పమీపంలో 144 సెక్షన్‌ను అమలు చేయాలన్నారు. ఎక్కడ జిరాక్స్ షాపులు తెరవకూడదన్నారు. టెన్త్, ఇంటర్, ఎపిటెట్, డిఎస్సీ పరీక్షల నిర్వహణకు సంబంధించి గురువారం మంత్రి బొత్స సత్యనారాయణ సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయంనుంచి జిల్లా కలెక్టర్లు, పోలీసు, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ, విద్యుత్తు, తపాలా, ఎపిఎస్ఆర్టీసీ శాఖాధికారులతో వర్చువల్‌గా మాట్లాడారు. మార్చి ఆరంభం నుంచి పరీక్షల కాలమన్నారు.

దాదాపు 20లక్షల మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ఇంటర్ పరీక్షలతో పాటు టెన్త్ పరీక్షలకు పకబ్బంది ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ ఏడాది మార్చి 18 నుంచి మార్చి 30వరకు టెన్త్ పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం9.30కు టెన్త్ రెగ్యులర్ పరీక్షలు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 3,17,939 మంది >>2

# 'చలో సచివాలయం' ఉద్రిక్తం



షర్మిలను అరెస్టుచేసి తీసుకువెళుతున్న పోలీసులు

### పిసిసి చీఫ్ షర్మిల, పద్మశ్రీ, గిడుగు, తులసిరెడ్డి ప్రభృతులను అరెస్టుచేసిన పోలీసులు

### రాష్ట్రంలో నియంత పాలన : షర్మిల

### తోపులాటలో ఆమె చేతికి గాయం

### మెగా డిఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో ఆందోళన

**విజయవాడ,ఫిబ్రవరి22,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డీఎస్సీ ప్రకటించాలనే డిమాండ్‌తో "చలో సచివాలయం" కార్యక్రమానికి కాంగ్రెస్ పిలుపును ఇచ్చింది. ఈ క్రమంలో ఎపిపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సహా నేతలను పోలీసులు పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆంధ్రరత్న భవన్‌లో నిర్భందించారు. బుధవారం రాత్రి నుంచే షర్మిల కార్యకర్తలతో కలిసి, పార్టీ కార్యాలయంలో బసచేసి, నిద్ర చేసారు. ఆమెనుబయటకు రాకుండా భారీగా మోహరించారు. గురువారం పార్టీ కార్యాలయం వద్దకు రావాలని ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాలకు చెందిన నాయకులు గిడుగు రుద్రరాజు, తులసిరెడ్డి, మస్తాన్‌వలీలను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసుల వైఖరిని నిరసిస్తూ షర్మిల, పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, గిడుగు, మస్తాన్ వలీ. నరహరిశెట్టి నరసింహారావు సహా పలువురు నేతలు కార్యాలయం వెలుపల ఆందోళనకు దిగారు. వారికి మద్దతుగా సిపిఐ రాష్ట్రసమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ వెలుపల బైఠాయించి నిరసన తెలిపారు.

దీంతో ఆంధ్రరత్న భవన్‌వద్ద ఉద్రిక్తత నెలకొంది. బైఠాయింపులో పాల్గొనేందుకు వస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. వారిని అక్కడ నుంచి తరిమేపేందుకు ప్రయత్నించారు. దాంతో పోలీసులు, కాంగ్రెస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ క్రమంలో పోలీసులపై షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. తమ కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందిజరిగినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె ఉద్వేగంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కు, సమస్య లపై ఉద్యమించేందుకు అవకాశం లేదా?, మేము డిఎస్సీను >>2



టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశ దృశ్యం

# 28 నుంచి టిడిపి-జనసేన బహిరంగ సభలు

### సమన్వయ కమిటి సమావేశంలో నిర్ణయం

**విజయవాడ.ఫిబ్రవరి 22, ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్న టిడిపి-జనసేనపార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయి. ఎట్టి పరిస్థితుల్లో సిఎం జగన్ తిరిగి అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలనే తలంపుతో పనిచేస్తున్నాయి. రెండు పార్టీల నడుమ క్షేత్రస్థాయిలో కార్యకర్తల మధ్య అపోహాలున్నా తొలిగించి పొత్తులో ముందుకు అడుగుల వేస్తున్నారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యం ఉభయపార్టీలు ముందుకు సాగుతున్నాయి.

ఈ క్రమంలో గురువారం విజయవాడలోని ఓహోటల్‌లో టిడిపి-జనసేన సమన్వయకమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈనెల 28వతేదీ నుండి ఉమ్మడి బహిరంగసభలు నిర్వహించాలని నిర్ణయించారు. ముందుగా 28వతేదీ తాడేపల్లిగూడెంలో బహిరంగసభ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈసభలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, >>2

# టిటిడిలో ఆలయ 'స్వాముల' కోల్డ్‌వార్

### జీయంగార్ల వ్యవస్థను కించపరిచేలా మాజీ ప్రధాన అర్చకుని వ్యాఖ్యలంటూ ఆగ్రహం

**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వర స్వామిగా ఆవిర్భవించి వైఖానస ఆగమోక్తంగా పూజలందుకుంటున్నారనేది కోట్లాదిమంది హిందు భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢవిశ్వాసంతోనే ఆలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహించే ప్రధాన అర్చకులు, అర్చకులు, స్వాములు కూడా నిత్యం స్వామివారి సేవలో తరిస్తుంటారు. ఆలయంలో ఐదు సంవత్సరాల క్రిందట చోటుచేసుకున్న కొన్ని పరిణామాలు చిలికిచిలికి గాలివానగా మారినట్లు తాజాగా తిరుమల ఆలయంలో స్వామివారి కైంకర్యాల్లో కీలకంగా ఉన్న ప్రధాన అర్చకులు, ఓమాజీ ప్రధాన అర్చకుని మధ్య మాటల యుద్ధం కోల్డ్‌వార్‌గామారింది. ఏకంగా పోలీసుకేసు నమోదు చేసేవరకు పరిస్థితి దారితీస్తోంది. ఇందుకు బుధవారం సోషల్‌మీడియాలో మాజీ ప్రధాన అర్చకులు డాక్టర్ ఏవి రమణదీక్షితులు పేరుతో, ఆయన గొంతుతో ఉన్న ఓవీడియో హాల్‌చల్ చేయడం ఇప్పుడు హాట్‌టాఫిక్‌గామారింది. ఏకంగా టిటిడి అధికారులపై, ఆలయంలో నిత్యకైంకర్యాలు నిర్వహించే ప్రధాన అర్చకులు, పర్యవేక్షించే పెద్ద జీయంగారు, చిన్నజీయంగారులపై, ఆలయం లోపల తవ్వకాలు పేరుతో చేసిన వీడియో గుప్పుమంది. చివరకు సిఎం జగన్‌ను కూడా లక్ష్యంగా చేసుకుని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.

దీనిపై ఏకంగా బిసివై పార్టీనేత రామచంద్రయాదవ్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాకు లేఖరాసి సిబిఐ విచారణ కోరడం మరింతగా వివాదాస్పదంగా మారింది. ఇప్పుడు ఈసోషల్‌మీడియాలో వీడియో వివాదంతో తిరుమల ఆలయంలో ప్రధాన అర్చకులు, జీయంగార్లు, పోటు కార్మికులు మండిపడుతున్నారు. అర్చకులు ఆగ్రహంగా ఉన్నారు. రమణ దీక్షితులపై చర్యలు తీసుకోవాలని టిటిడికి విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు టిటిడికూడా అదేస్థాయిలో ఆయనపై పోలీసు కేసువరకు వెళ్ళాలని యోచిస్తుండటం మరో విశేషం. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు వేణు >>2



వార్త

నిజమైన బలం అనేది శారీరక శక్తికాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.

-మహాత్మాగాంధీ

# ఏదీ 'భూ' పరిష్కారం?

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడం తోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులుచేసి భూ యజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి గతంలో తెలంగాణప్రభుత్వం చేపట్టిన కొత్తరెవెన్యూ చట్టం ఇంకా సమస్యల వలయంలో నుంచి బయటపడలేకపోతున్నది. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ధరణి సమస్యల పరిష్కారాలపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేకంగా కమిటీని నియమించారు. కమిటీ దాదాపు రెండునెలలుగా అన్ని కోణాల్లో అన్ని వర్గాలను సంప్రదించి చర్చించి నివేదిక ఒకటి, రెండు రోజుల్లో ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధమైనట్లు వార్తలు అందుతున్నాయి. అయితే ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం ధరణిలో ఉన్న లోటుపాట్లను సవరించి సమస్యల పరిష్కారంవైపు అడుగులేస్తుందనే ఆశాభావంతో బాధితులు ఎదురుచూస్తున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణి పోర్టల్ కొందరు భూ యజమానులకు కొత్తకష్టాలు తెచ్చిపెట్టాయి. సంస్కరణలు, చట్టాలు ఏమి తెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? ఆ మేరకు వారికి నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు చేయాలి. అంతేకాదు వీటివల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరించాలి? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ గతప్రభుత్వం ఈచట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో భూ యజమానులు ఆది నుంచి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు చేసిన చిన్న చిన్న పొరపాట్లకు రైతులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా చేసుకోవడమేకాక ఎంతో వ్యయం చేసుకుంటున్నారు. రికార్డుల్లో అధికారులు చేసి పొరపాట్లకు ఆనాటి నుంచి ఇప్పటివరకు రైతులు ప్రభుత్వాల నుంచి పొందాల్సిన ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. అంతేకాదు భూముల విలువలు పెరిగిపోవడంతో ధరణిలో చేతివాటం ప్రదర్శించే కొందరు దళారులు ప్రవేశించి కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నాటి పటిష్టమైన చట్టం లేదనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936 నుంచి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ఆరంభించారు. నైజాం పరిపాలనలో హక్కుల నిర్వహణ కోసం భూమి హక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీ రూపొందించారు. ఆ తర్వాత హైదరాబాద్‌రాష్ట్రంలో భూహక్కుల రికార్డురెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరొక చట్టాన్నితెచ్చారు. ఇలా ఎన్నో మార్పులు చేర్పులుచేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమిహక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు రూపొందించారు. ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాదిఎకరాలు ఆక్రమణలకు గురైనా ఏమీచేయలేని నిస్సహాయకస్థితి. భూముల విషయంలో రాజుల మధ్యకొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూకామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనంకూడా ఈ పోరాటంలో పాలు పంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటదన్నది నిర్వివాదం. అధికారంలో పార్టీలు మారినప్పుడు, వారి ఆలోచనా ధోరణి మారినప్పుడల్లా చట్టాల్లో మార్పులు చేసుకుంటూ పోతున్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉందో? ప్రభుత్వ భూమిఎంత? అటవీ భూములు ఎంత? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనేచెప్పొచ్చు. ఇక పోడు భూముల సమస్య రావణ కాష్టంగానే రగులుతున్నది. వాటి పరిష్కారంవైపు అడుగులు వేస్తున్నట్లు ప్రకటిస్తున్నా సమస్య ఒక కొలిక్కిరాలేదనే చెప్పొచ్చు. 1971లో కేంద్ర ప్రభుత్వం భూగరిష్ట పరిమితి తీసుకురావడంతో భూముల విషయంలో కొంతకదలిక వచ్చిందని చెప్పొచ్చు. 1973 జనవరి ఒకటిన అప్పటి ఉమ్మడి రాష్ట్రప్రభుత్వం చట్టం చేసింది. కానీ ఆ చట్టాన్ని అమలు చేయడానికి రెండేళ్ల సమయం తీసుకొని 1975 జనవరి నుంచి అమలుకు శ్రీకారం చుట్టడంతో ఆ రెండేళ్ల వ్యవధిలో చాలామంది భూస్వాములకు తమభూములను సర్దుబాటు చేసుకునే అవకాశం దొరికింది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు చివరకు ఎనిమిదిలక్షల ఎకరాలభూమిని సేకరించినట్లు రికార్డుల్లో నమోదుచేసుకొని అందులో ఆరులక్షలనలభైవేల ఎకరాలను భూమిని స్వాధీనంచేసుకొని ఐదులక్షల తొంభై వేల ఎకరాలు పేదలకు పంపిణీ చేసినట్లు రికార్డుల్లో నమోదుచేశారు. అందులోఅధికశాతం కొండలు, గుట్టలు, సాగు యోగ్యంకానివే ఎక్కువగా ఉన్నాయి. సాగుయోగ్య మైన భూములు లేవనిచెప్పడం లేదు కానీ, వాటిపై ఎన్నో వివాదాలు ఉన్నాయి. ఇలా భూసంబంధమైన సమస్యలపై ఎన్నోచట్టాలు, మార్పులు చేర్పులు చేస్తూనే వచ్చారు. మొన్న గతప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ రికార్డుపరంగా బాగుందనిపించినా క్షేత్రస్థాయిలో భూయజమానులకు రకరకాల సమస్యలు తెచ్చిపెట్టాయి. నూతన ప్రభుత్వం నియమించిన కమిటీ క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి ప్రతిపాదనలు చేయాలి. పాలకులు ఏ నిర్ణయం తీసుకున్నా అన్నికోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. భూముల విషయంలో జోక్యం చేసుకొని చేతులే కాదు ఒళ్లుకాల్చుకున్న పెద్దలెందరో ఉన్నారు. అవన్నీ దృష్టిలో ఉంచుకోవాలి.



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్‌స్మిత్



నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

తిరుక్కురళ్

# హ్యాట్రిక్ విజయంపై మోడీ ధీమా ఏమిటి?

**బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపు కొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికా రం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలు పు ధీమాతో బిజెపి, అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికల ను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే.**



డాక్టర్ తిరునహరి శేషు

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ ఏ పార్టీకి విజయావకాశాలున్నాయి. ఏ పార్టీ ఎన్ని లోక్‌సభ స్థానాలను గెలువగలుగుతుంది. ఏ కూటమి అధికారంలోకి రాబోతుందనే అంశంపై దేశవ్యాప్తంగా విస్తృతమైన చర్చ జరుగుతుంది. గత రెండు దశాబ్దాల కాలంలో 2004 నుండి 2024 వరకు యూపీఏ, ఎన్‌డిఏ కూటముల మధ్య అధికార మార్పిడి జరిగిన నేపథ్యంలో రాబోయే లోక్‌సభ ఎన్నికలలో ఏపక్షం విజయం సాధించి అధికారంలోకి రాబోతుందనే విషయంపై ఆసక్తి నెలకొంది. మూడోసారి లోక్‌సభ ఎన్నికలలో విజయంపై బిజెపి ధీమాను వ్యక్తం చేస్తుంటే బిజెపి విజయాన్ని అడ్డుకోవడానికి 28 రాజకీయ పార్టీలతో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమిని ఏర్పాటు చేసింది. కానీ లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇండియా కూటమిలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే బిజెపి అడుగులు విజయంవైపుకి పడుతున్నట్లుగానే కనిపిస్తుంది. ఎన్నడూ లేనివిధంగా భారతదేశ రాజకీయాలలో విచిత్రమైన పరిస్థితి నెలకొని ఉన్నది. లోక్‌సభ ఎన్నికలు జరగక ముందే ఫలితాలు వెలువడక ముందే మోడీ గెలిచిన హ్యాట్రిక్ విజయం సాధించబోతున్నారనే ప్రచారం దేశవ్యాప్తంగా జరుగుతుందనే విషయాన్ని గమనించాలి. రాజకీయ విశ్లేషకులు మీడియా సంస్థ, ప్రీపోల్ సర్వేసంస్థలు కూడా మోడీ మూడోసారివిజయం సాధించబోతున్నారనే విషయాన్ని చెబుతుంటే మరొకవైపు రాబోయే లోక్‌సభఎన్నికలలో భారతీయ జనతాపార్టీ కూటమి 400కు పైగా లోక్‌సభ స్థానాలు గెలిచి మూడో పర్యాయం కూడా అధికారంలోకి రాబోతున్నామని మోడీ చెప్తున్నారు. గత పది సంవత్సరాలలో మేము సాధించిన విజయాలే మమ్మల్ని మరొకసారి గెలిపించబోతున్నాయి. ఇక ప్రతిపక్షాలు మరొక దశాబ్దం పాటు విపక్ష బెంచీలకే పరిమితం కావాలని మోడీ చివరి పార్లమెంటు సమావేశాలలో సభసాక్షిగా మాట్లాడారంటే గెలుపుపై భారతీయ జనతాపార్టీ ఎంత ధీమాగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన 272 లోక్‌సభ స్థానాలలో గెలవటం బిజెపికి పెద్దకష్టమేమి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఉత్తరప్రదేశ్, గుజరాత్ మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో 160 లోక్‌సభ స్థానాలుంటే గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి 140 లోక్‌సభ స్థానాలలో గెలుపొందింది. రాబోయే ఎన్నికలలో కూడా ఈ రాష్ట్రాలలో బిజెపి తనబలాన్ని మరొకసారి నిలబెట్టుకునే అవకాశాలే కనిపిస్తున్నాయి. (గత లోక్‌సభ ఎన్నికలలో ఈ రాష్ట్రాలనుండి బిజెపి99 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంది) కాబట్టి బిజెపి సునాయాసంగా మూడోసారి కూడా అధికారంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావలసిన మెజారిటీ మాత్రమేకాదు 400కి పైగా లోక్‌సభ స్థానాలు 50 శాతానికి పైగా ఓట్లుసాధించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకోవడం తోటే మూడోసారి అధికారంలోకి వస్తున్నామనే బలమైన సంకేతాన్ని ప్రజలలోకి పంపించడంలో బిజెపి విజయం సాధించినట్లుగానే కనిపిస్తుంది. లోక్‌సభ ఎన్నికలకు ముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరించినట్లుగానే కనిపిస్తుంది. 2023లో 28 పార్టీలతో ఇండియా కూటమి ఏర్పాటైనప్పుడు భారతీయ జనతాపార్టీకి జాతీయ స్థాయిలో ఒక బలమైన ప్రత్యామ్నాయం ఏర్పాటవుతుందనే ఆశలుకూటమి నేతలు కలిగించారు. ఇండియా కూటమి ఏర్పాటైన సందర్భంలో బలంగా కనిపించిన కూటమి కాంగ్రెస్‌పార్టీ వ్యవహారశైలి వలన కొత్త ఇండియా కూటమిలో చేరిన జనతాదళ్ యునైటెడ్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాది పార్టీ, ఆమ్



ఆద్మీ పార్టీలు ఇండియా కూటమితో కలిసి సమన్వయంతో పని చేయలేకపోతున్నాయి. కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఉత్తరప్రదేశ్‌లో జాట్ వర్గంలో బలమైన నేత రాష్ట్రీయ లోక్‌దళ్ అధ్యక్షుడు జయంత్ చౌదరి కూడా బయటికి వెళ్లిపోవడం, కూటమిలో బలమైన పార్టీలైన తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాది పార్టీ, వామపక్షాలు బలంగా ఉన్న బెంగాల్, ఢిల్లీ, పంజాబ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, కేరళ రాష్ట్రాలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో కూటమి బలహీనపడుతున్న ఛాయలు స్పష్టంగా కనబడుతున్నాయి. కూటమిలో పార్టీలను సమన్వయం చేసుకోవడంలో కాంగ్రెస్‌పార్టీ వైఫల్యం వలనఇండియా కూటమి ఒక బలమైన ప్రత్యామ్నాయమనే నమ్మకం ప్రజలకి కల్పించలేకపోయిందనే చెప్పాలి. 13 లోక్‌సభ స్థానాలు ఉన్న పంజాబ్‌లో ఇండియా కూటమి పార్టీలైన కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు విడివిడిగా ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంటే ఎన్డీయే కూటమి నుండి బయటకు వెళ్లిపోయిన శిరోమణి అకాలీదళ్ పార్టీని ఎన్డీయే కూటమిలో తిరిగి చేర్చుకొని కలిసిపోటీ చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందంటే బిజెపి రాజకీయ వ్యూహం ఎంత బలంగా ఉందో కాంగ్రెస్ రాజకీయ వ్యూహం ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇండియా కూటమిలోని పార్టీ బయటకి వెళ్లిపోతుండటం మరికొన్ని పార్టీలు ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంలో ఇండియా కూటమి బలహీనపడుతుంటే మరొకవైపు జనతాదళ్ సెక్యులర్ రాష్ట్రీయ లోక్‌దళ్ జనతాదళ్ యునైటెడ్, శివసేన చీలిక వర్గం, నేషనల్ లిస్టు కాంగ్రెస్‌పార్టీ చీలిక వర్గాన్ని కూటమిలో చేర్చుకొని ఎన్డీయే కూటమి బలపడుతుంటే ఎన్నికలకు యుద్ధం ప్రారంభం కాకముందే ఇండియా కూటమి ఓటమిని అంగీకరిస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ముఖ్యంగా మధ్యప్రదేశ్ రాజస్థాన్ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమి తరువాత ఇండియా కూటమిలోని పార్టీలకి కాంగ్రెస్‌పై నమ్మకం సన్నగిల్లడంతో కూటమి బలహీనపడిందనే చెప్పాలి. ఇండియా కూటమి ఏ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజలలోకి బలంగా తీసుకవెళ్లలేకపోవడం వలన కూటమిపై ప్రజలలో ఆదరణ పెరగలేదు నమ్మకం కలగలేదు. మణిపూర్ అల్లర్లు, రైతుల ఉద్యమాన్ని, ధరల పెరగుదలను, నిరుద్యోగ సమస్యను, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ లాంటి అంశాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచడంలో కానీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ఏఅవకాశాన్ని ఇండియా కూటమి ఉపయోగించుకోలేకపోవటం వలన కూటమి బలపడక పోగా మరొకవైపు ప్రభుత్వాన్ని బలహీనపరచలేకపోయింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో గెలుపు కోసం బిజెపి త్రిశూల వ్యూహాన్ని అమలు చేస్తుందనే చెప్పాలి. శతాబ్దాల కల అయిన రామ మందిర నిర్మాణం పూర్తి చేయటంతో పాటు, ప్రపంచంలోనే భారత్‌ని మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టే వికసిత్ భారత్ నినాదం ప్రజలలోకి తీసుకుపోవాలనేది మొదటి వ్యూహం అయితే ఇక రెండవ వ్యూహంలో భాగంగా ఇండియా కూటమిని సాధ్యమైనంతగా విచ్ఛిన్నం చేయటం. ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలను కూటమికి దూరంగా చేయటం. ఇండియా కూటమిలోని బలమైన పార్టీ నేతలైన లాలుప్రసాద్ యాదవ్ తేజస్వీ యాదవ్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా సంజయ్ రౌత్, శరత్‌పవార్, అభిషేక్ బెనర్జీ లాంటి నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడమే కాదు కూటమిలో బలమైన నాయకులను బిజెపిలో చేర్చుకోవటం లాంటి మూడవ వ్యూహాన్ని బిజెపి అమలు చేస్తుంది. అత్యంత వెనుకబడిన వర్గాల నాయకుడైన కర్పూరి ఠాకూర్‌కి రామమందిర నిర్మాణం కోసం రథయాత్ర చేసిన లాల్ కృష్ణ అద్వానీకి, దేశాన్ని ఆకలిబారి నుండి తప్పించి ఆహార ధాన్యాల ఉత్పత్తితో స్వయం సమృద్ధికి కారకుడైన హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్‌కి, రైతు, జాట్ నాయకుడు చౌదరి చరణ్‌సింగ్‌కి, ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడైన తెలుగుతేజం పీవీ నరసింహారావుకి భారతరత్న అవార్డు ప్రకటించడం కూడా భారతీయ జనతాపార్టీకి రాబోయే లోక్‌సభ ఎన్నికలలో కలిసివచ్చేఅంశమే. బిజెపి ఉత్తర భారతంలో ఉన్న తనపట్టుని యధాతథంగా నిలుపుకొని దక్షిణాదిన పుంజుకుంటే ఇప్పటివరకు దేశ చరిత్రలో 1984లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన 404 లోక్‌సభ స్థానాల చరిత్రను తిరగరాసి వరుసగా మూడు పర్యాయాలు అధికారం చేపట్టిన నెహ్రూరికార్డుని సమం చేయటం ద్వారా బిజెపి ఒక సరికొత్త ఇమేజ్‌ని తేవాలని సంకల్పంతో బిజెపి అగ్ర నాయకత్వం లోక్‌సభ ఎన్నికలకు సన్నిద్ధమవుతుంది. గెలుపు ధీమాతో బిజెపి, అపనమ్మకంతో అనైక్యత వ్యూహాలేమితో గందరగోళంగా ఇండియా కూటమి 18వ లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోబోతున్న సమయంలో ప్రజలు ఎలాంటి తీర్పు ఇవ్వబోతున్నారు. ఎవరికి అధికారం కట్టబెట్టబోతున్నారో ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే. •

# రైతు సమస్యలకు పరిష్కారం ఎప్పుడు?

ఎన్.సీతారామయ్య

దేశానికి అన్నం పెట్టె రైతన్న మరోసారి దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు సిద్ధమయ్యారు. అన్నదాతలపై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర చేస్తుంది. రైతుల ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేస్తుంది. కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు గాను నెల రోజులపాటు దేశరాజధానిలో 144 సెక్షన్ విధిస్తూ పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ప్రస్తుతం రైతులు, పోలీసుల మధ్య బీకర యుద్ధం జరుగుతుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ దేశ రాజధాని ఢిల్లీలో, ఢిల్లీ సరిహద్దుల్లో యేడాదిపాటు ఆందోళనలుచేసిన అన్నదాతలు ఇప్పుడు తమడిమాండ్ల సాధనకు మరోసారి హస్తినబాట పట్టేందుకు సిద్ధమయ్యారు. న్యూఢిల్లీ సరిహద్దులు పచ్చని పంటలు పండించే రైతుల ఉగ్రపద ఘట్టనలతో ఎర్రబారుతున్నాయి. పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌ల నుంచి పాతిక వేలమంది రైతులు అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ఐదువేల ట్రాక్టర్లతో ఆరునెలలు సరిపడా నిత్యావసర సరుకులు, ఇంధనం, ఇతరత్ర వస్తువులు పట్టుకుని దేశ రాజధానిని ముట్టడికి వచ్చారు. వారిని అడ్డుకోవడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసుకున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని ఢిల్లీలో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. రైతుల ఢిల్లీ ముట్టడి ఎంత బీషణంగాఉంటుందో 2020 నవంబర్ నుంచి 2021 నవంబర్ వరకు దాని సరిహద్దుల్లో సాగిన చరిత్రాత్మక ఆందోళనను గుర్తుకు తెచ్చుకొంటే తెలుస్తుంది. అప్పుడది ఢిల్లీకి సమాంతరంగా వెలిసిన ఉద్యమ నగరం అయింది. రైతులు తమ ట్రాక్టర్ల కిందే కాపురాలు పెట్టేశారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రభుత్వం పంట మీది, పంట భూమి మీది, రైతు ఆనవాళ్లు పూర్తిగా చెరిపివేసి వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తుల పాదాక్రాంతం చేయడానికి, తగిన చర్చ పెట్టకుండానే తెచ్చిన షుగర్ కోటెడ్ బిళ్ల



ల్లాంటి మూడు ముష్కర చట్టాలను అంతం చేసేవరకు ఆ ఉద్యమం ఆగలేదు. ఆ ఉద్యమంలో 700మంది రైతులు మరణించారు. అనేకమంది అన్న దాతలను అరెస్టు చేశారు. 2020 జనవరి 26రిపబ్లిక్ డే నాడు ఆందోళనకారుల్లో ఒక బృందం దారితప్పి ఎర్రకోట బురుజులకు చేరుకొన్న ఘట్టం సంచలనం సృష్టించింది. చిట్టచివరకు ఆ మూడుచట్టాలను ఉపసంహరిస్తున్నట్టు ప్రధాని మోడీ ప్రకటించక తప్పలేదు. ఆ సమయంలో ఆయన జాతికి క్షమాపణలు కూడా చెప్పుకొన్నారు. ఆ తర్వాత పార్లమెంట్‌లోనే ఆ మూడు చట్టాలకు ముగింపు పలికారు. అదే సమయంలో రైతులకు జరుగుతున్న ఇతర అన్యాయాలను తొలగించే విషయంలో చర్చల్లో వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదు. కనీస మద్దతు ధరల విధానానికి ప్రత్యేక చట్టం తీసుకురావడం అందులో ఒకటి. ఇంకా స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు వంటివి ఉన్నాయి. రైతులు అంత మహోద్యమం జరిపినా వారి దయనీయస్థితి ఇప్పటికీ మారలేదు. కొనబోతే కొరివి, అమ్మబోతే అడవి మాదిరిగానే కొనసాగుతున్నది. రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామన్న వాగ్దానం ఎటుబోయిందో ఎవరికీ తెలియదు. ఉద్యమ సమయంలో రైతు ప్రతినిధులతో జరిపినచర్చల్లో ప్రభుత్వం ఆడినకపట నాటకం అంతా ఇంతా కాదు. తమ అపరిష్కృత సమస్యల విషయంలో, ప్రభుత్వానికి రైతులు అనేకసార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోవడంతో ఇప్పుడు దేశవ్యాప్తంగాగల సుమారు 200రైతుసంఘాలసంఘటిత శక్తితో ఢిల్లీకివచ్చారు. ఢిల్లీ అంతటా 144సెక్షన్ పెట్టారు. అప్పటి మాదిరిగానే ఢిల్లీలో బారికేడ్లు కఠిన ఆంక్షలు పెట్టారు. చర్చలు జరుపుతూనే అణచివేత చర్యలు తప్పవనే ప్రభుత్వం రైతులను హెచ్చరిస్తూఉండడం పరిష్కారానికి ఆస్కారం కలిగించేటట్టులేదు. రైతుల మహోద్యమాలు పదేపదే చోటు చేసుకొంటేగాని వారు మరింత సమైక్యతతో దేశ మంతటా ఒక పెనుశక్తిగా మారితేగాని వారిపై దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడి సాధిస్తున్న దోపిడీ అంతం కాదు. •

# ప్రజావాక్కు



## సుప్రీం తీర్పుతో ప్రజాస్వామ్యానికి గెలుపు

చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అక్రమాన్ని నిలువరించి, నిజమైన విజేతకు పట్టం కడుతూ సుప్రీం వెలువరించినతీర్పుఅభినందనీయం. ప్రజాస్వామ్యస్ఫూర్తికి ఆలంబన. జనవరి 30న జరిగిన ఆ ఎన్నికలో రిటర్నింగ్ అధికారి బహిరంగంగా, నిర్లజ్జగా నిబంధనల్నితోసిపుచ్చి, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్‌లకు చెందిన ఎనిమిది ఓట్లని ఉద్దేశ్యపూర్వకంగా చెల్లనివిగా ప్రకటించి అసలువిజేతను వెనక్కినెట్టాడు. పరాజిత బిజెపిఅభ్యర్థిని మేయర్‌గా ప్రకటించాడు. పట్టపగలు, వీడియోల సాక్షిగా బయటపడ్డ ఆ అన్యాయపు ఎన్నికను బిజెపివ శషభిషలు లేకుండా తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడు సుప్రీంకోర్టు 142ఆర్టికల్ ద్వారా తనకున్న అధికారాన్ని వినియోగించి ఆ ఎన్నిక చెల్లనేరదని చెప్పడమే కాకుండా రిటర్నింగ్ అధికారి రద్దు చేసిన ఓట్లను లెక్కలోకి తీసుకుని అసలు విజేతగా మేయర్‌గా ప్రకటించింది. తప్పు చేసిన అధికారిపై కన్నెర్ర చేసింది.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## నీటి ఎద్దడి

ఈ యేడాది సరిగా వర్షాలు పడకపోవడం, ఫిబ్రవరి నెల నుండే ఎండలు దంచికొడుతుండడంతో భూగర్భజలాలు అడుగంటి నీటి ఎద్దడి ఏర్పడుతుంది. దాదాపు చాలా బోర్లు ఎండిపోతున్నాయి. దీంతో నీటి కోసం ఇబ్బంది పడాల్సి వస్తుంది. మున్సిపల్ పట్టణాల్లో రోజు విడిచి రోజు నల్లా నీరువస్తున్నప్పటికీ ఏమాత్రం సరిపోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో వేసవి తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో నీటి సమస్య తీవ్రం అయ్యే అవకాశం ఉంది. వేసవి పూర్తయ్యేవరకు రోజు నల్లాలు ఇచ్చి నీటి సమస్యను పరిష్కరించాలి. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## బిటి రోడ్డు వేయాలి

జోగులాంబ గద్వాల జిల్లా విఠలపురం నుంచి సాతర్ల దాకా ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి. ఈ మార్గం గుండా చాలా మంది రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది మట్టి రోడ్డు కావడంతో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారు. కాబట్టి ప్రజా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని, ఈరోడ్డును బిటి రోడ్డుగా మార్చాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాలజిల్లా

## జాతర కమర్షియల్ అయిందా?

దాదాపు కోటి మందికిపైగా హాజరయ్యే మేడారం సమ్మక్క సారలమ్మ జాతర పూర్తిగా కమర్షియల్ అయిందని పలువురు తమ సోషల్ మీడియా వేదికల్లో అభిప్రాయపడుతున్నారు. 2020 సంవత్సరం కన్నా ముందు కూడా 50 లలోపు భక్తులు హాజరయ్యే మేడారం జాతరకు 2020 నుండి ఈ భక్తుల సంఖ్య కోటికి చేరింది. దీనికి కారణం సమ్మక్క సారలమ్మలపై ఉన్న అపార నమ్మకం, విశ్వాసం, కోరిన కోరికలను తీర్చే తల్లులుగా ప్రచారం అయింది. ప్రధానంగా కోటికిపైగా భక్తులు వచ్చే ఇక్కడికి వేలసంఖ్యలో బాటరీఆఫ్ ట్యాప్స్, మరుగుదొడ్లు, వైద్యశిబిరాలను ప్రభుత్వంకల్పించాల్సి ఉంటుంది. కేవలం ప్రభుత్వ నిధులపైనే ఆధారపడకుండా, మేడారంలో చిన్నచిన్న భూములను షాపింగ్ కాంపెల్స్‌గా మార్చి వాటిని వేలం వేస్తారు.

-కె.వెంకట రమణ, హైదరాబాద్

## ఆర్థిక వ్యవస్థ బలోపేతం

బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని సామాజిక ఆర్థిక కోణంలో చూడవలసిఉంది. ఎందుకంటే మహిళలు బస్సెక్కి కాలేజీలకో, ఉద్యోగానికో లేదా కూలి పనులకు వెళతారు. కరోనా సృష్టించిన విలయతాండవం తరువాత ఉపాధి కూలీలు మరింత విస్తృతం అయ్యారు. ఇది ఒకందుకు మంచిదే. మహాలక్ష్మిపథకంవల్ల మహిళల అక్షరాస్యతపెరగడంతోపాటు శ్రామిక శక్తిలోవారి వాటా పెరుగుతుంది. లేబర్ సర్వే రిపోర్ట్ ప్రకారం శ్రామికశక్తిలో మహిళావాటా 17శాతం మాత్రమే. అదే ప్రభుత్వ లెక్కలప్రకారం20శాతం. అది ఈ పథకంవల్ల ఇంకో 10 నుండి 15 శాతం పెరిగినా ఈ పథకం విజయవంతం అవుతుంది. ఆర్థిక శాస్త్ర పరిభాషలో వినియోగం పెంచడం మీదనే ఆర్థిక వ్యవస్థ గొప్పతనం ఆధారపడి ఉంటుంది. అయితే ఈ పథకం వల్ల వినియోగస్థాయి డిమాండ్ ఉత్పత్తి కూడా పెరిగి ఆర్థిక వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశం ఉంది.

-అవినాష్, జనగామ

## ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయాలి

హోమియో, ఆయుర్వేద వైద్యం నిర్లక్ష్యానికి గురవుతోంది. చాలా మంది డబ్బులు లేక హోమియో, ఆయుర్వేద వైద్యం వైపు వెళ్లడం లేదు. విశాఖ కెజిహెచ్‌లో ఇవి ఉన్నా నామ మాత్రంగా ఆయుర్వేదం దగ్గరకు వెళ్లితే చూడడం లేదు. ఆయుర్వేద వైద్యం చాలా ఖరీదైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆయుర్వేదం, హోమియో ఆస్పత్రులు ప్రారంభించాలి.

-వి.కనకమ్మ, విశాఖజిల్లా


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెంచే చర్యలు అవసరం

అనిల్ మేర్జ

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరుగుతున్న విద్యార్థుల బలవన్మరణాలు విద్యార్థి వర్గాలను, పౌర సమాజాన్ని తీవ్రమైన ఆందోళనలకు గురి చేస్తున్నది. ఒకనాడు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే అధికంగా జరిగిన ఇటువంటి తరహా ఘటనలు నేడు నిరుపేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వపాఠశాలలు, గురుకులాలకు సైతం విస్తరించాయి. ఇటీవల సూర్యాపేట జిల్లాలోని గురుకులపాఠశాలలో వారం రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. అంతకుముందు భువనగిరి జిల్లాలోని గురుకులంలో ఒకే గదిలో ఇద్దరు విద్యార్థినులు ఆత్మహత్య చేసుకోవడం, కామారెడ్డి జిల్లాలోని గురుకులంలో ఒక విద్యార్థి, మహబూబ్‌నగర్ గురుకులంలో మరొక విద్యార్థి, హైదరాబాద్‌లో ప్రైవేట్ కళాశాలలో ఒత్తిడి తట్టుకోలేక ఇద్దరు ఇంటర్మీడియేట్ విద్యార్థులు, వరంగల్ ప్రైవేట్ యూనివర్సిటీలో ఒక విద్యార్థిని, గత సంవత్సరం ఇంటర్ ఫలితాల వెల్లడి తర్వాత ఎనిమిది విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడడం వంటి ఘటనలు చూస్తుంటే విద్యార్థులుఎంతటి మానసిక సంఘర్షణలకు లోనవుతున్నారు అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. జాతీయ నేర నమోదు విభాగం 2023లో వెల్లడించిన గణాంకాల ప్రకారం ఒక్క 2022 సంవత్సరంలోనే దేశవ్యాప్తంగా 10 వేయిలకు పైగా 18 సంవత్సరాలలోపు చిన్నారులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2022లో జరిగిన ఆత్మహత్యల్లో దాదాపు ఎనిమిది శాతం విద్యార్థులవే. పైగా ఇందులో దాదాపు 24శాతం మంది విద్యార్థులు 9-10వ తరగతిలోపు చదువుతున్న చిన్నారులే. ఈ గణాంకాలు దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎంతటి విపత్కర పరిస్థితుల్లో ఉన్నారో తెలియపరుస్తున్నవి. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అంశాలలో విద్యార్థి ఆత్మహత్యలు సైతం ఒకటి. ఈ నేపథ్యంలో విద్యాసంస్థల్లో కౌన్సిలర్ల నియామకానికి సంబంధించిన అంశం మరొకసారి తెరమీదకు వచ్చింది. విద్యార్థుల్లో ఆత్మహత్యలకు గల ప్రధాన కారణం ఒత్తిడిని జయించలేకపోవడం అని అనేక సందర్భాల్లో నిరూపితమైంది. ప్రస్తుతం విద్యాబోధన విద్యార్థి కేంద్రంగా జరగడం లేదనేది నిర్వివాదాంశం. ముఖ్యంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు తమ మార్కెట్‌ను మరింతగా విస్తరించుకోవడం కోసం మార్కులు, ర్యాంకులే



ధ్యేయంగా విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతున్నాయి. తమ పిల్లలు మెరుగైన ఉద్యోగాల్లో స్థిరపడాలనే కోరికతో తల్లిదండ్రులు సైతం అందుకు సహకరిస్తున్నారు. కానీ విద్యార్థులు పడుతున్న మనోవేదనను ఇటు ఉపాధ్యాయులు, అటు తల్లిదండ్రులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారు. మెరుగైన ఫలితాలు రాకపోతే ఏమంటారో అని కొందరు, తల్లిదండ్రులు తమపై పెంచుకున్న ఆశలను నెరవేర్చలేకపోతున్నాం అని మరి కొందరు ఆత్మన్యూనత భావానికి లోనవుతున్నారు. విద్యార్థుల్లో మానసిక సంఘర్షణలను తొలగించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి విద్యాసంస్థలు తీసుకుంటున్న చర్యలు శూన్యంగానే కనబడుతున్నాయి. చాలా వరకు విద్యాసంస్థల్లో తాత్కాలికంగా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారే తప్ప స్థిరమైన ప్రణాళికలపై దృష్టి సారించడం లేదు. మారుతున్న పరిస్థితిలో ఉపాధిఅవకాశాలకు సంబంధించిన అంశాలను మాత్రమే పాఠ్యప్రణాళికల్లో చేరుస్తూ సామాజిక అంశాలు, మానవీయ విలువలు, జీవన నైపుణ్యాలు వంటి నిజజీవితానికి సంబంధించిన అంశాలను పూర్తిగా విస్మరిస్తున్నారు. దీంతో సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలో తెలియక, భావోద్వేగాలకు లోనవుతూ అర్థాంతరంగా అసువులు బాస్తున్నారు. పిల్లల్లో మానసికోల్లాసాన్ని పెంపొందించినప్పటికీ క్రీడలు చాలా విద్యాలయాల్లో కనుమరుగైనాయి. తరగతులను బట్టి స్కూల్ బ్యాగుల బరువుపై స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పట్టించుకునేవారే కరవైనారు. విద్యార్థుల వరుస ఆత్మహత్యల తర్వాత ప్రస్తుతం విద్యాలయాల్లో కౌన్సిలర్ల నియమించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన డిమాండ్ కాదు. గతంలో అనేక సంవత్సరాలుగా ఈ నియామకాలపై డిమాండ్ ఉన్నప్పటికీ ఎందుకో ప్రభుత్వాలు పెద్దగా ఆ దిశగా ఆసక్తి చూపలేదు. నిజానికి ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో విద్యార్థుల మానసిక స్థితిగతులపై నిత్యంపర్యవేక్షణ అవసరం. అప్పుడే విద్యార్థుల సమస్యలను ప్రాథమికస్థాయిలోనే గుర్తించి పరిష్కార మార్గాలను చూపగలుగుతాం. విద్యార్థుల్లో మనోధైర్యాన్ని పెంపొందించడంలో, మెరుగైన ఫలితాలను సాధించేలా వారిని ప్రేరేపించడంలో కౌన్సిలర్లు ప్రధానమైన భూమిక పోషిస్తారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యార్థులే కేంద్రంగా విద్యాబోధన జరిగేలా విధానాలను రూపొందించి అమలుపరచాలి. జీవన నైపుణ్యాలు, మానవీయ విలువలతో కూడిన అంశాలను పాఠ్యాం శాలలో చేర్చి ప్రాథమిక దశనుండే స్వతహాగా తమ సమ స్యలను తామే పరిష్కరించుకునేలా విద్యార్థులను సన్నద్ధం చేసినప్పుడే విద్యార్థుల సమ్మిళిత అభివృద్ధి సాధ్యపడుతుంది. •

23-2pg5exH.qxd:23-2pg5exH.qxd 1/1/02 6:02 AM Page 1



# సార్వత్రిక సమరానికి 26 లక్షల సిరా సీసాలు ఆర్డర్

## 60 యేళ్లుగా ఒకే సంస్థకు బాధ్యతలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** దేశంలో సార్వత్రిక సమరానికి సమయం దగ్గరపడుతోంది. మరో రెండు మూడు వారాల్లో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ వెలువడే అవకాశాలు ఉన్నాయి. లోక్‌సభతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో కేంద్ర ఎన్నికల కమిషన్ ఏర్పాట్లు మొదలు పెట్టింది. పోలింగ్ రోజు ఓటర్ల ఎడమచేతి చూపుడు వేలికి పెట్టే సిరా కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చింది. ఈ సిరాను కర్ణాటక ప్రభుత్వం రంగ సంస్థ మైసూరు పెయింట్స్ అండ్ వార్నిష్ లిమిటెడ్ తయారుచేస్తోంది. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం మొత్తం 26 లక్షలకుపైగా ఇంకు సీసాలను తయారు చేసే బాధ్యత మైసూరు పెయింట్స్ తీసుకుంది. దేశంలో 1962 నుంచి ఎన్నికల కమిషన్ కోసం సిరాను ఇదే సరఫరా చేయడం విశేషం. ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నాడనటానికి రుజువుగా ఎడమచేతి చూపుడు వేలుపై సిరా వేస్తారు. ఇసి ఆర్డర్ గురించి మైసూరు పెయింట్స్ ఎండి మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ మొత్తం 26.5 లక్షల సిరా సీసాలు ఇసి ఆర్డర్ చేసిందని, ఇప్పటివరకు వాటిలో 60 శాతం రాష్ట్రాలకు పంపామని తెలిపారు. దాదాపు 24 రాష్ట్రాలకు వీటిని అందచేశామని, మిగతా ఆర్డర్ ప్రక్రియ మార్చి 20 నాటికి పూర్తవుతుందని వివరించారు. ఏప్రిల్, మే నెలలో జరగనున్న సాధారణ ఎన్నికల కోసం 12 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ సిరాను ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్‌కు చెందిన నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ అభివృద్ధి చేసింది. సాధారణంగా చర్మంపై సిరాను పూసినప్పుడు మూడు రోజులు వరకు చెరిగిపోదు, కానీ వేలిగోరుపై కొన్నివారాల పాటు ఉంటుంది. కరోనా సమయంలో ఎన్నికలేతర ప్రయోజనా కోసం ఉపయోగానికి ఇసి అనుమతించింది. కొవిడ్ మహమ్మారిని నియంత్రణ చర్యల్లో భాగంగా క్వారంటైన్‌లో ఉన్న వారిని గుర్తించడానికి కొన్ని రాష్ట్రాలు ఈ సిరాను వినియోగించాయి.

10 ఎంఎల్ వయల్ దాదాపు 700 మందికి ఉపయోగించవచ్చు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో సుమారు 1,200 మంది వరకూ ఉంటారు. గతంలో సిరాను గాజు సీసాల్లో సరఫరా చేసేవారు, ప్రస్తుతం ప్లాస్టిక్ బాటిళ్లు వాడుతున్నారు. లక్షద్వీప్‌లో కనిష్టంగా 57,500 మంది ఉన్నారు. దీంతో అత్యధిక ఆర్డర్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఇవ్వగా అత్యల్పంగా లక్షద్వీప్ నుంచి వచ్చినట్లు ఇర్ఫాన్ తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఓటరు ఎడమచూపుడు వేలు లేనటయితే ఎడమ చేతిపై ఉన్న ఇతర వేలిపై సిరా వేయాలి. వేళ్లు లేనప్పుడు కుడిచేయి అంత్యభాగాలపై వేయాలి.

ఎన్నికల్లో దొంగ ఓట్లు నిలువరించడానికి సిఎస్ఐఆర్ సాధించిన తొలి విజయాలలో ఇది ఒకటి. చెరిగిపోని సిరాను రూపొందిచడంపై 1950లలో రసాయన శాస్త్రవేత్తలు పరిశోధనలు ప్రారంభించారు. తర్వాత నేషనల్ రిసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా పేటెంట్ పొందారు. కెనడా, ఘనా, నైజీరియా, మంగోలియా, మలేషియా, నేపాల్, దక్షిణాఫ్రికా, మాల్దీవులతో సహా 25 కంటే ఎక్కువ దేశాలకు ఈ సిరా ఎగుమతి అవుతోంది. అయినప్పటికీ వివిధదేశాలు సిరావాడకంలో వేర్వేరు మోడల్స్‌ను అనుసరిస్తాయి. కస్టమర్ స్పెసిఫికేషన్‌ల ప్రకారం కంపెనీ సిరాను సరఫరా చేస్తుంది.



# యువరైతు మృతిపై హత్యకేసు నమోదుచేయాలి

## పాటియాలాలో రైతు సంఘాల నేతల డిమాండ్

**పాటియాలా, ఫిబ్రవరి 22:** రైతు ఆందోళనల్లో చనిపోయిన రైతు సుభకరణ్‌సింగ్ మృతికి ప్రభుత్వమే బాధ్యతవహించాలని, వెంటనే భటిండా రైతు మృతికి కారకులైనవారిని అరెస్టుచేయాలని, హత్యకేసును నమోదుచేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. హర్యానా పోలీసులు సింగ్రూర్‌జింద్ సరిహద్దులో చేసిన అతిచేష్టల్లో యువరైతు చనిపోయాడని వారుఆరోపించారు. రైతు నాయకుడు జగ్‌జీత్‌సింగ్ దల్లేవాల్, సర్వన్‌సింగ్ పాంధేర్‌లు అదనపు డిజి, ఇతర పోలీస్ అదికారులను కలిసి హత్యకేసు నమోదుచేయడంతో పాటు కారకులైనవారిని వెంటనే అరెస్టులు చేయాలని డిమాండ్‌చేసారు. పంజాబ్‌ప్రభుత్వం వెంటనే హర్యాని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, 25నుంచి 30కిపైగా ట్రాక్టర్ ట్రాలీలను ధ్వంసంచేసారని వారు ఆరోపించారు. హర్యానా సరిహద్దుల్లోకి వచ్చినవెంటనే వీటిని కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వ ఉత్తర్వులతో ధ్వంసంచేసారని అన్నారు. ఒక రైతు చనిపోగా 12 మంది హర్యానా పోలీసులు కూడా తీవ్ర గాయాలపాలయ్యారు. ఖానౌరి సరిహద్దు ప్రాతంలో ఈసంఘటన చోటుచేసుకుంది. పాటియాలాలో పాంధేర్ మాట్లాడుతూ హర్యానా సెక్యూరిటీ సిబ్బంది పంజాబ్ సరిహద్దుల్లోపికి ప్రవేశించి మరీ రైతులపై విరుచుకుపడ్డారని, అందువల్లనే మా యువరైతు చనిపోయారన్నారు. ఐపిసి 302 కింద హత్యకేసు నమోదుచేయాలని రైతునేతలు డిమాండ్‌చేసారు. పోలీసు దాష్టీకానికి బలయిపోయిన యువరైతు సుభకరణ్‌సింగ్‌కు అమరవీరుని హోదా ఇవ్వాలని వారుపంజాబ్‌ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసారు. రైతు కుటుంబాలన్నీకూడా తమ ఇళ్లపై నల్లజెండాలు ఎగురవేయాలని, రైతు మృతికి సంతాపం తెలుపుతూ హర్యానా వైఖరికి నిరసన తెలపాలని వారు కోరారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మాట్లాడుతూ రైతు మరణానికి కారకులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేసారు. పోస్టుమార్టం నివేదిక తర్వాతకేసునమోదుచేస్తారని రైతునేతలకు హామీ ఇచ్చారు. ఎడిజిపి ఇంటెలిజెన్స్ జస్కరన్‌సింగ్, భటిండా జిల్లా పోలీస్ చీఫ్ హర్మాన్‌బీర్‌సింగ్ గిల్‌లు రైతు నేత దల్లేవాల్‌ను పాటియాలలో కలిసి చర్చలుజరిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలుచేయాలని, రైతులకు పింఛన్లు, రైతు కార్మికులకు పింఛన్లు ఇవ్వాలని, విద్యుత్ ట్యారిఫ్‌లు పెంచవద్దని, 2021 లఖింపూర్‌ఖేరి హింసాకాండలో బాధితులకు న్యాయంచేయాలని, అన్ని పోలీస్ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్‌చేసారు. గత ఆందోళనల్లో మృతిచెందిన రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలనివారు డిమాండ్ చేసారు.



# నౌక ఢీకొని భారీ వంతెన రెండు ముక్కలు

**చైనా, ఫిబ్రవరి 22:** చైనాలో వంతెనను భారీ రవాణా నౌక ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురు గల్లంతయ్యారు. గ్వాంగ్జు నగరంలోని పెరల్ నదిపై ఈ ప్రమాదం చోటు చేసుకొంది. గురువారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఈ నౌక ఫోష్‌మన్ నుంచి గ్వాంగ్జు వైపు ప్రయాణిస్తోంది. ఈ క్రమంలో మార్గమధ్యలో ఉన్న లిజింగ్షా వంతెనను బలంగా ఢీకొంది. ప్రమాదం జరిగిన సమయంలో ఈ నౌకలో ఎటువంటి లోడు లేదని వెల్లడయింది. ఆ సమయంలో వంతెనపై ట్రాఫిక్ తక్కువగా ఉన్నట్లు పేర్కొంది. ఈ ఘటనలో ఒక బస్సుతో సహా ఐదు వాహనాలు నదిలో పడిపోయాయి. ఇద్దరు వ్యక్తులు చనిపోగా, మరో ముగ్గురి ఆచూకీ గల్లంతైంది. ప్రమాదం అనంతరం ఈ నౌక వంతెన మధ్యే చిక్కుకుపోయింది. నదిలో పడిపోయిన బస్సులో కేవలం డ్రైవర్ మాత్రమే ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. దీనికి కారణమైన నౌక కెప్టెన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్వాంగ్జు నగరం నుంచి ఆరుగురు డ్రైవర్లతో కూడిన అత్యవసర సహాయక బృందాలు అక్కడికి చేరుకొన్నాయి. గాలింపు పూర్తయ్యాకే బాధితుల సంఖ్య తేలనుందని అధికారులు చెబుతున్నారు. పెరల్ నది పరీవాహక ప్రాంతం చైనాలోని రద్దీగా ఉండే జలమార్గాల్లో ఒకటి. ఈ ఘటన జరిగిన నౌకాశ్రయం దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రదేశం. వాస్తవానికి ఈ వంతెనను నౌకలు ఢీకొనే ముప్పు ఉండడంతో నిర్మాణంలో మార్పులు చేయాలని గతంలోనే నిర్ణయించారు. కానీ ఆ ప్రతిపాదన ముందుకు జరగలేదు.

# కాంగ్రెస్ ఆప్‌లమధ్య కొలిక్కివచ్చిన సీట్ల సర్దుబాటు

## గోవా, గుజరాత్, హర్యానా, పంజాబ్‌లపైనా కసరత్తులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసేందుకుగాను ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల ఒప్పందం కుదిరింది. ఢిల్లీ, గుజరాత్, గోవా, ఛండీఘర్‌ప్రాంతాలతోపాటు హర్యానాలో కూడా లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటును ఖరారుచేసుకుంటున్నది. గత ఏడాది ఆవిర్భవించిన ఇండియా కూటమితో చివరకు ఆప్ సర్దుబాట్లకు దిగింది. అయితే మరికొన్ని వివరాలు అందాల్సి ఉందని, బిజెపి మూడోసారి అధికారంలోకి రాకుండా ఉండాలంటే మరిన్ని పొత్తులు అవసరమని కూడా ఈరెండుపార్టీలు భావిస్తున్నాయి. అంతకుముందు ఢిల్లీలో కాంగ్రెస్, ఆప్ పార్టీల సర్దుబాట్లు పూర్తి అయ్యాయి. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ నాలుగుస్థానాల్లోను కాంగ్రెస్ మూడు స్థానాల్లోను పోటీచేసేందుకు నిర్ణయించాయి. ఇక ఛండీఘర్, మరో మూడు రాష్ట్రాలకు సంబంధించి ఒప్పందాలు జరగాల్సి ఉంది. ప్రధాని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆప్ రెండుస్థానాల్లో పోటీచేస్తుంది. భారుచ్, భావ్‌నగర్ స్థానాలను కోరుతోంది. బిజెపిలోని మన్సుక్‌భాయ్ వాసావా, భారతి సియాల్‌లు ఇక్కడ ఉన్నారు. పార్టీ ఇప్పటికే ఈ రెండుస్థానాలకు చైతర్ వైసావా, ఉమేష్‌భాయ్ మక్వానాలను ప్రకటించింది. అయితే గత లోక్‌సభ ఎన్నికల్లో ఆప్ ఇక్కడినుంచి అభ్యర్థులను పోటీకి నిలబెట్టలేదు. అయితే ఇపుడు పరిస్థితి మరికొంత మెరుగుపడింది. 2022లో సూరత్ స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిపోటీ ఇవ్వడంతోపాటు ఐదు సీట్లలో అసెంబ్లీ ఎన్నికల్లోకూడా తనప్రతాపం చూపించింది. కాంగ్రెస్ పార్టీ పరంగాచూస్తే 2017, 2022 స్థానాల్లో 60 అసెంబ్లీస్థానాలు నష్టపోగా 2009 నుంచి ఇప్పటివరకూ కనీసం ఒక్క లోక్‌సభస్థానం కూడా గెలవలేకపోయింది. ఒకప్పుడు 26 స్థానాల్లో 11 సీట్లను గెలిచిన పార్టీ ఇపుడు సత్తాలేకుండా పోయింది. 2014, 2019 రెండు పర్యాయాలు కూడా బిజెపి క్లీన్‌స్వీం చేసింది. ఇక ఛండీఘర్ పరంగాచూస్తే కాంగ్రెస్ పార్టీ ఛండీఘర్ ఒక్కస్థానంలోనే పోటీచేస్తుంది. ఇపుడు ఈస్థానం బిజెపిచేతిలో ఉంది. 2014నుంచి ఈ స్థానంలో కిరణ్‌ఖేర్ కొనసాగుతున్నారు. కాంగ్రెస్ నుంచి పోటీచేసిన పవన్‌కుమార్ బన్సాల్ గెలవలేకపోయారు.

హర్యానాలో కూడా ఆప్ ఒకస్థానంలో పోటీచేయాలని నిర్ణయించింది. గుజరాత్ తరహాలోనే బిజెపి హర్యానాలోకూడా గట్టి పట్టుతో ఉంది. మొత్తం 10స్థానాలను గెలుచుకుంది. 60శాతం ఓట్లు కూడాసాధించింది. కాంగ్రెస్ పార్టీ 29శాతం కంటే తక్కువ ఓట్లనే రాబట్టుకోగలిగింది. గత ఎన్నికల్లో ఆప్ పోటీచేయలేదు. రాష్ట్ర అసెంబ్లీకి కూడా గతంలో పోటీచేయలేదు. దీనివల్లనే బిజెపి 90స్థానాల్లో 40వరకూ గెలుచుకుంటే కాంగ్రెస్ 31 స్థానాల్లో గెలిచింది. ఇక గోవా పరంగాచూస్తే ఆప్ అంతకుముందే వెంజీ విగాస్ దక్షిణగోవానుంచి పోటీచేస్తారని ప్రకటించింది. ఇపుడు బెనౌలిమ్ ఎమ్మెల్యేను ఉపసంహరించి కాంగ్రెస్ పార్టీకి కేటాయిస్తోంది. 2019లో ఈస్థానంనుంచి ఫ్రాన్సిస్కో సర్దిన్హా గెలిచారు. ఉత్తరగోవా స్థానంలో ఎవరు పోటీచేస్తారన్నది తేలాల్సి ఉంది. పంజాబ్‌లో మాత్రం మొత్తం 13స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించింది.

# 'లఖ్‌పతి దీదీలు' దేశంలోనే అగ్రగామిగా ఎపి

## తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** గ్రామీణ ప్రాంత మహిళల స్వావలంబన కోసం కేంద్ర ప్రభుత్వం లఖ్‌పతి దీదీ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. గ్రామాల్లోని డ్వాక్రా మహిళలకు ఏడాదికి కనీసం లక్షరూపాయల స్థిరమైన ఆదాయాన్ని కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం దేశంలో లఖ్‌పతి దీదీలు సంఖ్య కోటి దాటింది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ వద్ద అందుబాటులో ఉన్న డేటా ప్రకారం 13.65 లక్షల మంది మహిళలతో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది. తర్వాతి స్థానాల్లో బీహార్, పశ్చిమబెంగాల్ ఉన్నాయి. ఈ జాబితాలో అట్టడుగున లక్షద్వీప్, అండమాన్ నికోబార్ దీవులు 242, గోవా 206 మంది ఉన్నారు. గతేడాది ప్రధాని మోడీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో గ్రామాల్లో 2 కోట్ల మంది మహిళలను లఖపతి దీదీలు చేయాలన్నదే తన కల అని ప్రకటించారు. ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రభుత్వం లక్ష్యాన్ని 3 కోట్లకు పెంచారు. దీనదయాళ్ అంత్యోదయ యోజన, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద అమలు చేస్తున్న పథకం లక్ష్యాన్ని మూడేళ్లలో చేరుకోవాలని నిర్దేశించారు. గ్రామీణ మహిళలకు శిక్షణ, ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్సింగ్, బ్యాంక్, క్రెడిట్ లింకేజీలతో సహాయం చేస్తుంది. తద్వారా వారు వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలలో సంవత్సరానికి రూ.1లక్ష స్థిరమైన వార్షిక ఆదాయాన్ని పొందుతారు. గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్ మాట్లాడుతూ 10 కోట్లకు పైగా కుటుంబాలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి మహిళల సామర్థ్యంలోని అభివృద్ధి అనే ప్రభుత్వం దార్శనికతను నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ డేటా ప్రకారం అతిపెద్ద రాష్ట్రమైన యుపిలో 6.68 లక్షలు, గుజరాత్‌లో 4.94 లక్షలు, తమిళనాడు 2.64 లక్షలు, కేరళలో 2.31 లక్షలు ఉండటం గమనార్హం. ఎపి, బీహార్, బెంగాల్ తర్వాత మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నిలిచాయి. రాజస్థాన్ 2.02 లక్షలు మంది లఖ్‌పతి దీదీలు ఉన్నారు. ఆసక్తికరంగా లడఖ్ వంటి చిన్న కేంద్రపాలిత ప్రాంతంలో 51,723 లక్షపతి దీదీలు ఉండగా, జమ్మూ కశ్మీర్‌లో 29,070 మంది మహిళలు ఉండటం గమనార్హం. ఈశాన్యప్రాంతంలో అసోం 4.65 లక్షల మంది మహిళలతో ముందంజలో ఉండగా మేఘాలయ, మిజోరం, మణిపూర్, నాగాలాండ్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. గత 10 సంవత్సరాలుగా స్వయం సహాయక సంఘాల నిరర్థక ఆస్తులు గణనీయంగా క్షీణించడానికి హ్యాండ్ హోల్డింగ్ చర్యలు కారణమని కేంద్రం పేర్కొంది. కిందిస్థాయి నుంచి స్వయం సహాయక సంఘాల సభ్యులతో అనుసంధానంలో బిజినెస్ కరస్పాండెంట్ సఖిస్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. వీరు ప్రస్తుతం డ్వాక్రా మహిళలకు బ్యాంకింగ్ లావాదేవీల్లో సహాయం చేస్తున్నారు.

# మాల్దీవుల్లోకి చైనా పరిశోధక నౌక!



**మాలె, ఫిబ్రవరి 22:** భారత్‌తో దౌత్య వివాదం కొనసాగుతున్న వేళ, చైనా పరిశోధక నౌక షియాంగ్ యాంగ్ హాంగ్-03 మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించింది. రాజధాని మాలె తీరంలో ఇది లంగరు వేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 4,300 టన్నుల బరువున్న ఈ నౌక హిందూ మహాసముద్రం అడుగు భాగంలోని ఉపరితలంపై పరిశోధన చేయనున్నట్లు తెలిసింది. ఫలితంగా ఇక్కడిసముద్ర జలాల్లో జలాంతర్గాముల సంచారానికి అవసరమైన మార్గాలను గుర్తించే అవకాశం బీజింగ్‌కు లభిస్తుందని నావికాదళ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశాయి. ఈ నౌక చైనాలోని థర్డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీకి చెందింది. సముద్రగర్భంలోని పరిస్థితులు, ఖనిజాన్వేషణ, ఇతర అంశాలపై పరిశోధనలు జరపడమే దీని ముఖ్య ఉద్దేశం. జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయలుదేరిన ఈ పరిశోధక నౌక త్వరలో మాలె తీరంలో నిలిచి ఉండనుంది. ఇది మరికొన్ని రోజుల్లో తమ జలాల్లోకి ప్రవేశించనుందని, అయితే ఇది ఎలాంటి పరిశోధనలు నిర్వహించదని మాల్దీవులు గత నెల ప్రకటించింది. అయినప్పటికీ, ఇప్పటికే శ్రీలంక వెళ్లిన తరహా నౌకలు వారి కార్యకలాపాలను జలాల వరకే పరిమితం చేయకుండా ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాయి. అవి మాల్దీవులు, శ్రీలకం మధ్యనున్న జలాల్లో జిగ్‌జాగ్ పద్ధతిలో కదలడంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. మాల్దీవులతో దౌత్య ఉద్రిక్తతలవేళ, హిందూ మహాసముద్రంలో చైనా ప్రభావం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ పరిశోధక నౌక కదలికల్ని భారత్ నిశితంగా గమనిస్తోంది. దళాలను ఉపసంహరించుకోనుంది.

# వెనిజులాలో బంగారం గని కూలి 23మంది మృతి

**కారాకాస్,ఫిబ్రవరి 22:** సెంట్రల్ వెనిజులాలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న ఓపెన్ పిట్ బంగారు గని అకస్మాత్తుగా కూలిపోయింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 23 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో సమీప ఆస్పత్రులకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. అంగొస్తురా మునిసిపాలిటీలోఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లాలోకా అనే ప్రాంతంలోని గనిలో గోడ కూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. బుల్లా లోకా అనే ప్రాంతానికి గనిలో గోడకూలిపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు 23 మంది మృతదేహాలను వెలికి తీశామని, మరో 11 మంది గాయపడినట్లు తెలిసిందని బొలివర్ రాష్ట్ర గవర్నర్ ఎంజెల్ మార్కానో అక్కడి మీడియాకు తెలిపారు. ఈ ప్రమాద ఘటనపై వెనిజులా ప్రెసిడెంట్ నికోలస్ మదురో స్పందించారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలాల కింద ఉన్నవారని గుర్తించి, రక్షించాలన్నారు. సివిల్ డిఫెన్స్ బృందాలను ఇప్పటికే పంపామని తెలిపారు. బొలివర్ గవర్నర్ ఎంజెల్ మార్కోనోతో మాట్లాడి, సహాయక చర్యలపై ఆరా తీసినట్లు ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం


## నలుగురు వైద్య విద్యార్థులు మృతి

**చెన్నై, ఫిబ్రవరి 22:** తమిళనాడులో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తిరువణ్ణామలై సమీపంలో ట్రాక్టర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. వైద్య విద్యార్థులు తిరువణ్ణామలై నుంచి తిండివనానికి కారులో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగంగా వస్తోన్న కారు, చిన్న కంగేయనూరు వద్ద అనూహ్యంగా ముందున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. అనంతరం కాలువలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతి చెందిన వైద్య విద్యార్థులను విల్లుపురం జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. వీరు తిండివనం మెడికల్ కాలేజీలో మెడిసిన్ చేస్తున్నట్లు ధ్రువీకరించారు.

స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించే ప్రయత్నాం చేశారు. అయితే అప్పటికే వారంతా చనిపోయారు. నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకని పోస్టుమార్టం నిమిత్తం తిరువణ్ణామలై ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదం ఎలా జరిగిందన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. తెల్లవారుజామున 3 గంటలకు జరిగిన ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో తీవ్ర అలజడి రేగింది. ప్రమాదంగురించి విద్యార్థుల కుటుంబాలకు పోలీసులు సమాచారం అందించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు.

# పుతిన్ వంటి అధ్యక్షులతో అణుయుద్ధ ముప్పు

## అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రవ్యాఖ్య



**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి నోరు జారారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన వల్ల అణుయుద్ధం రూపంలో మానవాళి మనుగడకు ముప్పు పొంచి ఉందన్నారు. బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కోలో విలేకరుల సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. 'పుతిన్‌లాంటి వెర్రివ్యక్తులు అధ్యక్షులుగా ఉన్నంతకాలం అణుయుద్ధం గురించి ఆందోళన చెందాల్సిందే. అలాంటి వ్యక్తులతో మానవాళి మనుగడకు ప్రమాదం. శుక్రవారం నుంచి రష్యాపై కొత్త ఆంక్షలు విధిస్తాం' అని బైడెన్ తెలిపారు. ఈ సమావేశంలో అమెరికా మాజీఅధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పైనా విమర్శలు చేశారు. రష్యా ప్రతిపక్ష నాయకుడు నావల్నీ మృతికి, తాను ఎదుర్కొంటున్న న్యాయపరమైన సమస్యలకు ముడిపెడుతూ ట్రంప్ మాట్లాడటాన్ని బైడెన్ తప్పుబట్టారు. పుతిన్‌పై బైడెన్ విమర్శలు చేయడం ఇదే తొలిసారి కాదు. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభమైన నాటి నుంచి పుతిన్ విధానాలపై బైడెన్ తీవ్రవిమర్శలు చేస్తూనే ఉన్నారు. పలు సందర్భాల్లో ఆయనను కసాయి, యుద్ధ నేరస్థుడిగా పేర్కొన్నారు. ఇటీవల అనుమానాస్పద రీతిలో జైలులో మృతి చెందిన రష్యా ప్రతిపక్ష నేత నావల్నీ మృతికి పుతిన్ కారణమని ఆరోపించారు. మరోవైపు ట్రంప్ కంటే బైడెన్ ఎంతోమేలని రష్యా అధ్యక్షుడు ఇటీవల వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

# గుల్‌మార్గ్‌లో మంచు బీభత్సం

## విదేశీయుడు మృతి, పలువురు గల్లంతు!

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని ప్రముఖ పర్యాటక కేంద్రం గుల్‌మార్గ్‌లో మంచు చరియలు విరిగిపడిన ఘటనలో ఓ విదేశీ పర్యాటకుడు మృతి చెందాడు. అతడిని రష్యా జాతీయుడిగా గుర్తించారు. మరికొందరు గల్లంతయినట్లు అధికారులు తెలిపారు. అయిదుగురిని కాపాడి, స్థానిక ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. ఆర్మీ, స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమైంది. దీనికోసం హెలికాప్టర్లను రంగంలోకి దింపారు.

స్థానికుల తోడు లేకుండానే విదేశీ పర్యాటకులు కొంగ్‌డొరి వాలు ప్రాంతంలో స్కీయింగ్ వెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని రోజులుగా కశ్మీర్‌ను మంచు కమ్మేసింది. హిమపాతం కారణంగా ఎత్తైన ప్రాంతాలతో పాటు లోయలు మంచుతో నిండిపోతున్నాయి. దీంతో స్కీయింగ్‌కు పేరుపొందిన గుల్‌మార్గ్‌కు పర్యాటకులు వెల్లువెత్తారు.

# సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు



**శ్రీనగర్, ఫిబ్రవరి 22:** జమ్మూకశ్మీర్ మాజీ లెఫ్టినెంట్ గవర్నర్ సత్యపాల్ మాలిక్ నివాసంలో సిబిఐ సోదాలు చేపట్టింది. గురువారం ఉదయం ఆయన నివాసంతో పాటు 30 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. కశ్మీర్‌లోని కిరు హైడ్రో ప్రాజెక్టుకు సంబంధించిన కేసులో ఈ తనిఖీలు చేపట్టారు. రూ.2,200 కోట్ల విలువైన కిరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్ట్ (హెచ్ఇపి) పనుల కేటాయింపులో అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న మాలిక్ అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. దాంతో ఏప్రిల్ 2022లో మాలిక్ సహా ఐదుగురు అధికారులపై సిబిఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గురువారం 100 మంది అధికారులు పలు నగరాల్లో సోదాలు చేపట్టారని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇక బిజెపికి చెందిన సీనియర్ నేత సత్యపాల్ మాలిక్, 2018 ఆగస్టు నుంచి 2019 అక్టోబర్ వరకు జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో తన వద్దకు రెండు దస్త్రాలు వచ్చాయని, వాటిపై సంతకం చేస్తే రూ.300 కోట్లు వస్తాయని తన కార్యదర్శులు చెప్పినట్లు గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. కాగా సిబిఐ సోదాలపై సత్యపాల్ మాలిక్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. కొద్ది రోజులుగా తాను అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నప్పటికీ, నా నివాసంపై నిరంకుశ శక్తులు దాడి చేస్తున్నాయి. ఈ సోదాల ద్వారా నాడ్రైవర్, సహాయ కుడిని వేధిస్తున్నాయి. ఇలాంటి వాటికి నేను అస్సలు భయపడను. నేను రైతులకు అండగా నిలుస్తాను. ఇవేమీ నన్నుఅడ్డుకోలేవు' అని వెల్లడించారు. గతంలో ఓ బీమా పథకం ఒప్పందానికి చెందిన అవినీతి కేసులో సిబిఐ, మాలిక్‌ను సాక్షిగా 5 గంటల పాటు విచారించింది. కిరు హైడ్రోఎలక్ట్రికల్ ప్రాజెక్ట్‌లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై చీనాబ్‌వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ మాజీ చైర్మన్ నవీన్ కుమార్ చౌదరితో పాటు ఎంఎస్ బాబు, ఎంకే మిట్టల్, అరుణ్ కుమార్‌మిశ్రా, పటేల్ ఇంజినీరింగ్ సంస్థపై కేసు నమోదయింది. 'కొనసాగుతున్న టెండరింగ్ ప్రక్రియను రద్దుచేసినతర్వాత రివర్స్ ఆక్షన్‌తో ఇ-టెండరింగ్ ద్వారా రీ-టెండర్ కోసం చీనాబ్ వ్యాలీ పవర్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ 47వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నప్పటికీ, అది అమలు కాలేదు.



విద్యార్థులకు గ్రాడ్యుయేట్‌లను అందిస్తున్న దృశ్యం

## దేశాన్ని శాసించేది ఒక్క సాంకేతిక పరిజ్ఞానమే

### -కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం తిరుపతి కేంద్రంగా మంజూరు చేసిన ఐఐటిని మరో పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి సమీపంలో ఏర్పాటు చేసి విద్యారంగంతోపాటు ఆధ్యాత్మిక రంగంలో కూడా రాణించేటట్లుచేయడం ముదావహమని కేంద్ర విద్యాశాఖ మంత్రి, స్కిల్ డెవలప్‌మెంట్‌శాఖధర్మేంద్రప్రదాన్ అన్నారు. తిరుపతి ఐఐటి 4,5వ ఉమ్మడి స్నాతకోత్సవ వేడుకలను గురువారం ఏర్పేడులోని ఐఐటి క్యాంపస్‌లో నిర్వహించారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ చేతులమీదుగా హాజరైన సభకు జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సంస్థకు చెందిన సజ్జన్ జిందాల్ అధ్యక్షత వహించగా డైరెక్టర్ సత్య నారాయణ స్వాగతం పలికారు. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ 2015లో పునాదిరాయి వేసుకున్న ఐఐటి శాశ్వతక్యాంపస్ నిర్మాణం పూర్తి చేసేందుకు చేసిన కృషిని వివరించారు. శాశ్వత క్యాంపస్‌లో ఏడాదిగా భారతదేశంలోనే నంబర్ 1 గా రాణించుటకు అధ్యాపకులు నిర్వహిస్తున్న అకడమిక్ కార్య కలాపాలను, పరిశోధనలను సభకు వివరించారు. భారతదేశంలోని పేరెన్నికగన్న ఐఐటిల సరసన చేరుటకు కృషి చేస్తున్నామని సభకు వివరించారు. సదుపాయాలు, సంప్రదాయాలు బాగు.. బాగు.. జె ఎస్ డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్, విద్యా సంస్థల గవర్నర్ల బోర్డు ఛైర్‌పర్సన్ సజ్జన్ జిందాల్ మాట్లాడుతూ తిరుపతి ఐఐటిని తీర్చిదిద్దడంలో కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చొరవ అనిర్వచనీయం అన్నారు. ఈసంస్థ అభివృద్ధికి కేంద్రప్రభుత్వం రూ.830కోట్లు మంజూరు చేయడం మౌళిక సదుపాయాలకు రూ.230కోట్లు విడుదల చేయడం గమనిస్తే ఈకేంద్ర విద్యాసంస్థను అభివృద్ది చేయుటకు చూపుతున్న శ్రద్ధ ఎంతచెప్పినా తక్కువే అన్నారు. అత్యాధునిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, సాంప్రదాయక వృత్తి మార్గాలకు అతీతంగా అన్వేషించడం ఉత్పత్తి ,ఆరోగ్య సంరక్షణ వ్యవసాయం, ఇంధనం వంటి విభిన్న రంగాల్లో సాంకేతిక పురోగతి జాతికి మేలుచేయడం కోసం ఉపయోగించడం అభినందనీయం అన్నారు. ఇది విశేషమైన విజయం అన్నారు. సాధనకు విద్యార్థులు అధ్యాపకులు సిబ్బందిని ప్రశ సించారు. ఇక్కడ ఉత్తీర్ణులైన విద్యార్థులు గొప్ప పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని దేశాని సేవచేయాలని ఆకాంక్షించారు. కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ మాట్లాడుతూ 355మంది విద్యార్థులకు బిటెక్ డిగ్రీలు, 106మందికి ఎం.టెక్ డిగ్రీలు, ఇద్దరికి డ్యూయల్ డిగ్రీలు, 74 ఎంఎస్సీ, 17 ఎంఎస్(పరిశోధన) డిగ్రీలు 21 పిహెచ్‌డిలు తన చేతులమీదుగా ఇవ్వడం గర్వకారణం అన్నారు. 2022లో అత్యుత్తమ అకడమిక్ పనితీరు కోసం బి.టెక్ ప్రోగ్రాంలో సౌమిత్రో వ్యాపారి రాష్ట్రపతిచే బంగారు పతకాన్ని అందుకోవడం మరియు కరిక్యులర్ మరియు ఎక్స్‌ట్రా కరిక్యులర్ పనితీరును ప్రదర్శించి ప్రభాత్‌రెడ్డి లంకిరెడ్డి గవర్నర్‌చే అవార్డు అందుకోవడం 22023లో అత్యుత్తమ విద్యాపనితీరుకోసం పనితీరు ప్రదర్శించి రాష్ట్రపతిచే బంగారు పతకం అందు కున్నారు. దేబీషీదాస్, మిస్టర్ నోబుల్‌సాజిలుకు రాష్ట్రపతి చేతులుగా బంగారు పతకాలు అందుకోవడం సంతోషమన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్‌లను అందించి ప్రశంసించారు. తప ప్రసంగంలో కాన్వొకేషన్‌ను మూసివేస్తున్నట్లు ఛైర్మన్, బిఓజి ప్రకటించారు.



## అంత రిక్షంలో ఇన్‌శాట్ 3డిఎస్ పనితీరు భేష్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఈ నెల 17న శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి జిఎస్‌ఎల్‌వి ఎఫ్14 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి చేరిన ఇన్‌శాట్ 3డిఎస్ ఉపగ్రహం పనితీరు సక్రమంగా ఉన్నట్లు ఇస్రో గురువారం ప్రకటించింది. భూకేంద్రాల నుంచి ఈ ఉపగ్రహంలోని ద్రవ ఇంజన్లను ఇప్పటికి నాలుగుసార్లు మండించినట్లు ఉపగ్రహం దిశ అనుకున్న స్థాయిలో జరుగుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఇప్పటికి నాలుగు సార్లు ల్యామ్ (ద్రవ ఇంజన్ అపోజి మోటార్)ను మండించినట్లు చెప్పారు. నిర్దేశించిన అపోజి కక్ష్యకు చేరుతుందని పేర్కొన్నారు. నిర్దేశిత జియో సింక్రనస్ కక్ష్యలో ఇన్‌శాట్ 3డిఎస్ ప్రవేశించిన కారణంగా ఈ నెల 28న మరో కీలక పరిశోధన జరుగుతుందని, అప్పటి నుంచి ఈ ఉపగ్రహం సేవలు భూకేంద్రాలకు అందు తాయని పేర్కొన్నారు. శ్రీహరికోటలో పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ రాకెట్లను నిర్మించడానికి రూపొందించిన అనుసంధాన భవనం 27న జాతికి అంకితం చేయనున్నారు. పిఎస్‌ఎల్‌వి ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటి (పిఫ్)ను షార్ అత్యంత ఆధునిక పద్ధతిలో నిర్మించారు. పిఎస్‌ఎల్‌వి తరహా రాకెట్ల నిర్మాణం మరింత వేగంగా జరిగేందుకు ఇది ఉపయోగపడుతుంది.

# తిరుమల సమాచారం


## ప్రజలకు శుభాలుకలగాలి:కేంద్రమంత్రి భగవత్‌కరద్



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడంతో మనసు ఎంతో సంతోషంగా ఉందని, స్వామి ఆశీస్సులతో ప్రజలకు అంతా శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు కేంద్రమంత్రి భగవత్‌కరద్ తెలిపారు. స్వామివారి దయతో అంతామంచిజరుగుతుందని ఆకాంక్షించారు. గురువారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలుఅందుకున్నారు. కేంద్రమంత్రి వెంట తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఉన్నారు.

## ఎంపి ఎన్నికల్లోనూ తెలంగాణాలో కాంగ్రెస్ సత్తాచాటుతాం

### - ఎంపి అనిల్‌కుమార్ యాదవ్



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణా ప్రజల ఆకాంక్షమేరకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటై, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, మళ్ళీ జరగనున్న ఎంపి ఎన్నికల్లో తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ సత్తాచాటుతామని ఎంపి అనిల్‌కుమార్‌యాదవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణాను ఇచ్చిందని, తెలంగాణా ప్రజల మనోభావాలను తెలుసుకునిపరిపాలన చేసేలా అన్ని విధాలా సహాయసహకారాలందిస్తుందని అన్నారు. గతంకంటే భిన్నంగా తెలంగాణాలో పాలన చేసి ప్రజల సంతోషాన్ని చూరగొంటుందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చేలా ఏఐసిసి అధిష్టానంలోని సోనియాగాంధీకి, రాహుల్‌గాంధీకి, మల్లిఖార్జున ఖర్గేకు తగిన శక్తిని ప్రసాదించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం ఆయన కుటుంబంతో కలసి తిరుమలకు చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పల్స్‌పోలియో విజయవంతం చేసేందుకు సన్నద్ధం కండి

### : వైద్యఆరోగ్యశాఖ ప్రధానకార్యదర్శి యంటి.కృష్ణబాబు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** నేషనల్ ఇమ్యూనైజేషన్ డే అయిన మార్చి 3వతేదీ దేశవ్యాప్తంగా నిర్వహించే పల్స్ పోలియోను మన రాష్ట్రం లో విజయవంతం చేసేందుకు ఆరోగ్య శాఖాధికారులు సన్నద్ధం కావాలని వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి యం. టి.కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. మార్చి 3వతేదీన రాష్ట్ర వ్యాప్తంగా 5సంవత్సరాలలోపు వయసు గల 53,35,519మంది చిన్నారులకు పోలియో నివారణా చుక్కల మందు వేసేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈమేరకు అమరావతిలోని రాష్ట్రసచివాలయంల 5వబ్లాక్ సమావేశ మందిరంలో పల్స్‌పోలియో-2024పై రాష్ట్రటాస్క్‌ఫోర్స్ సమావశం కృష్ణబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ పన్నెండు సంవత్సరాల క్రితమే మన దేశం పోలియో రహిత దేశంగా మారినప్పటికీ పొరుగుదేశాల్లో పోలియో కేసులు నమోదు అవుతున్నాయన్నారు. మన దేశంలోని చిన్నారులు పోలియో బారిన పడకుండా నివారణగా పల్స్‌పోలియో నిర్వహిస్తున్నట్లు వివరించారు. పల్స్‌పోలియోను విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. పల్స్ పోలియో పై అవగాహన కల్పిం చేందుకు పెద్దఎత్తున ప్రచారం చేయాలని ఇందుకోసం బ్యానర్‌లు, పోస్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్చి 3న పోలియో నివారణా చుక్కలు వేయించుకోలేని చిన్నారులకు మార్చి 4వతేదీ ఇంటింటికీ వెళ్ళి పోలియో చుక్కలు వేయాలని కృష్ణబాబు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్, ఆరోగ్యకుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె.నివాస్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ప్రజారోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ అనిల్‌కుమార్, చైల్డ్ హెల్త్ ఇమ్యునైజేషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ అర్జునరావు, పిఓ డాక్టర్ దేవి తదితరులు పాల్గొన్నారు.

> రాష్ట్రవ్యాప్తంగా 53,35,519మందికి పోలియోచుక్కలు

## పబ్లిక్ పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు : కలెక్టర్ ఢిల్లీరావు



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ డిల్లీరావు తదితరులు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** త్వరలో జరుగనున్న పదవతరగతి, ఇంటర్ మీడియట్ పబ్లిక్ పరీక్షలకు జిల్లాలో పకడ్బందిగా ఏర్పాట్లు చేసినట్లు ఎన్‌టిఆర్ జిల్లాకలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్రవిద్యాశాఖామంత్రి బోత్స సత్యన్నారాయణ, పాఠశాల విద్య ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్‌ప్రకాష్, కమీషనర్ సురేష్‌కుమార్ ఇంటర్మీడియట్ విద్య కమీషనర్ సౌరబ్‌గౌర్ తదితరులతో కలిసి వివిధ జిల్లాల కలెక్టర్లు పాఠశాల విద్య, ఇంటర్ మీడియట్ అధికారులతో గురువారం సచివాలయం నుండి వర్చువల్ సమావేశం నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో తీసుకోవాల్సిన జగ్రత్తలు, పొంపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలపై తగు సూచనలు ఇచ్చారు. ఈసమావేశంలో పాల్గొన్న డిల్లీరావు మాట్లాడుతూ మార్చి 1నుండి 20వతేదీ వరకు ఇంటర్, మార్చి 18 నుండి 30వరకు పదవతరగతి పరీక్షలు జరుగనున్నందున జిల్లాలోని అధికారుల సమన్వయంతో పటిష్ట ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సరం 40,082మంది విద్యార్థులు, 35,494మంది ద్వితీయసంవత్సరం పరీక్షలకు హాజరుకానున్నట్లు కలెక్టర్ వివరించారు. 33,007మంది విద్యార్థినీవిద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. ప్రశ్నాపత్రాల తరలింపు, బందోబస్తు ఏర్పాట్లు, భద్రతాచర్యలపై ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు తమ హాల్‌టిక్కెట్లను చూపిస్తే ఆర్టీసిబస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చుని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షాకేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈకార్యక్రమంలో ఇంటర్‌మీడియట్ విద్యాదికారి సిఎస్‌ఎస్‌ఎన్.రెడ్డి, డిఎస్‌ఈఓ యూవి. సుబ్బారావు, ఏడి కెఎన్‌వి.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రమణదీక్షితులుపై టిటిడి చర్యలు తీసుకోవాలి

### ఆగమశాస్త్రబద్ధంగానే ఆలయంలో నిత్య పూజాకైంకర్యాలు

### ఆయన ప్రధాన అర్చకుడి హాయాంలోనే ఆలయంలో మరమ్మతులు

### - తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు



**తిరుమల,ఫిబ్రవరి 22ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆగమ శాస్త్ర బద్దంగానే స్వామివారికి నిత్యం పూజా కైంకర్యాలు నిర్వహిస్తున్నామని శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాలదీక్షితులు, కృష్ణ శేషాచల దీక్షితులు తెలిపారు. మాజీ ఆలయ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు ఉద్దేశపూర్వకంగానే టిటిడిపై ఆరోపణలు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. రమణ దీక్షితులును నాలుగు సంవత్సరాల క్రిందటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల ఆలయంలో గౌరవ ప్రధాన అర్చకులుగా నియమించినా విధులకు హాజరు కావడం లేదని అన్నారు. ఆయన కుటుంబంలో ఎవ్వరూ కూడా విధులకు హాజరుకావడం లేదని ,జీతాలు మాత్రం తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో ఆలయ ప్రధాన అర్చకులుగా వ్యవహరించిన రమణదీక్షితులు హయాంలోనే ఆలయంలో మరమ్మతులు జరిగాయని వీరివురూ తెలిపారు. రెండురోజుల క్రిందట సోషల్‌మీడియాలో రమణదీక్షితులు పేరున తిరుమల ఆలయంలో కైంకర్యాలు ఆగమబద్దంగా జరగడం లేదని, టిటిడి అధికారులు తీరుపై విమర్శలు గుప్పించారు. అంతేగాక వెంకన్న సేవలు, కైంకర్యాలు పర్యవేక్షించే పెద్దజీయర్,చిన్నజీయర్ స్వాములు పై కూడా ఆరోపణలు చేశారు. ఈ ఉదంతంపై గురువారం ఉదయం తిరుమలలోని అర్చకనిలయంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఇద్దరైన వేణుగోపాలదీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సోషల్‌మీడియాలో హాల్‌చల్ చేస్తున్న రమణదీక్షితులు ఆరోపణలపై స్పందించారు. స్వామివారి ఆలయంలో ఆగమ శాస్త్ర ప్రకారమే పూజా కైంకర్యాలు నిర్వ హిస్తున్నామన్నారు. అయితే ఆయన ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తుండటం విచారకరమన్నారు. ఆలయంలోని రంగ నాయకుల మండపంలో కూడా ఆయన హయాంలోనే మరమ్మతులు చేశారన్నారు. ఆలయంలో తవ్వకాలు అంటూ తరచూ ఆయన చేస్తున్న ఆరోపణలు వాస్తవం కాదన్నారు. టీచొక్కా, లుంగీ ధరిస్తే క్రిస్టియన్‌గా పేర్కొంటున్న ఆయన. టిటిడిపై ఆరోపణలు చేసే సమయంలో ధరించిఉన్న దుస్తులు కూడా అవేనన్నారు. మాజీ ప్రధాన అర్చకులుగా బాధ్యత విస్మరించి చేస్తున్న ఆరోపణలపై టిటిడి ఉదాసీనంగా వ్యవహరిస్తుండటంతోనే తరచూ అవాస్తవ ఆరోపణలు చేస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. టిటిడి అధికారులు రమణదీక్షితులుపై చర్యలు తీసుకుని భక్తుల మనోభావాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి రమణ దీక్షితులు ఎక్స్‌వేదికగా టిటిడిపై వ్యాఖ్యలు తన గొంతుకాదని, అనవసరంగా తనను అప్రతిష్టపాలు చేయడానికి ఎవరో పనిగట్టుకుని చేస్తున్న ఆరోపణలని ఖండించారు.

## సూరంపాలెంలో జగనన్న ఇళ్ల పట్టాల బాగోతం

### జగనన్న పట్టా ఇచ్చారు - స్థానిక నేతలు మార్చేశారు

### అధికారులు పట్టించుకోవడం లేదు - కన్నీటి పర్యంతమవుతున్న మహిళ

**గండేపల్లి , ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** దేవుడు వరమిచ్చిన పూజారి వరమివ్వడు అన్న చందంగా నిరుపేద రాలునైన తనకు జగనన్న ఇళ్ల పట్టా ఇచ్చారని ఎంతో సంతోషపడి శంకుస్థాపన చేసుకున్న తరుణంలో విధి వక్రీకరించి తన కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో 8 నెలల పాటు కాకినాడ ఆసుపత్రి పాలవ్వడంతో గత్యంతరం లేక తన తండ్రి ఇంటి వద్దకు వెళ్లిపోయామని అదే అదునుగా ఇంటి స్థలాన్ని ఆక్రమించి గ్రామానికి చెందిన అనంత దుర్గాదేవి రెండంతస్తుల భవనాన్ని నిర్మించుకుందని కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన పలివెల వీరలక్ష్మి కన్నీటి పర్యంత మవుతూ బోరున విలపిస్తూ తెలిపింది.. ఆ వివరాలిలా ఉన్నాయి.. పలివెల వీరలక్ష్మి మాట్లాడుతూ తన భర్త వీరబాబు 17 సంవత్సరాలుగా పక్షవాతంతో మాటలేక కాళ్ళు చేతులు చచ్చుపడి బాధపడుతున్నాడని తనకు ముగ్గురు సంతానమని పెద్ద కుమారుడు ఏడు సంవత్సరాల క్రితం కరెంట్ షాకుతో చనిపోగా, అమ్మాయికి వివాహం చేశానని, చిన్న కుమారుడు సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడని తనకు సర్వే నెంబర్ 11/1లో ఆరో నెంబరు పట్టాతో ఇళ్ళ పట్టా ఇచ్చారని దానిలో తాను సంవత్సరం క్రితం శంకుస్థాపన చేసుకుని ఇంటి నిర్మాణానికి ఐరన్, ఇసుక సిద్ధం చేసుకోగా తన చిన్న కుమారుడు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో కాకినాడ ఆసుపత్రిలో జాయిన్ చేసి చికిత్స అనంతరం రాజగోపాల్ కొత్తూరులో తన తండ్రి ఇంటి వద్ద నివాసం ఉన్నామన్నారు.

## టిడిపి, జనసేన, బిజెపి పొత్తుపై త్వరలోనే స్పష్టత

### - రాష్ట్ర టిడిపి అధినేత అచ్చెన్నాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి22, ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ బిజెపి.జనసేనలతో పొత్తుపై త్వరలోనే స్పష్టత వస్తుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడు స్పష్టం చేసారు. ఎన్‌డిఏలోకి తమ పార్టీని ఆహ్వానించారన్నారు.ఈ విషయంలో ఎటువంటి సందేశం లేదన్నారు.గురువారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం .జనసేన పార్టీ సమన్వయ కమిటీ సమావేశ:లో రెండు తీర్మానాలు చేసామన్నారు. పొత్తును స్వాగతించిన తెలుగుదేశం- జనసేన కేడర్‌ను అభినందిస్తూ తీర్మానం చేసామన్నారు.మీడియాపై దాడులను తప్పు పడుతూ సమన్వయ కమిటీ రెండో తీర్మానం చేసిందన్నారు.తెలుగుదేశం - జనసేన మధ్య గొడవలు పెట్టేందుకు వైకాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. ఎన్‌డీఏలో టీడీపీ రాష్ట్ర,దేశ భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని భాగస్వామ్యం పెట్టుకోవాలను కుంటుందన్నారు.ఇక పొత్తులు పెట్టుకోనే సమయంలో కొన్ని త్యాగాలు తప్పవని, టిక్కెట్లు కోల్పోయిన వాళ్ళు బాదపడొద్దని అధినేతలిద్దరూ చెప్పారని గుర్తు చేసారు.జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మరింత తీవ్రతరం చేస్తోందన్నారు.

# టిడిపిలోనూ 'డెప్యుటేషన్' రాజకీయం!

### మంత్రి బొత్సకు దీటుగా గంటాను చీపురుపల్లి నుంచి నిలబెట్టే యోచన

### విశాఖలోనే పోటీ చేసే ఉద్దేశంలో గంటా

### చీపురుపల్లిని ఆశిస్తున్న కిమిడి నాగార్జుకు షాక్!

**టి.రాధాకృష్ణ/విజయనగరం:** ఏపీలో 'డెప్యుటేషన్' రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం ఇదొక ట్రెండ్‌గా, ఒక ఫ్యాషన్‌గా మారింది. వైసీపీ ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలను, ఎంపీలను పక్క నియోజకవర్గాలకు, పక్క జిల్లాలకు డెప్యుటేషన్ మీద పంపించింది. ఇదే తరహాలో టీడీపీ కూడా పార్టీ నేతల డెప్యుటేషన్‌కు శ్రీకారం చుట్టింది...ఆ దిశగా అడుగులు కూడా వేస్తోంది.విజయనగరం జిల్లా చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణను ఢీ కొట్టేందుకు విశాఖకు చెందిన మాజీ విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావును చీపురుపల్లి బరిలో దింపాలని టీడీపీ హై కమాండ్ యోచిస్తోంది.బొత్సను ఢీ కొట్టాలంటే కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తే కాకుండా అర్థ బలం, అంగ బలం పుష్కలంగా ఉన్న గంటా శ్రీనివాసరావే సరైన అభ్యర్థి అని టీడీపీ అధిష్టానం ప్రగాఢంగా విశ్వసిస్తోంది. కాబట్టే ఈ మేరకు గంటా శ్రీనివాసరావు ముందు చీపురుపల్లి ప్రతిపాదన ఉంచింది. ఇప్పుడు కూడా విశాఖ నుంచే పోటీ చేయాలని ఆయన భావిస్తున్నారు. కానీ తాజాగా పార్టీ అధిష్టానం చేసిన చీపురుపల్లి ప్రతిపాదనతో గంటా శ్రీనివాసరావు షాక్‌కి గురయ్యారు. ఈ నేపథ్యంలో హై కమాండ్ ప్రతిపాదనపై సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. తన అనుయాయులు, శ్రేయోభిలాషులతో ఇలా అయితే ఎలా ఉంటుందీ అని సుదీర్ఘంగా మంతనాలు సాగిస్తున్నారు. కూడికలు, తీసివేతలతో బలా బలాలు బేరీజు వేసుకుంటున్నారు..ఇదే విషయాన్ని గంటా శ్రీనివాసరావే స్వయంగా మీడియాకు వెల్లడించారు. తానైతే విశాఖ నుంచే పోటీ చేయాలని భావిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ తన ముందుంచిన చీపురుపల్లి ప్రతిపాదనపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన చెప్పారు..పార్టీ హై కమాండ్‌తో మళ్ళీ మాట్లాడి ఒక నిర్ణయానికి వస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా బొత్స సత్యనారాయణపై గంటా శ్రీనివాసరావు పోటీ చేస్తే ఉంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అంతేకాకుండా ఈ అంశం ఉత్తరాంధ్రాలో హాట్ టాపిక్‌గా కూడా మారింది. ఎందుకంటే, ఇప్పటి వరకూ పోటీ చేసిన ప్రతీసారీ గంటా శ్రీనివాసరావు గెలుస్తూనే వచ్చారు. ఒక వేళ ఆయన చీపురుపల్లి నుంచి బరిలో దిగితే ఇప్పుడు కూడా అదే సీన్ రిపీటయ్యి బొత్స ప్రభావానికీ, ప్రాభవానికీ గంటా శ్రీనివాసరావు గంట కొడతారా లేక ఆయన సెంటిమెంట్‌కే బ్రేక్ పడుతుందా అని సర్వత్రా చర్చ జరుగుతోంది.అలాగే, గంటా శ్రీనివాసరావుకి టీడీపీ హై కమాండ్ పొమ్మనలేక పొగబెట్టిందని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది.ఎందుకంటే, విశాఖ జిల్లాను వదిలి పక్కనున్న విజయనగరం జిల్లాకు వెళ్ళేందుకు గంటా శ్రీనివాసరావుకి ససేమిరా ఇష్టం లేదని అంటున్నారు. ఈ కారణంగానే హై కమాండ్‌కి ఏం చెప్పాలో, ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో, ఏ నిర్ణయం తీసుకుంటే తదనంతర రాజకీయ పరిణామం, తన రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందోనని గంటా మల్లగుల్లాలు పడుతున్నారని కూడా వినవస్తోంది...ఇదిలా ఉండగా ఇప్పటి వరకూ చీపురుపల్లి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్న విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జునకు టీడీపీ హై కమాండ్ షాకిచ్చిందనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. పార్టీ హై కమాండ్ గంటా శ్రీనివాసరావుకి చీపురుపల్లి ఆఫర్ ఇవ్వడంతో నాగార్జున షాక్‌కి గురవడంతో పాటు నిరుత్సాహానికి లోనయ్యారని కూడా టీడీపీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. ఈ కారణంగానే మనస్తాపంతో ఆయన ఒకటి రెండు రోజుల నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని,

పార్టీ పెద్దల ఫోన్లకు సైతం అందుబాటులోకి రావడం లేదని కూడా చెబుతున్నారు.వెరసి, గంటా శ్రీనివాసరావుకి టీడీపీ హై కమాండ్ చేసిన తాజా ప్రతిపాదన ఆయనతో పాటు చీపురుపల్లి నియోజకవర్గంలో తీవ్ర చర్చనీయాంశమైంది...

ఆ నియోజకవర్గంలో అసమ్మతి రాజేసేలా చేసింది..ఈ నేపథ్యంలో హై కమాండ్ చేసిన ప్రతిపాదనకు గంటా శ్రీనివాసరావు ఊ..అంటారా..?..లేక ఊ...ఊఊ..అంటారా అనేది వేచి చూడాలి..!.




## పాకిస్థాన్ కంటే భ్రష్టుగా మారిన ఎపి

### మాజీ కేంద్రమంత్రి చింతామోహన్

**కుప్పం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పాకిస్తాన్ కంటే భ్రష్టుగా మారిందని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ పేర్కొన్నారు. గురువారం కుప్పం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బిజెపికి ఈసారి 150 సీట్లు వస్తే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. ప్రధాని మోడీ పాలనలో ప్రజలు సంతోష ంగా లేరన్నారు. కేవలం ముగ్గురు పారిశ్రామిక వేత్తల కోసమే మోడీ పని చేస్తున్నారనా న్నరు. బిజెపి పాలనలో నిత్యావసరాల ధరలు, పెట్రో,డీజిల్, గ్యాస్ ధరలు పెరిగాయన్నారు. అన్నింటిపై ట్యాక్సులు వసూలు చేస్తున్నారన్నారు. దళితులు, మైనార్టీలు, ఉద్యోగ వర్గాలు కాంగ్రెస్ వైపు చూస్తున్నాయన్నారు. సిఎం జగన్ రాష్ట్రాన్ని పూర్తిగా అవినీతి మయం చేశారని విమర్శించారు. ప్రతి ఎమ్మెల్యే రోజుకు 10లక్షలు, మంత్రి కోటి రూపాయలు లేకుండా ఇళ్లకు చేరడం లేదని ఆరోపించారు. ఇక సిఎం అయితే ఇసుక, మద్యంలతో వేలకోట్లు సంపాదిస్తున్నా రన్నారు. ఒకప్పుడు ఏమీలేని చంద్రబాబునాయుడు సైతం కోటీశ్వరుడైపోయారని జగన్, బాబులు వినాయకులైపోయారని విమర్శించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని అర్థరాత్రి పూట ఢిల్లీలో అమిత్‌షా కాళ్ల వద్ద తాకట్టు పెట్టారన్నారు. 14 ఏళ్లు సిఎంగా పనిచేసిన చంద్రబాబుకు ఇంకో ఐదేళ్లు ఎందుకు అవసరమని ప్రశ్నించారు. రాజధానిపై చంద్ర బాబు ఆలోచనలు మానాలన్నారు. చంద్రబాబు రాయలసీమకు ఏమీ చేయలేదన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం, 23 ఫిబ్రవరి, 2024


## విశాఖలో భారత రాష్ట్రపతికి ఉప ముఖ్యమంత్రి ఘన స్వాగతం


8లో

## ఎలక్షన్ అధికారి నుంచి అధికార ధృవీకరణ పత్రం అందుకున్న వై.వి.సుబ్బారెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం ఎలక్షన్ అధికారి నుంచి రాజ్యసభ సభ్యునిగా అధికారిక ధ్రువీకరణ పత్రం స్వీకరిస్తున్న రాజ్యసభ సభ్యులు డాక్టర్ వై.వి సుబ్బారెడ్డి అందుకున్న తర్వాత కుటుంబ సమేతంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ డాక్టర్ వై.వి.సుబ్బారెడ్డి.


# మిలాన్‌తో భారత్ బలోపేతం : భట్






8లో

విశాఖ మిలాన్ 2024లో కేంద్ర సహాయ మంత్రి అజయ్‌భట్ -అబ్బురపరిచిన నేవీ విన్యాసాలు -పలు దేశాల మార్చ్‌ఫాస్ట్‌లు





### భారత ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం

8లో


8లో

## చరిత్ర సృష్టించిన ఒకే ఒక్కడు మన బూడన్న


8లో

లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ నెక్కల గోపి -సెంచరీ (100) తారు రోడ్డు నిర్మాణం పూర్తి చేసి రికార్డులకు ఎక్కిన మాడుగుల ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం బూడి -ప్రజలకు చేరువగా ఉంటూ బాగా పనిచేస్తున్న మంత్రి వర్గంలో ముందంజలో నిలిచిన బూడన్న

## సీరియస్‌గా ఆలోచిస్తున్న సీనియర్



విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

ఏపీలో డిప్యూటేషన్ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం ఇదొక ట్రెండ్‌గా, ఒక ఫ్యాషన్‌గా మారింది. వైసీపీ ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలను, ఎంపీలను పక్క నియో జక వర్గాలకు, పక్క జిల్లాలకు కూడా డిప్యూటేషన్ మీద పంపించింది. ఇదే తరహాలో టీడీపీ కూడా పార్టీ నేతల డిప్యూటేషన్‌కు శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గంకి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను ఢీ కొట్టేందుకు మాజీ విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావుకు మిగతా 8లో

## ప్రతి ప్రాంతంలో సమస్యలు తెలుసుకునేందుకే...

జాలరిపేటలో పర్యటించి తెడ్డు రాము, పోలి ఇంట్లో సహపంక్తి భోజనం -చిన్నారుల పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనస్వాగతం : తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి


8లో

## నాడు అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా అరవింద్ ఓటమి


8లో

నేడు నాగబాబుకు అదే రిపీట్ అవుతుందా -నాడు వైఎస్ విజయమ్మ కూడా విశాఖలో ఓటమి చెందింది -స్థానిక ఎమ్మెల్యేలు సహకరిస్తారు -వారు గెలిస్తే నాయకులు మన వెనకాతల ఉంటారా.. అందుకే వారి ఓటమికి కారణం - ఉత్తరాంధ్రలో ఊపు మీద ఉన్న పార్టీకి నాగబాబు పోటీ శాపమా...

# ప్రజల కలలు స్వప్నం నేరవేరిన రోజు

ఎట్టకేలకు బ్రిడ్జిని పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు పూర్తి -యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు చొరవతో


8లో

## జగనన్న సంక్షేమ -అభివృద్ధి పాలనకు వారధులు వాలంటీర్లు

భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి


8లో

## మహాశివరాత్రికి ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు


10లో

## పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి


8లో

ఇందిరా ప్రియదర్శిని స్టేడియంను

## త్వరితగతిన ఆధునీకరించండి

జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ


8లో

## భారత ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త ప్రతినిధి

మిలాన్-2024 వేడుకల్లో భాగస్వామ్యమయ్యేందుకు నగరానికి వచ్చిన భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ కు ఐఎన్ఎస్ డేగాలో ఘనస్వాగతం లభించింది. మిలాన్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఆయన గురువారం ఉదయం 10.22 గంటలకు ప్రత్యేక విమానంలో ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్ జాఞపికను,పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. దుస్సావాలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే,ఉపముఖ్యమంత్రి బూడి ముత్యలనాయుడు, నగరమేయర్ గొలగాని హరి వెంకటకుమారి,తూర్పునామికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్,అరకు ఎంపీ గొడ్డేటి మాధవి,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, అడిషనల్ డీజీ (గ్రేహౌండ్స్ ఆర్.కె.మీనా,పోలీస్ కమీషనర్ ఎ.రవిశంకర్,నేవీ కమెండర్ దీలీప్ సింగ్ తదితరులు ఉపరాష్ట్రపతికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.శాసన సభ్యులు పీజీవిఆర్ నాయుడు,జాయింట్ పోలీస్ కమీషనర్ డాక్టర్ కె.ఫక్కీరప్ప,అడిషనల్ సీపీ ఆనంద్ రెడ్డి,జడ్పీ సీఈవో ఎం.పోలినాయుడు,రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపరాష్ట్రపతి 10.31 గంటలకు ఐఎన్ఎస్ డేగా నుంచి చోళాకు ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు.

### ఉపరాష్ట్రపతికి ఆత్మీయ వీడ్కోలు

భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు ఐఎన్ఎస్ డేగాలో రాష్ట్రగవర్నర్,నేవీ అధికార్లు ప్రజాప్రతినిధులు,జిల్లా అధికార్లు ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువారం మిలాన్ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మధ్యాహ్నం 12.30 గంటలకు ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్నారు. అక్కడ ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్,తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్,రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు,జిల్లా అధికార్లు ఘనంగా వీడ్కోలు పలికారు. అనంతరం ఉపరాష్ట్రపతి భారత వైమానిక దళ ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.42 గంటలకు ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

## ప్రజల కలలు స్వప్నం నేరవేరిన రోజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఎలమంచిలి మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల ప్రజల కలలు స్వప్నం నెరవేరిన రోజు దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి టైంలో అప్పటి మంత్రి కొణతాల రామకృష్ణ చే శంకుస్థాపన చేయబడి అప్పటి ప్రస్తుత శాసనసభ్యులు యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) నిర్మాణ పనులు 70శాతం పూర్తి చేయించారు. తర్వాత వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం మిగిలిన 30శాతం పనులు పూర్తిచేసి బ్రిడ్జిని ప్రారంభం చేసే ఆలోచన కూడా చేయలేకపోయింది. ఎన్నికలకు ముందు గడప గడపకి నవరాత్నాలు కార్యక్రమంలో ఎన్నికల హామీలలో భాగంగా ఈ బ్రిడ్జిని నేనే పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తానని ఇచ్చిన హామీ ప్రకారం కృషితో పట్టుదలతో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి నిధులు రాబట్టి ఎట్టకేలకు బ్రిడ్జిని పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి చేసిన గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంరతి దాడిశెట్టి రాజా చేతుల మీదుగా ఎమ్మెల్యే కన్నబాబురాజు ఆధ్వర్యంలో ప్రారంభోత్సవ చేశారు. ఈసమావేశంలో మంత్రి రాజా మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఎమె ల్యే మాపై ఎంతో ఒత్తిడి తెచ్చి పటుదలతో బ్రిడ్జిని పూర్తి చేయించారని సిఎస్ ఆర్ నిధులతో గత పాలకుల ప్రజలకు చాక్లెట్లు బిస్కెట్స్ పంచి నిధులు దారి మళ్లించేవారని కానీ కన్నబాబురాజు కోట్లాది రూపాయల సిఎస్ఆర్ నిధులను ప్రజల కోసమే ఖర్చుపెట్టి నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే కిసాటి మరెవరు రానని రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యేని అత్యధి మోజార్టీతో గెలిపించాలని అన్నారు. ఎమ్మెల్యే కన్నబాబు రాజు మాట్లాడుతూ ఈ బ్రిడ్జిని నాహాయంలోనే పూర్తి చేసి ఎలమంచిలి పట్టణ,పరిసర ప్రాంతాల ప్రజల కలను నెరవేర్చినందుకు నాకు చాలా ఆనందంగా ఉందని రానున్న రోజుల్లో ఎలమంచిలి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తానని అన్నారు. ఎమ్మెల్యే,తేజ మంత్రి రాజా కి,బ్రిడ్జి కాంట్రాక్టర్‌కి సాలువాతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్‌వర్మ,ఎలమంచిలి మున్సిపల్‌చైర్మన్ రమాకుమారి నియోజకవర్గం నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 48వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 48వ వార్డు ఇందిరానగర 2,3, ప్రాంతంలో 32లోల 66వేలు రూపాయల వ్యయంతో సామాజిక భవనం,ఒపెన్ జిమ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం 48వ వార్డు ఇంచార్జి నీలిరవి ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు పాల్గొని కొబ్బరి కాయ కొట్టిత శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకర్‌రావు,48వ వార్డు నాయకులు కుమార్ బెనర్జీ, శంకర్‌రావు,రాజు,పద్య హేమంత్ జాన్సన్ భూలోక కనక మహేష్,జాగరపు అప్పారావు పార్వతి భరత్,సత్తాడ అప్పారావు,గీత పార్వతి గ్రామ పెద్దలు సచివాలయం కన్వీనర్లు కార్యకర్తలు మహిళలు సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శిని స్టేడియంను త్వరితగతిన ఆధునీకరించండి

**జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖ నగరంలోగల ఇందిరా ప్రియదర్శిని స్టేడియంను ఆధునాతనంగా ఆధునీకరించి వినియోగంలోకి త్వరితగతిన తీసుకురావాలని జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ అన్నారు. గురువారం ఆయన జివిఎంసి అధికారులతో కలిసి ఇందిరా ప్రియదర్శిని స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. ముందుగా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరా ప్రియదర్శిని స్టేడియం విశాఖ నగరంలో అతిపెద్దదది ఈ స్టేడియం నందు అంతర్జాతీయ క్రీడలు జరిగి ఉన్నాయని రానున్న రోజులలో మరిన్ని జాతీయ అంతర్జాతీయ క్రీడలు జరుగనున్నందున అందుకు సిద్ధంగా ఈస్టేడియం ను మరింత అభివృద్ధి పరిచి ఆధునీకరణతో తీర్చిదిద్ది వినియోగంలోకి త్వరితగతిన తీసుకురావాలని అధికారులను కమిషనర్ సూచించారు. అనంతరం స్టేడియంలోపల జరుగుతున్న అభివృద్ధిపనులను పరిశీలించి ఆడియన్స్ గేలరీ, విద్యుత్ స్తంబాలు గ్రిల్స్, స్కోర్ బోర్డు బిల్డింగ్ గార్డెనింగ పెయింటింగ్ లైటింగ్‌మొదలగు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆడియన్స్ ప్రధాన గేలరీకి ఆనుకొని వున్న హాల్స్ గదుల నందు ఇండోర్ గేమ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం స్టేడియం గేలరీల వెనుక భాగంలో గల ఖాళీ ప్రదేశాలలో టెన్నిస్ బాడ్మింటన్ వాలీబాల్ తదితర క్రీడా సంబంధిత కోర్టులను పార్కింగ్ స్థలం కెఫ్టెటేరియా ల్యాండ్ స్కేపింగ్,చిల్డన్ ప్లే ఏరియా జిమ్ పరికరాలు మొదలగు వాటిని ఏర్పాటు చేయుటకు ప్రణాళికలను సిద్ధం చేసి సమర్పించాలని పర్యవేక్షక ఇంజనీర్ సత్యనారాయణ రాజును కమిషనర్ ఆదేశించారు. స్టేడియం అంతటా పచ్చదనంతో ల్యాండ్ స్కేపింగ్, మినియేచర్స్ కూర్చునే బల్లలను ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ సురేష్ ను ఆదేశించారు. మార్చి నెల 15వ తేదీ నాటికి స్టేడియం నందు అన్ని పనులనలు పూర్తి చేసి అధునాతనంతో అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దొండపర్తి నుంచి నేషనల్ హైవే వరకు అక్కయ్యపాలెం రోడ్డు విస్తరణ ఫుట్ పాత్‌లు కాలువలు జంక్షన్ అభివృద్ధి సెంటర్ మీడియన్ లొటింగ్ తదితర పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణుగోపాల్‌ను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు సంతోషి, మత్స్యరాజు,ఎసిపి ఝాన్సి లక్ష్మీ, ఎ ఎం ఒ హెచ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభాతవార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ల లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట, కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848306312


## పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యత

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రజలకు ఆహ్లాదం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె గాజువాక 87వ వార్డు పరిధిలోని అమరావతి మదర్ తెరిసా వాకర్స్ మహాత్మా గాంధీ పార్కులతోపటు తిరుమల నగర్ చిల్డ్రన్ పార్కుల అభివృద్ధి పరిచేందుకు సుమారు రూ. 50.70లక్షల వ్యయంతో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాథం జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడు గాజువాక నియోజకవర్గం ఉరుకూటి చందు, వైయస్సార్సీపి వార్డు ఇంచార్జి శ్రీనుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రజలకు ఆహ్లాదం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రడెడ్డి సారధ్యంలో విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. 87వ వార్డులో సుమారు 51లక్షల రూపాయలతో తిరుమల నగర్ అమరావతి పార్కు మదర్ థెరీసా పార్కు వాకర్స్ పార్కు మహాత్మా గాంధీ పార్కులను అభివృద్ధితో పాటు సీసీ డ్రైన్లు,కల్వర్టుల నిర్మాణాన పనులు చేపట్టేందుకు శంకుస్థాపన చేసామన్నారు.అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విశాఖ నగరం ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. రానున్న రోజుల్లో గాజువాక అభివృద్ధికి మరిన్ని నిధులు వెచ్చించి ప్రతి వార్డును ఒక మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు,ఇతర వైయస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రాంతంలో సమస్యలు తెలుసుకునేందుకే...

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖ స్థానిక జీవీఎంసీ 19వ వార్డు జాలరి పేటలో గురువారం విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా వాడవాడలా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంవివికి ఘన స్వాగతం పలికారు. ఈమేరకు వార్డులో కొన్ని సమస్యలు తమ దృష్టికి వచ్చాయని ఈ క్రమంలో గడపగడపకు వెళ్లి వారి సమస్యలను సత్వరం పరిష్కరించే దిశగా వెంటనే చర్యలు చేపడుతున్నట్లు ఎంవివి సత్యనారాయణ తెలిపారు. అనంతరం మధ్యాహ్నం తెడ్డు రాము పోలి ఇంట్లో సహ పంక్తి భోజనం చేసి వారి కుటుంబ యోగా క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో 19వ వారుడ వైసీపీ ఇన్చారి సురాడ వెంకటలక్ష్మి, దాస్ వాడమోదుల గణేస్, బహ్రా వసంత, గ్రామపెద్దలు కన్వీనర్లు మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ-అభివృద్ధి పాలనకు వారదులు వాలంటీర్లు

**భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసికుని నడిపిస్తున్న వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందించే కార్యక్రమం సిసి రోడ్లు శంకుస్థాపన, 40లక్షలు రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సచివాయం భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమంను భీమిలి మండలం లక్ష్మిపురం పంచాయితీలో బోని బంగారు నాయుడు ఆధ్వర్యంలో డిజే మోతలతో బాణాసంచా వెలుగులుతో దారిపోడుగునా ఫ్లెక్సీల అలంకరణతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంకి ముఖ్య అతిధిగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు కి వైస్ యంపిపి బోని బంగారు నాయుడు ఘనంగా సాదర స్వాగతం పలికడం జరిగింది.ప్రభుత్వ సంక్షేమ పధకాలు ను సేవలను కుల మత వర్గ లింగ రాజకీయ అనుబంధాలకు అతీతంగా అర్హులైన ప్రతీ లబ్ధిదారుల ఇంటి ముంగిటకు నవ రత్నాలు రూపంలో చేయివేసి ప్రజల జీవన ప్రమాణాలు ను పెంపొందించెలా చేసే వారది ఈ వాలంటీర్స్ అని యంపిపి బోని బంగారు నాయుడు అన్నారు.ఈసందర్భంగా కరోనా సమయంలో కూడా నిరంతరం సేవలు అందించిన వాలంటీర్లుని అభినందించారు. మీ సేవలు ఎనలేనివని కొనియాడారు. వివక్ష చూపని పాలన సంక్షేమ పథకాలు నేరుగా గడపగడకు అందాలన్నా ప్రతీ పేదవాడి బ్రతుకు బాగుపడాలి అన్నా ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరల మరింత గా అమలు చేయాలన్నా రాష్ట్రానికి జగనన్న మళ్ళీ కావాలి జెడ్పిటీసీ వెంకటప్పడు అన్నారు.యంపిపి వాసురాజు మాట్లాడుతూ భీమిలి లో అవంతి అందిస్తున్న సంక్షేమ పధకాలు నియోజకవర్గం ప్రతీ గడప లో ఒక్క పధకం రూపేణా అందాయని పార్టీకి ఓటు వేయని వారికి కూడా అందించడం జరిగింది. మౌనసాక్షి ఉన్న ప్రతీ ఒక్కరు రాబోయే ఎన్నికల్లో భీమిలి లో ప్యాన్ గుర్తుపై అవంతి ని గెలిపించాలని కోరారు. ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది తమ తమ పరిధిలో ఉన్న 50ఇళ్ళు లో గడపగడపకు వెళ్లి విశిష్ట సేవలు అందిస్తున్న వాలంటీర్లు పని తీరును అభినందిస్తూ ప్రతీ ఏడాది వారిని సన్మానించి వారికి పురస్కారాలు అందించడం చాల సంతోషించ తగ్గ విషయం అని అన్నారు గ్రామాలే మన దేశానికి పట్టు కొమ్మలు రైతు బాగుంటేనే రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలు బాగుంటారని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆయన పాదయాత్రలో 13జిల్లాలో ప్రజలు పడే సమస్యలు ఇబ్బందులు నేరుగా తెలుసుకొని ప్రతీ ఒక్కరికీ గడపగడపకు వెళ్లి ఎలాంటి వివక్ష కు అవినీతికి ప్రాంతాలు పార్టీలు కులాలు,మతాలు అనేది ఏదీ తావు లేకుండా ప్రతీ పధకం ప్రతీ సేవ అందించాలని గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం అనెడి సచివాలయాలు నిర్మాణాలు చేపట్టి వాలంటీర్లు ను ఏర్పాట్లు చేసి ప్రజలు ఆశించిన ఉత్తమమైన సేవలు అందించడం జరుగుతుంది అని, గత ప్రభుత్వాలులో ఏ పధకం కోసమైనా ఎలాంటి అవసరమైనా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి ని మార్చి ప్రభుత్వ పాలననే ప్రజలు వద్దకు తెచ్చిందే ఈ వాలంటీర్లు వ్యవస్థ అని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ఎంతోమంది జీవితాల్లో ప్రాణాలు కు తెగించి ఎంతోమంది జీవితాల్లో ప్రాణాలు కాపాడి వెలుగులు నింపిన స్వచ్ఛంద సేవకలు జగనన్న నియమించిన వాలంటీర్లు వీరికి జరుగుతున్న ఈసన్మానాలుకు అవార్డులు వీరు నిజమైన అర్హులు అని జగనన్న వాలంటీర్లు అయిన మిమ్మల్నే నమ్ముకున్నారని మీరంతా ఆయన మానస పుత్రికలు పుత్రులు మీరే ఆయన ధైర్యం నమ్మకం అని కొనియాడారు. అనంతరం భీమిలి మండలంలో 323 మంది వాలంటీర్లుకు గాను 2మందికి సేవా వజ్ర 5మందికి సేవా రత్న,316మందికి సేవా మిత్రా అవార్డులు స్వచ్ఛంద సేవా విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లును ఘనంగా సన్మానించారు. అనంతరం 1500మందికి అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయన ప్రారంభం నుంచి చివరి వరకు అందరికీ వడ్డించడం జరిగింది. ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు భీమిలి మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు,గృహసారధులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మిలాన్‌తో భారత్ బలోపేతం : భట్

జ్ఞానాపురం ,ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త

అంతర్జాతీయ నేవీ విన్యాసాలు అబ్బురపరిచాయి. 50 దేశాలకు చెందిన నేవీలు ఈ విన్యాసాల కార్యక్రమాల్లో పాల్గొన్నాయి. కేంద్ర సహాయ మంత్రి అజయ్ భట్ ముఖ్య అతిదిగా ఈ విన్యాసాల్లో పాలో న్నారు. ఆకాశం నుంచి త్రివర్ణ పతాకంతో మెరైన్ కమోండర్లు 8వేల ఎత్తునుంచి సముద్రతీరంలో దిగి ముఖ్య అతిధికి మెమోంటోను అందజేసిన సన్నివేశం మనసును హత్తుకునేలా ఉంది. భారతదేశ త్రివర్ణ పతాకంతో పాటు నేవీ పతాకంతో మెరైన్ కమోండోలు తీరంలో దిగే సన్నివేశాలు మనోరంజకంగా మారాయి. పలు దేశాలకు చెందిన నేవీలు వారి దేశ సంస్కృతి,సాంప్రదాయాల మేరకు మార్చ్‌ఫాస్ట్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గురువారం సాయంత్రం రామకృష్ణ బీచ్ జనాలతో నిండిపోయింది. ఉత్కంఠభరితమైన నేవీ విన్యాసాలు ఆహుతులను కట్టిపడేశాయి. భారత నేవీ నిర్వహించిన విన్యాసాలు గతంలో అనేకసార్లు తిలకించినప్పటికీ విమానాలు,హెలికాప్టర్ల సందడి గగనతలంలో హోరెత్తించాయి. సముద్రతీరంలో సైనికులు పహారా,తీరంలోకి శత్రువులు అకస్మాత్తుగా ప్రవేశిస్తే ఎలా ఎదుర్కోవాలన్న సన్నివేశాలు ఉత్కంఠభరితంగా సాగాయి. సముద్రంలో హెలికాప్టర్ సహాయంతో బాదితులను రక్షించడం, నడి సంద్రంలో ఏర్పడిన అవరోధాలను ఎలా అదిరోహిస్తారనేది కళ్లకు కట్టినట్టు ప్రదర్శించారు. విజయవంతంగా మార్కో హెలికాప్టర్ ద్వారా మార్కోలను సముద్రం నుంచి రక్షించే దిశగా ప్రదర్శన బాగుంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి అజయ్ భట్ మాట్లాడుతూ ప్రపంచలో మిత్ర దేశాలన్నీ భారత్ నిర్వహిస్తున్న మిలాన్ 2024లో పాల్గోనడం ఆనందంగా ఉందన్నారు. మోదిజీ ప్రవేశపెట్టిన వసైదైవ కుటుంబం అంటే ఒక కుటుంబం... ఒక దేశం అనే అంశం దేశ ప్రజలలో సురక్షితంగా ఉందన్నారు. మెరైన్,సముద్రతీర పరిరక్షణ తదితర అంశాలపై ప్రపంచ దేశాలతో మైత్రి సంబందాలు నెరపడం ద్వారా భారత్ ఉన్నతమైన స్థానంలో నిలుస్తుందన్నారు. అలాగే భారత్ సాంకేతిక పరిజ్ఞానం ఇతర దేశాలకు,ఇతర దేశాల సాంకేతిక పరిజ్ఞానం భారత్ అందిపుచ్చుకోవడం వంటి కార్య క్రమాలు చేయవచ్చున్నారు. విశాఖలో ఉన్న నేచురల్ సముద్రతీరం తూర్పు తీర రక్షణకు ఎంతో ప్రాదాన్యత కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భారత నేవీ చీఫ్ అడ్మిరల్ హరికుమార్ మాట్లాడుతూ ఐఎన్ఎస్ విశాఖపట్టణము నౌక స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించినట్టు తెలిపారు. నేవీ లాంగ్ స్టాండింగ్ విదానం ఎంతో ప్రయోజనకరమన్నారు. యాంటి పాలసీ, అరేబియన్ సీ తదితర అంశాలు మన దేశ వాణిజ్య విభాగాలకు ఎంతో ఉపకరించనున్నట్టు ఆయన తెలిపారు. భారత్ మారిటైం విదానాలు ఫలప్రదమవుతున్నట్టు ఆయన తెలిపారు. మారిటైం విదానాలు ప్రపంచ దేశాలతో సంయుక్త ఆపరేషన్స్ ద్వారా మరింత బలోపేతం చేయడం దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపకరిస్తుందన్నారు.సముద్రంలో యుద్ద నౌకలు ఏర్పాటు చేసి వాటికి మిరమిట్లుగొలిపే విద్యుత్ దీపాలు అలంకరించారు. అలాగే బానాసంచా కాల్పులతో బీచ్ హోరెత్తింది. యుద్ద నౌకల నుంచి హెలికాప్టర్లు ప్రయాణాలు, గగనతలంలో విమానాలు చక్కర్లు కొట్టే సన్నివేశాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. నేవీ బాండ్ కూడా ఎంతో వినసొంపుగా ఉంది. సాయంత్రం చాకటి పడేసరికి సముద్రం జిలిబిలి వెలుగులతో తీర ప్రాంత యుద్ద నౌకలు మెరిసిపోయాయి. ఈ కార్యక్రమాల్లో నేవీ ఉన్నతాదికారులు, సిబ్బంది. కలెక్టర్ మల్లిఖార్జున, సిపి మేయర్ హరికుమారి, రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్ తదితరులు మిలాన్‌లో పాల్గొన్నారు.

### హోరెత్తిన జనకెరటం ...

బీచ్ రహదారిలో జనాలు హోరెత్తారు. పాస్‌లు ఉన్నవారితో పాటు పాస్‌లేని సాదారణ పౌరులతో బీచ్ కిక్కిరిసిపోయింది. విశాఖ నగర పోలీసులు ఎంతో నైపుణ్యంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అలాగే ఆహుతలను సమర్ధవతంగా మిలాన్ జరిగే ప్రాంతాలకు వెళ్ళేలా ఏర్పాట్లు చేశారు. ట్రాపిక్ అంతరాయం అక్కడక్కడ ఏర్పడినా కొద్ది సేపట్లో క్లియర్ చేయగలిగారు.

## నాడు అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా అరవింద్ ఓటమి...

అనకాపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అనకాపల్లి ఎంపీ స్థానం అంటే అందరికీ ఒక రాజకీయ పునాది. అనకాపల్లి ఎంపీ స్థాన పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలు సహకరించితేనే ఎంపీ గెలుపు నల్లేరు మీద నడక, 2009 ప్రజారాజ్యం పార్టీలో అల్లు అరవింద్ పోటీ చేస్తే క్రాస్ ఓటింగ్‌తో ఓటమి చవి చూశాడు. నాడు అనకాపల్లిలో ఎమ్మెల్యే గంట, పెందుర్తిలో రమేష్ బాబు, గెలిచారు. అల్లు అరవింద్ గెలిస్తే వీరు ఉనికి కోల్పోతారని నాడు అల్లు అరవింద్ ఓడిపోయాడు కారణాలు అవే అని పలువురు వాపోతుంటారు. అలాగే విశాఖపట్నంలో జగన్మోహన్ రెడ్డి తల్లి అయిన విజయమ్మ ఓడిపోవడానికి కారణాలు కూడా అవే, విజయమ్మ గెలిచి ఉంటే సెకండ్ క్యాడర్ కార్యకర్తలు ఎమ్మెల్యే వెంట కాకుండా విజయమ్మను పట్టుకుంటారని ఆరోజు విజయమ్మ ఓటమికి కారణాలు, ఎంపీ అభ్యర్థి కొణిదల నాగబాబు పోటీ చేస్తే తప్పనిసరిగా ఓటమి చెందే అవకాశాలు ఎక్కువ. స్థానిక వ్యక్తులైన కొణతాల రామకృష్ణ జిల్లాలో పట్టున నాయకుడు, ఇప్పటికే బైరా దిలీపు జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల్లో పర్యటన చేస్తున్నారు, మాజీమంత్రి అయ్యన్నపాత్రు తనయుడు లోకేష్ సన్నిహితుడు వ్యక్తిగా మంచి గుర్తింపు ఉన్నాయి. వీరందరినీ కాదని వలస పక్షులైన నాగబాబు గాని పోటీ చేస్తే అల్లు అరవింద్‌కి పట్టిన గతే పడుతుందని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. వలస పక్షులు వెనకాతలే చోటామోటా నాయకులు తిరుగుతారని, ఎమ్మెల్యేలకు విలువలు ఉండవని అందుచేత వలస పక్షులు ఓడించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే అభ్యర్థులు చాప కింద నీరుల వ్యవహారాన్ని చక్కబెట్టెత్తుకు సిద్ధమవుతున్నారు. నియోజవర్గ ప్రజలు కూడా స్థానికులే ముద్దని వలస పక్షులు వద్దని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

### ఉత్తరాంధ్రలో ఉప్పు మీద ఉన్న తెలుగుదేశానికి దెబ్బ...

ఉత్తరాంధ్రలో తెలుగుదేశం ఉందని ఉద్యోగస్తులు రాజకీయ విశ్లేషకులు అనుకుంటున్నారు. ఈ సమయంలో అనకాపల్లి ఎంపీ అభ్యర్థిగా నాగబాబు పోటీ చేస్తే ఈ ఒక పరిణామం ఉమ్మడి జిల్లాల మీద పడే అవకాశం ఉందని ఆ రాజకీయ నాయకులు ప్రజాసంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏడు నియోజకవర్గాల అభ్యర్థుల ఓటమికి కూడా నాగబాబు కారణం అవుతాడు. వైఎస్‌ఆర్సిపి గెలుపుకి పరోక్షంగా సహకారం అందించేందుకు నాగబాబు పోటీ అని రాజకీయ నాయకులు వాపోతున్నారు. ఇప్పటికైనా టిడిపి జనసేన ప్రభుత్వం వచ్చేందుకు మంచి నిర్ణయాలు తీసుకుంటేనే గెలుపు నల్లేరు మీద నడక ఉంటుందా లేదా పార్టీ ఉనికే కోల్పోయే స్థితికి దిగజారుతున్నదని రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు. ఇప్పటికైనా కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా అభ్యర్థులను ప్రకటించాలని కోరుచున్నారు.

## విశాఖలో భారత ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలికిన ఉప ముఖ్యమంత్రి

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మిలాన్ -2024 వేడుకల్లో భాగస్వామ్యమయ్యేందుకు విశాఖ వచ్చిన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌కు ఐ.ఎన్.ఎస్. డేగాలో ఘన స్వాగతం లభించింది. మిలాన్ -2024 వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రత్యేక విమానంలో ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు జ్ఞాపికను, పుష్పగుచ్ఛాన్ని అందజేసి, దుశ్శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఆయన వెంట నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి, జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున, అడిషనల్ డీజీ (గ్రేహౌండ్స్) ఆర్.కె. మీనా, పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్, నేవీ కమాండర్ దిలీప్ సింగ్ తదితరులు ఉప రాష్ట్రపతికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. శాసనసభ్యులు పి.జి.వి.ఆర్.నాయుడు (గణబాబు), జాయింట్ పోలీస్ కమిషనర్ డా.కె.ఫక్కీరప్ప, అడిషనల్ సీపీ ఆనంద్ రెడ్డి, జడ్పీ సీఈవో ఎం.పోలినాయుడు, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టించిన ఒకే ఒక్కడు మన బూడన్న

**లంకవానిపాలేం సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపీటీసీ నెక్కల గోపి**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా, మాడుగుల నియోజకవర్గం ప్రగతి పథాన నడవడానికి కారణం రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, పంచాయితీరాజ్ శాఖా మాత్యులు బూడి ముత్యాలనాయుడు అని, మాడుగుల అభివృద్ధి బూడన్నకి ముందు, తరువాత అని మాట్లాడుకుంటే అన్న రాకకి ముందు మాడుగుల వెలవెల బోతే, అన్న వచ్చిన తరువాత మాడుగుల ప్రగతి పథాన రెపరెపలాడిందని లంకవానిపాలెం సర్పంచ్ వెచలపు దొరబాబు నిన్న విలేకరుల సమావేశంలో అన్నారు. దీనికి నిదర్శనం మాడుగుల నియోజకవర్గంలో ఇటీవల ఒక్క కోటపాడు మండలంలోనే 150కి పైగా నూతన పాఠశాలభవనాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆధునిక సదుపాయాలతో ఆరోగ్య కేంద్రాలు, అంతర్గత రహదారులు నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవాలు జరుపుకున్నాయి. మొత్తం నియోజకవర్గంలో 100కి పైగా నూతన రహదాలు ప్రారంభించబడ్డాయి. రాష్ట్రంలో మాడుగుల నియోజక వర్గానికి తన అభివృద్ధితో కొత్త హంగులు అద్దారు అనటంలో అతిశయోక్తి లేదు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధి తరాలు చెప్పుకునేలా చేసిన ఘనత బూడన్నకే సొంతం.ఇంత అభివృద్ధి మునుపెన్నడూ జరుగలేదు. ముందు ముందు జరుగబోదు. ఇంత అభివృద్ధి కారణంగా ప్రస్తుతం వున్న కేబినెట్ మంత్రి వర్గంలో ప్రజలకి చేరువగా వుంటూ బాగా పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేల జాబితాలో అన్న మొదటి స్థానంలో ఉన్నారు. గ్రామాలే రాష్ట్ర ప్రగతికి పట్టుకొమ్మలని నమ్మి ప్రతి గ్రామంలో కాలువల నిర్మాణం, త్రాగునీటి అవసరాలను గుర్తించి ప్రతి గ్రామంలో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల నిర్మాణం, ప్రతి ఇంటికి కుళాయిలు నిర్మాణం, పేద ప్రజల ఆరోగ్య అవసరాలకు ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు, విద్యా వసతి సదుపాయాలకు నూతన పాఠశాల భవనాలు నిర్మాణం, గ్రామ గ్రామాలకు రహదారుల నిర్మాణం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రత్యర్థులు కూడా సలాం చేసేలా వుందన్న చేసిన అభివృద్ధి. అన్నని విమర్శించే ప్రత్యర్థులకు ఆయన చేసిన అభివృద్ధే సమాధానం. ప్రజా క్షేత్రంలో ప్రజలే దేవుళ్ళు అని నమ్మి తనను గెలిపించిన ప్రజల కోసం తాను చెయ్యవలసిన దాని కంటే వెయ్యి రెట్లు అభివృద్ధిని చేసి చూపించి మరో కొన్ని తరాలు వెనక్కి తిరిగి చూడవలసిన అవసరం లేకుండా రాష్ట్రంలోనే మాడుగుల నియోజకవర్గంలో మండలాలను ప్రగతి పథంలో నడిపి ముందంజలో నిలిపిన బూడన్నకి ప్రజానీకం నీరాజనాలు పలుకుతున్నారు. మరలా బూడన్నే కావాలి, రావాలి అని కోరుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే ప్రతి రూపాయి పేదవాడి ఇలాఖానాకు చేరాలనే అన్న తపన అత్యంత ఆదర్శవంతం. అందుకే ఆయన రూపం ఎల్లప్పుడూ పేదవాడి మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. తరాలు మారినా తరతరాల పాటు చెప్పుకునే అభివృద్ధి చేసిన అన్నకి వందనం.

## సీరియస్‌గా ఆలోచిస్తున్న సీనియర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఏపీలో డెప్యూటేషన్ రాజకీయాలు జోరుగా సాగుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం ఇదొక ట్రెండ్‌గా, ఒక ఫ్యాషన్‌గా మారింది. వైసీపీ ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలను, ఎంపీలను పక్క నియోజకవర్గాలకు, పక్క జిల్లాలకు కూడా డెప్యూటేషన్ మీద పంపించింది. ఇదే తరహాలో టీడీపీ కూడా పార్టీ నేతల డెప్యూటేషన్‌కు శ్రీకారం చుట్టింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను ఢీ కొట్టేందుకు మాజీ విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావును చీపురుపల్లి బరిలో నింపాలని టీడీపీ హై కమాండ్ యోచిస్తోంది. బొత్సని ఢీ కొట్టాలంటే అర్ధ బలం, అంగబలం పుష్కలంగా ఉన్న గంటా శ్రీనివాసరావే సరైన అభ్యర్థి అని టీడీపీ అధిష్టానం ప్రగాఢంగా విశ్వసిస్తోంది. కాబట్టే ఈ మేరకు శ్రీనివాసరావు ముందు చీపురుపల్లి ప్రతిపాదన కూడా ఉంచింది. అయితే ఇప్పటివరకు ఛత్రపతి సినిమాలో వాడు పోతే వీడు-వీడు పోతే వాడు అనే ప్రభాస్ డైలాగ్ లాగా అది కాకపోతే ఇది, ఇది కాకపోతే అది అంటూ అనుకుంటూ ఉమ్మడి విశాఖ జిల్లాలో ఒక్కోసారి ఒక్కో నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న గంటా ఇప్పుడు కూడా అదే తరహాలో విశాఖ బరిలోనే ఉండాలని భావిస్తున్నారు. కానీ తాజాగా పార్టీ అధిష్టానం చేసిన ప్రతిపాదనపై గంటా డైలామాలో పడిపోయారు. పార్టీ హై కమాండ్ చేసిన ప్రతిపాదనపై సీరియస్‌గా ఆలోచిస్తున్నారు. తన అనుయాయులు, శ్రేయోభిలాషులతో ఇలా అయితే ఎలా ఉంటుంది అని మంతనాలు సాగిస్తున్నారు. కూడికలు, తీసివేతలతో బలా బలాలు బేరీజు వేసుకుంటున్నారు. ఇదే విషయాన్ని గంటా శ్రీనివాసరావే స్వయంగా మీడియాకు వెల్లడించారు. తానైతే విశాఖ నుంచే పోటీ చేయాలని భావిస్తున్నానని, పార్టీ ప్రతిపాదనపై ఆలోచించి నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన చెప్పారు. హై కమాండ్‌తో మళ్లీ మాట్లాడి ఒక నిర్ణయానికి వస్తానని ఆయన పేర్కొన్నారు. కాగా బొత్సపై గంటా పోటీ చేస్తే ఎలా ఉంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఉత్తరాంధ్రాలో హాట్ టాపిక్‌గా కూడా మారింది. ఎందుకంటే ఇప్పటివరకు పోటీ చేసిన ప్రతిసారి గంటా గెలుస్తూనే వచ్చారు. ఒక వేళ ఆయన చీపురుపల్లి నుంచి బరిలో దిగితే ఇప్పుడు కూడా అదే సీన్ రిపీట్ అవుతుందా లేక గంటా సెంటిమెంట్‌కు బ్రేక్ పడుతుందా అనేది సర్వత్రా చర్చనీయాంశమైంది..!

## మహాశివరాత్రికి ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం సహాయ కమీషనర్ కె.శిరీష వివిధ దేవాలయాల కార్యనిర్వహణాధికారులతో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 8న జరుగు మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా, దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులు సంఖ్య 5 వేలు దాటే దేవాలయాల్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశంను ఏర్పాటు చేయాలని మహాశివరాత్రి రోజున వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని భక్తులకు ఉచిత ప్రసాదం, త్రాగు నీరు పంపిణీ చేయాలన్నారు. అలాగే దేవాలయాల వద్ద షామియాలు, లైటింగ్, క్యూలైన్లు, తాత్కాలిక స్నానపు గదులు, దుస్తులు మార్చుకొనే గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న శైవ దేవాలయాల వద్ద, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సముద్రపు స్నానము ఘాట్లు వద్ద గజ ఈతగాళ్లును ఏర్పాటు చేయాలన్నారు. విశాఖపట్నం జిల్లాలో ప్రధానంగా ఉన్న శివాలయాలు, దుర్గాదేవి ఆలయాల్లో శివరాత్రి వేడుకలు జరుగుతాయి. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పి.ఎస్.ఎన్ మూర్తి, బి.ఎల్.నగేష్, కుమారి నీలిమ, కె.పద్మావతి, టి.రాజగోపాలరెడ్డి, పి.ఎల్.ఎన్.రాజు, నానాజి, కె.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, అల్లు జగన్నాథం, గాయత్రి, బండారు ప్రసాదు, పి.శేఖర్ బాబు, ఎస్.ప్రసన్న లక్ష్మి, ఎ.దేముళ్లు ఇన్‌స్పెక్టర్ బి.వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంభూ కేశవ స్వామి కళ్యాణోత్సవం

చోడవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

చోడవరం స్వయంభూ కేశవ స్వామి వారి ఆలయంలో 751 కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 200 మంది సుహాసినిలచే లక్ష్మీదేవితో కూడిన కుంకుమార్చన ఘనంగా ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామచార్యులు నిర్వహిం చారు. అలాగే సాయంత్రం శ్రీదేవి భూదేవి కేశవ స్వామి వార్షికోత్సవ కళ్యాణోత్సవంలో భాగంగా సదస్యం, పండిత గోష్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

# విష సంస్కృతి ఆరంభమయ్యిందా!

**బ్యానర్లు చించివేత... కళ్ళు పొడిచివేత...**

గోపాలపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




రాయలసీమ సంస్కృతి ప్రశాంత విశాఖలో కూడా ప్రారంభమయ్యిందా... అందుకు గోపాలపట్నం పరిసర ప్రాంతాలు తొలిసారిగా కేంద్రీకృతమయ్యాయా? ఇదే ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమయ్యింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వేడెక్కిన రాజకీయ వాతావరణం సాక్షిగా బ్యానర్ల వివాదం ఇందుకు వేదికయ్యింది. వైరి రాజకీయ వర్గాల బ్యానర్లు చించుకునే పరిస్థితులు మొట్టమొదటిసారిగా చోటుచేసుకున్నాయి. ప్రతిపక్ష బ్యానర్లు తొలగింపు! బుధవారం చినముషిడివాడలోని శారదాపీఠానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి విచ్చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రతిపక్ష పార్టీల నేతల బ్యానర్లు కనపడకూడదనుకున్నారో ఏమో గాని విశాఖ విమానాశ్రయం మొదలుకుని శారదాపీఠం వరకు వున్న తెలుగుదేశం, జనసేన బ్యానర్లు మాయమయిపోయాయి. ఒక్కటంటే ఒక్కటి కూడా కానరాని వాతావరణం నెలకొంది. చివరకు ప్రయివేటు హోర్డింగుల మీద వున్న పెద్ద పెద్ద బ్యానర్లు సైతం తొలగింపబడ్డాయి. దీని వెనుక అధికారపక్షం నేతలే వున్నారో? ప్రభుత్వానికి చెంచాగిరి చేసే అధికారులు వున్నారో? తెలియదు గాని మొత్తానికి ప్రతిపక్షాల బ్యానర్లు మాత్రం రాత్రికి రాత్రే మాయమయిపోయాయి. దీనిపై స్థానిక ఎమ్మెల్యే పి.గణబాబు మీడియా సాక్షిగా తీవ్రంగా విమర్శలు చేసారు. అరాచక పాలనకు పరాకాష్టగా పేర్కొంటూ ఇంతటి దిగజారుడు రాజకీయాలు అవసరమా అని తీవ్ర స్థాయిలో ప్రశ్నించారు. వైసిపి బ్యానర్లు చించివేత... ఇదంతా చూసిన చించివేత కాస్తా ఇప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల బ్యానర్లకు తగులుకుంది. స్థానిక సుకన్య థియేటర్ దగ్గర వైసిపి నేతలు బెహరా భాస్కరరావు, గునిశెట్టి శ్రీనివాసరావులు ఏర్పాటు చేసిన కటౌట్లను గుర్తు తెలియని వ్యక్తులు కొందరు బుధవారం రాత్రి చిధ్రం చేసారు. భాస్కరరావు, శ్రీనివాసరావుల ముఖచిత్రాల కళ్ళను పొడిచివేసారు. అలాగే కొన్ని ప్రాంతాలలోని వైసిపి బ్యానర్లను ధ్వంసం చేసారు. పరిస్థితులు ఎటుపోతాయోనన్న ఆందోళనః ఇంత వరకు ఎప్పుడూ లేని సంస్కృతికి తెరలేవడం చూసిన స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రశాంతంగా వుండే పరిసర ప్రాంతాలలో ఈ తరహా దుందుడుకు చర్యలు ఎటు దారితీస్తాయోనన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎళ్ళకాలం వుండని రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని వ్యక్తిగత విద్వేషాలకు దిగడం సరికాదన్న వాదనలు వినవస్తున్నాయి. ఇటువంటి చర్యలు మరలా పునరావృతం కాకుండా రాజకీయనాయకులు సంయమనం పాటించి నలుగురికీ మార్గదర్శకంగా నిలవాలన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి.

# 25న శ్రీకృష్ణదేవరాయ, రంగా విగ్రహాల అవిష్కరణ

**2కోట్లుతో కాపు కళ్యాణ మండపం పనులు,ఆడారి ఆనంద్‌కుమార్ కి అభినందన సభ**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



గోపాలపట్నం పద్మ నాభనగర్ లో ఈనెల 25న ఆదివారం శ్రీకృష్ణ దేవరాయ వంగవీటి మోహన్‌రంగా విగ్రహాలు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని శ్రీ కృష్ణ దేవరాయ కాపు తెలగ, బలిజ, సంక్షేమ సంఘం అధ్యక్షులు గంధ్రెడ్డి సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి కంపర సత్తి బాబులు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం 92వ వార్డు పద్మనాభనగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపం కి సుమారు 2కోట్ల రూపాయల నిధులుని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో మంజూరు చేయించి కాపులు అభివృద్ధికి ఎంతో సహకారిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్ కి అభినందన సభ అక్కడే ఏర్పాటు చేయ్యడం జరిగింది అని వీరు వెల్లడించారు ఈ మేరకు డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో గురువార మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంఘం గౌరవ సలహాదారు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ అధిక సంఖ్యలో వున్న కాపుల కోసం ఇప ్పటికే కమ్యూనిటీ హాలు నిరి ్మంచామన్నారు. ఎన్ఎడి కొత్త రోడ్డులో డాక్‌యార్డ్ కేటీబీకళా క్షేత్రం లో తన స్వాతం నిధులతో ఒక అంతస్తు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఈ భవన గోపాల పట్నంలో రూ. 2 కోట్లుతో కళా ్యణ మండపం నిర్మాణము జరుగుతుంది అన్నారు గత లోచ 50లక్షలు మంజూరు లో జాప్యము జరిగింది అన్నారు. ఇవి ఈ ప్రాంత ప్రజలు కు పూర్తిగా ఉపయోగంలోకి వస్తాయన్నారు.అధ్యక్షుడు గంధ్రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విగ్రహాలు ప్రారంభం ఆదివారం జరుగుతుంది అని తెలిపారు. వైసీపీ ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి బొత ్స జాన్సి, మేయర్ గొలగాని హరివెంకటకుమారి జియ్యాని శ్రీధర్, బెహరా భాస్కర్ రావు తదితరులు హాజరుకానున్నట్లు చెప్పారు. ప్రధాన కార్యదర్శి కంపర సత్తిబాబు మాట్లాడుతూ 2018లో శంఖుస్థాపన చేసినా కాపు భవన్ నిర్మాణం జరగలేదని కార్పొరేటర్ బెహార భాస్కరరావు సహకారంతో ఆడారి ఆనంద్‌తో చర్చించి ప్రభుత్వ నిధులు మంజూరు చేయించారు. అని ధన్యవాదాలు తెలిపారు. తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు కె కోటేశ్వరరావు మాట్లాడుతూ రెండు విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుందన్నారు. విగ్రహ దాతలు సురేస్ శ్రీధర్ లకు ధన్యవాదాలు తెలిపారు. మీడియా సమావేశంలో సంఘం నాయకులు ఎం రాజశేఖర్ కె నాగరాజు, డి మోహన్ గేదల మురళి కృష్ణ జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సీకాం టెలి-సిస్టమ్స్ లిమిటెడ్ ఇంటీయల్ పబ్లిక్ ఆఫర్ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




ఎక్సీకాం టెలి-సిస్టమ్స్ లిమిటెడ్ ఈక్విటీ షేర్ల ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు సంబంధించి ఫిబ్రవరి 27న మంగళవారం నుడు తన బిడ్/ఆఫర్ ను తెరవాలి మొత్తం ఆఫర్ పరిమాణంలో రూ. 3,290 మిలియన్ల రూ 329 కోట్లు వరకు ఈక్విటీ షేర్‌ల వరకు అమ్మకానికి ఆఫర్ ఉంటుంది. ఆఫర్ యొక్క రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేర్‌కి రూ.135నుంచి 142 వరకు నిర్ణయించబడింది. కనిష్టంగా 100ఈక్విటీ షేర్లు ,ఆ తర్వాత 100ఈక్విటీ షేర్ల గుణజాలలో బిడ్లు వేయవచ్చు యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ సోమవారం జనదరి 27 బిడ్/ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ కోసం 27ఫిబ్రవరి 2024మంగళవారం తెరంబడుతుంది 29ఫిబ్రవరి 2024గురువారం ముగుస్తుంది. ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ నుంచి వచ్చే నికర ఆదాయాన్ని నిధుల కోసం ఉపయోగించాలని కంపెనీ ప్రతిపాదసో ్తంది తెలంగాణలోని ప్రణాళికాబద్ధమైన తయారీ కేంద్రం వద్ద ఉత్పత్తి అసెంబ్లీ లైన్‌ల ఏర్పాటుకు ఆయ్యే ఖర్చులో పార్ట్ ఫైనాన్సి ంగ్ రూ. 1457.22 మిలియన్లు రూ. 145.72 కోట్లు తిరిగి చెల్లింపు ముందస్తు చెల్లింపు మా కంపెనీ యొక్క నిర్దిష్ట రుణాలలో కొంత బాగం లేదా పూర్తిగా రూ. 502.98మిలియన్ వుంది.

# యన్‌యస్‌యస్ అధికారి డాక్టర్ పోలాకి అభినందనలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




జాతీయ సేవా పథకం ఆంధ్రవిశ్వ విద్యాలయంలో ఆదిత్య బిర్లా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం అధికారులకు నిర్వహించిన మానసిక ఆరోగ్యం అనే శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డా. వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయసేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి డా. పోలా ఉమమాహేశ్వరరావు ఏయా జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటన్ డా ఎస్ హరినాధ్ అభినందించారు. వీరికి మానసిక ఆరోగ్యంపై సదస్సులు నిర్వహించడానికి కావవలసిన సమాచారంతో కూడిన కిట్ను అదిత్య బిర్లా ఎడ్యుకేషన్‌ల్ ట్రస్ట్ వారు బహుకరించారు.ఈ చైతన్య కార్యక్రమాన్ని త్వర లో కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమలు చేయనున్నట్లు డా.పి ఉమమహేశ్వరరావు తెలిపారు. ఈకా ర్యక్రమంలో పాల్గొన్న ఉమామహేశ్వరరావు ను కళాశాల ప్రిన్సి పల్ డాక్టర ఐ విజయబాబు అభినందించారు.

# వాణిజ్య సముదాయ షాపులు ప్రారంభం

**న్యూమోడరన్ హాకర్ జోన్‌ఆర్టీసీ కాంప్లెక్స్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



చిరు వ్యాపారులకు ముద్ర రుణములు, స్వనిధి భరోసా రూపాకుల రవికుమార్ రాజీవ్ గంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత శోభకృత నామ సంవత్సర మాఘ మాసం ద్వాదశి పుణ్య గడియలలో వాణిజ్య సముదాయంలోని షాప్ నెంబర్ 4,11,28 షాపునలు పూజా కార్యక్రమాలు నిర్వహించి రిబ్బన్ కట్ చేసిన ఘనంగా ప్రారంభించిన రూపాకుల ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణముల ద్వారా స్వనిధి పథకం ద్వారా చిరువ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మోడా అండదండలుగా ఉన్నారని వ్యాపార భద్రత కుటుంబ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి హామీలేని ఈ రుణాలను అందజేస్తున్నారని లబ్దిదారులందరూ రుణములు చెల్లించి మరల పొందవచ్చునని స్వల్ప వడ్డీతో ఇస్తున్న ఈ రుణమును దేశంలోని సుమారు 10కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. ఈకార ్యక్రమంలో నగర ఆహార తోపుడుబండ్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దాకమ్రి బాలాజీ షాపు యాజమాని సీరం అప్పలరాజుదంపతులు పోతురాజు లక్ష్మణరావు టివిఎస్ రామకృష ్ణ దంపతులు ఏ అప్పల్రాజు సంక్షేమ సంఘం కార్యదర్శి జి మనీశ్వరరావు, సబ్బిశెట్టి శ్రీనివాసరావు గురునాధరావు అధిక సంఖ్యలో చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# 35వ వార్డు లో ఈనెల 25న ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ సహకారంతో ఈనెల 25వ తారీఖు ఆదివారం పూర్ణామార్కెట్ రోడ్ తుఫాన్ బిల్డింగ్ నందు క్యాన్సర్, గుండెసంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం నాయకులు సీతంరాజు సుధాకర్ ని ఆహ్వానించడంతో పాటు వారి చేతులమీదుగా ఈ ఉచిత వైద్య శిబిరం యొక్క కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది, 29వ వార్డు నాయకులు సతీష్, 34వ వార్డు నాయకులు నీలకంఠం , ఇతర నాయకులు పాల్గొన్నారు.

# గీతం ఎసిఎమ్ విభాగం సమావేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంకు అనుబంధంగా గల అసోసియేషన్ ఫర్ కంప్యూటింగ్ మెషినరీ (ఎసిఎమ్) విద్యార్ధి విభాగం ప్రత్యేక సమావేశాన్ని గురువారం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రముఖ డేటా సైన్స్ నిపుణుడు డాక్టర్ డి సంతోష్‌కుమార్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ, డేటా సైన్స్ మైనింగ్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో సమూలన మార్పులు తీసుకువస్తున్నాయని తెలిపారు కృత్రిమ మేధ వంటివి వైద్య ఆరోగ్య రంగంలో నేడు విరివిగా ఉపయోగిస్తున్నారని ఆయన తెలిపారు. నూతన ఆవిష్కరణల ద్వారా డేటా సైన్స్ వివిధ రంగాలకు తన ప్రయోజనాలను విస్తిరిస్తోందని ఆయన తెలిపారు. డేటా సైన్స్ నిపుణులు పైథాన్ ,ఆర్ కంప్యూటర్ లాంగ్వేజలతో పాటు పవర్ బిఐ టెన్సా ర్‌ఫ్లో సికిట్ లెర్న్ వంటి ఉపకరణాలను వినియోగిస్తున్నారని విద్యార్థులు వాటిపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ కె నాగేంద్రకుమార్ అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ ప్రపంచ వ్యాప్తంగా డేటా సైన్స్ నిపుణులకు డిమాండ్ పెరుగుతోందని విద్యార్థులు లోతైన అవగాహనతో అవకాశాలను చేజిక్కించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గీతం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఆర్ శిరిష ఎసిఎమ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర హైమా వివిధ కళాశాలల అద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వడమే ప్రభుత్వ ధ్యేయం

**జిల్లాల వారీగా స్థలాలను గుర్తించాం త్వరలో కేటాయింపు ప్రక్రియ ప్రారంభం గతంలో ఇళ్ళు , ఇళ్ళ స్థలాలు పొందిన వారికి వాటిని రద్దు చేసుకొనే అవకాశం ఒకట్రెండు రోజుల్లో జీవో విడుదల చేస్తాం లే ఔట్ డెవలప్మెంట్ చేసే బాధ్యత ప్రభుత్వానిదే విశాఖ అక్రిడేటెడ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి సజ్జల రామకృష్ణారెడ్డి హామీ**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అర్హుయిన ప్రతి జర్నలిస్టుకి ఇళ్ల స్థలాల జీవో ద్వారా న్యాయం జరుగుతుందని ప్రభుత్వం సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు బి రవికాంత్ నేతృత్వంలో బృందం గురువారం తాడేపల్లి లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సజ్జలను కలిసి వినతి పత్రం అందజేశారు. విశాఖలో జర్నలిస్ట్ ల ఇళ్ల స్థలాల కేటాయింపులో ఇప్పటి వరకు జరిగిన స్థల సేకరణ దరఖాస్తుల వెరిఫికేషన్ పురోగతి జర్నలిస్ట్ హౌసింగ్ జీవోలు ఎదురవతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకఎళ్లారు సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన పలు అంశాలపై ఆయన దృష్టికి తీసుకెళ్లారు సొసైటీ ప్రతినిధులు తీసుకువచ్చిన పలు అంశాలపై ఆయన సానుకూలంగా స్పందించారు. జగనన్న ఇళ్ల పథకం ద్వారా సెంటు స్థలం పొందినవారు గతంలో టిడ్కో ఇళ్లు గాని మరే ఇతర ప్రభుత్వ పథకంలో ఇంటి స్థలం లబ్దిపొందిన జర్నలిస్టులు వాటిని తిరిగి ప్రభుత్వానికి సరెండర్ చేసే విధంగా సవరణ జోవో ఒకటి రెండు రోజుల్లో విడుదల చేస్తామని తెలిపారు. తద్వారా జర్నలిస్ట్ హౌసింగ్ పథకానికి పలువురు జర్నలిస్టులు ఆర్హులు అవుతారని చెప్పారు. అదే విధంగా స్టేట్ హెడ్ క్వార్టర్‌లో పని చేస్తున్న జర్నలిస్టులకి రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా స్థలం పొందే విధంగా ఐచ్చిక అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల జీవోక ఎటువంటి న్యాయపరమైన చిక్కులు ఎదురవకుండా రూపొందించామని వివరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పారదర్శకంగా అందించేందుకు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు.వీలైనంత వేగంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వమే లే ఔట్ వేసి డెవలపె ్మంట్ చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని అందుకయ్యే భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. గతంలో ఈ డెవలప్మెంట్ ఖర్చు సొసైటీ లు భరించేవని ఇప్పుడు అందులోనూ ప్రభుత్వా భాగస్వామ ్యం వున్న విషయాన్ని గమనించాలని కోరారు. జిల్లాల వారీగా ప్రభుత్వ స్థలాలను గుర్తించామని వీలైనంత త్వరగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది అక్రిడేషన్ లేని వారికి సీనియారిటీ ప్రాతిపదికన స్థలాలు కేటాయించే అంశం ముఖ్యమంత్రి జగన్ పరిశీలనలో ఉందని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ని కలిసిన వారిలో విశాఖ అక్రిడేటెడ్ వర్కింగ్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి పీ ఏ రావు, బొప్పన రమేష్, సీనియర్ జర్నలిస్టు గురునాధ్ తదితరులు పాల్గొన్నారు.

# గృహనిర్మాణ కార్మికుల సమస్యలు తెలుసుకున్న పాశర్ల ప్రసాద్

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



రానున్న ఎన్నికల ప్రచారం లో భాగంగా గురువారం 59వ వార్డు కోరమండల్ ఎదురుగా ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ లేబర్ జంక్షన్లో గృహ నిర్మాణ కార్మికులను విశాఖ పార్లమెంటు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ కలిసి వారి సమస్యలు వారి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ వైయస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్తా భవన నిర్మాణ కార్మికుల సమస్యలు మొదలయ్యాయి. రెండు సంవత్సరాల పాటు ఇసుక సిమెంట్ దొరకలేదని ఇసుక రేటు సిమెంట్ రేట్ విపరీతంగా పెరిగిపోయాయిని,గృహ నిర్మాణయాజమాన్యం చాలా నష్టపోయారని కాంట్రాక్టర్లు,బిల్డర్స్,నష్టపోయారని పనులు లేకపోవడం వలన భవననిర్మాణ కార్మికులు కూడా చాలా ఇబ్బందులు గురయ్యారని అనేకమంది కారి ్మకులు వలసపోయి ఇతర రాష్ట్రాల్లో బతుకుతున్నారని అందువలన రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఇప్పటికైనా ప్రజలందరూ గమనించి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి నేను తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయుటకు ప్రయత్నిస్తున్నానని మీరందరూ నన్ను ఆశీర్వదించి దీవించాలని కోరారు.అనంతరం భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, బిల్డర్స్ ను పరిచయ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార ్యదర్శి పాండ్రంగి జయరాజు, భవన నిర్మాణ సంఘం కార్యదర్శి పాండ్రంగి జయరాజు,భవన నిర్మాణ సంఘం కార్యదర్శి దేవర అప్పలరాజు,టీడీపీ నాయకులు బర్రె సూరి ప్రకాష్, కాకర్ల రమణ, వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు మహిళలు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# సంస్థల మధ్య ఆరోగ్యకరమైన పోటీకి ప్రత్యేక చట్టం

**గీతం లో సిసిఐ డైరెక్టర్ సుకేష్ మిశ్రా**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వాణిజ్యరంగంలో ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్యహించడానికి భారత ప్రభుత్వ కాంపిటిషన్ చట్టం 2002 ఉపయోగపడుతుందని కాంపిటిషన్ కమిషనర్ ఆఫ్ ఇండియా న్యాయ విభాగం డైరెక్టర్ సుకుష్ మిశ్రా పేర్కొన్నారు .గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో గురువారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ వాతావరణంలో సంస్థలు ఒకరిపై ఒకరు ఆదిపత్యం సాధించడానికి అనైతిక మార్గాలను అనుసరించకుండా కాంపిటిషన్ చట్టం-2002 నిరోధి స్తుందని పేర్కొన్నారు.ఆరోగ్యకరమైన పోటీ తత్వం వల్ల వినియోగదారులకు సహితం ప్రయోజనం కలు గుతుందన్నారు.ఈ చట్టంలో తదినంతర కాలంలో వచ్చిన మార్పులను ప్రస్తుత పరిస్థితులను ఆయన వివరించారు.విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ డాక్టర్ అనితారావు మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా అనైతిక పోటీకి దిగే సంస్థలపై విచారణతో పాటు జరిమాన విధించడం ద్వారా కాంపిటిషన్ కమిషన్ ఆఫ్ ఇండియా కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.కార్యక్రమంలో నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు

**సహాయ కమిషనర్ శిరీష**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




విశాఖ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో గురు వారం మధ్యాహ్నం సహాయ కమిషనర్ కె శిరీష వివిధ దేదవాలయాల కార్యనిర్వహణాధికారుల తో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లు పై సమీక్షా సమావేశం నిర్వహించారు.మార్చి 8వ తేదీన జరుగు శివరాత్రి మహోత్సవం సందర్భంగా దర్శనము నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూ చించారు. భక్తులు సంఖ్య 5వేలు దాటే దేవాలయాల్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని భక్తులకు ఉచిత ప్రసాదం త్రాగు నీరు పంపిణీ షామియానుల,లైటింగ్,క్యూలైన్లు తాత్కాలిక స్నానపు గదులు దుస్తులు మార్చుకొనే గదులుటాయిలెట్స్,ఏర్పాటు చేయాలని సూచించారు.సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న శైవ దేవాలయాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అక్కడ గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు.ఈసమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పియస్ఎన్ మూర్తి,బియల్ నగేష్,నీలియ పద్మావతి,టి రాజగోపాలరెడ్డి,పియలఎన్‌రాజు,నానాజి,క శ్రీనివాసరావు,బి శ్రీనివాసరావు ,అల్లు జగన్నాధరావు,గాయిత్రి బండారు ప్రసాద్,పి శేఖర్‌బాబు,యస్ ప్రసన్న లక్ష్మి,ఎ దేముళ్ల ఇన్పెక్టర్ బి వసంత్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**దర్శించుకున్న ప్రగడ, కర్రి సాయికృష్ణ, విజయ్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మేజర్ పంచాయితీ మునగపాక సంతబయలు నూతనంగా నిర్మించిన శ్రీ కృష్ణదేవాలయాన్ని ప్రారంభించారు గత మూడు రోజులగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం చేశారు. గురువారం ఉదయం పుష్యమి నక్షత్ర యుక్త వృషభ లగ్నమందు పవిత్ర మహోత్సవం గ్రామస్తులు సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈసందర్భంగా దేవాలయంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించారు.శ్రీ కాళేశ్వరం భీమేశ్వరం స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వెలవలపల్లి కోటేశ్వర శర్మసారధ్యంలో వేద పండితులు ఈ ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. వచ్చి శ్రీకృష్ణ భగవానుడిని దర్శించు కున్నారు .శ్రీకృష్ణుని ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు రాష్ట్ర తెలుగుయు వత ప్రధాన కార్యదర్శి కర్రిసాయికృష్ణ,ఎల మంచిలి నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ పలువురు ప్రముఖులు శ్రీకృష్ణుని దర్శించుకున్నారు.శ్రీకృష్ణుని ప్రసాదం కోసం భక్తులు పోటీ పడ్డారు.మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నసమారాధన కార్యక్రమం జరిగింది.

**ఫారం నెం. URC - 2**

**(2013 కంపెనీల చట్టం సెక్షన్ 374(b) ననుసరించి మరియు 2014 కంపెనీల నియమావళి యొక్క (అధీకృతమైన నమోదుకు) నియమం 4(1) ననుసరించి) చాప్టర్ XXI నందలి పార్ట్-1 పరిధిలో రిజిస్ట్రేషన్ గురించిన ప్రకటన.**

1. T.N.R. కన్‌స్ట్రక్షన్స్ పార్టనర్‌షిప్ వారు వాటాలు (షేర్లు) ద్వారా "కంపెనీ లిమిటెడ్"గా నమోదు పొందుటకొరకు 2013 కంపెనీల చట్టం చాప్టర్ XXI యొక్క పార్ట్-1 క్రింద సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఢిల్లీ వారికి 2013 కంపెనీల చట్టం 366వ విభాగం ఉపవిభాగం (2) ననుసరించి దరఖాస్తు చేసినారని ఈ ప్రకటన మూలముగా తెలియపరచటమైనది.
2. కంపెనీ ప్రధాన లక్ష్యాలు దిగువ సూచించటమైనది:- బిల్డర్స్, రియల్‌ఎస్టేట్ డెవలపర్స్, కాంట్రాక్టర్లు, డీలర్లుయొక్క అన్ని వ్యాపారాలు నిర్వహించుట మరియు నగదును అడ్వాన్స్ చేయటం ద్వారా మరియు కాంట్రాక్టులు చేసుకోవటం మరియు బిల్డర్స్, అద్దెదారులు, ఆక్రమణదారులు మరియు ఇతరులతో అన్ని రకాల ఏర్పాట్లు చేసుకోవటం, భూమి అభివృద్ధి చేయుట, సర్వీసు అపార్టుమెంట్లు, సర్వీస్డ్ ప్లాట్స్, హోటల్స్, మోటెల్స్, రెస్టారెంట్లు, హాలిడే మరియు హెల్త్ రిసార్ట్స్, ఫామ్ హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు, నివాస మరియు వాణిజ్య ప్రాంగణములుతో పాటు వ్యాపార కేంద్రాలు మరియు ఆఫీసులు నిర్మించుట, భూముల భద్రత, ప్రైవేట్ లేదా ప్రభుత్వ టౌన్‌షిప్స్ ఏర్పాటు చేయుట మరియు అభివృద్ధి పరచుట, మరియు భూములు, భవనములు, ఫ్యాక్టరీలు, గృహాలు, ప్లాట్స్ మరియు ఇతర నివేశన మరియు వాణిజ్య ప్లాట్స్ కొరకు ఏజంటుగా లావాదేవీలు జరుపుట మరియు నివేశన, వాణిజ్య, పారిశ్రామిక ప్లాట్స్ మరియు ఆస్తులు నిర్మాణం / నిర్వహణ మరియు మార్పు చేయుట, మరియు వాటికి అన్ని ఆధునిక సదుపాయములు కల్పించుట మరియు అభివృద్ధి పరచుట ద్వారా అమ్మకం లేదా లీజు, మరియు నిర్మాణం కొరకు పెట్టుబడులు, నిధులు మరియు రుణాలు పొందటం, మరియు ఈ తరహా ప్రయోజనాలు కొరకు ఇతర సంస్థలను అభివృద్ధిచేయుట కార్యక్రమాలలో కంపెనీ నిమగ్నమైనది.
3. కంపెనీ ప్రతిపాదించిన మెమొరాండం ముసాయిదా మరియు అసోసియేషన్ ఆర్టికల్ కాపీని కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయం, డోర్ నెం. 23-70/6/1, దయాల్‌నగర్, పెదగంట్యాడ, విశాఖపట్నం -530044, ఆంధ్రప్రదేశ్ వద్ద తనిఖీ చేసుకోవచ్చును.
4. ఈ ప్రతిపాదన దరఖాస్తుపట్ల ఏ వ్యక్తికిఅయిన అభ్యంతరం ఉన్నచో తమ అభ్యంతరములను లిఖితపూర్వకంగా రిజిస్ట్రార్ (చిరునామా) వారికి ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క దినములు లోగా దాఖలు చేయాలి మరియు సదరు కాపీని దరఖాస్తుదారు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామాకు పంపాలి.

తేదీ: 23 ఫిబ్రవరి 2024,
ప్రదేశం : విశాఖపట్నం

దరఖాస్తుదారుల పేర్లు:
**(1) తిప్పల నాగిరెడ్డి (2) తిప్పల రాధ**

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

**భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ**
**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-II వారి కార్యాలయం**
**31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020**

**(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టు 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2)**

**RC/636/2017** **Dt: 12-06-2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం
వర్సస్
శ్రీ పుసిరికల నారాయణ మూర్తి

టు
**(సిడి-1) శ్రీ పుసిరికల నారాయణ మూర్తి,** తండ్రి : లేటు వి. మహేశ్వరరావు, ఇ.నెం. 48-1-10, శ్రీనగర్, రెడ్డి హాస్పిటల్ లేన్, రామా టాకీస్ దగ్గర, విశాఖపట్నం - 530016.

**1.** గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు ఓ.ఎ.నెం.**975/2016**లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.16,87,195/-** (అక్షరాల పదహారు లక్షల ఎనభై ఏడు వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే) + పెండెంటిలైట్ మరియు భవిష్య వడ్డీ **@ 10.75%** చొప్పున **తేది:16-11-2016** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
**2.** నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
**3.** తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
**4.** తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 26-02-2024 ఉదయం 10.30 గం॥లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
**5.** పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.

**(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్ ముద్రికతో 12వ రోజు జూన్ 2023న జారీచేయబడినది).**

సం/- (బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె.బంగార్రాజు)
రికవరీ ఆఫీసర్

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
గవరపాలెం బ్రాంచ్ (కోడ్-11112), అనకాపల్లి, అనకాపల్లి జిల్లా

(Rule 8(1)) **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్, అనకాపల్లి (కోడ్-11112), అనకాపల్లి జిల్లా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత మరియు హామీదారు(లు): శ్రీ తోట గోవిందరావు,** తండ్రి : లేటు బాగయ్య, క్వార్టర్ నెం.332/ఎఫ్, సెక్టార్ - 5, షాపింగ్ కాంప్లెక్స్ దగ్గర, ఉక్కు నగరం, విశాఖపట్నం - 530032. **వేరొక చిరునామా : శ్రీ తోట గోవిందరావు,** తండ్రి : లేటు బాగయ్య, ఫ్లాట్ నెం.జి-2, డి.నెం.30.20.10, హ్యాపీ హోమ్స్, వడ్లపూడి గ్రామం, గాజువాక మండలం, విశాఖపట్నం. **వేరొక చిరునామా : శ్రీ తోట గోవిందరావు,** తండ్రి : లేటు బాగయ్య, ఎస్‌సి కాలనీ, లావేరు గ్రామం మరియు మండలం, శ్రీకాకుళం జిల్లా - 532407 **(ఖాతా నెం.లు 1. హెచ్‌ఎల్- 35153533558, 2. సురక్ష-35198361030)** వారు **తేది. 09-12-2023** నాటికి **రూ.21,33,891/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.10.12.2023** నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.11-12-2023**న రిజిష్టర్డు పోస్ట్ ద్వారా **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు(లు) బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.20-02-2024**న **నిర్మాణాత్మక స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.09-12-2023** నాటికి **రూ.21,33,891/-** (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) + **తేది.10.12.2023** నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీ, వ్యయాలు, కాస్ట్స్ ఛార్జీలు, ఇతరఖర్చులు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్** వారి ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**స్థిరాస్తి వివరములు**

**షెడ్యూలు -'ఎ' :** విశాఖపట్నం జిల్లా, పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గాజువాక మండలం, వడ్లపూడి గ్రామ సర్వే నెం.65/13 భాగం లోని 446.449 చ॥గ॥లు లేదా 373.29 చ॥మీ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి **హద్దులు : తూర్పు** : ఎమ్.వి. రంగారావు గారికి చెందిన గ్రూప్ హౌస్, **దక్షిణం** : కమ్మెళ్ళ వరలక్ష్మి గారికి చెందిన గ్రూప్ హౌస్, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : 33 అ॥ల వెడల్పు రోడ్డు.

**షెడ్యూలు -'బి' ఫ్లాట్ నెం.జి-2 :** పైన తెలిపిన షెడ్యూలు 'ఎ' లోని 446.449 చ॥గ॥లు లేదా 373.29 చ॥మీ॥ల మొత్తం విస్తీర్ణంలో 54.61 చ॥గ॥లు లేదా 45.66 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా విస్తీర్ణంతో గల "హ్యాపీ హోమ్స్" క్రింది అంతస్తు నందు 1200 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) ఏరియాతో మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 150 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో గల నివాస ఫ్లాట్ నెం.జి-2 యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2055/2015, తేది.03.09.2015 ప్రకారం శ్రీ తోట గోవిందరావు, తండ్రి : లేటు బాగయ్య గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్, **పడమర:** లిఫ్ట్, కామన్ కారిడార్ & మెట్లు, **ఉత్తరం** : ఓపెన్ సెట్ బ్యాక్ స్పేస్.

**తేది : 20-02-2024**
ప్రదేశం : అనకాపల్లి

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గవరపాలెం బ్రాంచ్

## బీసీజీ వ్యాక్సిన్ కోసం టీవీ పేషెంట్ల సర్వే

పీఎం పాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

సెంట్రల్ గవర్నమెంట్ ఆదేశాల ప్రకారం జిల్లా క్షయ నివారణ అధికారి డా.పూర్ణేంద్ర బాబు ఆధ్వర్యంలో విశాఖపట్నంలో బీసీజీ వ్యాక్సిన్ కోసం టీవీ పేషెంట్లు 2018 (పాత)కు సర్వే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధురవాడ టీబీ యూనిట్ ల్యాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం ఆధ్వర్యంలో సర్వేను ప్రతి సచివాలయం ఏఎన్ఎంచే చేయించడం జరిగింది. స్పెషల్ డ్రైవ్ బీసీజీ వాక్సినేషన్ కొరకు పై ఫార్మెట్‌లు స్ప్రెడ్ షీట్ పెట్టడం జరిగింది. పై మూడు ఫార్మెట్‌లలో ఉన్న డేటాను అందరూ ఫిల్ చేసి పంపగలరని 18సం.లు పై బడి షుగర్ జబ్బు ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ బీసీజీ టీకా వేయడం జరుగుతుందన్నారు. 60సం.లు పైబడి ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ బీసీజీ టీకా వేయడం జరుగుతుందని 18 సం.పై బడిన టీబీ వ్యాధిగ్రస్తులు (2018 నుండి 2022వ సంవత్సరలోపు మందులు వాడినటువంటి పేషంట్‌లు) లాస్ట్ 5సం.లు 2021 నుండి 2023 సంవత్సరం టీబీ పేషంట్ ఇంట్లో ఉన్నటువంటి 18సం.లుపై బడిన వారు బీసీజీ వాక్సినేషన్‌కు అర్హులు. బాడీ మాస్ ఇండెక్స్ 18కన్న తక్కువ ఉన్నటువంటి వారు పొగ త్రాగేఅలవాటు ఉన్నవారు పొగాకు నమిలే వాళ్ళు బీసీజీ టీకాకు అర్హులని కావున సిబ్బందిపై డేటాను స్ప్రెడ్ షీట్ ఫిల్ చేయగలరని తెలిపారు.

## నేడు కొమ్మాది జంక్షన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

23న శుక్రవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గంటల వరకు కొమ్మాది సబ్‌స్టేషన్ నందు గల 11కేవి సేవానగర్ ఫీడర్,11కేవి కొమ్మాది ఫీడర్‌లపై మరమ్మత్తుల నిమిత్తం కొమ్మాది జంక్షన్, శ్రీనివాసనగర్, సాయిరాం కాలనీ,జిసిసి లేఔట్,టీచర్స్ లేఔట్,హౌసింగ్ బోర్డు కాలనీ,అమరావతి కాలనీ,సేవానగర్,డ్రైవర్స్ కాలనీ (సాయిరాం కాలనీ) కొమ్మాది విలేజ్,దేవిమెట్ట విలేజ్,ఓజోన్ వేలీ బ్లాక్లు,డిఓజి కంపెనీ లేఅవుట్,ఓజోన్ వేలీ రోడ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పోలాకి శ్రీనివాసరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,ఆపరేషన్, జోన్-3, తెలిపారు.

## చంద్రంపాలెంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

పీఎం పాలెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యం ఉండాలనే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జీవీఎంసీ జోన్ టు 7వ వార్డు 59వ సచివాలయ పరిది చంద్రంపాలెం రచ్చబండ (వేపచెట్టు) వద్ద నిర్వహించారు. ఇందులో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిషన్, డెంటల్, కళ్ల డాక్టర్లు ఇతర విభాగాల డాక్టర్స్ పాల్గొని వైద్య సేవలు బీపీ, షుగర్ మొదలగు టెస్టులు చేసి ఉచితంగా మందులు అందించారు, ఈ సురక్ష కార్యక్రమంలో మధురవాడ పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఎం.కీర్తి సందీప్, డా.సయ్యద్ అజమాల్, డా.దిలీప్ కృష్ణ, డా.సిందూరి, డా.రత్నం, డా.దీపిక దేవి, పి.సత్యవతి, జి.జ్యోతి పుష్ప, వెంకట్రావు, సి.హెచ్ ఉమామహేశ్వరి, జి. కనకమహాలక్ష్మి (ఆశ వర్కర్) తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోతిన పైడిరాజు, పిళ్ళా వెంకటరమణ, పిళ్ళా చంద్రశేఖర్, పిళ్ళా లక్ష్మణ, పిళ్ళా అప్పన్న, పిళ్ళా పోతరాజు, పిళ్ళా రామారావు, ఎస్.శ్రీను, కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు తదితరులు పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## పది విద్యార్థులతో ఎం.ఈ.వో.నరేష్



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలో పెదబోదుగల్లం హైస్కూలును గురువారం స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ సందర్శించారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఈనెల 23 నుండి పదవతరగతి సంసిద్ధతా పరీక్షలు నిర్వహిస్తున్న కారణంగా విద్యార్థుల ప్రగతి, వెనుకబడిన విద్యార్థులకు తీసుకుంటున్న చర్యలను తెలుసుకున్నారు. హెచ్.ఎం.చోడిశెట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గత కొంతకాలంగా నిర్వహిస్తున్న నైట్ స్టడీ తరగతుల వివరాలను అడిగి తెలుసుకుని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. రేపటి నుండి జరిగే సంసిద్ధతా పరీక్షలను మాస్ కాపీయింగ్ లేకుండా పబ్లిక్ పరీక్షలు తరహాలో నిర్వహించాలని, ఏ సబ్జెక్ట్‌లో ఏ అంశాలపై వెనుకబడియున్నారో తెలుసుకుని ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని ఆయన అన్నారు. ఆయనతో పాటు హెచ్.ఎం. సత్యనారాయణ, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, కుమారి, రమేష్ బాబు, ఫల్గుణరావు, చిన్నారావు, శ్రీదేవి ఉన్నారు.

## పెదబోదుగల్లం హైస్కూలులో ఘనంగా మాతృభాషా దినోత్సవం

### ముఖ్య అతిథిగా ప్రముఖ కవి తేజోమూర్తుల వెంకటేశ్వరరావు -విశిష్ట అతిథిగా హాజయిన గ్రామసర్పంచ్ మున్నీషా బేగం -మాతృభాష గొప్పతనమును విద్యార్థులకు తెలియజేసిన ముఖ్యఅతిథి -అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు -ముఖ్య అతిథిని సత్కరించిన ఉపాధ్యాయులు

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



స్థానిక మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో బుధవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు సి.హెచ్. సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి, విశ్రాంత ఉపాధ్యాయులు తేజోమూర్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భావ ప్రకటనకు, భాష గ్రహణకు భాష ఒక మంచిసాధనమని అన్నారు. భాషపై మమకారం పెంచుకోవాలని, ఇది మన వికాసం, ఆనందానుభూతిని కలిగిస్తుందన్నారు. తెలుగు భాష ఆదరణ కావడం, గుండని అక్షరాలుగల భాషగా ఎక్కువ ప్రాచుర్యం పొందిందన్నారు. మాటల్లో ఆత్మీయత చూపించాలన్నా, రాతలో నైపుణ్యం ప్రదర్శించాలన్నా, ఆలోచనల్లో సృజనాత్మక చూపించాలన్నా, విజ్ఞానంలో పరిపూర్ణత చూపించాలన్నా కేవలం అది మాతృభాష ద్వారానే సాధ్యమవుతుంది. పరాయిభాషలో మాట్లాడితేనే హోదా గౌరవం అనే భ్రాంతి తల్లిదండ్రులలో లేకుండా చూడాలని తెలుగువాడుగా పుట్టడమే ఒక అదృష్టంగా భావించాలని భాషపై పట్టు సాధించాలంటే శతక పద్యాలను విద్యార్థులు తప్పనిసరిగా చదవాలని అన్నారు. మాతృభాష కన్ను అయితే పరాయిభాష కళ్ళజోడు వంటిదన్నారు. విద్యార్థులనుద్దేశించి గ్రామ సర్పంచ్ మున్నీషాబేగం పలు సూచనలు చేశారు.

#### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ప్రముఖ కవి, తేజోమూర్తుల వెంకటేశ్వరరావును పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎస్.ఫల్గుణరావు, చిన్నారావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, రమేష్ బాబు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలలోనే అభివృద్ధి పనులు మంత్రి దాడిశెట్టి రాజా

### సుదీర్ఘకాలం 15సం.ల నిరీక్షణకు నేటితో తెర

యలమంచిలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజా ప్రయోజనాల కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. గురువారం యలమంచిలి పట్నంలో రైల్వే పై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేసిన మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమంతో పాటు, అభివృద్ధి కార్యక్రమాలు కూడా జరిగాయని, గత ప్రభుత్వంలో నిలిచిపోయిన పనులు కూడా పూర్తిచేసి ప్రజలకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ యలమంచిలి ప్రజల చిరకాల కోరిక నేటితో పూర్తి అవటం జరుగుతుందని, నిధుల మంజూరు కాకపోయినా పూర్తి చేయాలని సంకల్పంతో దీన్ని పూర్తి చేయడం జరిగిందని, రూ.35 కోట్ల వ్యయంతో ఈ బ్రిడ్జి నిర్మాణం జరిగిందని అన్నారు. 11.02.2009 ఈ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని ఆ తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం కనీసం పనులు కూడా జరగడం లేదని తాను తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత ఈ బ్రిడ్జి నిర్మాణంపై పూర్తిగా దృష్టిపెట్టానని తాను శంకుస్థాపన చేసిన బ్రిడ్జిని ప్రారంభోత్సవం తన ఎమ్మెల్యేగా ఉండగానే జరగడం ఎంతో ఆనందంగా ఉందని యలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. తనను నమ్మిన ప్రజలను ఎప్పుడూ అన్యాయం చేయనన్నారు. నియోజకవర్గంలోనే యలమంచిలి ప్రధాన పట్టణమని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని తిరిగి జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చెయ్యాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్ల రమాకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు తరచూ రైల్వే గేట్ ఇబ్బందులు పడి విసిగిపోయేవారని బ్రిడ్జి పూర్తికావడంతో ప్రజల బాధలు గట్టు ఎక్కే అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, ఎంపీపీ బోధ్యు గోవిందు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్య దొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ కర్రి శివ, కో-ఆపరేటివ్ బ్యాంకు ప్రెసిడెంట్ మల్ల కొండబాబు, మున్సిపల్ కమిషనర్ కొండలరావు, ఆర్ అండ్ బి అధికారులు, కౌన్సిలర్లు కిరణ్, గొర్ల సంధ్య వెంకట్, సుంకర మరిడేశ్వరరావు, రాపేట సంతోష్, హరినాథ్, వైసిపి నాయకులు బెజవాడ నాగేశ్వరరావు, అర్రెపు గుప్తా, బెజవాడ నాగేశ్వరరావు, సత్య బంగారం శెట్టి చంద్రశేఖర్ ఆటోలెక్, లింగంపల్లి శ్రీను, జెడ్పిటీసీలు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమం

యలమంచిలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



యలమంచిలి స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరు ఏడు తరగతుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హృషికేష్ దాస్ మాట్లాడుతూ మనకు తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని వారిని ఎల్లప్పుడూ భక్తి భావంతో గౌరవించాలని, వారి ఉనికి వలనే మనందరమూ అత్యున్నత స్థాయిలో ఉండగలమని తెలిపారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఎంవి సురేష్ రీజినల్ ఇంచార్జ్ రమణ, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ దత్తు, అసిస్టెంట్ డీన్ శ్రీనివాస్, ఏవో ప్రకాష్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దగా డీఎస్సీ వద్దు ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి

### ఆదివాసి స్పెషల్ డీఎస్సీపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినేన్స్ జారీ చేయాలి జీవో నెం.3 చట్టబద్ధం కల్పించాలి - ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



పాడేరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఆదివాసి స్పెషల్ డిఎస్సిపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి జీవో నెంబర్.3 చట్టబద్ధం కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరు ఐటిడిఏ ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ 6100 పోస్టుల్లో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని పాడేరు ఐటిడిఏ పరిధిలో 99శాతం ఆదివాసులకు కేవలం 7 పోస్టులే కేటాయించడం దుర్మార్గమని రాష్ట్రంలో ఆదివాసి షెడ్యూల్ ప్రాంతం పాడేరు చింతూరు పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో 2024 డీఎస్సీలో 500 పోస్టులు నోటిఫికేషన్ ఆదివాసులకు 38 పోస్టులు మాత్రమే ఇవ్వడం ఆదివాసులకు ద్రోహం చేయడమేనని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సామాజిక సాధికారత కోసం మాట్లాడుతుంటారని 2024 డీఎస్సీలో ఆదివాసులకు అన్యాయం చేస్తూ దగా డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా 38 ఉపాధ్యాయ పోస్టులు కేటాయించడం సామాజిక సాధికారత ఎలాగవుతుందని జీవో నెంబర్ మూడు కోసం టీఏసీ తీర్మానం చేశామని చట్టబద్ధత కల్పిస్తామని గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రకటనలు గుప్పి గుప్పించారని ఇటీవల జారీ చేసిన డీఎస్సీ నోటిఫికేషన్‌లో ఆదివాసులకు ఘోరమైన అన్యాయం జరుగుతుంటే ఆదివాసి ఎమ్మెల్యేలు ఎంపీ ఏం చేస్తున్నారని ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్పై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కేబినెట్ ఆర్డినెన్స్ జారీచేసి జీవో నెం.3 చట్టబద్ధం కల్పించాలని దగాడిఏసి కాకుండా ఆదివాసి స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ జీవో నెంబర్ మూడు చట్టబద్ధం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసిందని ఒకటి బై 70 చట్టం అమల్లో ఉన్న షెడ్యూల్ ఆదివాసి ప్రాంతంలో 100% ఆదివాసి అల్లూరి సీతారామరాజు, మన్యం జిల్లాల్లో ఆదివాసి నిరుద్యోగులకు అన్యాయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ ప్రకటించిందని గతంలో గిరిజన గురుకులం శిశు సంక్షేమ శాఖ మెడికల్ కళాశాలలో ఒక్క ఆదివాసికి పోస్ట్ ఇవ్వకుండా నోటిఫికేషన్ ఇచ్చారని ఆదివాసుల జపం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ఎమ్మెల్యేలు ఎంపీ ఆదివాసి హక్కుల్ని చట్టాల్ని తుంగలో తొక్కి అన్యాయం చేస్తున్నారని అన్నారు ఆదివాసి నిరుద్యోగులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్న పడాల్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణారావు ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ కన్వీనర్ నరేష్ కో-కన్వీనర్లు చంటి, మత్యరాజు, కృష్ణ, నూకరాజు, ఉపేంద్ర లక్ష్మణ్, అర్జున్ వెల్సన్ నాయుడు పాల్గొన్నారు.

## నేడు పాడేరు ఐటిడిఏలో స్పందన

పాడేరు,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

ఈ నెల 23వ తేదీ శుక్రవారం పాడేరు ఐటిడిఏలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. స్పందన కార్యక్రమానికి విజ్ఞప్తులు అందించదలచిన ప్రజలు గమనించి స్పందనకు హాజరై విజ్ఞప్తులు అందజేయ వచ్చని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా అధికారులందరూ ఉదయం 10 గం.కు తప్పనిసరిగా హాజరుకావాలని ఆమె ఆదేశించారు.

## గిరి గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి-రూ.80 లక్షలతో రెండు రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

పాడేరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



చింతపల్లి మండలం కొమ్మంగి పంచాయితీలో రూ.80 లక్షలతో రెండు జెఎస్‌బి రహదారుల నిర్మాణానికి పాడేరు శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. కొమ్మంగి పంచాయతీ కిక్కిసలబంధ గ్రామం నుండి లుబ్బగుంట వరకు రూ.40 లక్షలతోనూ కిక్కిసలబంధ గ్రామం నుండి జెర్రిగెడ్డ వరకు మరో రూ.40 లక్షలతోనూ ఈ రెండు రహదారుల నిర్మాణానికి భాగ్యలక్ష్మి శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మండలాలతో గ్రామాలను అనుసంధానం చేస్తూ అనేక గ్రామాలకు నూతనంగా రహదారుల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఒకపక్క సంక్షేమానికి మరోపక్క అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ ఈ నాలుగేళ్ల 10 నెలల కాలంలో జగన్మోహన్ రెడ్డి అడుగులు వేసారని చెప్పారు. పాడేరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ గ్రామాలను కలుపుతూ రహదారి నిర్మాణం చేయడం జరిగిందని చెప్పారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని దానిలో భాగంగా కమ్యూనికేస్ వ్యవస్థను బలోపేతం చేయడం, ప్రతి ఇంటికి తాగునీరందించడం, గ్రామాలను అనుసంధానం చేస్తూ రహదారి నిర్మాణం చేపట్టడాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకున్నట్లుగా భాగ్యలక్ష్మి తెలిపారు. గిరిజనుల పక్షాన ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఇదివరకు ఎన్నడూ చూడని విధంగా సంక్షేమ పాలన అందిస్తూ విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకొచ్చిందన్నారు. పాఠశాలలలో మౌళిక సదుపాయాల కల్పన దగ్గర నుంచి ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ ఎడ్యుకేషన్, బైజ్యూస్‌తో ఒప్పందం చేసుకోవడం వంటి వన్నీ గిరిజన బిడ్డలకు ఎంతోగానో ఉపయోగపడ్డాయన్నారు. ఈరోజు పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని పిల్లలకు మెరుగైన పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి లక్ష్మి, ఎంపీటీసీ జత్తు దుతూ, ఎంపీపీ కోరాబా అనూష దేవి, వైస్ ఎంపీపీ గోపి నాయక్ శారద, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, జెసిఎస్ మండల కన్వీనర్ పాంగి గణబాబు, మండల అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దురియ పుష్పలత, సర్పంచులు లోత పండయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, కోఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వలీ, ఎంపిటిసిలు చింతాడ జయలక్ష్మి, పద్మ, మీనాకుమారి, వైఎస్ఆర్సిపి నాయకులు బాలరాజు, కొర్ర రఘునాథ్, రాజేశ్వరరావు, ఎఎన్ఎం డైరెక్టర్ అప్పన్న, సీనియర్ నాయకులు రసూల్ నాయుడు, పాండా ప్రసాద్, వెంకట రావు, లకే సత్యనారాయణ, చల్లంగి రవి, వార్డు మెంబర్ మరియమ్మ నాయకులు, కార్యకర్తలు, వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

గొలుగొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలో ఏటి గైరంపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. పోలీసుల అందించిన వివరాలు నర్సీపట్నం నుండి చింతపల్లి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న ఎక్సెల్ సూపర్ బండిని ఢీకొట్టడంతో వ్యక్తి ఘటన స్థలంలోనే మృతి చెందాడు. కొయ్యూరు మండలం గుమ్మడి వాని పాలెం గ్రామానికి చెందిన కాకర సంజీవరావుగా గుర్తించినట్లు ఎస్సై కృష్ణారావు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు తరలించామన్నారు. స్థానికుల అందించిన సమాచారం ఇలా ఉంది. ఈ ప్రమాదానికి కారణం కోడి వ్యర్థాలు రోడ్డుపై వేయడం వాటికోసం వీధి కుక్కలు రోడ్లపై ఉండడంతో తప్పించే క్రమంలోనే ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇష్టానుసారంగా వ్యర్థాలను రోడ్డుపై వదిలేయడం వాటిని తినేందుకు కుక్కలు పందులు రోడ్లపైనే తిరగడంతో ప్రమాదాల జరుగుతున్నాయని చెబుతున్నారు. ఏటిగైరంపేట, జీడిగుమ్మల, ఎర్రవరం జోగంపేట, గొలుగొండ చోద్యం ఏఎల్ పురం ఈ గ్రామాలు ప్రధాన రహదారులకు అనుకొని ఉండడం గ్రామాలు నుండి వచ్చే వ్యర్థాలతోపాటు షాపులు వద్ద పోగు చేసే పచ్చి వ్యర్థాలు రోడ్లపైనే పోసేస్తున్నారు. వీటిని నియంత్రించే క్రమం తప్పడంతో రోడ్డు ప్రమాదాలకు నిలయాలుగా మారుతున్నాయి.

## 13 చెత్త సేకరణ ఆటోలు ప్రారంభం

యలమంచిలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మున్సిపాలిటీలు పంచాయితీలు అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా గురువారం రైల్వే పై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి దాడిశెట్టి రాజా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా చెత్త సేకరణ కోసం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా వచ్చిన 13 చెత్త సేకరణ ఆటోలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలు అభివృద్ధి కోసం ఎక్కువ నిధులు వెచ్చించి ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.యలమంచిలి శాసనసభ్యులు యువి రమణమూర్తి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రమాకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ, మున్సిపల్ కమిషనర్ కె.ఏ. కొండలరావు, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, గుప్తా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.

## దోపిడీ... జన్మభూమి కమిటీలది

### పారదర్శక సేవ... వాలంటీర్లది-వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త



2019 నాటికి ముందు... ఇప్పుడున్న పరిస్థితుల్లో మార్పును ప్రతి ఒక్కరూ గమనించాలని గత పాలకులు ఎవరు డైరెక్ట్ బెనిఫిషరీ స్కీమ్ కింద మన ఖాతాలకు డబ్బులు వేయాలనే ఆలోచన చేయలేదని అది జగన్ ఒక్కరే చేశారని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లిలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆమె పాల్గొని పురస్కారాల పొందిన వాలంటీర్లకు అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లను సన్మానించి అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 2019 ముందు గిరిజన ప్రాంతంలో సంక్షేమ ఫలాలు అంటే తెలియని గ్రామాలు అనేకం ఉన్నాయి అన్నారు. కానీ నేడు ప్రతి గ్రామానికి ప్రతి కుటుంబానికి ప్రతి గడపకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని అది జగన్మోహన్ రెడ్డి నిర్ణయాలతోనే సాధ్యమైందని చెప్పారు. సంక్షేమ పథకాలు అనేవి ఉన్నాయన్న విషయం కూడా గిరిజన ప్రాంతంలో చాలామందికి తెలియని పరిస్థితులు గతంలో చూసామన్నారు. కానీ నేడు 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ని నియమించడంతో మారుమూల పల్లెలకు కూడా వెళ్లి ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు తెలియజేసి వారి పొందేలాగా అన్ని ఏర్పాట్లు వాలంటీర్లు చూస్తున్నారని చెప్పారు. చింతపల్లి మండలంలో 421 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని వారిలో ఇద్దరికీ సేవా వజ్ర, ఐదుగురికి సేవా రత్న, మిగతా వారికి సేవా మిత్ర అవార్డులు వరించాయని భాగ్యలక్ష్మి తెలిపారు. అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికీ భాగ్యలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పనిచేసిన జన్మభూమి కమిటీలకి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పనిచేసిన వాలంటీర్ వ్యవస్థకు పోలిక ఏమైనా ఉందా? అని అడిగారు. జన్మభూమి కమిటీలు దోపిడీకి పాల్పడితే వాలంటీర్ వ్యవస్థ ప్రజలకు పారదర్శకమైన సేవలు అందజేశాయని తెలిపారు. తాను గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో అన్ని గ్రామాలను పూర్తిస్థాయిలో తిరిగినటువంటి మండలం చింతపల్లి అని దానికి వాలంటీర్లు సహకారం పూర్తిస్థాయిలో ఉందని అన్నారు. వాలంటీర్లు అందిస్తున్న సేవలు ఆ కార్యక్రమాలు చెప్పడం చూసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోరాబు, అనుషా దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, వైస్ ఎంపీపీలు సాగిన వెంగళరావు, గోపి నాయక్ శారద, మండల అధ్యక్షులు మోరి రవి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దురియ పుష్పలత, జెసిఎస్ మండల కన్వనర్ పాంగి గణబాబు, ఎంపిటిసిలు చింతాడ జయలక్ష్మి, ధారలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ మీరా, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లి, సర్పంచులు గెమ్మిలి లలిత, ఎంపీటీసీలు జర్తా రుతు, గెమ్మిలి సొన్ని, మోహనరావు, ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షులు సోమరాజు, నాయకులు కొర్ర రఘునాథ్, నూకరాజు, సాగిన శ్రీరాములు, యాకూబ్, యుసెప్, లోవరాజు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ వాలంటరీలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో తోటాడ భేష్



మునగపాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో తోటాడ పంచాయతీ ముందంజలో ఉందంటూ పథకం ఆడిటింగ్ అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయం ఆవరణలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ సభ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పథకం ద్వారా రెండేళ్లలో తోటాడ, గవర్ల అనకాపల్లి గ్రామాల్లో చేపట్టిన పనులను వివరించారు. మండలంలోనే తోటాడ పంచాయతీ పథకం అమలులో ముందంజలో ఉందని అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పథకం వలన చాలా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించింది అని సర్పంచ్ తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ కాండ్రేగుల వెంకట లక్ష్మి, సెక్రెటరీ కాండ్రేగుల లక్ష్మీ నారాయణ, ఏపీఓ ఎరకయ్య, సీసీ సంధ్య కుమారి, ఆడిటర్ ప్రసాద్, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్య నాయుడు,వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మికి వరల్డ్ బుక్ రికార్డులో స్థానం

గాజువాక, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



విద్యా, యువజన, సామాజిక, సేవా రంగాలలో విశేష కృషి చేస్తున్నందుకుగాను జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మికి వరల్డ్ బుక్ రికార్డులో సభ్యత్వం కలిగిస్తూ వరల్డ్ బుక్ రికార్డు సంస్థ ఆన్‌లైన్‌లో ప్రశంసాపత్రాన్ని అందజేసింది. జ్ఞానాన్వేషణలో, విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణంలో, సామాజిక చైతన్యాన్ని కలిగించడంలో ఆమె పాత్ర మరువలేనిదని, అందుకుగాను ఈ ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్నామని ఈ సంస్థ తెలిపింది. ఈసందర్భంగా ఆమెకు ఇండియన్ మారిటైం యూనివర్సిటీ నేవల్ ఆర్కిటెక్చర్ విభాగాధిపతి డాక్టర్ షీజా జనార్దన్, అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్ విలేజ్ సర్వే ముగింపు సభ



గాజువాక,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

గాజువాక తుంగ్లాం గ్రామంలో జాతీయ సేవా పథకం(ఎన్.ఎస్.ఎస్)లో భాగంగా వారం రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చివరిరోజు గురువారం కార్యక్రమాలు చాలా అద్భుతంగా జరిగాయి. వాటిలో భాగంగా ఆదిత్య కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు గ్రామంలో సర్వేచేసి ప్రజలు సమస్యలు తెలుసుకొని వాటిని 69వ కార్పోరేటర్కు అందజేసారు. ఈ సభకు ముఖ్య అతిథిగా కాకి గోవిందరెడ్డి హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొని వారంరోజులు పాటు మా గ్రామంలో వివిధ సమస్యలపై సర్వేచేసి అందజేసారని అన్నారు. గ్రామ పరిసర ప్రాంతాలను శుభ్ర పరిచి క్యాన్సర్ వ్యాధిపై, ఎవైడ్ ప్లాస్టిక్పై ర్యాలీని నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్స్ పి.ప్రదీప్ కుమార్, ఎమ్. సత్యప్రకాష్ లు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి సేవాకార్యక్రమంలో పాల్గొనడం చాలా అభినందనీయం అని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎన్.శ్రీనివాస్, ఆర్.వి.ఆర్ పాత్రుడు, క్యాంపస్ ఇన్‌చార్జ్ బి.వి.పి.వి నరసింహమూర్తి, తుంగ్లాం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఎల్ఐపి అమలు తీరును పరిశీలించిన రాష్ట్ర బృందం

అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గం అరకులోయ, డుంబ్రిగుడ పరిధిలోని జిటిడబ్ల్యూఏఎస్, జియుపిఎస్, ఏపీట డబ్ల్యూఆర్ఎస్, కేజీబీవీ పాఠశాలల్లో అభ్యసన అభివృద్ధి ప్రక్రియ అమలు తీరును గురువారం రాష్ట్ర బృందం పరిశీలించింది. దీనిలో భాగంగా తరగతి గదిలో టీచింగ్ పీరియడ్, శిక్షణ పీరియడ్లను రాష్ట్ర కమిటీ బృందం సభ్యులు పి.ఈశ్వరరావు, సిహెచ్ఎన్ దొర పరిశీలించారు. ఎల్ఐపి అమలు తీరు పై ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ బృందం పలు సూచనలు చేసి, ప్రక్రియకు సంబంధించిన రికార్డులను బృందం పరిశీలించింది. అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి అభ్యసన అభివృద్ధి ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేశారు. కాగా చదవడం రాయడం, చతుర్విధ ప్రక్రియల్లో విద్యార్థులు వెనుకబడి ఉండడాన్ని బృందం గుర్తించింది. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి మెరుగుదల సాధించాలని ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ బృందం సభ్యులు సూచించారు. ఎంఈఓపి భారతీరత్నం, ఏఎస్ఓ జి.సింహాచలం, ఎల్.సుధాకర్, రమేష్ రావు, రమేష్ బాబు, బాలాజీ, శంకర్రావు, కూర్మారావుపాల్గొన్నారు.

## మహాశివరాత్రికి ఆలయాల్లో విస్తృత ఏర్పాట్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం సహాయ కమీషనర్ కె.శిరీష వివిధ దేవాలయాల కార్యనిర్వహణాధికారులతో మహాశివరాత్రి వేడుకల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్చి 8న జరుగు మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులు సంఖ్య 5 వేలు దాటే దేవాలయాల్లో అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశంను ఏర్పాటు చేయాలని మహాశివరాత్రి రోజున వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కల్గకుండా చూడాలని భక్తులకు ఉచిత ప్రసాదం, త్రాగునీరు పంపిణీ చేయాలన్నారు. అలాగే దేవాలయాల వద్ద షామియాలు, లైటింగ్, క్యూలైన్లు, తాత్కాలిక స్నానపు గదులు, దుస్తులు మార్చుకొనే గదులు, టాయిలెట్స్ ఏర్పాటు చేయాలన్నారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న శైవ దేవాలయాల వద్ద, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సముద్రపు స్నానము ఘాట్లు వద్ద గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. విశాఖపట్నం జిల్లాలో ప్రధానంగా ఉన్న శివాలయాలు, దుర్గాదేవి ఆలయాల్లో శివరాత్రి వేడుకలు జరుగుతాయి. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పి.ఎస్.ఎన్.మూర్తి, బి.ఎల్.నగేష్, కుమారి నీలిమ, కె.పద్మావతి, టి.రాజగోపాలరెడ్డి. పి.ఎల్.ఎన్ రాజు, నానాజి, కె.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, అల్లు జగన్నాథం. గాయత్రి, బండారు ప్రసాదు, పి.శేఖర్ బాబు, ఎస్.ప్రసన్న లక్ష్మి, ఎ.దేముళ్లు ఇన్‌స్పెక్టర్ బి.వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనుల్లో నష్టపరిహారం ఇవ్వలేదంటూ హైవేపై బాదితులు రాస్తారోకో : మండలస్థాయి అధికారులు చెప్పినా కొనసాగింపు

**(20 రోజుల్లో పరిహారాన్ని అందిస్తామని డివిజన్ అధికారులు హామీతో విరమణ)**



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో జరుగుతున్న 516 ఈజాతీయ రహదారి నిర్మాణపనుల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి ఎనిమిది నెలలు అయినా నష్టపరిహారం ఇవ్వకపోవడంతో గురువారం 516 ఈజాతీయ రహదారిపై జెడ్డంగి గ్రామంలో బాదితులు రాస్తారోకోని నిర్వహించారు. జెడ్డంగిలో మూడు రోడ్లు కూడలి వద్ద జరిగిన రాస్తారోకో వద్దకు మండల తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, సిఐసన్యాసినాయుడు, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ చేరుకుని సమస్యను తెలుసుకున్నారు.ఈసందర్భంగా రామకృష్ణ, మురళీకృష్ణ, తాతారావులు తహాశీల్ధారుతో మాట్లాడుతూ పరిహారం కోసం ఎనిమిది నెలలుగా జిల్లా కలెక్టర్, సబ్‌కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగామని,



అధికారులు ఇద్ధరూ బదిలీపై వెళ్ళిపోయినా సమస్య అలాగే ఉందన్నారు. ఇళ్ళు, భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదని, రోడ్డు విస్తరణ పనుల్లో తొలగించిన చేతిపంపులు స్ధానంలో కొత్తపంపులు ఏర్పాటు చేయలేదన్నారు. అప్రోచ్ రోడ్లు వెంటనే వేయాలన్నారు. త్రాగునీటి పైపు లైన్లు వెంటనే వేసి త్రాగునీటి సమస్య తీర్చాలని అధికారులకు వివరించారు. హైవే ఏఇ, కాంట్రాక్టరు, ఆర్‌డబ్ల్యుయస్ ఏఇ, సబ్‌కలెక్టర్ కార్యాలయఅధికారులు వచ్చి సమస్యపై స్పష్టత చెప్పేవరకూ కదలమని అన్నారు. రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు నిలిచిన వాహనాలను పంపించడంతోరోడ్డు కాంట్రాక్టరు లారీలు కదలనీయమని అడ్డుగా కూర్చోవడం జరిగింది. రోడ్డు కాంట్రాక్టరు భరత్ అక్కడకు వచ్చి తన పరిధిలో పనులు చేస్తున్నామని, పరిహారం విషయంలో అధికారులదే భాద్యత అని అన్నారు. హైవే అధికారులు అనారోగ్యాలతో ఉన్నారని కాంట్రాక్టరు భరత్ అన్నారు.నేరుగా హైవే ఏఇ ఫోన్‌లో ఆందోళన చేస్తున్న రామకృష్ణతో మాట్లాడుతూ సమస్యపై వివరాలు సబ్‌కలెక్టర్ కార్యాలయం నుండి అందాల్సి ఉందన్నారు. అందితే వాటిని ఉన్నతస్థాయి అధికారులకు పంపి వేగంగా పరిహారం అందటానికి కృషి చేస్తామన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన డిప్యూటీ తహాశీల్ధారు శ్రీధర్ మాట్లాడుతూ మావద్ధ ఉన్న నష్టపరిహార బాదితులు వివరాలను హైవే వారికి పంపుతామని అన్నారు. అక్కడ నుండి ఆవివరాలు విజయవాడ ఆర్వో కార్యాలయానికి వివరాలు వెళ్ళాలన్నారు. అక్కడ నుండి నేరుగా సొమ్ములు బ్యాంక్‌ఖాతాలో జమ అవుతాయన్నారు. ఈసమస్య పరిష్కారానికి 20 రోజులు సమయం పడుతుందన్నారు. సమస్యలపై పెద్ధలు అర్జీని ఇచ్చి ఆందోళనను విరమించారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ, డిప్యూటీ తహాశీల్ధారు అల్లు సత్యనారాయణ, సిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, విఆర్వో నానాజీ, వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, గణజాల తాతారావు, శింగిరెడ్డి రవి, వాశంశెట్టి గంగాధర్,పూర పాపారావు, పూర కామేశ్వరరావు, తోట సూరిబాబు, కురుముళ్ళ చిట్టిబాబు, ఆవురుపల్లి నారాయణ, వట్టూరి నాగేశ్వరరావు, అడపా వెంకటరమణ, దబ్బకోట కాసులమ్మ, తెడ్ల అబ్బాయి, పేరూరి భవాని, గొంతిరెడ్డి సత్యనారాయణ, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, బారీ ఎత్తున మహిళలు, రైతులు పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ఐ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసారు. రంపచోడవరం డివిజన్‌లో హైవేలో భూములనుకోల్పోయిన వారికి రూ.29 కోట్లు పరహారం ఇవ్వాల్సి ఉండగా రూ.15 కోట్లు ఇవ్వడం జరిగిందని రంపచోడవరం డిప్యూటీ తహాశీల్ధారు శ్రీధర్అన్నారు. రూ.8 కోట్లు సివిల్ డిపాజిట్‌లో ఉందన్నారు. ఇళ్ళు కోల్పోయిన 311 మందికి రూ.10 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, వారిలో 207 మందికి రూ.6 కోట్లు ప్రతిపాదనలు పంపనున్నామన్నారు. సబకలెక్టర్ కార్యాలయంలో ఉన్న వివరాలు హైవే కార్యాలయం, అక్కడ నుండి విజయవాడ ఆర్వో కార్యాలయానికి వెళ్ళాలన్నారు.

## అత్యంత వైభవంగా కొండలఅగ్రహారం నల్లమారమ్మ జాతం

మాకవరపాలెం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



కొండల అగ్రహారంలో నల్లమారమ్మ జాతర అత్యంత వైభవేపేతంగా జరిగింది. ఈమేరకు గురువారం మండలంలోని సర్పానది సమీప కొండల అగ్రహారం గ్రామంలో వేంచేసిన నల్లమారమ్మ అమ్మవారి జాతర ప్రతీ ఏటా అత్యంత సాంప్రదాయ పద్ధతిలో మూడురోజులపాటు జాతర జరపడం అనవాయితీగా మారింది.దీనిలో భాగంగా గురువారం మూడవ రోజులు అమ్మవారి జాతర అత్యంత వైభవంగా జరిగింది. ఈరోజు ఉదయం నుంచి అమ్మవారిని మహిళలు భారీస్థాయిలో వచ్చిమరీ దర్శించుకొన్నారు. నల్లమారమ్మ అమ్మవారి గుడి సమీపంలో ఉన్న శ్రీశ్రీశారధాంబ ఫిలింగ్ సెంటర్ అధ్వర్యంలో ప్రతీ ఏటా అమ్మవారి దర్శినానికి వచ్చివెళ్లే భక్తుల ధాహార్తిని తీర్చడంతో పాటు ప్రతీ ఒక్కరికి మూడు రకాల ప్రసాదాల అందజేయడం అనవాయితీ. దీనిలో భాగంగా గురువారం వైఎస్సా సిపి జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షులు కన్నూరి నాయుడు(బంకునాయుడు) కుటుంబ సమేతంగా భక్తులను ప్రసాధాలు పంపిణి చేసారు. ఈసందర్భంగా బంకునాయుడు మాట్లాడుతూ నల్లమారమ్మ దయతో గత కొనేళ్లగా తన బంకు వద్ద గుడివచ్చే భక్తులందరితో పాటు ప్రదాన రహదారి గుంగా ప్రయాణం చేసే ప్రతీ ఒక్కరికి అమ్మవారి ప్రసాదం పంపిణి చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి దయ ఉంటే ప్రతీ ఏటా పండుగరోజున ప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగించడం జరుగుతుందన్నారు. పండుగ సందర్భంగా నర్సీపట్నం-తాళ్ళపాలెం ప్రదాన రహదారిలో అమ్మవారి గుడినుంచి కొండల అగ్రహారం గ్రామం వరకూ భారీ విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటుచేసారు.గ్రామస్తులు దాతలు సహకారంతో ప్రతీఏటా అమ్మవారి జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేసారు.

## మండలంలో ఘనంగా అడవిరాజులు పండుగలు

మాకవరపాలెం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మావరపాలెం మండలంలో పలు గ్రామాల్లో అడవిరాజులు పండుగ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈమేరకు గురువారం మండలంలోని తూటిపాల కొత్తతూటిపాల గ్రామాల్లో అత్యంత వైభవంగా ఈపండుగను చేయడం అనవాయితీ. దీనిలో భాగంగా సాయింత్రం 3గంటల నుంచి భక్తుల భారులు తీరాయి గ్రామంలోని భక్తులందరూ ఒకేసారి బయలుదేరి అడవిరాజులు గుడి కి వెళ్లుతుంటారు. రాత్రికి తూటిపాల గ్రామంల్లో ఏర్పాటుచేసిన సాంస్కతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఇదికాకుండా మండలంలో వాముతిపురం వెంకటాపురం పెద్దిపాలెం పైపైలా గ్రామాల్లో అడవిరాజులు పండుగలు వైభవంగా నిర్వహించారు.

## రెండు గ్రామాల్లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం విలీనిత పంచాయతీ కరుదేవపాలెం, కొండలింగాపర్తి గ్రామాల్లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ 44 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఎండలు తీవ్రత పెరుగుతున్న ర్తత్యాతీసుకోవాల్సి న జాగ్రత్తలను డా.యామిని ప్రియ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డా.యామిని ప్రియ, హెచ్ వి రమణ, యం.యల్.హెచ్.పి మురళి, ఎఎన్ఎమ్ సింహాద్రి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## నేడు మూడు గ్రామాల్లో ప్యామిలీ డాక్టరు కార్యక్రమాలు : డా.యామిని ప్రియ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో గల రత్నాలపేట, మంగంపాడు, మారేడుబాక గ్రామాల్లో శుక్రవారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరుగుతుందని జెడ్డంగి పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.యామిని ప్రియ తెలిపారు. ఈమూడు గ్రామాల్లో అనారోగ్య సమస్యలుతో ఉన్నవారు వైద్యసేవలను పొందాలని వైద్యాధికారిణి కోరుతున్నారు.

## 24న జెడ్డంగిలో వలంటీర్లకు ఎమ్మెల్సీ

**ఎమ్మెల్యేలచే సన్మాన కార్యక్రమం : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు**

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగిలో ఈనెల 24 తేదీన వలంటీర్లకు ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా అనంత సత్య ఉదయ్‌భాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతులు మీదుగా సన్మానాలు జరుగుతాయని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు.

## విధిగా'ఆధార్' సీడింగ్‌తోనే 'వైఎస్ఆర్‌సంపూర్ణపోషణ'..!

**పివిటిజిపిల్లలకు పాఠ్యపుస్తకాల ఆవిష్కరణ-ఐసిడిఎస్ ఆర్‌జెడి చిన్మయిదేవి**



కొయ్యూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త

అంగన్వాడికేంద్రాల్లో విధిగా ఆధార్ సీడింగ్‌తోనే వైఎస్ఆర్ సంపూర్ణపోషణ కార్యక్రమం అమలువీలవుతుందని. కావున కార్యకర్తలంతా విధిగా పిల్లలు,తల్లుల వివరాలను విధిగా ఆధార్‌సీడింగ్ చేయాలని ఐటిడిఎస్ ఆర్‌జెడి చిన్మయిదేవి అన్నారు. గురువారం స్థానిక ఐటిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించిన ఆమె అంగనవాడికార్యకర్తలకు పోషణట్రేకర్ మరియు వైఎస్ఆర్‌పోషణ లబ్ధిదారులందరికీ ఆధార్ ఎంట్రీ తప్పనిసరన్నారు. అలాగే పివిటిజి పిల్లలకోసం కువి,ఒరియా భాషల్లో ప్రత్యేకంగా ప్రచురించిన ఫ్రీస్కూలు పిపి1, ఫ్రీస్కూలు పిపి2 పాఠ్యపుస్తకాలను ఆవిష్కరించి పంపిణీచేసారు. కొయ్యూరు ప్రాజెక్టుపరిధిలో 11500పాఠ్యపుస్తకాలు పంపిణీచేయనున్నట్లు ఆమె వివరించారు.కాగా భీమా కొరకు అంగనవాడికార్యకర్తల నామినీల వివరాలను అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ విజయకుమారి, సూపర్‌వైజర్లు కనకమహాలక్ష్మి, సునీత, కొండమ్మ ,పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలింతలు,గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలి

**రాజేంద్రపాలెం అంగన్వాడికేంద్రాన్ని తనిఖీచేసిన ఐసిడిఎస్‌ఆర్‌జెడి చిన్మయిదేవి**

కొయ్యూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



అంగన్వాడికేంద్రాల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులైన బాలింతలు, గర్భిణీలు సద్వినియోగం చేసుకుని తద్వారా రక్తహీనతను నివారించుకోవాలని ఐసిడిఎస్ ఆర్‌జెడి చిన్మయిదేవి సూచించారు. గురువారం స్థానికి ఐసిడిఎస్‌కార్యాలయాన్ని సందర్శించిన ఆమె అటుపై రాజేంద్రపాలెం అంగన్వాడికేంద్రాన్ని తనిఖీచేసారు. అంగన్వాడికేంద్రం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సేవలను ఆరాతీసారు. బాలింతలు, గర్భిణీలతో మాట్లాడి, వారికి తగుసూచనలు సలహాలు అందించారు. అంగన్వాడికేంద్రాల్లో నిర్వహిస్తున్న ఫ్రీస్కూలు నిర్వహణతీరుపై ఆమె సంతృప్తి వ్యక్తంచేసారు.అనంతరం ఆమె బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించారు. కార్యక్రమంలో సిడిపిఒ విజయకుమారి,సూపర్‌వైజర్లు కనకమహాలక్ష్మి, సునీత, కొండమ్మ, రాజేంద్రపాలెం అంగనవాడికార్యకర్త వెంకటరమణమ్మ, శింగరం కార్యకర్త రత్నకుమారి, సూరేంద్రపాలెం కార్యకర్త జిపిరమ్యలత తదితరులు పాల్గొన్నారు.

## పెరిగిన 'మొబైల్'వ్యాపారులు..వెలవెలబోతున్న వారపుసంతలు..!



కొయ్యూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త

మారుమూల గ్రామాల్లో సైతం వారపుసంతలు నిర్వహణ ఎంతోశుభపరిణామని భావిస్తున్న అనతికాలంలోనే విపరీతంగా పెరిగిపోతున్న మొబైల్‌వ్యాపారుల కారణంగా రేపోమాపో వారపుసంతలు పూర్తిగా కనుమరుగ వనున్నాయన్న వాదనలు వినబడుతున్నాయి. మండలకేంద్రమైన రాజేంద్రపాలెంతోపాటు ఇటీవల మండలంలోని డౌనూరు, అలాగే మారుమూల పలకజీడి, గరిమండ. బాలరేవుల గ్రామాల్లో వారపుసంతలు జరుగుతున్నాయి. ఈ వారపుసంతలు అన్నిరకాల వ్యాపారులతో కళకళలాడేవి. అయితే ఇటీవలకాలంలో రోడ్డుపాయింట్ గ్రామాల్లోని సంతలతోపాటు, మారుమూల గ్రామాలైన గరిమండ, పలకజీడి,బాలరేవుల వారపుసంతలు వెలవెలబోతున్నాయి. దీనికి కారణం వారపుసంతలకు కొనుగోలుదారులు ఎక్కువగా రాకపోవడమే. మొబైల్ వ్యాపారులు విపరీతంగా పెరిగిపోయి, ప్రతీఒక్క సామాగ్రి గ్రామాల్లోని ఇళ్లవద్దకే వస్తుండటంతో ప్రజలు ఇక వారపుసంతలకు గుడ్‌బై చెప్పుతున్నారు. అయితే ఇది మంచిపరిణామం కాదని వారపుసంతలు ఒక్క క్రయ,విక్రయాలకే పరిమితంకాదని, అవి సాంప్రదాయంలో ఒకభాగమని, వారపుసంతలతోనే వివాహ తదితర సంభంధభాంధవ్యాలు మరింత పెరుగుతూ కొనసాగుతుంటాయని దీనిని గుర్తించి వారపుసంతలు జరిగేలా అందరూ జాగ్రత్తవహించాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మండలంలోని గరిమండలో వారపుసంత రానురాను వెలవెలబోవడంపై గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

## 24 న అరకు లో వైవి సుబ్బారెడ్డి తో ప్రత్యేక సమావేశం

**విజయవంతం చేయాలని వైసిపి అరకు అసెంబ్లీ పరిశీలకులు హైమావతిదేవి విఙ్ఞప్తి**



అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో ఈ నెల 24 వ తేదీ శనివారం నాడు వైసిపి రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటి కో ఆర్డినేటర్ గుడివాడ అమర్నాధ్ తో సమావేశం జరుగుతుందని, ఈ సమావేశం లో పార్టీకి చెందిన నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు శోభా హైమావతీ దేవి కోరారు. గురువారం మండలంలోని పద్మాపురం పంచాయతీ పరిదిలోకి వచ్చే వి రిసార్ట్స్ వద్ద పరిశీలకులు హైమావతీ దేవి నేతృత్వంలో, అరకు నియోజకవర్గం సమన్వయకర్త రేగం మత్స్యలింగం ఆద్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 24 న జరిగే ప్రత్యేక సమావేశం లో పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, డిప్యూటి రీజనల్ కో ఆర్డినేటర్ గుడివాడ అమర్నాధ్ తో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటున్నారన్నారు. ముఖ్య నాయకులు పాల్గొనే ఈ సమావేశంలో నియోజకవర్గంకు చెందిన జెడ్పీటీసి లు, ఎంపిపి లు, ఎంపిటీసి లు, సర్పంచ్‌లు, పార్టీ మండల అధ్యక్షులు , వివిద స్థాయిలో ఉన్న పార్టీ నాయకులు పాల్గొనాలని విఙ్ఞప్తి చేసారు. రానున్న ఎన్నికల్లో వైసిపి విజయానికి ప్రతి ఒక్కరూ ఐక మత్యంగా కలిసి మెలిసి పనిచేయాలని పిలుపు నిచ్చారు. జగనన్న ను తిరిగి ముఖ్యమంత్రి ని చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జనన్న పాలనలో సంక్షేమ పథకాలు అమలయ్యాయని, గ్రామాల్లోని ప్రతి ఇంటికి సంక్షేమ పధకాలు అందాయని చెప్పారు. అలాగే వైసిపి ప్రభుత్వం గిరిజనాభివృద్ధికి పెద్ద పీఠ వేసినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ , ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు మాట్లాడుతూ ఐకమత్యం లో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అరకులోయ లో వైసిపి పార్టీని గెలిపించి జగనన్నకు బహుమతిగా ఇద్దామని చెప్పారు. ప్రతి కార్యక్రమం కు పార్టీకి చెందిన నాయకులందరునూ కలుపుకుని సమన్వయకర్త వెళ్ళాలని, గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతంలో పాటు నియోజకవర్గం లో వైసిపి జెండా ఎగిరేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీ ఛైర్మన్ సుభద్ర, మండల జెడ్పీటిసి శెట్టి రోషిణి, ఎంపిపి లు ఉషారాణి, నీలవేణి, రాజు బాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కిల్లో రాజా రమేష్, ఎస్టీ కమీషన్ సభ్యులు రామలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ సోమేశ్వరి, మాజీ ఎంపిపి కార్తికో అరుణ కుమారి, సుక్ర, పెట్టెలి సుష్మిత, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల పల్లెవాసులకు డొంకరాయి పోలీసుల వితరణ

**సిమెంటు బస్తాలు-వాటర్ ట్యాంక్ వితరణ**

చింతూరు డిశంబర్ 22 ప్రభాతవార్త



చింతూరు పోలీసు సర్కిల్ పరిధిలోని డొంకరాయి పోలీసు స్టేషన్ పరిధిలో నర్సింగ్‌పూర్,బఱ్రిగూడ అనే మారుమూల గ్రామాలు ఉన్నాయి.ఆ గ్రామాల్లో పర్యటించిన డొంకరాయి యస్.ఐ.శివకుమార్ అక్కడ గ్రామస్తుల పరిస్ధితి చూసి వారికి సహాయం చేయటానికి ముందుకు రాగా గ్రామస్తులు తమకు 15సిమెంటు బస్తాలు,వేసవిలో నీళ్ళు నింపుకోవటానికి వాటర్ ట్యాంక్ కావాలని కోరారు.దాంతో స్పందించిన యస్.ఐ.జిల్లా యస్.పి.తుహీన్‌సిన్హా,ఓయస్‌డి మహేశ్వరరెడ్డి,చింతూరు సిఐ గజేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ఆయా గ్రామస్తులకు సిమెంటు బస్తాలు,వాటర్ ట్యాంక్ అందజేశారు.ఈ కార్యక్రమములో గ్రామస్తులతో పాటు బుడ్డగండి సర్పంచ్ వేమ సంధ్యారాణి,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శులతో పివో రివ్యూ సమావేశం

చింతూరు డిశంబర్ 22 ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఎ సమావేశ మందిరంలో గ్రామపంచాయితీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్లతో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య రివ్యూ సమావేశం నిర్వహించారు.27న జరిగే జాబ్‌మేళాలను విజయవంతం చేయటానికి అందరు కృషిచేయాలనని కోరారు.సచివాలయం పరిధిలో పౌరసేవలు త్వరితగతిన జాప్యం లేకుండా అందించాలని ఆదేశించారు .రంపచోడవరం డియల్‌పివో జియల్‌యన్‌వి రాఘవన్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల పరిధిలో పన్నులు నూరుశాతం వసూలు అయ్యేలా చూడాలని,పంచాయితీ ఆర్ధిక పరిపుష్టి సాధించేలా చర్యలు తీసుకోవాలని,మౌళిక వసతుల కల్పనకు కృషి చేయాలని ,అభివృద్ది ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో నాలుగు మండలాల గ్రామపంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చింతూరు ఐటిడిఎ పరిధిలో ఈనెల 27 మెగా జాబ్ మేళా

**నాలుగు మండలాల్లో విస్తృత ప్రచారం యువతకు ఉపాధి కల్పనకు పివో చర్యలు**

చింతూరు డిశంబర్ 22 ప్రభాతవార్త



నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించటానికి చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య చర్యలు చేపడుతున్నారు. అందులో భాగంగా గురువారం ఆయన ఐటిడిఎ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పందన కార్యక్రమములో చాలామంది నిరుద్యోగ యువతి యువకులు ఉద్యోగం కల్పించాలని దరఖాస్తులు చేస్తున్నారని,అటువంటి వారికి ఉద్యోగ అవకాశం కల్పించే లక్ష్యంతో ఐటిడిఎ ఆధ్వర్యంలో ఈనెల 27న మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని,అందుకు చింతూరులోని ఎపిటిడబ్ల్యుఆర్‌యస్ పాఠశాల-కళాశాలలో ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు.జామ్‌మేళాలో మధర్‌కేర్,ఫాదర్‌కేర్ నర్సింగ్ సర్వీసు,మూథూట్ ఫైనాన్స్,మెడిప్లస్ ఫార్మసి,అపోలో ఫార్మసి,వరుణ్‌మెటార్స్,స్మార్ట్ సర్వీస్ పేటియం,నవత రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్,ఆస్ట్రోటెచ్ స్టీల్స్ వంటి 10సంస్ధలతో పాటు మరిన్ని కంపెనీల ప్రతినిధులు హాజరవుతారని,నిరుద్యోగ యువతి,యువకులు తమ రెజ్యూమ్,డిగ్రీ,ఇంటర్,10వ తరగతి సర్టిఫికెట్లతో పాటు ఆధార్‌కార్డు ,ఆధార్ లింక్‌డ్ ఫోన్‌నెంబర్ తెచ్చుకోవాలని కోరారు.ఒక్కొక్కరు ఎన్ని ఇంటర్వ్యూలకు అయినా హాజరుకావచ్చని ,ఈ సదవకాశాన్ని నాలుగు మండలాలకు చెందిన నిరుద్యోగ యువతి,యువకులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

## వాహన తనిఖీ ల్లో 150 కేజీల గంజాయి పట్టివేత

**మూడు వాహనాలు సీజ్ -నలుగురు అరెస్టు**

అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవాం



అరకులోయ మండలంలోని సుంకరమెట్ట జంక్షన్ వద్ద పోలీసులు జరిపిన వాహన తనిఖీల్లో అక్రమంగా లారీ, కారులో తరలిస్తున్న 150 కేజీల గంజాయి పట్టుబడింది. దీనికి పాల్పడిన నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేయగా, ఇందుకు ఉపయోగించిన లారీ, కారు, ద్విచ క్ర వాహనాలను పోలీసులను సీజ్ చేసారు. దీనికి సంబందించి గురువారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్ రుద్ర శేఖర్ అందించిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని సుంకరమెట్ట జంక్షన్ వద్ద బుదవారం సాయంత్రం వాహన తనిఖీలు చేస్తుండగా, అటుగా వెళ్తున్న లారీ, కారు ను అనుమానం వచ్చి తనిఖీ లు చేయగా వాటిలో గంజాయి మూటలు ఉన్నట్లు గుర్తించామన్నారు. లారీ లో 100 కేజీల గంజాయిని, కారులో 50 కేజీల గంజాయిని మూటలుగా చేసి ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇద్దరు, అరకులోయ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్నారని చెప్పారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని దీనికి లారీ, కారుతో పాటు ఒక ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు 3 లక్షలకు పైగా ఉంటుందని సిఐ చెప్పారు. ఇదిలా ఉండగా అరకు సర్కిల్ పరిదిలో గంజాయి అక్రమ రవాణా ను అడ్డుకునేందుకు ముమ్మరంగా వాహన తనిఖీలను చేపడుతున్నట్లు తెలిపారు. అనుమానితులందరి వివరాలు తమ వద్ద ఉన్నాయని, ఇకపై గంజాయి రవాణా దారులు, అమ్మకం దారులు పై ఉక్కుపాదం మోపుతామని సిఐ రుద్ర శేఖర్ చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ ఐ సంతోష్ పాల్గొన్నారు.

## ప్రత్యేక డిఎస్సీ ఇస్తామని గిరి యువతను మోసం చేసారు

**టిడిపి అరకు నియోజకవర్గం ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్ధి - సివేరి దొన్నుదొర**



అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక డిఎస్సీ ఇస్తామని చెప్పి గిరిజన యువతను తీవ్రంగా మోసం చేసారని తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి, ఎమ్మెల్యే అభ్యర్ధి సివేరి దొన్నుదొర ఆరోపించారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ డిఎస్సీ భర్తీలో రా ష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థలకు ముఖ్యమంత్రి మొండి చేయి చూపారన్నారు. గురుకులాల్లో ఖాళీలు భారీగా ఉన్నప్పటికీ అతి తక్కువ పోస్టులు కు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారని, ఇది ఆదివాసులకు అన్యాయం చేయడం కాదా అని ప్రశ్నించారు. తక్కువ మంది ఉపాధ్యాయులతో బోధన చేయడం ఎలా సాధ్యమో సిఎం, వైసిపి నాయకులు చెప్పాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో 1534 పోస్టులు ఖాళీలు ఉంటే నేడు ఇచ్చిన డిఎస్సీ నోటిఫికేషన్ లో కేవలం 157 పోస్టులకు మాత్రమే భర్తీ చేస్తామని చెప్పడం మోసం కాదా అని అన్నారు. గిరిజన బిడ్డలకు నాణ్యమైన విద్యను పొందే హక్కు లేదా ? అని ప్రశ్నించారు. నాలుగు జోన్లు లో ఒక వంతు ఉపాధ్యాయ పోస్టులు మాత్రమే భర్తీ చేయడం ద్వారా ఆదివాసీ బిడ్డలకు నాణ్యమైన విద్య ఏ విదంగా అందుతుందో చెప్పాలని డిమాండ్ చేసారు. గురుకులాల్లో ఖాళీగా ఉన్న మిగిలిన ఉపాధ్యాయ పోస్టులను విస్మరించారన్నారు. అలాగు 122 పిఈటి పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. కాగా ఇటీవల సిద్దం సభలో ఫోటోగ్రాఫర్ పై జరిగిన దాడిని దొన్నుదొర తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు, మాజీ ఎంపిపి పొద్దు అమ్మన్న, రాష్ట్ర యూత్ కార్యదర్శి కిల్లో సాయిరాం, నాయకులు స్వాభి దొన్ను, కిల్లో కుమార్, కిల్లో ఆనంద్, పాడి చందు విజయ నిర్మల, మాజీ సర్పంచ్ జగన్ కుమార్, వంతల వెంకటరావు, కొర్ర రాజారావు, సుబ్బారావు, దొర, మదు తదితరులు పాల్గొన్నారు.

## లేదు 'దాణా'..దొరికింది తినకతప్పదు క్రమేణా..!

**యజమానుల నిర్లక్ష్యంతో ఆకలితో అలమటిస్తున్న మూగజీవాలు**

కొయ్యూరు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త



పచ్చనిపొలాలు, పాడిపంటలు..ఇటువంటి పాతమాటలు రానురాను కనుమరుగై పోతున్నాయి. ఆ పచ్చనిపొలాలకు, పాడిపంటల కు ప్రత్యక్షసంభంధాలుగల 'పాడి' ఏజన్సీ లోసైతం నిర్లక్ష్యానికి గురవుతోంది. కనీసం పాడిపశువులకు క్రమంతప్పకుండా దాణా పెట్టే యజమాని కరువయ్యాడు. ఎద్దులను దుక్కు, తదితర వ్యవసాయపనులకుగానూ, అలాగే ఆవులను పాలుకై వినియోగించుకుంటున్న కొంతమంది యజమానులు వాటికి దాణా ఇచ్చే విషయంలో నిర్లక్ష్యం చేస్తూ, రోడ్డున వదిలేస్తున్నారు. దీనితో ఆకలితో అలమటిస్తున్న ఆ మూగజీవాలు నోటికి దొరికింది తినడం క్రమేణా అలవాటుగా మార్చుకున్నాయి. కాగితాలను, ఒక్కోసారి ప్లాస్టిక్‌సంచులను తింటూ కడుపు నింపుకుంటున్నాయి. సరైన దాణా లేక పశువులు ఎక్కువగా వ్యాధులబారిన పడి నీరసించిపోతున్నాయి. పాడిపై ఆధారపడి, ఆదాయం పెంచుకునే యజమానులు వాటిని తిండి విషయంలో గాలికొదిలేయడం విడ్డూరం,ఎంతో బాధాకరం'అని చూపరులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

## నేడు నాలుగు మండలాల్లో రెండు గంటలు పాటు విద్యుత్ అంతరాయం : ఇఇ యం.డి.యూసఫ్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లో గల గంగవరం, అడ్డతీగల, వై.రామవరం రాజవొమ్మంగి మండలాల్లో శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలు నుండి 11 గంటలు వరకూ విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడుతుందని ఇఇ యూసప్ తెలిపారు. విద్యుత్ వైర్లు పడే చెట్టు కొమ్మలను తొలగింపు కార్యక్రమంలో భాగంగా ఏర్పడే ఈఅంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఇ.ఇ. కోరుతున్నారు.

## ఆ టేకుకలప కేడిపేట రేంజ్‌పరిధిలోనిదే..!

**కలపను పరిశీలించిన పెదవలస ఎఫ్‌ఆర్‌ఒ జగదీష్**

కొయ్యూరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



మండలంలోని భీమవరం చెక్‌పోస్టు దగ్గరలో ఫారెస్టుఅధికారులకు టేకుకలప పట్టుబడిందని ప్రచారం జరగడంలో ఏమాత్రం వాస్తవంలేదని, ఆ కలప కేడిపేటరేంజ్ పరిధిలోని రైతులభూ ముల్లోనిదని పెదవలస అటవీరేంజ్ అధికారి జగదీష్ స్పష్టంచేసారు. 'ఫారెస్టు అధికారులకు పట్టుబడ్డ టేకుకలప' శీర్షికన గురువారం 'వార్త'లో ప్రజురిగతమైన కథనానికి ఆయనిలా స్పందించారు. గురువారం తనతోపాటు రంపుల ఎఫ్‌ఎస్‌ఒ నూకరాజు, శరభన్నపాలెం బీట్ ఎఫ్‌బిఒ గోపి తదితర సిబ్బందితో కలిసి టేకుకలప ఉన్న ప్రదేశాన్ని సందర్శించామని, అవి కేడిపేట రేంజ్ పరిధిలోని అల్లూరిసీతారామరాజు స్మారకమందిరం శివారులోని ఇటుకలబట్టి వద్ద ఉన్నాయని,ఆ టేకుకలప రైతుల పట్టాభూమిలోనిదని గుర్తించామని రేంజర్ జగదీష్ వివరించారు.

## నక్కపల్లి ఎస్ఐగా గఫూర్



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

నక్కపల్లి సబ్ ఇన్స్పెక్టర్‌గా గఫూర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన విభీషణరావును ఎస్.రాయవరంకు బదిలీ అయ్యారు. ఈమధ్యనే నక్కపల్లి మండలాన్ని సర్కిల్ పోలీస్ స్టేషన్‌గా చేయడంతో సిఐగా అంబటి విజయ కుమార్ బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసినదే. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కొరకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షిస్తామని అన్నారు.

## యువత అభివృద్ధికి ఎన్‌వైకే దోహదపడుతుంది

అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త




భారత ప్రభుత్వ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ విశాఖపట్నం ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. నారి శక్తి తోనే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. కళాశాలల ప్రిన్సిపల్స్ డా.కె.భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్ రామకృష్ణలు మాట్లాడుతూ ఎన్‌వైకే దేశవ్యాప్తంగా యువత అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన పి.నాగబాబు మాట్లాడుతూ పిఎం గతి శక్తి అనే అంశంపై అవగాహన కల్పిస్తూ దేశ ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతగానో సహకరిస్తుంది అన్నారు. విశాఖ జిల్లా యూత్ ఆఫీసర్ జి.మహేశ్వరరావు మాట్లాడుతూ ఎన్వైకే కార్యక్రమాలను వివరిస్తూ, ప్రత్యేకంగా గిరిజన యువతకు చేస్తున్న కార్యక్రమాలను గురించి వివరించారు. అరకు ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, మన్య ప్రగతి చారిటబుల్ ట్రస్ట్ డాక్టర్ తనూజరాణి, చెట్టి వినయ్, ఎల్‌బి కిరణ్, ఎన్ఎస్ఎస్ పిఓ లు వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి, వైస్ ప్రిన్సిపల్ డా.పుష్పరాజు, మహిళా కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు పాల్గొన్నారు.

## హైమావతి దేవిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న వైసీపీ ఆశావాహులు



అరకులోయ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

వైసిపి అరకు అసెంబ్లీ పరిశీలకులు శోభ హైమావతిని గురువారం ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే సీటు ఆశిస్తున్న ఆశావాహులు అరకులోయలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పార్టీ నాయకులతో సన్నాహక సమావేశానికి విచ్చేసిన పరిశీలకులు శోభ హైమావతి దేవిని ఆశావాహులు మర్యాదపూర్వకంగా కలుసుకుని, పుష్పగుచ్చం అందించి, దుస్సాలువతో సత్కరించారు. హైమావతి దేవిని కలుసుకున్న వారిలో కోడా సింహాద్రి, సమర్డి రఘునాథ్, వంతాల రామన్న, పి.త్రినాధరావు నైని సత్తిబాబు ఉన్నారు.

## జాతీయ సేవా పథకము ప్రోగ్రాం ఆఫీసర్లకు మానసిక ఆరోగ్యం అంశంపై శిక్షణ

చోడవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లుగా సేవలందిస్తున్న అధ్యాపకులకు, విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ భవనమునందు ఆదిత్య బిర్లా సంస్థ వారి ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు డా.వి.రత్న భారతి హాజరయ్యారు. శిక్షణలో వివిధ మానసిక సమస్యలు వాటిని నివారించే మార్గాలపై ఆదిత్య బిర్లా సంస్థ నుండి విచ్చేసిన డా.మౌనికారావు అవగాహన కలిగించారు. అనంతరం ఆ సంస్థ ప్రోగ్రాం ఆఫీసర్లకు బహుమతులు అందజేశారు. శిక్షణ తరగతులను ముగించుకొని కళాశాలకు హాజరైనప్రోగ్రాం ఆఫీసర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా.టి.రాధాకృష్ణకి కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపవర్ శిక్షణ బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్పిఓ డి.మాల్యాద్రి, బిచ్చమ్మ, డా.లక్ష్మీ మంగమ్మ డా.సూర్యవతి మొదలగు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### దర్శించుకున్న ప్రగడ, కర్రి సాయికృష్ణ, విజయ్



మునగపాక, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మేజర్ పంచాయితీ మునగపాక సంతబయల నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని ప్రారంభించారు. గత మూడు రోజులుగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హోమం నిర్వహించారు. గురువారం ఉదయం 11:56 నిమిషాలకు పుష్యమి నక్షత్ర యుత వృషభ లగ్నమందు పవిత్ర దివ్య యంత్ర,విగ్రహ శికరమహో ప్రతిష్ట మహోత్సవం గ్రామస్తులు సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. శ్రీ కాలేశ్వరం భీమేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు వెలవలపల్లి కోటేశ్వర శర్మ సారధ్యంలో వేద పండితులు ఈ ప్రతిష్టా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తుల తరలి వచ్చి శ్రీకృష్ణ భగవానుడిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణుని యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, యలమంచిలి నియోజకవర్గ తెలుగులో అధ్యక్షులు పెంటకోట విజయ్ పలువురు ప్రముఖులు శ్రీకృష్ణుని దర్శించుకున్నారు. శ్రీకృష్ణుని ప్రసాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. మధ్యాహ్నం 12 గం.ల నుండి భారీ స్థాయిలో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## ఘనంగా బాబా ఖాదర్ వలీ 65వ ఉరుసు ఉత్సవాలు

### పాల్గొన్న సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు



మాధవధార, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

విజయనగరం బాబామెట్టలో జరుగుతోన్న హాజరత్ సయ్యద్ షహిన్ షా బాబా ఖాదర్ వలీ 65వ మహా సూఫీ సుగంధ (ఉరుసు) మహోత్సవంలో ప్రత్యేక ఆహ్వానం మేరకు సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ రావు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, బాబాకి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆహ్వాన కమిటీ సభ్యులు డా.మజ్జి శశి భూషణ్ రావుకి ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ సన్మాన సత్కారాలు చేసి బాబా ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా డా.మజ్జి శశి భూషణ్ రావు మాట్లాడుతూ బాబా నిత్య అన్నదాత అని వారి ఆశీస్సులు జనులందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



నర్సీపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ గురువారం పలువురు బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపాలిటీలోని పెదబొడ్డేపల్లికి చెందిన నంగిన దేవికి రూ.2లక్షలు, మేకా శివకు రూ.2లక్షలు, అంగర వీబాబుకు రూ.లక్ష చొప్పున మొత్తం రూ.5లక్షల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కౌన్సిలర్ భేతిరెడ్డి రత్నం, నాయకులు భేతిరెడ్డి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ నేషనల్ బాక్సింగ్ రాజేశ్వరికి కాంస్య పతకం

నర్సీపట్నం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఈ నెల 13 నుండి 20 వరకు బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో బెంగుళూరు కర్ణాటకలో జరిగిన సౌత్ జోన్ నేషనల్ బాక్సింగ్ టోర్నమెంట్‌కి నర్సీపట్నం నింజాస్ అకాడమీ నుండి నలుగురు బాక్సర్లు పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్లో యూత్ విభాగంలో బొమ్మల రాజేశ్వరి 50 కేజీల మహిళా విభాగంలో బ్రాంజ్ మెడల్ (కాంస్యం) సాధించింది. అలాగే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వారు పటియలలో పూషూ మహిళ కోచ్ కోర్సో వేపాడ ప్రియాంక ఏ గ్రేడ్ సాధించారు. ఈ మేరకు నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వీరిని అభినందించారు. అలాగే డైరెక్టర్స్ సీనియర్ కోచ్ యర్రా శేఖర్ కూడా అభినందనలు తెలియజేశారు.



## వీఆర్వోల సంఘ డైరీ ఆవిష్కరణ...

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా విఆర్వోల సంఘం, డైరీ క్యాలెండరు ఆవిష్కరణ కార్యక్రమం. గురువారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు రమాకాసు, ప్రధానకార్యదర్శి అనంత రామయ్యల చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ చేశారు. ఎస్.రాయవరం మండల అధ్యక్షులు, ఆర్.నూకరాజు మిగతా గ్రామ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా బాధ్యతగా వ్యవహరించాలి : డిఎస్పీ వెంకటరామయ్య



నర్సీపట్నం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త

ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా విధులు బాధ్యతగా నిర్వహించాలని నర్సీపట్నం డిఎస్పీ వెంకటరామయ్య అన్నారు. గురువారం పోలీసు అధికారులు, సిబ్బందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎన్నో ఇబ్బందులు తలెత్తుతాయని, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. 1994కు ముందు ఎన్నికలు పోలీస్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో జరిగేవని, కానీ ప్రస్తుతం ఎన్నికల ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు నడుస్తున్నాయన్నారు. ఎన్నికల్లో పోలీసు వ్యవస్థ ఎంతో కీలకమని, ఎన్నికల పోలింగ్ బూతులు పరిశీలించడం, బాక్సులు స్టాక్ రూమ్కి చేరేంత వరకు ఎంతో కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ కాంతికుమార్, రూరల్ సిఐ హరి, ఎస్సైలు పాల్గొన్నారు.

## బహుభాషా ఉపాధ్యాయలను కొనసాగించాలి

### ఆదివాసీ గిరిజన సంఘం, బహుభాషా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో కళ్యాణ మండపం నుండి విద్య శాఖ కార్యాలయం వరకు భారీ ర్యాలీ

ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



మండల విద్య శాఖ కార్యాలయం ముందు నిరసన తెలిపారు అనంతరం విద్య శాఖ అధికారి లేకపోవడంతో సి.ఆర్.పి మండి అనిల్ కుమార్‌కి సమస్యతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సంఘం నాయకులు వి.చంద్రయ్య, కె.కొండయ్య, కె.గణేష్ మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, నెలలతో పాటుగా ప్రతి ఏడాది విద్య సంవత్సరం ప్రారంభంలోనే రెన్యువల్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యధ్శి వర్గ సభ్యులు కొర్రా త్రినాధ్, వైస్ ఎంపిపి సత్యనారాయణ మద్దతు తెలిపి మాట్లాడుతూ బహుభాషా ఉపాధ్యాయుల న్యాయమైనా సమస్యలు పరిష్కారం చేసి మాతృ భాషలో విద్య అందించడానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రత్యక్షంగా ఆదివాసీ గిరిజన సంఘం పాల్గొని గ్రామ స్థాయిలో ఉద్యమం చేయక తప్పదనీ హెచ్చరించారు. వి.శ్యామ్, పి.వెంకట రమణ, పుణ్యవతి, దేవి, సిదేష్, కృష్ణ, బంగారయ్య, ప్రకాష్, సావిత్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నష్ట పరిహారం చెల్లించండి...

నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



దోనివాని లక్ష్మీపురం, మూలపర్ర గ్రామాల్లో పేదలు సాగుచేసుకుంటున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ గురువారం మూలపర్ర గ్రామంలో ఏపిఐఐసి వారు నిర్వహించిన గ్రామ సభలో దోనివాని లక్ష్మీ పురం, మూలపర్ర, పాటిమీద గ్రామాల ప్రజలు అధికారులకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ భూములను ప్రభుత్వం వారు వైజాగ్ చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్నారు. గత అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఈ భూములను ప్రభుత్వం సేకరించి మా జీవనోపాధిని దెబ్బతీస్తుంది కాబట్టి మాకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమలాపురం సర్పంచ్ పెదపూడి శంకర్రావు, వైస్ సర్పంచ్ గంటా నర్సింగరావు, దోనివాని లక్ష్మి పురం మాజీ ఎంపిటిసి గింజాల వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై పోలీసులు కాల్పులు హేయమైన చర్య



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

గతవారం రోజులుగా దేశ రైతాంగం, రైతులు పండిస్తున్న పంటలకు మద్దతు ధరలు చట్టం చేయాలని, రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఢిల్లీ ఛలో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రైతులు డిల్లీ ఛలో వెళ్ళకుండా రైతులను అడ్డుకోవడానికి కేంద్ర, హర్యానా రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు శతవిధాలా ప్రయత్నింస్తున్నారు, అందులో భాగంగా బుధవారం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో హోరియానా పోలీసులచే రైతులపై దాడి చేయించి, బాష్పవాయువు గోళాలు విసిరేసి, రబ్బరు బుల్లెట్లుతో కాల్చడం జరిగింది. ఈ కాల్పులు సందర్భంగా రైతు శుభ కరణ సింగ్‌కు రబ్బరు బుల్లెట్లు తగిలి తీవ్రంగా గాయపడి మరణించారు. కేంద్ర బిజేపి ప్రభుత్వం, హర్యానా బిజేపి ప్రభుత్వాలు 21 సంవత్సరాల యువ రైతును బలి తీసుకున్నారు. అనేక మంది రైతులు గాయపడ్డారు. రైతు ఉద్యమం పట్ల కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ ఆధర్వంలో నక్కపల్లిలో నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు రైతులపై పోలీసులు కాల్పులు చేసిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యంగా రైతులు పండించే అన్ని పంటలకు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సిఫారసు మేరకు మద్దతు ధర ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని ఒక పర్యాయం మాఫీ చేసి ఆత్మహత్యలను అరికట్టాలని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన విద్యుత్ బిల్లులో 2020ను ఉపసంహరించుకోవాలని గత రైతు ఉద్యమం సందర్భంగా మరణించిన అమరవీరులకు కుటుంబాలకు చెల్లించాలని రైతు ఉద్యమంలో రైతు నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ రైతాంగం ఢిల్లీకి వచ్చిన శాంతియుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనపై హర్యాన రాష్ట్రం కానూరు సరిహద్దులో హర్యానా పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో 21 సంవత్సరాల శుభకరణ్ సింగ్ అనే రైతు ఉద్యమకారుడు తీవ్రంగా గాయాలపాలై మృతి చెందాడు రైతు ఉద్యమం పట్ల బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరికి ఇది నిదర్శనం అనే యువరైతు మృతికి కారణమైన పోలీసులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ ఉద్యమ సందర్భంగా ఇప్పటికే ఇద్దరు రైతులు గుండె ఆగి మరణించారు కేంద్ర ప్రభుత్వం ఈ రైతు వ్యతిరేక వైవికరణ ఖండిస్తూ గురువారం నక్కపల్లిలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. దోనివాని లక్ష్మీపురం మాజీ ఎమ్పిటీసి గింజాల వెంకట రమణ, గరికిన చిట్టిబాబు, కిల్లాడ సింహాచలం, కిల్లాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాఘపౌర్ణమి జాతరకై ఏర్పాట్లు పరిశీలన

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలంలోని తీరప్రాంతమైన రేవుపోలవరం గ్రామంలో ఈనెల 23,24వ తేదీల్లో జరిగే మాఘపౌర్ణమి జాతర సందర్భంగా ఏర్పాట్లపై నర్సీపట్నం డిఎస్పీ వెంకటరామయ్య పరిశీలించారు. గురువారం పోలవరం సందర్శించిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జాతరకు భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేస్తున్నామని, ఎటువంటి అవాంఛనియా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జాతరకు తరలివచ్చే భక్తులు, పర్యాటకుల వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈయన వెంట నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.అప్పన్న. ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు,గ్రామ పెద్దలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మీ అవసరం ఎంతైనా ఉంది

### అందుకే ముఖ్యమంత్రి మిమ్మల్ని గుర్తించారు : నియోజకవర్గ సమన్వయకర్త జోగులు



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇంటి వద్దకే పాలన అనే కార్యక్రమాన్ని అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకువచ్చి ఆ పాలను నేటికీ కొనసాగిస్తూ ప్రజలకు ఒక సేవకులను తయారుచేసిన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని రాజాం శాసనసభ్యులు, ప్రస్తుత నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు అన్నారు. ప్రతి ఏడాది వార్డు వాలంటీర్లకు ప్రకటించే సేవా మిత్ర, సేవారత్న, సేవా వజ్ర అవార్డులను గురువారం నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద 33 పంచాయితీలకు సంబంధించిన వార్డు వాలంటీర్లకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎండిఓ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన ఈ సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవ వజ్ర రత్న వచ్చిన వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేసి సత్కరించారు. కంబాల జోగులు మాట్లాడుతూ సమాజంలో వార్డు వాలంటీర్ సేవలను వెలకట్టలేమని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇంత దగ్గర అయిందంటే అది వార్డు వాలంటీర్లుకే చెందిందని అన్నారు. ప్రధానంగా వార్డు వాలంటీర్ వ్యవస్థ వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఒకపక్క వారి సమస్యలు పరిష్కరించుకోవడంతో పాటు వారికి అవసరమైన సేవలు ఇంటి వద్దకే చేరుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, సర్పంచ్ నేతల జయ రత్నకుమారి, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, పొడగట్ల పాపారావు, పార్టీ జిల్లా యువ నాయకులు సురకాసుల గోవిందు, జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రావు, సింహాచల దేవస్థానం ప్రత్యేక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, జిల్లా బీసీ సంఘం ఉపాధ్యక్షులు గొర్ల గోవిందు, గొర్ల బాబురావు, సర్పంచులు, ఎంపీటీసీలు పొడగట్ల వెంకటేశ్వరరావు, గొర్ల నాగప్పలరాజు ఏడిద నూకరత్నం, బచ్చల రాజు, అయినంపూడి సురేష్ వర్మ, పల్లా చిన్నబ్బాయి, ఎరుపల్లి ముసలయ్య, అల్లు రమణ, కర్రీ శ్రీను, ఏవో దెందుకూరు సీతారామరాజు ,పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, మజ్జి శ్రీను, నర్సింగరావు తదితరులు ఉన్నారు.

## మెగా డిఎస్సీ ప్రకటించాలి : మేడేటి శంకర్



నక్కపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

రాష్ట్రంలో మెగా డీఎస్సీని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మేడేటి శంకర్ గురువారం డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు తక్కువ పోస్టులలో నోటిఫికేషన్ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులతో ఆటలాడుకుంటుందని అన్నారు. ఈ విషయంలో న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని భవిష్యత్తులో దానిపై ఆందోళన నాకు సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే పీసీసీ అధ్యక్షురాలు షర్మిలమ్మ చేసిన పోరాటాన్ని అడ్డుకోవడం దారుణమని అన్నారు. పార్టీ నాయకులను అరెస్ట్ లు చేసి ఉద్యమ నాపడం సరైనది కాదని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెపుతారు. శంకర్‌తో పాటు మండల పార్టీ అధ్యక్షులు చక్రరావు, బుజ్జి పాల్గొన్నారు.

## చీడిగుమ్మల రావణాపల్లిలో వాలంటీర్లకు వందనం

గొలుగొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త



చీడిగుమ్మల పంచాయతీలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని వాలంటీర్లను సత్కరించారు. అలాగే రావణా పల్లిలో పిఎసిఎస్ అధ్యక్షుడు కిలపర్తి పెద్దిరాజు, ఏఏసి చైర్మన్ కొల్లి సత్యనారాయణ వాలంటీర్లను సన్మానించారు. రెండు సచివాలయ పరిధిలో సేవా వజ్రం,సేవ రత్నంలతో పాటు మిగతా మంది వాలంటీర్లకు 10000 చొప్పున అందజేస్తూ శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం వీరు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల మధ్యకు తీసుకొని వెళుతూ మంచి సేవలు అందించిన వాలంటీర్లకు వారికి సేవ పురస్కారాలు అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి గ్రామ పంచాయితీల నుండి మేము ఎప్పుడు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, సర్పంచ్ చిన్నబ్బాయి, ఉప సర్పంచ్ సత్యనారాయణ పంచాయితీ కార్యదర్శిలు అప్పారావు, ఆర్‌వి సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, పెద్దలు పాల్గొన్నారు.

## ఆదివాసులపై ప్రభుత్వం చిన్నచూపు

### చింత దేముడు మృత దేహానికి అంబులెన్స్ ఇవ్వ లేని దుస్థితి

### టిడిపి డివిజన్ నాయకులు పాంగి పాండు రంగ స్వామీ

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ప్రభుత్వా హస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన అనంతగిరి మండలము పిన్న కోట పంచాయతీ చింతపాక గ్రామానికి చెందిన చింత దేముడు మృత దేహం తీసుకువెళ్ళడానికి అంబులెన్స్ ఇవ్వకపోవడం చాలా దుర్మార్గక పోవడం అని టిడిపి డివిజన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చింతపక వెళ్ళడానికి అంబులెన్స్ ఏర్పాటు చెయ్యాలని అధికారులకి చెప్పినప్పటికీ ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని జిల్లా కేంద్రంలోనే ఈ దుస్థితి ఉండడం వైసీపీ ప్రభుత్వ చేతకాని తనానికి నిదర్శనం అని ఆదివాసీల పట్ల ప్రభుత్వా తిరు ఏరకంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అంబులెన్స్ ఇవ్వకపోవడంతో చింతపకా గ్రామస్తులు డబ్బులూ ఎత్తుకొని ప్రైవేటు బల్లులో తీసుకో వెళ్లారని అధికారుల అసమర్థత పాలనకు నిదర్శనం ఇదేనని ప్రభుత్వం ఎవరికోసం ఉందో అర్థం కావటం లేదని ఆసుపత్రి సిబ్బంది తీరుపై జిల్లా కలెక్టర్ రివ్యు చెయ్యాలని అంబులెన్స్ ఇవ్వకపోవడం కారణాలు తెలుసుకొని వివరణ ఇవ్వాలని పాండు రంగ స్వామీ డిమాండ్ చేశారు.

## గృహ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే

### కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ట్రైకార్ చైర్మన్ బల్లెబాబు

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెలకొన్న నిరుద్యోగ సమస్య, మెగా డీఎస్సీ వంటి ప్రభుత్వ వైఫల్యాల ను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీఅధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో విజయవాడలో జరుగుతున్న ఛలో సెక్రటేరియట్ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శతక బుల్లిబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎక్కడికక్కడ గృహ నిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని బుల్లిబాబు అభిప్రాయపడ్డారు. అధికార వైసీపీ రాష్ట్రంలో 175/175 అని చెప్పుకుంటూ ఇలా ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ గళం విప్పే వారిని అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న షర్మిలమ్మని చూసి జగన్ భయపడుతున్నారని అభిప్రాయపడ్డారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే జగన్ రెడ్డి కి సరియైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## జర్నలిస్టులపై దాడులు అరికట్టాలి

### పత్రిక స్వేచ్ఛను కాపాడాలి : అల్లూరి జిల్లా కలెక్టర్‌కు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు వినతి

పాడేరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త



జర్నలిస్టులపై దాడులకు వ్యతిరేకంగా అలాగే పత్రికా స్వేచ్ఛను కాపాడాలని పత్రిక కార్యాలయాలపై దాడులను, జర్నలిస్టులపై భౌతిక దాడులు పునరావృత కాకుండా, దాడులకు పాల్పడిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీతకు జిల్లా కేంద్రంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు సభ్యులు బి.నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ పి.సత్యనారాయణ, మహేష్, జ్ఞానప్రకాష్, మీడియా ప్రతినిధులు శివ, హరి, శ్రీను, సిద్దినాతి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## 27న యర్రంపేట మెగాజాబ్ మేళా

పాడేరు,ఫిబ్రవరి22,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం యర్రంపేట ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ వద్ద ఈనెల 27వ తేదీన (మంగళవారం) ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు సుమారు 08 కంపెనీలతో మెగాజాబ్ మేళా జరుగుతుందని ఈ మెగా జాబ్ మేళా పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ అవకాశంని అందరూ ఉపయోగించుకోవాలి అని కలెక్టర్ కోరారు. ఈ మెగా జాబ్ మేళాలో మెడికల్, ఆటోమొబైల్, లాజిస్టిక్స్, ఇతర రంగాలకు సంబంధించిన 08 కంపనీలు పాల్గొంటున్నాయి. కావున జిల్లాలోని 18 సం,, నుండి 35సం,మధ్య గల పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూకు పాన్ కార్డు, ఆధార్ కార్డు సరిఫికేట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.10 నుండి 20వేల వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## 28న చంద్రబాబు సతీమణి నారాభువనేశ్వరి పాడేరులో పర్యటన

పాడేరు, ఫిబ్రవరి22, ప్రభాతవార్త

28న బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా పాడేరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా జైలులో పెట్టారని ఆందోళన చెందుతూ గుండె ఆగి చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడానికి నారా భువనేశ్వరి పాడేరులో పర్యటించి ఆయా కుటుంబాలను పరామర్శించనున్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని వారిలో మనోధైర్యం నింపుతూ భరోసా కల్పించడానికి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పాడేరులో నిజం గెలవాలి కార్యక్రమంతో పర్యటించనున్నారు.



నక్కపల్లి మండలంలో ఉన్న పలు సమస్యల పైన ప్రస్తుత నియోజకవర్గం సమన్వయకర్త, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర వైకాపా నేత వీసం రామకృష్ణతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పార్టీ నాయకులు చంద్ర రావు, గొర్ల బాబురావు, సురకాసురు గోవిందు, తదితరులతో మాట్లాడిన దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

emtpy file:Layout 1 1/1/02 6:09 AM Page 1



# 'దేవర' గురించి జాన్వీ ...

బాలీవుడ్ ముద్దుగుమ్మ జాన్వీకపూర్..ఇపుడు యంగ్‌టైగర్ మూవీ 'దేవర' నటిస్తున్న సంగతి తెలిసిందే.. ఈమూవీ ఆమెకు ప్రత్యేకం అని అంటున్నారు.. భారీ బడ్జెట్‌తో గతంలో లేని విధంగా చాలా గ్రాండియర్‌గా తెరకెక్కిస్తున్నారు. దాదాపు రూ.300కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో



ఈసినిమాను నిర్మిస్తున్నారని తెలిసింది.. ఈసినిమాను అక్టోబర్10న రిలీజ్ చేస్తున్నట్టు క్లారిటీ ఉంది. ఇదిలా ఉండగా, జాన్వీ తాజా ఇంటర్వ్యూలో దీని గురించి చిన్న అప్‌డేట్ ఇచ్చింది. షూటింగ్ కొనసాగుతోందని, సాంగ్స్ కూడ షూట్ చేయాల్సి ఉందని చెప్పింది.. మొత్తం అయిదు పాటలు ఉంటాయనే విషయం ఇదివరకే తెలిసింది..ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. అయితే సాంగ్స్ కంపోజ్ చేయటం పూర్తయిందట. షూటింగ్ తనకు కొత్త అనుభూతిని కల్గిస్తోంది అమ్మడు చెప్పుకొచ్చింది అంతేకాదు ప్రతిసీన్ కూడ ప్రత్యేకంగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ముందురోజే ప్రతిసన్నివేశం గురించి చదివి మరీ తెలుసుకుంటున్నట్టుగా ఆమె తెలిపింది..

# 'బడేమియాన్.. చోటే మియాన్' టైటిల్ ట్రాక్ రిలీజ్

బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్‌కుమార్, టైగర్ ష్రాఫ్‌తో కలిసి నటిస్తున్న చిత్రం బడేమియాన్ చోటేమియాన్... ఆలీ అబ్బాస్ జాఫర్ డైరెక్టు చేస్తున్న ఈ మూవీ నుంచి ఇటీవల ఫస్ట్‌పోస్టర్ బయటకు వచ్చింది.. అక్షయ్, టైగర్ ఇద్దరూ గన్స్ పట్టుకుని యాక్షన్ మోడ్‌లో కన్పించారు.. రిలీజ్ డేట్‌ను కూడ ఎనౌన్స్ చేశారు.. ఈద్ సందర్భంగా ఏప్రిల్‌లో ఈచిత్రం రిలీజ్ కానుంది.. తాజాగా ఈచిత్రం నుంచి టైటిల్ ట్రాక్‌ను విడుదల చేశారు. విశాల్ మిశ్రా తనదైన శైలిలో సాంగ్‌ను



అందించారు.. ఈ ట్రాక్‌లో అక్షయ్, టైగర్ హుక్ స్టెప్ ఫ్యాన్స్‌ను, మూవీ లవర్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.ఇటీవల విడుదలైన ఈచిత్రం ఫస్ట్ గ్లింప్స్‌కు విశేష స్పందన వచ్చింది.. ఈసినిమాకు ఏక్ థా టైగర్, సుల్తాన్ సినిమాల ఫేమ్ ఆలీ అబ్బాస్ జాఫర్ దర్శకత్వం వహిస్తున్నారు.. మానుషి చిల్లర్, సోనాక్షి సిన్హా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఏప్రిల్‌లో ఈచిత్రం హిందీతో పాటు తెలుగులో విడుదల అవుతుంది.

# అపుడు మానసికంగా ఒత్తిడికి గురయ్యా: శ్రియాశరణ్...

కొన్ని షూటింగ్‌లకు అండర్ కరెంట్ కొన్ని సంఘటనలు జరుగుతుంటాయి.. అలా తనకు జరిగిందని, శ్రియా శరణ్ చెప్పుకొచ్చారు.. తాజాగా ఆమె షో టైం అనే వెబ్‌సిరీస్ చేసింది.. దీని గురించి ఆమె అనుభవాలు చెబుతూ.. మేం ఈ షోటైం షూటింగ్ చేస్తున్నపుడు నా కుమార్తె తన చేతిని ప్రమాదశాత్తూ కాల్చుకుంది.. నేనునిర్లక్ష్యంగా ఉన్నందున ఇది జరిగిందని, అది



వ్యక్తిగతంగా నాకు చాలా కఠినమైన సమయం అన్నారు.. కానీ ఏదో ఒక విధంగా దాని గురించి బయటపడాలంటే నటించాలి... అందుకే సెట్‌కి తిరిగి రావటం నన్ను శాంతింపజేసింది. ఎందుకంటే ఆ టైంలో నేను మానసికంగా చాలా ఒత్తిడికి గురయ్యాను.. షూటింగ్‌లో పాల్గొన్నాక మనసు కుదుటపడింది.. ఇలాంటివి కొన్ని సార్లు జరుగుతుంటాయి... చాలా అండర్ కరెంట్స్ విషయాలుంటాయి.. ఇలా ప్రతిసన్నివేశానికి బ్యాక్‌స్టోరీ ఉంటుంది అని అన్నారు. డబ్బు వ్యాపారం, గ్లామర్, సంబంధాలు , జీవనశైలి, బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలు, షోటైమ్ ప్రత్యేకంగా మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో విడుదల అవుతుంది. షోటైమ్‌కి ఇమ్రాన్ హాష్మీ, మహిమా మక్వానా హెల్మ్ చేశారు. ఇందులో మౌనిరాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియాశరణ్, విశాల్ వశిష్ఠ, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా కీలకపాత్రల్లో నటించారు. సుమిత్ రాయ్ రూపొందించారు. షోరన్నర్ మరియు దర్శకత్వం మిహిద్ దేశాయ్, అర్చిత్‌కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్ రామ్, మిధున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్‌ప్లే అందించారు..

# 'ఓం బీమ్ బుష్' టైటిల్ ఫిక్స్

'హుషారు' ఫేం శ్రీ హర్ష కొనగంటి దర్శకత్వంలో అప్‌కమింగ్ ఫిల్మ్‌లో బ్యాంగ్ బ్రదర్స్‌గా శ్రీవిష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ ఒక క్రేజీ ఫన్‌రైడ్ అందించటానికి సిద్ధంగా ఉన్నారు. ఈచిత్రానికి ఓం భీమ్ బుష్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారుచేశారు.. వి.సెల్యూలాయిడ్, సునీల్ బలుసు కలిసి ఈ ప్రాజెక్టును నిర్మించగా, యువీ క్రియేషన్స్ సమర్పిస్తోంది.. ప్రీలుక్ గ్లింప్స్‌తో దృష్టిని ఆకర్షించిన మేకర్స్, ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో ముందుకు వచ్చారు.. ముగ్గురు



వ్యోమగాములు తమ చేతులోల పేలుడు పరికారాలతో అంతరిక్ష నౌకలో భూమిలోని ప్రవేశిస్తున్నట్టు గ్లింప్స్ చూపించింది. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో శ్రీవిష్ణు, ప్రియదర్శి రాహుల్ రామకృష్ణ ముగ్గురూ రూరల్ ఏరియాలో చేతిలో కొన్ని సామ్ ప్లేట్స్‌తో స్టైలిష్‌గా నడుచుకుంటూ వస్తున్నారు. వీరంతా వ్యోమగామి దుస్తులను ధరించారు.. ఫస్ట్‌లుక్ క్రేజీగా అందరినీ అలరించింది. 'ఓం భీమ్ బుష్' అనేద తాంత్రిక విద్యలో జపించే మంత్రం.. పిల్లలు ఆడుకునేటపుడు కూడ సరదాగా చెబుతుంటారు. నో లాజిక్ ఓన్లీ మ్యాజిక్..అనేది క్యాప్షన్‌గా పెట్టారు. హిలేరియస్ కాంబో ఉన్న ఈచిత్రం క్రేజీ ఎంటర్ ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తుందని భరోసా ఇస్తోంది.. తొలి చిత్రం హుషారు లో తన సత్తా నిరూపించుకున్న శ్రీహర్ష కొనుగంటి మొదటి నుంచి చివరి వరకు వినోదభరితంగా సాగే చాలా క్రేజీ హిలేరియస్ మూవీని సిద్ధం చేస్తున్నారు.వినోదాత్మ కంగా ఉంటుందని మేకర్స్ తెలిపారు. ప్రీతి ముకుందన్, అయేషా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తునాననరు. ఈచిత్రంలో శ్రీకాంత్ అయ్యంగార్, ఆదిత్య మీనన్, రచ్చ రవి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మార్చి 22నవిడుదల చేస్తున్నట్టు పోస్టర్ ద్వారా మేకర్స్ అనౌన్స్‌చేశారు.






# టాలీవుడ్ బ్యూటీ పెళ్లి ఫొటోలు వైరల్

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్, జాకీ భగ్నాని ఒకటయ్యారు. ఫిబ్రవరి 21న గోవాలో వీరి వివాహ వేడుక జరిగింది. కాగా ఈ నూతన జంట గోవా నుంచి తమ పెళ్లి ఫొటోల మొదటి బంచ్‌ను షేర్ చేశారు. అవి ఇపుడు వైరల్‌గా మారాయి... రకుల్ పెళ్లి దుస్తుల్లో ఎంతోఅందంగా మెరిసిపోతోంది... ఐవరీ అండ్ బ్లష్ కలర్స్‌తో హ్యాండ్ ఎంబ్రాయిడరీ ఫ్లోరల్ డిజైన్‌లతో అందంగా రూపొందించిన లెహంగా ధరించింది.. తరుణ్ తహిలియాని సింగ్ అభిరుచికి అనుగుణంగా మోడ్రన్‌స్టైల్‌లో పూల మోటిఫ్‌లను మిళితం చేసి దుస్తులను డిజైన్‌చేశారు. వరుడు జాకీ భగ్నానీ చినార్ మోటిఫ్‌తో అలంకరించబడిన ఐవరీ చికంకారీ షేర్వాణీలో స్మార్ట్‌గా కన్పించారు.. .కాగా డిజైన్‌నఉ రూపొందించటానికి ఆరు నెలల వ్యవధి పట్టిందట..

# 'అభిమాని'లో యముడి పాత్ర నా అదృష్టం: అజయ్ ఘోష్

సురేష్ కొండేటి ప్రధాన పాత్రలో 'అభిమాని' అనే వెబ్ ఫిలిం చేస్తునాననరు. 2024 కొత్త సంవత్సరం సందర్భంగా ఆ సినిమా పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాను సోషల్‌మీడియాలో సురేష్ కొండేటి అనౌన్స్ చేశారు. ఈ పోస్టర్‌లో యమధర్మరాజుకు సురేష్ కొండేటి మోకాళ్లపై నిల్చుని వేడుకుంటున్నట్టుగా ఉంది.. అభిమాని పోస్టర్ చూస్తుంటే భూలోకం యమలోకం చుట్టూ తిరిగే కథగా ఈసినిమా రానుందని తెలుస్తోంది.. ఈచిత్రానికి రాంబాబు దోమకొండ దర్శకత్వం






వహిస్తున్నారు. ఎస్‌కె రెహ్మాన్‌నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డ్రమ్స్ రాము సంగీతం అందిస్తున్నారు. బషీరమ్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. అయితే ఈసినిమాలో యముడి పాత్రలో అజయ్ ఘోష్‌నటిస్తున్నారు. తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లో తన డబ్బింగ్ వర్క్ పూర్తిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. యముడు పాత్ర అనగానే తెలుగువారికి కైకాల సత్యనారాయణగారు గుర్తుకొస్తారని, అలాంటి మహానుభావుడు పోషించిన పాత్ర నాకు ఇపుడు దొరకటం నా అదృష్టం అన్నారు.. ఈ పాత్రలో నా నటన మీ అందరినీ కట్టిపడేసేలా ఉంటుందన్నారు. నాకు ఈపాత్ర ఇచ్చిన డైరెక్టర్‌కు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు రాంబాబు దోమకొండ మాట్లాడుతూ, పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు సినిమాను తీసుకొస్తామన్నారు.

# స్మశానంలో టీజర్ లాంచ్‌కి ప్లాన్

అద్భుతమైన అభినయంతో ఆకట్టుకునే అందాల ముద్దుగుమన అంజలి ..టైటిల్ పాత్రలో నటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ 'గీతాంజలి మళ్లీ వచ్చింది'.. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్‌బస్టర్ విజయం అందుకున్న గీతాంజలి సినిమాకు ఇది సీక్వెల్.. గీతాంజలి సినిమా



బాక్సాఫీసు వద్ద భారీ విజయం అందుకుంది.. అంతేకాదు ఓ ట్రెండ్‌ను సృష్టించింది.. దీనికి సీక్వెల్‌గా ఇపుడు 'గీతాంజలి మళ్లీ వచ్చింది' రాబోతోంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవివి సినిమాస్ బ్యానర్లపై కోన వెంకట్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం అంజలికి ఎంతో ప్రత్యేకమైందని అంటున్నారు. ఆమె ఈచిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తుండటమే కాదు. ఆమె కెరీర్ మైల్‌స్టోన్ మూవీ 50వ చిత్రంగా అలరించనుంది.. హారర్ కామెడీ జోనర్ చిత్రాల్లో భారీ బడ్జెట్‌తో దీన్ని తెరకెక్కిస్తున్నారు.. రీసెంట్‌గా విడుదలైన ఫస్ట్‌లుక్‌కి మంచి స్పందన వచ్చింది.. దీంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈక్రమంలో మేకర్స్ ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను విడుదల చేయటానికి రెడీ అయ్యారు. ఇప్పటి వరకూ ఎవరూ ఊహించని విధంగా ఈ కార్యక్రమాన్ని ప్లాన్ చేయటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఫిబ్రవరి 24న రాత్రి 7 గంటలకు బేగంపేట స్మశానవాటికలో 'గీతాంజలి మళ్లీ వచ్చింది' టీజర్‌ను విడుదల చేయబోతున్నారు. హారర్ చిత్రం కావటంతో యూనిట్ టీజర్ లాంచ్‌ను ఇలా ప్లాన్ చేసినట్టు తెలిపారు.. ఇండియన్ సినిమా చరిత్రలోనే ఇలాంటి ఈవెంట్ జరగటం ఇదే తొలిసారి.. గీతాంజలి సినిమా ఎక్కడైతే ముగిసిందో, అక్కడే గీతాంజలి మళ్లీ వచ్చింది..సినిమా స్టార్ట్ కానుంది.. ఈచిత్రానిన పాన్ ఇండియా రేంజ్‌లో తెలుగు, తమిళ, కన్నడ,మలయాళ భాషల్లోకి ఏడాది ప్రథమార్థంలో విడుదల చేయబోతున్నారు. అంజలి,శ్రీనివాస్‌రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్, సత్య,సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. మలయాళ నటుడు రాహుల్ మాధవ్ కీలకపాత్రలో కన్పించనున్నారు. హారర్, కామెడీ జోనర్ చిత్రాల్లో ఈ సీక్వెల్ సెన్సేషన్ క్రియేట్ చేస్తుందని మేకర్స్ నమ్మకంతో ఉన్నారు.

# స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు పర్ఫెక్ట్ స్కెచ్....

పుష్ప... ఈసినిమా రెండు భాగాల ప్లాన్ ఒక ఎత్తయితే, సినిమాను పాన్‌ఇండియా స్థాయిలో రిలీజ్ చేయటం మరో ఎత్తని చెప్పాలినసందే. ఈ క్రమంలో పుష్ప-1 బాక్సాఫీసును షేక్ చేసిన సంగతి తెలిసిందే.. పుష్పరాజ్ పాత్రకు బాలీవుడ్ ప్రేక్షకులందరూ కనెక్ట్ అయ్యారు. ఇక్కడున్న మాస్ ఆడియెన్స్‌ను మెప్పించారు.. ఇక పుష్ప1 బజ్‌ని కొనసాగించేలా పుష్ప2 రాబోతోంది..



భారీ స్కేల్‌లో వస్తుంది... సినిమా నుంచి ఆ మధ్య వచ్చిన టీజర్ సూపర్ హిట్ అయ్యింది.. ప్రతి అప్‌డేట్‌పై సౌత్ ఆడియెన్స్ మాత్రమే కాదు నార్త్‌వారు కూడ మంచి ఎగ్జయిటెడ్‌గా ఉంటున్నారు. పుష్ప2 ఆశించిన స్థాయిలో ఉంటే మాత్రం నెవర్ బిఫోర్ రికార్డులు సృష్టించటం ఖాయమని అంటున్నారు. సుకుమార్, అల్లు అర్జున్ ఈ కాంబో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేసేందుకు రెడీ అవుతున్నారు. పుష్ప1 మేనియా కొనసాగించేలా పుష్ప2 ని ఆసినిమాను మించి నిలబెట్టాలని యూనిట్ కృషిచేస్తోంది... ఈ చిం స్టారింగ్ నుంచి ఎండింగ్ వరకు ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేసే విషయంలో పర్ఫెక్ట్ స్కెచ్ చేశారట..

# తప్పకుండా సూపర్‌హిట్ అవుతుంది

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు, యంగ్ హీరో దీపక్ సరోజ్.. ఇపుడు సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.. యశస్వీ ఈచిత్రానికి దర్శకుడు.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 23న ఈచిత్రం రాబోతోంది. ఈ నేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. యంగ్‌హీరో కిరణ్ అబ్బవరం , బ్లాక్ బస్టర్ దర్శకుడు త్రినాధరావు నక్కి, స్టార్ రైటర్ కోన వెంకట్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, ఈచిత్రం గురించి చాలా మంచి విషయాలు విన్నానని అన్నారు. దర్శకుడు యశస్వీగారు, సినిమా టీం అంతా చాలా కష్టపడి ఈసినిమానుచేశారన్నారు. చాలా ఇంటెన్స్ పాయింట్‌తో సినిమాను

'సిద్ధార్థ్ రాయ్' ప్రీరిలీజ్ వేడుకలో కిరణ్ అబ్బవరం




తీశారన్నారు. చూసినవారు చాలా అద్భుతంగా ఉందనిచెప్పారు. తప్పకుండా ఈచిత్రం పెద్ద హిట్ అవాలనని కోరుకుంటున్నట్టు తెలిపారు.. దీపక్ చాలా ఇంటెన్స్ ఉన్న రోల్‌ను అద్భుతంగా చేశారనాననరు. కార్యక్రమంలో రచయిత కోన వెంకట్ మాట్లాడుతూ,కంటెంట్‌కు మించిన స్టార్ లేరన్నారు. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి త్రినాధరావు నక్కిన, హీరో దీపక్ సరోజ్,చిత్ర దర్శకుడు వి.యశస్వీ, హీరోయిన్ తన్వి తదితరులు మాట్లాడారు

# 'ప్రేక్షకులకు గొప్ప థ్రిల్ పంచుతుంది'

శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్దం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో హ్యూజ్‌బజ్ క్రియేట్ చేస్తోంది.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈసినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్ అలరించింది.. మార్చి 1న ఈచిత్రం విడుదల కానుంది.. ఈనేపథ్యంలో నిర్మాతలు స్నేహాల్,, శశిధర్ మీడియాతో మాట్లాడారు. వారి మాటల్లోనే... 2014లో షీష్ మహల్ అనే ఇండిపెండెంట్ సినిమాచేశాం.. 2020లో నీతో అనే సినిమా చేశాం..2022లో భూతద్దంలో భాస్కర్ నారాయణ కథ విన్నాం.. స్క్రిప్టు బాగుంది.. సినిమాను ఎక్కడా రాజీపడుండా మంచి క్వాలిటీతో నిర్మించాం.. అవుట్‌పుట్



బాగా వచ్చింది.. టీజర్, ట్రైలర్, పాటలు మంచి బజ్‌ను క్రియేట్ చేశాయి.. ఇది ఒక డిటెక్టివ్ థ్రిల్లర్. దర్శకుడు ఈ కథనుచాలా కొత్తగా తీశారు. డిటెక్టివ్ కథను పురాణాలతో ముడిపెట్టిన విధానం ప్రేక్షకులకు చాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది.. ఇందులో ఇన్వెస్టిగేషన్ చాలా ఆసక్తిగా ఉంటుందఇ.. మంచి కంటెంట్ ఉన్న సినిమా ఇది.. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందనే నమ్మకం ఉంది. డిటెక్టివ్ పాత్రలో శివ కందుకూరి అద్భుతంగా నటించారు. ఇందులో ఈ రోల్ రెగ్యులర్‌కు భిన్నంగా ఉంటుంది. ఆయన చాలా సహజంగా ఆపాత్రలో ఒదిగిపోయారు. అలాగే హీరోయిన్ రాశిసింగ్ కూడ చాలా హార్డ్‌వర్క్ చేసింది.. తనకి చాలా మంచి ప్రతిభ ఉంది. మేం అనుకున్నదానికంటే ఎక్కువ బడ్జెట్ అయ్యింది.. సినిమా చాలా గ్రాండ్‌గా వచ్చింది. బిజినెస్ పరంగా హ్యాపీగా ఉన్నాం. పురుషోత్తం రాజ్ మంచి విజన్‌ఉన్న దర్శకుడు. చాలా మంచి కథతో వచ్చారు.. ఇందులో కథే హీరో.. ఇప్పటిదాకా ఇలాంటి కథను చూసి ఉండరు. ప్రతిఇంటి ముందు దిష్టిబొమ్మ ఉంటుంది. దాని వెనుక ఉన్న కథ ఏంటి? దీనికి ఒక ఫాంటసీ ఎలిమెంట్‌ను జోడించి ఈ కథను చాలా అద్భుతంగా తీశారు. కొత్త ప్రాజెక్టు విషయానికొస్తే కొన్ని ప్రాజెక్టులు చర్చల్లో ఉన్నాయి.. ప్రస్తుతం మా దృష్టిఅంతా ఈసినిమా విడుదలపైనే ఉంది.

## సీఎం సహాయనిధి నుంచి లక్ష రూపాయలు ఆర్థిక సాయం

వీరఘట్టం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని సంత నర్సిపురం గ్రామానికి చెందిన గొల్ల శివకుమార్ ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబానికి సీఎం సహాయనిధి నుంచి వచ్చిన లక్ష రూపాయల చెక్కును ఆయన తండ్రి గొల్ల చిన్నంనాయుడుకు గురువారం మండలంలోని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి స్వగృహం వండవలో ఆమె చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఇంటర్మీడియెట్ చదువుకుంటూ హఠాత్తుగా గత ఏడాది అక్టోబర్ 4వ తేదీన మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శివకుమార్ కుటుంబానికి ఆర్థికంగా ఆదుకునేందుకు సిఎం సహాయనిధికి సిఫార్సు చేయగా లక్ష రూపాయలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గొల్ల చిన్నంనాయుడు వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పిఎసిఎస్ అధ్యక్షులు కర్రి గోవిందరావు, ఇతర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు బ్రాండ్ అంబాసిడర్లు వలంటీర్లు

### ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వలంటీర్లు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తిస్తున్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరి ఇంటి ముంగిటకే చేరుస్తున్నారు. ప్రతి నెలా 1వ తేదీన సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందిస్తున్నారు. కోవిడ్ కష్టాల్లోనూ ప్రాణాలకు తెగించి సేవలందించారు. క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, ఉత్తమ పనితీరును కనబరుస్తున్న వలంటీర్లే మా బలం. బలగం అని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తున్న వలంటీర్ల సేవలు మరువలేమని ఆయన తెలిపారు. గురువారం స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఆముదాలవలస మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో వలంటీర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ సుపరిపాలన అంటే నేరుగా ప్రజలకు సేవ చేయడమని గుర్తించి అవినీతికి తావులేని వలంటీర్ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని వెల్లడించారు. కోవిడ్ మహమ్మారి వేలాది మందిని పొట్టన పెట్టుకున్న విపత్కర పరిస్థితుల్లోనూ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన జగనన్న సైన్యానికి సెల్యూట్ అని చెప్పారు. వలంటీర్లను చూసి రాష్ట్రం గర్విస్తుందన్నారు. ఈ వ్యవస్థకు ఇతర రాష్ట్రాల్లో సైతం ప్రశంసలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా అమలు చేయడం తథ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దగ్గర నుంచి పరిశీలిస్తోంది. పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తుంది వలంటీర్లేనని వివరించారు. ప్రభుత్వంపై ఎవరు నిందలు వేసినా నిజాలు చెప్పగలిగిన సత్యసారథులు వలంటీర్లే అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మీరే బ్రాండ్ అంబాసిడర్లని, మీరే ఆత్మీయ బంధువులని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మున్సిపల్ వైస్ ఫ్లోర్ లీడర్ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, బోర చిన్నమనాయుడు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్‌బాబు, దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి రమణమూర్తి, పొన్నాడ చిన్నారావు, సంపతిరావు రామారావు, కుటికుప్పల సన్యాసిరావు, దుంపల చిరంజీవి, మామిడి రమేష్‌కుమార్, చిలకలపల్లి సురేష్ సోమరాజు తేజ, ఎన్ని రామచంద్రయ్య, దాసునాయుడు, గురుగుబెల్లి ప్రభాకరరావు, చల్లా సింహాచలం, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## అందరం కలిసికట్టుగా పని చేస్తే తప్పకుండా గెలుస్తాం

శ్రీకాకుళం, పిబ్రవరి 22 ప్రభాతవార్త



అందరం కలిసికట్టుగా పని చేస్తే నియోజకవర్గంలో తప్పకుండా గెలుస్తామని టీడీపీ పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి ధీమా వ్యక్తం చేశారు. పలాస టీడీపీ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ కుటుంబ సాధికారత సారథులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుటుంబ సాధికారత సభ్యులు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బిఎల్ఎ, బిఎల్ఐ, పలాస మండల ముఖ్య నాయకులు అంతా ఎన్నికలకు అందరం సంసిద్ధం కావాలని ముఖ్యంగా కె.ఎస్.ఎస్. 60 ఓటర్లుకు కె.ఎస్.ఎస్‌కు పూర్తి స్థాయి బాధ్యతలు తీసుకుని అన్ని విధాలుగా రాబోయే ఎన్నికల్లో దూసుకుపోవాలని రేపు వీరే వాలంటీర్లు కంటే ధీటుగా ఉండాలని, అలాగే బాబుష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి, పీరుకట్ల విఠలరావు, కుత్తుం లక్ష్మణరావు, దువ్వాడ సంతోష్, హర్ష, తమ్మినేని గంగారాం, ఒరియా మోహనరావు, కద్దాలా నాగేశ్వరరావు, బి.రాజు, మురిపింటి కుమార్‌రాజు, మామిడి కమలమ్మ, తలగాన నర్సింహమూర్తి, వంకల కూర్మారావు, సార జోగారావు, రాపాక పురుషోత్తం, వడ్డి యాదగిరి, సవర సోమేష్, అరియాపల్లి, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## 26న రా..కదలి రా..చంద్రబాబు సభను విజయవంతం చేయండి

### నియోజకవర్గ పరిశీలకులు మహంతి చిన్నంనాయుడు, మాజీ శాసనసభ్యులు ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

నరసన్నపేట పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు ఇన్‌చార్జ్ రమణమూర్తి, పరిశీలకులు మహంతి చిన్నంనాయుడు అధ్యక్షతన నియోజకవర్గ క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌లు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కమిటీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రానున్న ఎన్నికల దృష్ట్యా బూత్ పరిధిలో తీసుకోవల్సిన అంశాలపై మరియు ఈ నెల రా కదలిరా చంద్రబాబు నాయుడు పార్లమెంట్‌లో నిర్వహించే సభ విజయవంతం చేయడానికి గ్రామస్థాయిలో తీసుకోవల్సిన సమన్వయంపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, రాష్ట్ర, జిల్లా నియోజకవర్గ కమిటీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బిజెపికి బ్రహ్మరథం

ఆముదాలవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు పట్ల గ్రామాల్లో సానుకూలతగా ప్రజలు ఉన్నారని స్వచ్ఛభారత్, వికసిత భారత్, ఆయుష్మాన్ భారత్ కార్డులు, జలజీవన్ మిషన్, ఫ్రీ రేషన్ వంటి పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరుబుజ్జిలి మండల అధ్యక్షులు వేల్పులు గోవిందరావు, ఆముదాలవలస మండల అధ్యక్షుడు చింతాడ అప్పారావు, బెండి ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కమిషనర్ రామప్పలనాయుడు

రాజాం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల దృష్ట్యా రాజాంలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపాలిటీ కమిషనర్ రామప్పలనాయుడు. బొబ్బిలి రహదారిలో ఉన్న ఆర్‌సిఎం పాఠశాల ఈ మధ్య కాలంలో మూసి వేయడంతో పరిరక్షణ లేక పూర్తిగా పాడైపోయిన స్థితిలో ఉంది. అదే పాఠశాలను పోలింగ్ కేంద్రంగా కేటాయించడంతో అక్కడ పరిస్థితులను చక్క దిద్దేందుకు చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## శత్రుచర్ల కుటుంబాన్ని పరామర్శించిన సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మాజీ అటవీశాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అత్త అప్సరాదేవి (నట్టుబాటు తల్లి) ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పడాల తిరుపతిరావు తదితరులు ఉన్నారు. అనంతరం హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇప్పిలి నరసింహారావు ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని శుక్రవారం సిరుపురం తేజేశ్వరరావు పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుమారుడు ఇప్పిలి మురళీధర్, లావేటి అశోక్, మాజీ ఎంపీటీసీ బత్తిలి బుడ్డు, గొట్టా సర్పంచ్ వంజరాపు జ్యోతి, మామిడి లచ్చుమనాయుడు, ఇప్పిలి శాంతిబసు, దారపు గోవిందనాయుడు, మామిడి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన విద్యార్థిని నందిని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



పాతపట్నం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మెళియాపుట్టి మండలంలోని భరణికోట గిరిజన ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని, అదే గ్రామం కాటం వీధికి చెందిన నందిని (12) అస్వస్థతకు గురై అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందింది. ఈ మేరకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి భరణికోట గ్రామంలోని నందిని నివాస గృహానికి వెళ్లి ఆమె కుటుంబ సభ్యులను కలిసి విద్యార్థిని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని వారిని పరామర్శించి, నందిని అకాల మరణంపై తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే మెళియాపుట్టి మండలం మండల కన్వీనర్ పల్లి యోగి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందినందున ఎమ్మెల్యే రెడ్డి శాంతి గొప్పిలిలోని వారి నివాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ఆ భగవంతున్ని ఆశీర్వాదంతో తొందరగా కోలువాలని అన్నారు.

## మొక్కజొన్నతో అధిక ఆదాయం

బూర్జ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మొక్కజొన్న పంటతో అధిక ఆదాయాన్ని సాధించవచ్చునని మొక్కజొన్న రైతులు సైరిగాపు ఆనందరావు, కొరికాన వెంకట శివసాయి సీతారామరాజు అన్నారు. గురువారం సైరిగాపు ఆనందరావు ఐదు ఎకరాల పొలంలో వేసిన మొక్కజొన్న పంటను హైదరాబాద్‌కు చెందిన హర్లాల్ సీడ్స్ ప్రైవేటు విత్తన కంపెనీ ప్రతినిధి కుమారస్వామి, డీలర్ కత్తెర అశోక్‌కుమార్ కొల్లివలసలో ఉన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విఠల్ 3456 రకానికి చెందినమొక్కజొన్న విత్తనం ఈ పొలంలో వేసి పంట పండించడం జరిగిందన్నారు. ఈ విత్తనం ద్వారా వేసిన మొక్కజొన్న ఎకరాకు 43 క్వింటాళ్ల దిగబడి రావచ్చని కుమారస్వామి తెలిపారు. ఈ మొక్కజొన్న పంటపై ఈ ప్రాంత రైతులకు ఆయన అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ప్రత్యామ్నాయంగా ప్రతి రైతు మొక్కజొన్న పంటపై దృష్టిసారించి అత్యధిక దిగుబడిని పొంది ఆర్థిక ఇబ్బందులు తొలగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కత్తెర నరసింగరావు, అసిరి నాయుడు తదితర రైతులు పాల్గొన్నారు.

## బొడ్డేపల్లి జిల్లాకు చేసిన సేవలు మరువలేనివి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు తన సుదీర్ఘ పార్లమెంటు సభ్యునిగా పని చేసిన కాలంలో శ్రీకాకుళం జిల్లాకు చేసిన సేవలు మరువలేనివని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజులు అన్నారు. బొడ్డేపల్లి 33వ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి సాగునీరు లేక నిత్యం కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్న రైతాంగానికి వంశధార కాలువల ద్వారా సాగునీరు అందించిన ఘనత ఆయనదేనన్నారు. అలాగే కళింగ సామాజికవర్గానికి బిసిఎ జాబితాలో చేర్పించి ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఆయన దోహదపడ్డారన్నారు. అలాగే హరిశ్చంద్రపురం కూడలిలో ఉన్న ఆయన విగ్రహానికి సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు బగాది మాధవి, దివాకర్, పూజారి సత్యం ఆధ్వర్యంలో పూల దండలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పొడుగుపాడు గ్రామం వద్ద నున్న ఆయన విగ్రహానికి శ్రీజగన్నాథపురం సర్పంచ్ ప్రతినిధి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో వైసీపీ సీనియర్ నాయకులు అన్నెపురామారావు, పేడాడ వెంకటరావు, మెట్ట సింహాచలం, సింగుపురం వినోద్, ఉప్పాడ పూర్ణచంద్రరావు, తదితరులు ఉన్నారు.

## ఫ్రీ లోక్ అదాలత్‌ను వచ్చేలా చేయాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

పెండింగ్‌లో ఉన్న అన్ని రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పోలీసులు కక్షిదారులందరికీ నోటీసులు జారీ చేసి వారిని ముందస్తుగా ఫ్రీ లోక్ అదాలత్‌కు వచ్చేలా చేయాలని స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి డిఎంఆర్ ప్రసన్నలత ఆదేశించారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణలో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువ సంఖ్యలో క్రిమినల్ కేసులు రాజీ పడేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. ముఖ్యంగా చిన్నచిన్న తగాదాలతో కేసులు ముందుగా గుర్తించి తక్షణమే అందరి పార్టీలకు నోటీసులు ఇచ్చి కోర్టుకు వచ్చేలా చూసి ముందస్తు లోక్ అదాలత్ ద్వారా చర్చలు జరుపుతామని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని న్యాయమూర్తి కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని విశ్వనాథపురం గ్రామానికి చెందిన బలివాడ మురళికి గర్భార్‌లో రాళ్ల కారణంగా ఆపరేషన్ జరిగింది. ఆయన నిరుపేద కావడంతో సర్పంచ్ ప్రతినిధి పంకు సింహాచలం కొండాల సిమ్మయ్య, పేరాడ దామోదర్, దుంగ సిమ్మన్న, తదితరులు అభ్యర్థన మేరకు టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కృషితో లక్షా 50వేలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కు రావడం జరిగింది. ఈ చెక్కును స్థానిక పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బమ్మిడి శ్రీనివాస్‌తదితరులు ఉన్నారు.

## రత్తకన్నలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్న 18 మరియు 19 వార్డుల పరిధిలో ఎమ్మెల్యే బెందాళం అశోక్ అభివృద్ధి పనులకు శంకస్థాపన చేశారు. సుమారు 5లక్షల రూపాయల ఎంపీ ల్యాడ్ నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సుభాష్‌రౌళో, బుగత జగన్, సాలిన ఢిల్లీ, కొండ శంకర్‌రెడ్డి, కాళ్ల ధర్మారావు, కాళ్ల జయదేవ్, కాళ్ల దిలీప్, ఆశి లీలారాణి, జన్నెల సంతోష్, గిన్ని పార్వతి, నందిగాం కోటి, పైల నారాయణ, పత్రి తవిటయ్య, నాగరాజుపాత్రో, గేదెల శేఖర్, నీలాపు వెంకటరెడ్డి, సంతోష్‌రథో, తదితరులు పాల్గొన్నారు.

## జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

జనరిక్ మందులను సద్వినియోగం చేసుకోవాలని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ అన్నారు. వి.కె.పేటలో ఔషధి ఫార్మసీ మెడికల్ షాప్‌ను ప్రారంభించారు. 30 నుంచి 80 శాతం వరకు ధరల వ్యత్యాసంతో మందులు విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కిరణ్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జ్ నారాయణరావు పాల్గొన్నారు.

## చంద్రన్న కానుకలు నిలిపివేయడం దారుణం

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన చంద్రన్న పెళ్లికానుక, సంక్రాంతి కానుక వంటి పథకాలు నిలిపివేయడం దారుణమని నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వివాహాలకు ఆర్థిక సహకారం అందించేవారని చెప్పారు. దివ్యాంగులకు పెళ్లికానుక పెంచి ఇవ్వడం లేదని అన్నారు. గత ప్రభుత్వం సంక్రాంతి కానుకతోపాటు, క్రిస్మస్ కానుక, రంజాన్ తోఫాలను కూడా నిలిపి వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వూనా సంతోష్, గిలాని, పైల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## సరదాగా ఇచ్చిన దానిపై ఇంత రాద్ధాంతం ఎందుకు?

### సెంటెన్స్ యాజమాన్యం మంచి వారే... ఇదే ఫైనల్ విచారణ ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి

ఆముదాలవలస, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



సరదాగా ఇచ్చిన ఫిర్యాదుపై ఇంత రాద్ధాంతం ఎందుకు చేస్తున్నారని సెంటెన్స్ యాజమాన్యం చాలా మంచివారని డిప్యూటీ డీఈఓ ఆర్.విజయకుమారి స్పష్టం చేశారు. ఫిర్యాదు వచ్చిన తర్వాత ప్రాథమిక విచారణ ఎంఈఓ చేశారని, ఆర్‌జెడి మణిపాత్రుని జ్యోతి కుమారి విచారణ చేశారని గురువారం జరిగే ఈ విచారణ ఫైనల్ అని ఆమె తన హోదా ఔన్నత్యం బహిరంగంగా చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుంది. విచారణ చేపడుతున్నట్లు ఎవరికి చెప్పనవసరం లేదని పిల్లల తల్లిదండ్రులు సరదాగా ఫిర్యాదు ఇచ్చారని తెలిపారు. ఇటువంటి అంశంపై రాద్ధాంతం ఎందుకని చెప్పడం వెనుక ఆంతర్యమేమిటని పలువురు విమర్శిస్తున్నారు. బాలల హక్కులకు సంబంధించిన విషయమై ఉప విద్యాశాఖాధికారి చౌకబారు వ్యాఖ్యలు చేయడం విచారకరమని పలువురు అంటున్నారు. హక్కుల రక్షణ విషయమై సంబంధిత అంశంపై వివాదస్పదమైన హాస్యాస్పదమైన వ్యాఖ్యలువెనుక ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. వివాదం చెలరేగిన తర్వాత విచారణ జరుగుతుండగా బాధిత ఉపాధ్యాయుడిని రాజీనామాను ఆమోదించిన ప్రిన్సిపాల్ మధ్య వర్తిత్వం వహించిన విద్యాశాఖలో పని చేస్తున్న ఒక వ్యక్తి, ఈ ముగ్గురు వ్యవహరించిన తీరు భారీ మొత్తంలో చేతులు మారినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఈ రోజు వరకు కూడా సంబంధిత ఉపాధ్యాయునిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం వెనుక ఎవరి హస్తం ఉందో బహిర్గతం కావల్సి ఉంది. ఇది ఫోక్సో చట్టం ఉల్లంఘన కాదని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చట్టాని కూడా అధికారి తన చేతిలోకి తీసుకుని యాజమాన్యానికి వత్తాసు పలకడం వెనుక రహస్య ఒప్పందాలు ఉన్నాయన్న విమర్శలు ఉన్నాయి. భవిష్యత్తులో ఆడపిల్లలను ప్రైవేటు పాఠశాలలోవంటి కీచక ఉపాధ్యాయుల వలన తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు. బాలల హక్కులు రక్షణ విషయమై జిల్లా కలెక్టర్, చైల్డ్‌లైన్ అధికారులు, చట్టాన్ని పరిశీలించే ప్రతినిధులు జోక్యం చేసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కోవిడ్ సమయంలో వలంటీర్ల సేవలు అనిర్వచనీయం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

కోవిడ్ సమయంలో వలంటీర్లు సేవలు అనిర్వచనీయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో మున్సిపాలిటీ, మండల పరిధిలో గల వలంటీర్లుకు సేవవజ్ర, రత్న అవార్డులను అందజేశారు. అంతకు ముందు 5లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో నిర్మించిన కళావేదికను ప్రారంభించారు. ఆటో యూనియన్ ప్రతినిధుల సమస్యలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్రయాదవ్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, కారంగి మోహనరావు, ప్రకాశరావు పట్నాయక్, దువ్వు వివేకానందరెడ్డి, దున్న గురుమూర్తి, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి పురుషోత్తం, దక్కత నూకయ్య, కాళ్ల సత్యరాజుయాదవ్, బచ్చు జగన్, చిట్టిబాబు, ప్రేమ్‌కుమార్, తిరుపతి, అన్వేష్, కిరణ్ బెహరా, పరపటి మంజులత, పి.మధుమూర్తి, ఎం.డి షఫీ, ఆర్.నారాయణ, బి.త్రినాథ్, ఎన్.ఢిల్లీ, ఎన్.లక్ష్మి, సి.హెచ్.జగన్, దక్కత లోకనాథం, ఎస్.గాంధీ, దేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కేంద్రం చలవే

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నవేనని బిజెపి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బుద్దాల నిర్మలారెడ్డి అన్నారు. కేదారిపురంలో రెండో విడత ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. 20మంది కార్యకర్తలు బిజెపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముచ్చింద్ర, బెనుగానిపేట, బాలకృష్ణాపురంలలో ప్రచారం నిర్వహించారు.

## 25న తెలగ కులస్తుల బహిరంగ సభను విజయవంతం చేయండి



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఈ నెల 25న పూసపాటిరేగలో నిర్వహించనున్న తెలగ కులస్తుల బహిరంగ సభను విజయవంతం చేయాలని తెలగ కులస్తుల నాయకుడు పి.వి.ఆర్ కోరారు. గత నెల 28న తెలగ కులస్తులను బీసీలో చేర్చాలనే డిమాండ్‌తో ఇచ్ఛాపురం నుంచి ప్రారంభించిన పాదయాత్ర ఈ నెల 20తో పాయకరావుపేటలో ముగిసింది. ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహన చేసుకోండి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని రూరల్ ఎస్సై ఎం.లక్ష్మణరావు అన్నారు. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహన చోదకులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనం వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ కలిగి ఉండాలని, రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి దాటాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు పర్మిట్‌లతో పాటు ఇన్సురెన్స్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు.

## మంత్రి అప్పలరాజుకు శుభాకాంక్షలు

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



రాష్ట్ర పశుసంవర్ధక మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు క్రిస్టియన్ మైనార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదినం సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్, ఇచ్ఛాపురం, కవిటి మండలాల ఫాస్టర్ అడ్వయిజర్ జాన్, సెక్రటరీ సుందరరాజు, బియ్యోబెహరా ఏలియా తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

సీతంపేట,ఫిబ్రవరి 22 ప్రభాతవార్తా

గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి డా.టి జగన్మోహనరావు సూచించారు. గురువారం మండలంలోని దోనుబాయి, కుసిమి గ్రామంలోని పిహెచ్‌సిలను పరిశీలించారు. అలాగే గిరిజనసంక్షేమ ఆశ్రమ పాఠశాలలను సందర్శించారు. పిహెచ్‌సిల్లో ల్యాబ్ రికార్డులను పరిశీలించి, ప్రతీరోజు చేపడుతున్న జ్వరనిర్ధారణ పరీక్షలు వాటి నివేదికల పై ఆరా తీసారు. మలేరియా, డెంగ్యు వంటి ప్రాణాంతక జ్వరాలు నిర్ధారణ అయితే వెంటనే చికిత్స అందజేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఆ ప్రాంతంలో నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్‌సిల్లో క్షేత్రస్థాయి సిబ్బంది అందుబాటులో ఉండి వారు ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. దోమల ఆవాస ప్రాంతాల్లో స్ప్రెయింగ్ చేయించాలన్నారు. అనంతరం సీతంపేట ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. జ్వరపీడితులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో డిఎంఓతో పాటు ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ బి శ్రీనివాసరావు, పిడియాట్రిక్ వైద్యులు వెంకట్రావు, ఏఎంఓ సూర్యనారాయణ, సబ్ యూనిట్ అధికారి జి మోహనరావు, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ జాన్సీ తదితరులు ఉన్నారు.

# మైనారిటీలకు ఈ ప్రభుత్వం చేసిందేమీ లేదు!

**రాష్ట్ర మైనారిటీ సెల్ షేక్ ఖాదర్‌బాషా**



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

ఎన్నికల్లో అనేక హామీలను ఇచ్చి మైనారిటీ సోదరులను ఈ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి మోసం చేశారని రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్‌బాషా ఆరోపించారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అశోక్‌బంగ్లాలో మైనారిటీ నాయకులు విలేకర్ల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి మైనారిటీలకు తీరని అన్యాయం చేశారన్నారు. గత ప్రభుత్వంలో దుల్హాన్ పథకం కింద 40,302 మంది లబ్దిదారులకు 50 వేలు చొప్పున ఇవ్వగా ఎన్నికల్లో ఈ పథకాన్ని లక్ష రూపాయలకు పెంచుతానని తప్పుడు వాగ్దానం చేసి గడచిన నాలుగున్నరేళ్ళు ఈ పథకం అమలు చేయకుండా ఎన్నికల ముందు కేవలం 6,346 మందికే ఇవ్వడం శోచనీయమన్నారు. నీకు నిజంగా మైనారిటీలపై చిత్తశుద్ధి ఉంటే మీరు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎంతమంది మైనారిటీ అక్కచెల్లమ్మలకు వివాహాలు జరిగాయో ఈ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలముందు లబ్దిదారులకు డబ్బులు అందించి అప్పుడు మైనారిటీ అక్కచెల్లెమ్మలను ఓట్లు అడగాలన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వం విద్యాదీవెన మైనారిటీ సబ్సిడీ రుణాలు ఎనో ్న సంక్షేమ పథకాలను అందించారని మీరు మైనారిటీలకు చేంది ఏముందని ప్రశ్నించారు. విజయనగరం నియోకజవర్గం విషయానికొస్తే అప్పటి కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు పది లక్షల రూపాయలు మరమ్మతులు కోసం మంజూరు చేయడం జరిగింది. ఆ తరువాత వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కరూపాయినా వచ్చిందా అని ఎమ్మెల్యేని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె.ఎం బాష, మైనారిటీ నాయకులు అక్బర్, ఎస్.ఎం సిద్దిక్, జహింగర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



నగరంలోని 26,27 డివిజన్ల పరిధిలో జొన్నగుడ్డి, ఉప్పరవీధి ఎరకల వీధి, భారిక వీధి రూప్పవీధి, మద్దివీధి, పెద్దవీధి, కోరాడ వీధి, ఎలుగుబంటి వారివీధి, తుపాకుల వారి వీధి తదితర ప్రాంతాల్లో విజయనగరం టీడీపీ ఇన్‌చార్జ్ పూసపాటి ఆదితిగజపతిరాజు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి బడుగు, బలహీనవర్గాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఎస్.సి.లకు ఒక్క రూపాయి లోన్‌కూడా ఇవ్వలేదని, ఎస్.సి కుటుంబాల పిల్లలు బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్ళలో విద్యనభ్యస్తుంటే వాటిని కూడా ఎత్తివేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం 27 పథకాలను రద్దు చేసి దళితులను మోసం చేసిందని, అంతేకాకుండా దళితులకు రక్షణ కూడా కరువైందని ధ్వజమెత్తారు. నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో దళితులకు ఇన్నోవా కార్లు ఇచ్చారని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. విదేశీ విద్యకు తోడ్పాటును అందించారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రజా కంటక పాలనను అంతం చేసి తెలుగుదేశం-జనసేన కూటమిని గద్దెనెక్కించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

# ఖాదర్ బాబా 65వ సూఫీ సుగంధ మహోత్సవంలో సిరిసహస్ర

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్థానిక బాబామెట్టలో జరుగుతున్న హాజరత్ సయ్యద్ షాహిన్‌షా ఖాదర్‌బాబావలీ 65వ సూఫీ సుగంధ మహోత్సవంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ గౌరవాధ్యక్షురాలు సిరిసహస్ర పాల్గొన్నారు. గురువారం ఖాదర్‌వలీ బాబా దర్గాకు చేరుకున్న సిరిసహస్రకు దర్గా, దర్బార్ షరీఫ్ నిర్వాహకులు ఖలీలుల్లా షరీఫ్ తదితరులు మేళతాళాలతో ఆహ్వానం పలికారు. అనంతరం శాలువతో సత్కరించారు. ఉరుసు వందనోత్సవంలో ఆమెకు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా సిరి సహస్ర బాబావారికి చాదర్ సమర్పించారు. అనంతరం ఆమెను నిర్వాహకులు మహమ్మద్ ఖ్వాజాబాబాతో ప్రత్యేకంగా ఊరేగింపుగా తీసుకెళ్ళి ఆమె చేత నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభింపచేశారు. కార్యక్రమంలో భాగంగా ఆమె బాబా వారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ మహోత్సవంలో కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనడం అభినందనీయమన్నారు. బాబావారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోటపాపు,జాకీర్‌హుస్సేన్, శివ, చందక శ్రీనివాసరావు, అభిరాం, త్రినాథ్,నవీన్,బాస్కర్ రాకేష్ గిరి,చిన్నారావు తదితరులు కూడా పాల్గొన్నారు.

# నా బలమంతా ప్రజలే : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల




విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

తన బలమంతా ప్రజలేనని ఆ బలంతోనే ప్రజాసేవ చేస్తున్నానని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామేశ్వరరావు రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో క్యాలెండర్లను డిప్యూటీ స్పీకర్ ఆవిష్కరించారు. ముందుగా సంఘం సభ్యులను ఉద్దేశించి స్పీకర్ కోలగట్ల మాట్లాడుతూ తనకున్న బలం ప్రజలేనని ఆ బలంతోనే ప్రజాసేవను కొనసాగిస్తున్నానన్నారు. మరోసారి శాసనసభ్యునిగా గెలిపించినట్లయితే సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతానన్నారు. ఐదేళ్ళ తన పదవి కాలంలో నగరంలో సంకల్పం అందాలను తీర్చిదిద్దానన్నారు. మారుమూల ప్రాంతాల్లో సైతం సిసి రహదారులు, మౌళిక సదుపాయాలను కల్పించానన్నారు. ప్రతిపక్షం ఏమీ చేయలేకనే తనపై వ్యక్తిగత ఆరోపణలకు దిగుతోందన్నారు. అభివృద్ధిని చూసి ఓటు వేయాలని తాము అడుగుతుంటే అభివృద్ధి చేశామని చెబుతూ ఓట్లు అడగడానికి టీడీపీ నాయకులకు ముఖం చెల్లడం లేదన్నారు. నాయీబ్రాహ్మణులు తనకు మద్దతుగానే నిలిచారన్నారు. నగరంలో మిగిలి ఉన్న అన్ని సమస్యలను కూడా మరోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత పరిష్కరిస్తానన్నారు. ఈ సమావేశంలో నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు కురువాడ సూరిబాబు, ఉప్పిడి సత్యనారాయణ, బంగారు శ్రీనివాసరావు, కె.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అబకస్‌లో విజయం సాధించిన పోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థులు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



స్కూల్‌లెవెల్‌లో జరిగిన అబకస్ పోటీలను అబకస్ అండ్ మెంటల్ అర్థమెటిక్ టీచర్స్ అసోసియేషన్‌వారితో నిర్వహించిన ఆన్‌లైన్ పోటీ పరీక్షలో పోర్ట్‌సిటీ పాఠశాల విద్యార్థులు పాల్గొని పలు విభాగాల్లో సత్తా చాటారు. వివిధ స్థాయిల్లో తమ పాఠశాల విద్యార్థులు గెలుపొందడం చాలా గర్వంచదగ్గ విషయమని పోర్ట్‌సిటీ స్కూల్ ఛైర్మన్ కె.ఎ.పి రాజు అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇతర రంగాల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ రోయినాఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, రాజు, గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# సంక్షేమ పథకాలతోనే మళ్లీ అధికారం : ఎమ్మెల్యే కడుబండి

శృంగవరపుకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోనే మళ్ళీ అధికారంలోకి వస్తామని ఎమ్మెల్యేకడుబండి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మండలంలోని గోపాలపల్లి, సీతారా ంపురం గ్రామాల్లో గ్రామ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కడుబండికు మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్య క్రమంలో ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగనన్నను గెలిపిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, టీడీపీ జనసేన పార్టీలు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్ని రద్దవుతాయని ఆయన తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి జరగలేదని చంద్రబాబు ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయలేదని అప్పుడు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారన్నారు. జగనన్న మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలలో 99 శాతం నెరవేర్చారని తెలిపారు.జగనన్న పాలనలో ప్రస్తుతం అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని మళ్లి జగనన్న ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్‌అండ్‌కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు,వైస్ ఎంపిపి పినిశెట్టి వెంకటరమణ, మండల వైసిపి అధ్యక్షుడు మోపాడ కుమార్, సీతారాంపురం సర్పంచ్ ఎం.చిన్నంనాయుడు,గోపాలపల్లి ఎంపిటిసి జి.సన్యాసప్పడు,పోతనాపల్లి కె.వెంకట రావు,జిసిఎస్ మండల ఇన్‌చార్జి వాకాడ సతీష్,పలువురు వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే



బలిజిపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండలంలోని గురువారం మొత్తం 20 సచివాలయాల పరిధిలో ఉన్న వాలంటీర్లకు పురస్కారాలు ప్రదానం ఏసి ఘనంగా ఎమ్మెల్యే అలజంగి జోగారావు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన అత్యున్నత వ్యవస్థ ఈ వాలంటీర్ వ్యవస్థ వైపు నేడు భారతదేశం మొత్తం చూసేలా విశిష్ట సేవలను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలిచి ప్రజాసంక్షేమాన్ని ప్రజలకు చేరవేసిన సారథులుగా పరిణమిస్తూ సాక్షాత్తూ సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చేతుల మీదుగా గొప్ప గౌరవాన్ని పొందినటువంటి వాలంటీర్లకు వందనాలు అర్పిస్తూ మీ అమూల్యమైన సేవలు ప్రజలకు అందించి, భవిష్యత్ కాలంలో కూడా ఇంతకు మించి రెట్టింపు ఉత్సాహంతో మీరందరూ పని చేయాలంటే అందుకు మళ్ళీ మన ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో తీసుకొచ్చేందుకు మీరంతా కూడా కృషి చేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 20 సచివాలయంలో పరిధిలో గల వాలంటీర్లను ప్రజాప్రతినిధులు,నాయకులు సమక్షంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా దుశ్శాలువాలు కప్పి,ప్రశంసా పత్రాలు,జ్ఞాపికలను అందజేసి వారందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుడివాడ నాగమణి,జడ్పీటీసీ అలజంగి రవికుమార్, వైస్ ఎంపిపి వెలిది సాయిరాం,మండల పార్టీ అధ్యక్షుడు పాలవలస మురళీకృష్ణ మాజీ జడ్పీటీసీ పాలూరి నారాయణరావు, ఎంపిడిఒ, ఈవోపిఆర్‌డి వివిధ గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

బలిజిపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



మండలంలోని పనుకువలస, శివరాంపురం, సుభద్ర గ్రామాల్లో బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమంలో టీడీపీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బోనెల విజయచంద్ర పాల్గొన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు టీడీపీ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సూపర్‌సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల్లో అందరూ సహకరించి టీడీపీకి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి.వేణుగోపాల్‌నాయుడు, గొట్టాపు వెంకటనాయుడు, రౌతు వేణు నాయుడు, సింహచలం క్లస్టర్ సాదురాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# దగా డిఎస్సీ కాదు మెగా డిఎస్సీ కావాలి

గరివిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం డిఎస్సీ పేరుతో నిరుద్యోగులకు దగా చేస్తుందని మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని, మొక్కుబడిగా డిఎస్సీ ద్వారా తక్కువ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం దారుణమని చీపురుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గెడ్డపువలస సర్పంచ్ తుమ్మగుంట సూరినాయుడు అనానరు. మెగా డిఎస్సీ కోరుతూ ర్యాలీ చేపట్టి కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యల అని ఆయన మండిపడ్డారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలను ఖండించారు. సమావేశంలో వైకాపా ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డి పాలనపై ఆయన ధ్వజమెత్తారు. కాగా కాంగ్రెస్ ర్యాలీని అడ్డుకునేందుకు ముందుస్తు అరెస్టులు చేయడంపై పిసిపి మాజీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జమ్ము ఆదినారాయణ ఖండించారు.

# శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు



గరుగుబల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీ అనగాదేవి సహిత జై గురుదత్త హోమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం సుప్రబాత సేవ, కాకడ హారతి, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీ షిరిడీసాయి బాబాకు విశ్తే అర్చనలు అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయోగ కర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్.వివిఎల ఎన్. శర్మయాజీ సంపూర్ణ సహాయ సహకారంతో శ్రీ అనగాదేవి సహిత జై గురుదత్త హోమాలను నిర్వహించారు. అదేవిధంగా ఈ హోమాలు చేయించుకోవడం వల్ల ఈతి బాధలు తొలకడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరతాయని తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు సారథులు

కురుపాం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సారధులుగా వాలంటీర్లు పని చేసే దేశానికి గర్వకారణమని పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షత్‌రాజు అన్నారు. గురువారం ఎంపిడిఒ అప్పారావు అధ్యక్షతన వెలుగు కార్యాలయంలో కురుపాం, కిచ్చాడ, రాస్తాకుంటాబాయ్, బియ్యాలవలస, గుమ్మడి గూడ పంచాయతీల గ్రామ వార్డు వాలంటీర్లకు వందనం కార్యక్రమం పేరిట సన్మానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం నాకు ముఖ్య అతిథిగా హాజరైన పరీక్షత్‌రాజు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో వాలంటీర్ల వ్యవస్థ ఒక చరిత్రాత్మక వ్యవస్థగా నిలుస్తుందని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రజలు వాలంటీర్లకు గుర్తిస్తున్నట్లు ఏ రాజకీయ నాయకులకు గుర్తించడం లేదని గతంలో పోస్ట్ ఆఫీస్ వ్యవస్థలో పోస్ట్‌మాన్‌కు అలాగే ఉపాధ్యాయులకు ఎంతగానో గ్రామాల్లో గుర్తించి వారిని ఇప్పుడు అదే గుర్తింపు వాలంటీర్లకు గ్రామ వార్డులలో గుర్తింపు వచ్చిందని ఈ అదృష్టం మీకేనని ఆయన అన్నారు. ఈ వ్యవస్థ ఏర్పాటు వలన అవినీతి అక్రమాలకు తావు లేకుండా తమ ప్రభుత్వం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, జిల్లా కోఆప్షన్ సభ్యుడు షేక్ నిషార్, మండల కన్వీనర్ గౌరీశంకరరావు, కురుపాం సర్పంచ్ గార సుజాత, జిల్లా వెఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, ఎంపిటిసిలు బంగారునాయుడు, మాజీ జ్పీటీసీ జిల్లా కళిగం వైశ్య అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

# వాలంటీర్స్ సేవలకు సెల్యూట్ : డిప్యూటీ సీఎం

సాలూరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



ప్రజలకు ఇంట్లో సొంత బిడ్డల కన్న ఎక్కువగా సేవలు అందించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచిన వాలంటీర్లకు శుభాభినందనలు చెబుతూ సెల్యూట్ చేస్తున్నానని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. గురువారం ఉదయం పట్టణ మెంటాడవీధి కోదండరామ కల్యాణ మండపం వేదికగా ఎంపిడిఒ ఫణీంద్ర కుమార్ ఆధ్వర్యంలో గ్రామ వాలంటీర్లుకు సేవమిత్ర, సేవరత్న, సేవవజ్ర పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించగా రాజన్నదొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మీకు జైహింద్ చెబుతున్నారంటే మీకు ఎంతో గౌరవం లభించిందని అర్థమని అంతేకాకుండా ప్రజలు ఎంతో సంతోషంగా సుఖంగా ఉన్నారంటే కారణం మీరు వారికి అందిస్తున్న సేవలే కారణమన్నారు. అనంతరం 328 మంది వాలంటీర్లల దుశ్శాలువతో సత్కరించి మెమోంటోల అందించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి, రెడ్డి సురేష్, దండి శ్రీనివాసరావు, కేశత ఏవో పార్వతీ ఎంపిటిసిలు జడ్పీటీసీలు పాల్గొన్నారు.

### ఎంపిగా పోటీ చేద్దామనుకున్నాను కానీ : డిప్యూటీ సీఎం

ఈ సారి ఎన్నికల్లో ఎంపిగా పోటీ చేస్దామనకున్నానని కానీ పార్టీ అదిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సి వస్తోందని డిప్యూటీ సీఎం రాజన్నదొర అన్నారు. ఇంతవరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసిన నేను అలసిపోయానని భార్య, పిల్లలు కుటుంబంతో సరదాగా గడపడానికి టైం లేకుండా పోతుందని నా జీవితం ప్రజా సేవ చేయడానికి అంకితమని భావంతో ఉంటే ప్రతిపక్ష నాయకులు నా మీద అసత్య ఆరోపణలు చేయడంతో చాలా బాధ కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచాలి

పాచిపెంట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



రైతులు నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచి తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించి అధిక దిగుబడులు పొందవచ్చని సాలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూధనరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమీకృత నీటి పారుదల, జీవన వనరుల అభివృద్ధి పథకంలో గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమంలో భాగంగా పాంచాలి రైతు భరోసా కేంద్రంలో రైతు శిక్షణా కార్యక్రమం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాంప్రదాయ వరి నాటి విధానాన్ని వీడి తక్కువ నీతితో అధిక దిగుబడులు వచ్చే డ్రం సీడర్ విధానాన్ని అవలంబించాలని ఈ విధానంలో ఖర్చు రూపాయలు 6000 తగ్గుతుందని నీతి వినియోగం సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు. విధానంలో 15 కిలోల వరి విత్తనాన్ని 24 గంటల పాటు మరోక 24 గంటల పాటు మండే కట్టి మొలక వచ్చిన విత్తనాన్ని నేరుగా దమ్ము చేసిన చదును చేసిన పొలంలో చల్లుకుని అరవ రోజున కరువు మందు ప్రీటిలా క్లోర్‌లేదా పాతి కలుపు మందులలో ఒకదానికి 20 కిలోల పొడి ఇసుకలో కలుపుకుని చల్లుకుంటే సరిపోతుందనా న్నరు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు, వి.ఎఎ శ్రీను, సిఆర్‌పిఎల్ తిరుపతినాయుడు, రైతులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో ఐటి ప్రాక్టికల్ పరీక్షలు



రామభద్రపురం, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్రత శిక్షణా ఆదేశం మేరకు పదోతరగతి విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) పరీక్షలకు 52 మంది హాజరైనట్లు ప్రధానోపాధ్యాయులు కె.కామేశ్వరరావు తెలిపారు. ఐ ఇన్‌సెక్టర్ టి. కిరణ్‌కుమార్ విద్యార్లుకు ఐటి పాఠాలను బోధించారు. ఈ పరీక్షకు భారతదేశ వ్యాప్తంగా పరిశీలన బృందాన్ని నియమించారు. అజయ్‌కుమార్ రోయ్, ఆన్‌కుస్‌సింగ్ పరీక్షల విధానాన్ని పరిశీలించడానికి వచ్చారు. అనంతరం శతశాతం ఫలితాలు సాధించగలమని ఐటి ఇన్‌స్ట్రక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు.

# బదిలీ అధికారికి ఘనంగా సన్మానం

దత్తిరాజేరు, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్‌గా పని చేసిన డి.రమేష్ ఇటీవల బదిలీ కారణంగా కార్యాలయంలో తహశీల్దార్ సుధాకర్, డిప్యూటీ తహశీల్దార్ గౌరీశంకర్, సర్వేయర్ తిరుపతిరావు కార్యాలయ సిబ్బంది దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సిబ్బందికి ప్రజలకు సేవా దృక్పథంలో సేవలందించిన అధికారిగా గుర్తింపు పొందారని కొనియాడారు. నిబద్ధత అంకితభావంతో పని చేసిన చిరస్మరణీ వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిఎస్‌డిటి దనం రీసర్వే డీటీ రత్నకుమార్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతానికి కృషి చేయండి



వేపాడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

వేపాడ మండలంలోని మార్చి మూడో తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమం విజయంతానికి అందరూ కృషి చేయాలని ఎంపిడి ఉమా కోరారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పల్స్‌పోలియో కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేపాడ, వల్లంపూడి గ్రామాల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం సంబందించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఐదు సంవత్సరాలోపు ఉన్న ప్రతి చినా న్నరికి పల్స్‌పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ క్యాక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ ధరణి, వేపాడ పిహెచ్‌సి ఆంజనేయులు, ఎమ్మెల్‌పిహెచ్‌ఒలు, ఎఎన్‌ఎంలు, ఆశవర్కర్స్ ,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌వసూళ్లులో మతలబులు


**పాలకులు బినామిలు తోషాపులు -అద్దెచెల్లింపుల్లో మెకాలుఅడ్డుతున్న కౌన్సిలర్లు-మున్సిపాలిటీలకు లక్ష్యలులో బకాయులు**

బొబ్బిలి: పిబ్రవరి 22ప్రభాతవార్త:



బొబ్బిలిమున్సిపాలిటీలో మున్సిపల్ ఆదాయం పెంచుకొవడానికి గతకొన్నేళ్ళుగా షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించారు.దీనిద్వారా ప్రతీ నెలా సుమారు 5లక్షలవరకు అద్దె రావలసిఉంది బొబ్బిలిలో షాపింగ్ కాంప్లెక్స్‌లు 4ఉన్నాయి. అవి మేదరబంద, చిన్నబజారు మార్కెట్, ఆరిగంగయ్య షాపింగ్ కాంప్లెక్‌లోషాపులు 128 ఉన్నాయి. వీటిద్వారా సుమారు 6లక్షలరూపాయులు రావలసి ఉంది. కొన్నిషాపులు ఖాలీగా ఉన్నా తెరిచినషాపులు పాటపాడిన వ్యక్తి ఒకరు, షాపునడిపే వ్యక్తి ఒకరు బినామిలు ద్వారా సుమారు 10వేలరూయులు అద్దె తీసుకొంటు మున్సిపాలిటీకు గండి కొడుతున్నారని ఇటీవల మున్సిపల్ కౌన్సిసిల్ సమావేశంలో స్వపక్షకౌన్సిలర్లు సభలో అద్దెలు వసూళ్ళు ఎందకు చెయ్యలేదు. సుమారు 4.25లక్షలరూపాయులు భకాయులు ఉన్నా మున్సిపల్‌అధికార్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నరంటే ఇదంతా మున్సిపల్ చైర్మన్‌కు, కమీనర్‌కు తెలియదాఅని గట్టిగా నిలదీసారు. ఇక్కడ జరుగుతున్న తంతు చైర్మనకు తెలిసే జరుగుతుందని ప్రతిపక్ష పాలకపక్ష సబ్యులు ఆరోపిస్తున్నారు. దీనిపై ఒక కౌన్సిలర్‌అయితే షాపులు అద్దె చెల్లించనిషాపులుపై చర్యలుతీసుకొంటారా ,లేక మీపై మేము చర్యలు తీసుకొవాల అని వీర ఆగ్రహ స్వరంతో అదికార్లుపై చిందులు వేసారు. అసలు ఇలా మున్సిపల్‌కు వచ్చే అదాయంకు ఎవరు మోకాలు అడ్డుతున్నారన్న సందేశం ఉన్నా ఎవరు నోరు మెదపక పోవడం విశేషం.షాపులు గడు ముగిసినా రెండుసార్లు ఆక్షన్‌వేయకపోవడంపై పలు సందేహాలు వెలువడుతున్నాయి. దీనిలో పాలక పక్షం ప్రతిపక్షం ఉన్నా ఎవరి స్వలాభం కోసం మున్సిపాలిటీకి గండి కొడుతున్నారన్న ఆరోపన లేకపోలేదు. పట్టనంలో నివశించాలంటే ఒక సాధారణపౌరునిపై ఇట్టి అద్దె చెల్లించాలని ఇంటికితాళం వేస్తారు. జప్పుత్తు చేస్తారు వ్యాపారం చేసుకొన్నావారిపై ఇలా ఉదాసీనత వ్యవహారించడంపై ఇక్కడ ఏమి జరుగుతుందని పలు ప్రశ్నలకు తావిస్తుంది.ఈవిషయంపై మున్సిపల్ ఆర్‌ఓ ప్రసాదును వివరణ కోరగా 128 షాపులు ఉన్నాయి. 1లక్షరూపాయలు అద్దె వసూళ్ళు జరుగుతున్నాయిని అన్నారు.

# అవంతీస్ కళాశాల ప్రాంగణ ఎంపికలో 28 మందికి ఉద్యోగాలు




గరివిడి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన క్యాంపెస్ ఎంపికలో 28 మంది విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. ప్రాంగణ ఎంపికలో 126 మంది బీటెక్ విద్యార్థులు పాల్గొనగా 28ఎ మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. బెంగుళూరకు చెందిన కోడ్ నెస్ట్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ హెచ్.ఆర్. బృందం సభ్యులు గజేంద్ర సింగ్, రంఘుల్ విద్యార్థులు ఇంటర్వ్యూ, ఆన్‌లైన్ పరీక్షలు బృంద చర్చలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక నిర్వహించారు. నాలుగు నెలలు శిక్షణ అనంతరం ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ నియామకం చేస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. క్యాంపెస్ ఇంటర్వ్యూల్లో తమ కళాశాల బీటెక్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వి రమణ, పరిపాలన అధికారి అనిల్‌కుమార్, వివిద విభాగాధిపతులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# ఐపిఎల్ 2024 షెడ్యూలు వచ్చేసిందోచ్!

## మార్చి 22నుంచి ఏప్రిల్ 7 వరకూ తొలి షెడ్యూలు

### సిఎస్కే వర్సెస్ ఆర్సీబీ తొలి మ్యాచ్ చెన్నైలో...

**న్యూఢిల్లీ:** వేసవిలో క్రికెట్ సందడి ఊపందుకుంటోంది. ఐపిఎల్ 2024 షెడ్యూలు విడుదలయింది. వచ్చేనెల 22నుంచి ఐపిఎల్ టోర్నీ షురూ అవుతోంది. చెన్నై వేదికగా తొలిమ్యాచ్ జరుగుతుంది. ప్రారంభ మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరులు తలపడతాయి. ఈసారి లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా ఐపిఎల్ టోర్నీని రెండుదశల్లో నిర్వహిస్తారు. ఈక్రమంలోనే తొలి 15 రోజుల షెడ్యూలును గురువారం విడుదలచేసారు. వచ్చేనెల 22నుంచి ఏప్రిల్ ఏడవ తేదీవరకూ 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. వారాంతాల్లో ఒకేరోజు రెండేసి మ్యాచ్‌లునిర్వహిస్తామని ఐపిఎల్‌ఛైర్మన్ అరుణ్‌ధుమాల్ తెలిపారు. ఢిల్లీ వేదికగాజరిగే మ్యాచ్‌లను వైజాగ్‌లో నిర్వహిస్తారు. తొలిదశలో వైజాగ్‌లో రెండు మ్యాచ్‌లు మార్చి 31, ఏప్రిల్ 3తేదీల్లో జరుగుతాయి. ఢిల్లీలో రైతుల ఆందోళన, సార్వత్రిక ఎన్నికల రద్దీకారణంగా మ్యాచ్‌లు వైజాగ్‌లోనే నిర్వహిస్తారు. వైజాగ్‌లో ఐపిఎల్ 2012నుంచి ఇప్పటివరకూ 13 ఐపిఎల్ మ్యాచ్‌లు జరిగాయి.



| తేదీలు | జట్లపేర్లు | వేదిక |
|---|---|---|
| మార్చి 22 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | చెన్నై |
| మార్చి 23 | పంజాబ్‌కింగ్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | మొహాలి |
| మార్చి 23 | కోల్‌కత్తా నైట్‌రైడర్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | కోల్‌కత్తా |
| మార్చి 24 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | జైపూర్ |
| మార్చి 24 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | అహ్మదాబాద్ |
| మార్చి 25 | రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | బెంగళూరు |
| మార్చి 26 | చెన్నై సూపర్‌కింగ్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | చెన్నై |
| మార్చి 27 | సన్‌రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ ముంబయి ఇండియన్స్ | హైదరాబాద్ |
| మార్చి 28 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ ఢిల్లీకేపిటల్స్ | జైపూర్ |
| మార్చి 30 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ పంజాబ్‌కింగ్స్ | లక్నో |
| మార్చి 31 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ | అహ్మదాబాద్ |
| మార్చి 31 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 01 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 02 | రాయల్ ఛాలెంజర్స్ వర్సెస్ లక్నో సూపర్‌జెయింట్స్ | బెంగళూరు |
| ఏప్రిల్ 03 | ఢిల్లీకేపిటల్స్ వర్సెస్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ | వైజాగ్ |
| ఏప్రిల్ 04 | గుజరాత్ టైటాన్స్ వర్సెస్ పంజాబ్ కింగ్స్ | అహ్మదాబాద్ |
| ఏప్రిల్ 05 | హైదరాబాద్ వర్సెస్ చెన్నై సూపర్‌కింగ్స్ | హైదరాబాద్ |
| ఏప్రిల్ 06 | రాజస్థాన్ రాయల్స్ వర్సెస్ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు | జైపూర్ |
| ఏప్రిల్ 07 | ముంబయి ఇండియన్స్ వర్సెస్ ఢిల్లీ కేపిటల్స్ | ముంబయి |
| ఏప్రిల్ 07 | లక్నో సూపర్‌జెయింట్స్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ | లక్నో |




# రాంచీ టెస్టు ఇంగ్లండ్‌కు చావోరేవో

## నేటి నాల్గో మ్యాచ్‌లోనూ విజయంపై కన్నేసిన భారత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ చావోరేవో కింద మ్యాచ్‌ను ఎదుర్కోబోతోంది. భారత్ పర్యటనల్లో వరుసగా రెండు ఓటములతో షాక్ తినన ఇంగ్లండ్‌కు శుక్రవారం రాంచీలో జరిగే టెస్టు కీలకంగా మారింది. నాలుగో టెస్టులో గెలుపొంది సిరీస్‌ను సమం చేయాలని స్టోక్స్ సేన భావిస్తోంది. అందుకుని నాలుగో టెస్టుకు ఇద్దరును తప్పించి వారి స్థానంలో బలమైన మరో ఇరువురు ఆటగాళ్లను రప్పించి జట్టును మరింత పటిష్టం చేసింది. ఇందుకు మార్క్‌వుడ్, రెహాన్ అహ్మద్‌లను తప్పించి, ఫామ్‌లో ఉన్న పేసర్ ఓలీరాబిన్సన్, యువ స్పిన్నర్ షోయబ్ బషీర్‌లను తుది జట్టుఒకి తీసుకుంది. తదుపరి తమ జట్టులోని ఆటగాళ్ల పేర్లను ప్రకటించింది. ఇంగ్లండ్ జట్టులో జాక్ క్రాలే, బెన్ డకెట్, ఓలీపోప్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ స్టోక్స్ (కెప్టెన్), బెన్ ఫోక్స్ (వికెట్ కీపర్), టామ్ హార్ట్లే, ఓలీ రాబిన్సన్, జేమ్స్ అండర్సన్, షోయబ్ బషీర్‌లు ఉన్నారు. కాగా ఐదు టెస్టుల సిరీస్‌ను విజయంతో ఆరంభించిన ఇంగ్లండ్ అనూహ్యంగా వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడింది. టాపార్డర్, మిడిలార్డర్ వైఫల్యంతో విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టుల్లో దారుణ ఓటమిని ఇంగ్లండ్ జట్టు చవి చూసింది.

సిరీస్‌లో కీలకమైన రాంచీ టెస్టులో గెలుపే ల్యంగా స్టోక్స్ సేన సిద్ధమవుతోంది. ఈ మ్యాచ్‌లో కెప్టెన్ స్టోక్స్ బౌలింగ్ చేసే చాన్స్ లేకపోలేదు. నిరుడు మోకాలి సర్జరీ తర్వాత బ్యాటింగ్‌కే పరిమితమైన అతడు ఈ సిరీస్‌లో తొలిసారి బౌలింగ్ చేయనున్నాడు. మరోవైపు విశాఖపట్నం, రాజ్‌కోట్ టెస్టు విజయాలతో జోరుమీదున్న టీమిండియా నాలుగో టెస్టులోనూ విజయంపై కన్నేసింది. రాంచీ వేదికగా జరిగే నాలుగో మ్యాచ్‌లోనే సిరీస్ పట్టేయాలనే లక్ష్యంతో వ్యూహాలు పన్నుతోంది.

అందులో భాగంగానే స్పిన్ పిచ్ సిద్ధం చేసింది. అయితే భారత బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్ పిచ్ ఎలా రియాక్ట్ అవుతుందో చెప్పలేనని అన్నాడు. పిచ్ పగుళ్ల ఉనన మాట వాస్తవమేనని, కానీ రాంచీ పిచ్ ఎప్పుడు టర్న్ అవుతుంది, ఎంత మేరకు స్పిన్నర్లకు అనుకూలిస్తుంది అనేది మాత్రం చెప్పలేనని రాథోర్ పేర్కొన్నారు.

## తొలిమ్యాచ్‌లోనే తలపడుతున్న మాజీ కెప్టెన్లు!

**ముంబయి:** ఐపిఎల్ 17వ సీజన్‌లో భాగంగా బిసిసిఐ ప్రకటించిన 21 మ్యాచ్‌ల షెడ్యూలులో తొలిమ్యాచ్ లోనే ఇరువురు టీమిండియా మాజీ కెప్టెన్లు తలపడుతున్నారు. తొలిమ్యా చ్‌ను చెన్నై వేదికగా సీఎస్కే ఆర్సీబీలు ఆడుతున్నాయి. ఇప్పటికే ఈ మ్యాచ ్‌ను ఇరుజట్ల అభిమానులు ధోనీ వర్సెస్ కోహ్లీ అంటూ మీడియా హంట్ కొనసాగిస్తున్నారు.



ఐపిఎల్ విన్నర్ వర్సెస్ రన్నరప్ విధానానికి బిసిసిఐ స్వస్తిచెప్పింది. ఐపిఎల్2022 వరకూ గతసీజన్ ఫైనలిస్టులమధ్య కొత్తసీజన్ ఓపెనింగ్ మ్యాచ్ ఉండేది. 2021లో ఫైనలిస్టులు చెన్నై, కోల్‌కత్తాలమధ్యనే 2022 ఓపెనింగ్ మ్యాచ్ జరిగింది. 2022లో గుజరాత్ టైటాన్స్ వర్సెస్ రాజస్తాన్ రాయల్స్ ఫైనల్స్‌కు చేరాయి. కానీ గత ఏడాది ఆరంభమ్యాచ్‌చెన్నై గుజరాత్ జట్లమధ్య జరిగింది. మరో నెలరోజుల్లోజరిగే 17వ సీజన్‌లోకూడా తొలిమ్యాచ్‌లో చెన్నై, ఆర్సీబీతో తలపడుతోంది. దీనితో విన్నర్ రన్నరప్‌లమధ్య తొలిమ్యాచ్ సాంప్రదాయానికి బిసిసిఐ గుడ్‌బై చెప్పింది. జట్టు మాజీ సారథి, చెన్నై జట్టుకు ఐదు టైటిల్స్ అందించిన దిగ్గజం మహేంద్రసింగ్‌ధోనీకి చివరిసీజన్‌గా భావిస్తున్న ఐపిఎల్ 17లో ఆతడు మార్చి 22న చేపాక్ స్టేడియం వేదికగా ఆర్సీబీతో మ్యాచ్‌లోకి దిగుతున్నాడు. మరోవైపు భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌నుంచి తప్పుకున్న కోహ్లీకూడా స్వల్ప విరామం తర్వాతనేరుగా ఐపిఎల్‌బరిలోకి దిగుతున్నాడు. ఇద్దరికీ సోషల్‌మీడియాలో భారీ ఫాలోయింగ్‌ఉంది. ఈ రెండుజట్లమధ్య ఇప్పటివరకూ 30మ్యాచ్‌లు జరిగితే చెన్నై జట్టు 20 మ్యాచ్‌లు, బెంగళూరు పది మాత్రమే నెగ్గింది.



### భారత్ క్రికెట్ బోర్డుకు తప్పుడు సమాచారం

## అయ్యర్ కుట్రలు బయటపెట్టిన ఎన్‌సిఎ నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** ఆడితే దేశానికి లేదంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు అనే విధంగా భారత్ జట్టులోని కీలక ఆటగాళ్లు అందరూ వ్యవహరిస్తున్నారు. ఒక వేళ జట్టులో స్థానం కోల్పోతే ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకుంటాం తప్ప దేశవాళీ క్రికెట్ ఆడేది లేదంటూ మొండికేస్తున్నారు. ఈ విషయంలో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) హెచ్చరించినా వాటిని వారు పెడచెవిని పెడుతున్నారు. దీనిపై వత్తిడి తెస్తే దాని నుండి తప్పించుకునేందుకు తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. ఈ విధంగానే అలాంటి పని చేసి భారత యువ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అడ్డగా బుక్కయ్యాడు.

ఇంగ్లడ్‌తో చివరి మూడు టెస్టులకు ప్రకటించిన భారత్ జట్టులో శ్రేయస్ అయ్యార్‌కు చోటు దక్క లేదు. గాయం కారణంగా అతనికి విశ్రాంతినిచ్చారని తొలుత వార్తలు వచ్చినప్పటికీ అది ప్రధాన కారణం కాదని తరువాత తెలిసింది. పరుగులు సాధించడంలో విఫలమవ్వడంతోనే సెలక్టర్లు అతనిపై వేటు వేశారు. అయితే వెన్ను నొప్పి అంటూ జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్సీఏ)కి వెళ్లిన అయ్యర్ దాన్ని సాకుగా చుపుతూ రంజీ ట్రోఫీ నుండి వైదొలిగాడు. శుక్రవారం నుండి ముంబై-బరోడా జట్ల మధ్య రంజీ ట్రోఫీ కార్వర్టల్ ఫైనల్స్ జరగనుండగా, అయ్యర్ అందుబాటులో ఉండట్లేదని ముంబై అసోసియేషన్ ప్రకటించింది. ఇక్కడే అయ్యర్ పన్నిన కుట్ర బట్టబయలైంది. ఎన్సీఏ అధికారులు బిసిసిఐకి ఇచ్చిన తాజా నివేదిక అయ్యర్ వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఉంది. ప్రస్తుతానికి అయ్యర్‌కు గాయమేదీ లేదని, పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని ఎన్సీఏ అధికారులు బిసిసిఐకు నివేదికను ఇచ్చారు. దీంతో అయ్యర్ మొండి వైఖరిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇక యువ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ కూడా ఇదే దారి అనుసరిస్తున్నాడు. దేశ వాళీ క్రికెట్ ఆడితేనే మానసిక అలసటతో దూరమైన ఇషాన్ కిషన్ తిరిగి భారత్ జట్టులోకి వస్తాడని హెచ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ చెప్పినప్పటికీ అతను బరిలోకి దిగ లేదు. దీనిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా తయరయింది.

## తొలిదశలో 4 మ్యాచ్‌లు ఆడుతున్న ఆరెంజ్ ఆర్మీ

**హైదరాబాద్:** ఐపిఎల్ 17వ సీజన్‌లో మాజీ ఛాంపియన్‌సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ తొలిమ్యాచ్‌ను మార్చి 23న ఆడుతుంది.కోల్‌కత్తాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. తొలిమ్యాచ్‌లో ఆరెంజ్ ఆర్మీ కోల్‌కత్తానైట్‌రైడర్స్‌తో తలపడనుంది. భాగ్యనగరంలోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఎస్సార్‌హెచ్ మొదటి షెడ్యూలులో రెండు మ్యాచ్‌లు ఆడుతుంది. మార్చి 27న ఉప్పల్ స్టేడియంలో హైదరాబాద్ జట్టు ఐదుసార్లు ఛాంపియన్‌ముంబయి ఇండియన్స్‌ను ఢీకొంటుంది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో 15 రోజుల షెడ్యూలునుప్రకటించిన బిసిసిఐ తొలి దశలో 21 మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. వీటిలోనే హైదరాబాద్ జట్టు నాలుగు మ్యాచ్‌లు ఆడాలి. మార్చి 23న కెకెఆర్‌తో తొలిమ్యాచ్ ఆడే సన్‌రైజర్స్ ఆ తర్వాత ముంబయి ఇండియన్స్‌తో మార్చి 27వ తేదీ, అదేనెల 31వ తేదీ గుజరాత్ జెయంట్స్‌తోను అహ్మదాబాద్‌లో ఆడుతుంది. సన్‌రైజర్స్ జట్టులో అబ్దుల్ సమద్, అభిషేక్‌శర్మ, ఎయిరడెన్ మార్క్‌రమ్, మార్కో జాన్సె న్; రాహుల్‌త్రిపాఠి, వాషింగ్టన్‌సుందర్, గ్లెన్‌ఫిలిప్స్, సన్వీర్‌సింగ్; హెన్రిచ్ క్లాసెన్, భువనేశ్వర్‌కుమార్, మయాంక్ అగర్వాల్, టి నటరాజన్, అన్మోల్‌ప్రీత్‌సింగ్, మయాంక్ మార్కండే, ఉపేంద్రసింగ్ యాదవ్; ఉమ్రాన్ మాలిక్, నితీష్‌కుమార్‌రెడ్డి, ఫజల్‌హక్ ఫరూఖీ, షాబాజ్ అహ్మద్, ట్రావిస్ హెడ్, వనిందు హసరంగ, పాట్‌కమిన్స్, జయదేవ్ ఉనద్కత్, ఆకాశ్‌సింగ్, జతవేద్ సుబ్రహ్మణ్యన్‌లు జట్టులో ఉంటారు.

## ‘ఎక్స్’ ఖాతాల నిలిపివేతకు కేంద్రం ఆదేశం!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 22:** భారత ప్రభుత్వం కొన్ని నిర్దిష్ట ఖాతాలు, పోస్టులపై చర్యలు తీసుకోవాల్సిందిగా తమకు ఆదేశాలు జారీ చేసిం దని ప్రముఖ సామాజిక మాధ్య మ సంస్థ ఎక్స్ బుధవారం వెల్లడించింది. అందుకనుగుణంగా వాటిని నిలిపివేశామని తెలిపింది. అయితే ఇలాంటి చర్యలతో తాము విభేదిస్తున్నామని పేర్కొంది. తమ వేదికపై ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా స్వేచ్ఛ ఉండాలని కోరుకుంటున్నామని తెలిపింది. తమ విధానాలకు అనుగుణంగా భారత ప్రభుత్వ ఆదేశాలను సవాలు చేస్తూ రిట్ అప్పీలు దాఖలు చేసినట్లు ఎక్స్ వెల్లడించింది. ప్రస్తుతం అది పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపింది. అలాగే తమ చర్యల కారణంగా ప్రభావితమైన యూజర్లకు నోటీసులు కూడా అందించామని చెప్పింది. చట్టపరమైన పరిమితుల కారణంగా, ప్రభుత్వ ఆదేశాలను బహిర్గతం చేయలేకపోతున్నామని తెలిపింది. కానీ పారదర్శకత కోసం వాటిని అందరి ముందు ఉంచడం చాలా అవసరమని వ్యాఖ్యానించింది. లేదంటే జవాబుదారీతనం లోపిస్తుందని, ఏకపక్ష నిర్ణయాలకు దారితీస్తుందని భావిస్తున్నట్లు పేర్కొంది. ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగుతున్న రైతుల ఆందోళనలకు సంబంధించిన దాదాపు 177 ఖాతాలను బ్లాక్ చేయాలని కేంద్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రిత్వ శాఖ ఎక్స్‌ను ఆదేశించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు తెలిపాయి. అన్నదాతల ఆందోళనతో పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరీ బుధవారం యుద్ధ భూమిని తలపించిన విషయం విదితమే. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడం, అన్నదాతలు రాళ్లు రువ్వడం లాంటి ఘటనలతో ఒక్కసారిగా హింస చెలరేగింది. ఈ తరుణంలో ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు ఎక్స్ ప్రకటించడం విశేషం.



## బైజూస్ రవీంద్రన్‌పై ఇడి లుక్ అవుట్ నోటీస్..

**ముంబై, ఫిబ్రవరి 22:** కొన్ని నెలల కిందట ప్రపంచంలోనే అతిపెద్ద ఆన్‌లైన్ విద్యకు వేదికగా నిలిచిన బైజూస్ సంస్థ భవిష్యత్తు అంధకారంలోకి జారుకుంటోంది. దేశీయ స్టార్టప్ కంపెనీ ఆర్థిక పరిస్థితిపై అంతర్జాతీయంగానూ నీలినీడలు అలుముకుంటున్నాయి. శుక్రవారం హై-వోల్టేజ్ ఇన్వెస్టర్ల సమావేశానికి ముందు బైజూ రవీంద్రన్ కళ్లు ‘లుక్ అవుట్ నోటీసు’, ఎడ్టెక్ కంపెనీ వ్యవస్థాపకుడికి దేశంలో జరిమానా విధించకుండా చూసేందుకు బైజూ రవీంద్రన్‌పై లుక్ అవుట్ సర్క్యులర్ జారీచేయాలిన ఈడీ పట్టుబట్టింది. బైజూస్ దేశం నుంచి విదేశీ నిధులను తరలించిందని, వాటిని విదేశాల్లో పెట్టుబడులకు పంపినట్లు పేర్కొంది. ఇది ఫెమా-1999 నిబంధనలను ఉల్లంఘనగా పేర్కొంది. భారత ప్రభుత్వానికి ఆదాయాన్ని కోల్పోయేలా చేసిందని ఈడీ ఆరోపించింది. కంపెనీపై ఏప్రిల్ 2023 దాడి తర్వాత 2011-2023 వరకు కంపెనీ సుమారు రూ.28వేల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పొందినట్లు బైజూస్‌పై ఫెమా సెర్చ్ వెల్లడి చేసినట్లు ఈడీ ప్రకటించింది. ఈ క్రమంలో




కంపెనీ వివిధ దేశాలకు దాదాపు రూ.9,754 కోట్లను తరలించినట్లు కనుగొంది. బైజూ రవీంద్రన్‌కు ఇప్పటికే లుక్ అవుట్ నోటీసు జారీచేయబడింది. బైజూకి చెందిన కొందరు పెట్టుబడిదారులు అతనిని తొలగించాలని డిమాండ్‌చేశారు. దీంతో ఈ శుక్రవారం రవీంద్రన్ హై-వోల్టేజ్ ఇజిఎంని ఎదుర్కోవలసి వచ్చింది. రవీంద్రన్ గత మూడేళ్లుగా ఢిల్లీ- దుబాయ్ మధ్య ఎక్కువగా ప్రయాణిస్తున్నట్లు వెల్లడైంది. బైజూ మాతృ సంస్థ థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలుచేసిన పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు స్పందించింది. ఎంపిక చేసిన పెట్టుబడిదారులు ఫిబ్రవరి 23న సమావేశమైన ఇజిఎంలో ఆమోదించాలని ప్రతిపాదించిన ఏదైనా తీర్మానం ఈ పిటిషన్‌పై తుది విచారణ, పరిష్కారమయ్యే వరకు చెల్లదని ఉత్తర్వులో పేర్కొంది. అయితే షెడ్యూల్ ప్రకారం ఇజిఎంను కొనసాగించేందుకు కోర్టు అనుమతించింది. ఆర్బిట్రేషన్ అండ్ కన్సిలియేషన్ యాక్ట్-1996లోని సెక్షన్ 9 కింద బైజూ పిటిషన్ దాఖలు చేశారు. చట్టపరంగా బైజూ విషయంలో జరిగిన తప్పులను వారు ఎత్తిచూపారు. ప్రస్తుతం స్టార్టప్ కంపెనీ విదేశీ మారకద్రవ్య ఉల్లంఘన ఆరోపణలను కూడా ఎదుర్కొంటోంది.

## టెల్కోల్లో నంబర్‌వన్ జియో ఆ తర్వాతే ఎయిర్‌టెల్!

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశంలోని అన్ని టెల్కోల కంటే రిలయన్స్ జియో ఇన్ఫోకామ్, భారతీ ఎయిర్‌టెల్‌లు మాత్రమే ఎక్కువ చందాదారులను రాబట్టుకోగలిగాయి. ముఖేష్ అంబానీ ఆధ్వర్యంలోని జియో 39.94 లక్షల నికర చందాదారులున్నారు. నవంబరులో 34.47 లక్షల మందిని చేర్చుకున్నట్లు ట్రాయ్ ప్రకటించింది. డిసెంబరు నెల గణాంకాలను పరిశీలనచేస్తే తర్వాతస్థాయిలో భారతీ ఎయిర్‌టెల్ నిలిచింది. 18.5 లక్షలతో రెండో కంపెనీగా నిలిచింది. అంతకుముందు నెలకంటే ఎక్కువమందిని చేర్చుకోగలిగింది. అంతకుముందు నెలకంటే కొంత ఎక్కువ మందిని చేర్చుకోగలిగింది. సునీల్‌భారతి మిట్టల్ అధ్వర్యంలోని కంపెనీకి నవంబరులో నికరంగా 17.47 లక్షలమంది చందాదారులు వచ్చిచేరారు. ఇక ఇతరత్రా వొడాఫోన్ ఐడియా 13.68 లక్షలమంది చందాదారులను కోల్పోయింది. అంతకుముందునెలలో కూడా 10.73 లక్షలమంది చందాదారులు ఇతర నెట్‌వర్క్‌లవైపు మళ్లిపోయారు. మొత్తంగా నవంబరు డిసెంబరునెలల్లో మొబైల్ కనెక్షన్లు 35.78శాతం పెరిగాయి. 43.22 లక్షలకు చేరినట్లు ట్రాయ్ ప్రకటించింది. బిఎస్ఎన్ఎల్ పరంగాచూస్తే కొంత మందగమనంతో ఉంది. 1.5 లక్షల మంది చందాదారులను నష్టపోయింది. అంతకుముందు నెలకంటే సుమారు 84శాతం మంది తగ్గారు. ఇపుడు కొనసాగుతున్న చందాదారులపరంగా చూస్తే 98.9 శాతంతో ఎయిర్‌టెల్ ముందంజలో ఉంది. జియో క్రియాశీలక చందాదారులు 92.32 శాతానికి తగ్గారు. అంతకుముందు నెలలో 93.87శాతం ఉన్న చందాదారుల సంఖ్య కొంతమేర తగ్గింది. మొబైల్ పోర్టబిలిటీ కోసం డిసెంబరులో 1.24 కోట్లమంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా చూస్తే దేశవ్యాప్తంగా 91.47 కోట్ల మంది మొబైల్ పోర్టబిలిటీకి విజ్ఞప్తులు పంపించినట్లు తేలింది.





## భారత్‌హైవేస్ ఇన్విఐటి రూ.2500 కోట్ల ఐపిఒ

**ముంబై, ఫిబ్రవరి 22:** భారత్ హైవేస్ ఇన్విట్ మౌలికవనరుల ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టు గురువారం ఐపిఒను ప్రకటించింది. 2500 కోట్ల మేర నిధులు సమీకరించేందుకు ఐపిఒను ఈ నెల 28 నుంచి జారీచేస్తున్నట్లు ప్రకటించింది. ఇన్వెస్ట్‌మెంట్ ఇన్ ఇన్‌ఫ్రా రంగంలో మరింతగా బలపడుతున్న ఈ సంస్థ మార్చి ఒకటి వరకూ బిడ్ల కొనుగోలుకు గడువు విధించింది. ధరలు 98 నుంచి 100 రూపాయలుగా ఉన్నట్లు భారత్‌హైవేస్ ఇన్విఐటి ప్రకటించింది. ఈ నిధుల సమీకరణతో వచ్చిన మొత్తాన్ని ప్రాజెక్టు ఎస్పీవీలకు రుణపరపతిని అందించి వారి దీర్ఘకాలిక బకాయిలు చెల్లించుకునే వెసులుబాటును కల్పిస్తామని ప్రకటించింది. ఈ సంస్థను ఆస్తులు సంపాదించడం, పర్యవేక్షించడం, విభిన్న మౌలికవనరుల రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా హైవే ఇన్విఐటిని ఏర్పాటుచేసింది. ప్రాథమికంగా ఈ పోర్టుఫోలియోలో ఏడు రోడ్డుప్రాజెక్టులున్నాయి. హైబ్రిడ్ యాన్యుయిటీ మోడల్‌లో ఉంటుంది. పంజాబ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో మొత్తం 497.292 కిలోమీటర్ల నిడివిగల రోడ్లను ఆధునీకరిస్తోంది. అదనంగా ఈఇన్విఐటి జిఆర్ ఇన్‌ఫ్రాతో ఒప్పందం చేసుకుంది. కొన్ని రోడ్డు ప్రాజెక్టులను ఇన్విఐటికి తొలి బిడ్డర్‌గా ఆఫర్ అందించే హక్కులు పొందింది. కాగాఈ ఐపిఒలో వచ్చే 75శాతం మొత్తం అర్హులైన సంస్థాగత బిడ్డర్లకు కేటాయించారు. 25శాతం ఇతర ఇన్వెస్టర్లు అంటే ఎన్ఐఐలకు కేటాయించారు. ఇన్వెస్టర్లు కనీసం 150యూనిట్లు దరఖాస్తుచేయాలి. ఆ తర్వాత 150 యూనిట్ల గుణిజాల్లో బిడ్లు దాఖలుచేయవచ్చు.


## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాల మధ్య నష్టాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత కోలుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 535.15 పాయింట్లు పెరిగి 73,158.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 162.40 పాయింట్లు పెరిగి 22,217.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.84గా ముగిసింది. హెచ్‌సిఎల్‌టెక్, ఐటిసి, మహీంద్రాఅండ్‌మహీంద్రా, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, మారుతి సుజుకి, విప్రో, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, కోటాక్ మహీంద్రా బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, భారతీఎయిర్‌టెల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## అనంత్-రాధిక ప్రీ వెడ్డింగ్‌కు కార్పొరేట్ సెలబ్రిటీలు..

**ముంబై, ఫిబ్రవరి 22:** రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ, నీతాఅంబానీ దంపతుల చిన్న కుమారుడు అనంత్ త్వరలో ఓ ఇంటివారు కాబోతున్నారు. ప్రముఖ వ్యాపారవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్‌ను వివాహమాడనున్నారు. 2022 డిసెంబర్‌లోనే వీరికి నిశ్చితార్థం జరగ్గా, ఈ యేడాది జులైలో వీరు వివాహ బంధంలోకి అడుగు పెట్టనున్నారు. ఈ పెళ్లి వేడుక కంటే ముందు గుజరాత్‌లోని జామ్‌నగర్ అతిపెద్ద ఈవెంట్‌కు వేదిక కానుంది. దీనికి వివిధ దేశాలకు చెందిన అపర కుబేరులు, వివిధ కంపెనీల సిఇఒలు, పలు దేశాల రాజకీయ ప్రముఖులు రానుండడంతో సందడి వాతావరణం నెలకోనుంది. మార్చి 1-3 తేదీల మధ్య జామ్‌నగర్‌లోని రిలయన్స్ కాంప్లెక్స్‌లో అనంత్-రాధిక ప్రీవెడ్డింగ్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ ఈవెంట్‌కు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్, అడోబ్ సిఇఒ శంతను నారాయణ్ హాజరుకానున్నారు. వీరితో పాటు బ్లాక్‌రాక్ సిఇఒ ల్యారీ ఫింక్, బ్లాక్‌స్టోన్ చైర్మన్ స్టీఫెన్ స్క్వార్జ్‌మ్యాన్, డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్, ఇవాంకా ట్రంప్, ఖతార్ ప్రధాని మహ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్‌థాని విచ్చేయనున్నారు. మోర్గాన్ స్టాన్లీ, బ్యాంకు ఆఫ్ అమెరికా, బెర్క్‌షైర్ హాథ్‌వే వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో పాటు కెనడా, స్వీడన్, ఆస్ట్రేలియా, బొలీవియా దేశాల మాజీ ప్రధానులు, భూటాన్ రాజు, రాణి తదితరులు ఈ వేడుకకు హాజరుకానున్నారు.



# వాణిజ్యం

## 10 లక్షల కోట్ల డాలర్లకు భారత్: డబ్ల్యూఇఎఫ్ అధ్యక్షుడు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22:** రాబోయేకొన్నేళ్లలో భారత్ 10 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ‘ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఇఎఫ్)’ అధ్యక్షుడు బోర్గే బ్రెండే అంచనా వేశారు. ప్రపంచ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో మూడో స్థానానికి చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్‌లో ఉన్న ఆశావహ దృక్పథం ప్రస్తుతానికి ప్రపంచంలో మరెక్కడా కనిపించడం లేదని గురువారం ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. సమయంవచ్చినప్పుడు భారత ప్రభుత్వ సహకారంతో డబ్ల్యూఇఎఫ్ ఇండియా సమ్మిట్ ద్వారా తిరిగి దేశానికి రావాలనుకుంటున్నట్లు బ్రెండే తెలిపారు.



యేటా జనవరిలో దావోస్ కేంద్రంగా జరిగే డబ్ల్యూఇఎఫ్ సమావేశానికి ప్రధాని మోడీకి ఎప్పటికీ ఆహ్వానం ఉంటుందని తెలిపారు. భారత్ కొన్నేళ్లపాటు ఏడు శాతం వార్షిక వృద్ధిని నమోదు చేస్తుందని అంచనా వేశారు. గత కొంతకాలంగా దేశంలో కీలక సంస్కరణలు చోటుచేసుకున్నాయని తెలిపారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కూడా ఊపందుకున్నాయని పేర్కొన్నారు. తయారీ కార్యకలాపాలు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు సంప్రదాయ పద్ధతిలో కంటే డిజిటల్ వాణిజ్యమే వేగంగా విస్తరిస్తోందని బ్రెండే తెలిపారు. ఈ తరుణంలో డిజిటల్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతిని కొనియాడారు. మరోవైపు వచ్చే కొన్నేళ్లలో అంతర్జాతీయ వేదికలపై దౌత్యపరంగా భారత్ తనదైన పాత్ర పోషిస్తుందన్నారు. చాలా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం నుంచి భారత్ దూరంగా ఉండగలిగిందన్నారు. పొరుగు దేశాలతో సవాళ్లు ఎదురైనప్పటికీ, వాటిని సమర్థంగా ఎదుర్కోగలిగిందని తెలిపారు. భారత్ 2027 నాటికి ఐదు లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ కంపెనీ జెఫరీస్ అంచనా వేసింది. తద్వారా జర్మనీ, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని తెలిపింది. 2030నాటికి పదిలక్షల కోట్ల డాలర్ల మార్కెట్ విలువను సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పెట్టుబడిదారులు భారత్‌ను విస్మరించడం సాధ్యమయ్యే పనికాదని అభిప్రాయపడింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.